Downloaded from https:// www.studiestoday.com

కర్నాటక ప్రభుత్వం

# సమాజ విజ్ఞానం

# SOCIAL SCIENCE

(పరిష్కృత పాఠ్యపుస్తకం)

# 8

## ఎనిమిదవ తరగతి

## Eighth Standard

## భాగం - 1

©KTBS Not to be republished

కర్నాటక పాఠ్య పుస్తక సంఘం (రి)
100 అడుగుల రింగ్ రోడ్డు, బనశంకరి 3వ స్టేజి
బెంగళూరు - 560 085

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ಮುನ್ನುಡಿ

2005ನೇ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮದ ಆಧಾರದ ಮೇಲೆ ರಚಿತವಾದ ಕರ್ನಾಟಕ ರಾಜ್ಯ ಪಠ್ಯವಸ್ತುವಿನ ಆಧಾರದ ಮೇಲೆ ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘವು 2010 ನೇ ಸಾಲಿನಿಂದ ಒಂದನೇ ತರಗತಿಯಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿವರೆಗಿನ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ರಚನಾ ಕಾರ್ಯದಲ್ಲಿ ತೊಡಗಿದೆ. ಒಟ್ಟು ಹನ್ನೊಂದು ಭಾಷೆಗಳಲ್ಲಿ ಭಾಷಾ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಹಾಗೂ ಕೋರ್ ವಿಷಯಗಳನ್ನು 7 ಮಾಧ್ಯಮಗಳಲ್ಲಿ ರಚನೆ ಮಾಡಲಾಗುತ್ತಿದೆ. 1 ರಿಂದ 4 ನೇ ತರಗತಿಯವರೆಗೆ ಪರಿಸರ ವಿಜ್ಞಾನ ಮತ್ತು 5 ರಿಂದ 10 ನೇ ತರಗತಿಯವರೆಗೆ ಕೋರ್ ವಿಷಯಗಳಾದ ಗಣಿತ, ವಿಜ್ಞಾನ ಮತ್ತು ಸಮಾಜವಿಜ್ಞಾನಗಳಿರುತ್ತವೆ.

2005ರ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮವು ಈ ಕೆಳಗಿನ ವೈಶಿಷ್ಟ್ಯಗಳನ್ನು ಹೊಂದಿದೆ.

- ಕಲಿಕೆಯನ್ನು ಜೀವನದ ಅವಶ್ಯಕತೆಗಳೊಂದಿಗೆ ಜೋಡಿಸುವುದು.
- ಕಂಠಪಾಠ ವಿಧಾನದಿಂದ ಕಲಿಕೆಯನ್ನು ಮುಕ್ತಗೊಳಿಸುವುದು.
- ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಹೊರತಾಗಿ ಪಠ್ಯಕ್ರಮವನ್ನು ಶ್ರೀಮಂತಗೊಳಿಸುವುದು
- ಜ್ಞಾನದ ಅಭಿವೃದ್ಧಿಗೆ ಕಲಿಕಾ ಅನುಭವಗಳನ್ನು ಬಳಸುವುದು.
- ಭಾರತದ ಪ್ರಜಾಸತ್ತಾತ್ಮಕ ನೀತಿಯನ್ವಯ ಮಕ್ಕಳ ಅವಶ್ಯಕತೆಗಳಿಗೆ ತಕ್ಕಂತೆ ಸ್ಪಂದಿಸುವುದು
- ಶಿಕ್ಷಣವನ್ನು ಇಂದಿನ ಹಾಗೂ ಭವಿಷ್ಯದ ಜೀವನಾವಶ್ಯಕತೆಗಳಿಗೆ ಹೊಂದುವಂತೆ ಮಾಡುವುದು
- ವಿಷಯಗಳ ಮೇರೆಗಳನ್ನು ಮುರಿದು ಅವುಗಳ ಸಮಗ್ರದೃಷ್ಟಿಯ ಬೋಧನೆಯನ್ನು ಅಳವಡಿಸುವುದು
- ಶಾಲೆಯ ಹೊರಗಿನ ಬದುಕಿಗೆ ಜ್ಞಾನ ಸಂಯೋಜನೆ.
- ಮಕ್ಕಳಿಂದಲೇ ಜ್ಞಾನವನ್ನು ಅಭಿವೃದ್ಧಿ ಪಡಿಸುವುದು.

ನೂತನ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಕೆಳಗಿನ ಮೂಲಭೂತ ವಿಧಾನಗಳ ಆಧಾರದ ಮೇಲೆ ರಚಿಸಲಾಗಿದೆ.

- ಅಂತರ್ಗತ ವಿಧಾನ (Integrated Approach),
- ರಚನಾತ್ಮಕ ವಿಧಾನ (Constructive Approach)
- ಸುರುಳಿಯಾಕಾರದ ವಿಧಾನ (Spiral Approach) .

ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ವಿಷಯ ಹಾಗೂ ಅಭ್ಯಾಸಗಳು ವಿದ್ಯಾರ್ಥಿಗಳನ್ನು ಯೋಚನೆ ಮಾಡುವಂತೆ ಮಾಡಿ, ಚಟುವಟಿಕೆಗಳ ಮೂಲಕ ಜ್ಞಾನ ಹಾಗೂ ಸಾಮರ್ಥ್ಯಗಳನ್ನು ಪಡೆಯುವಂತೆ ಮಾಡುವ ಪ್ರಯತ್ನ ಮಾಡಲಾಗಿದೆ. ಪಠ್ಯವಸ್ತುಗಳೊಂದಿಗೆ ಅತ್ಯಂತ ಅವಶ್ಯಕ ಭಾರತೀಯ ಜೀವನ ಮೌಲ್ಯಗಳನ್ನು ಅಂತರ್ಗತವಾಗಿ ಬಳಸಲಾಗಿದೆ. ಈ ನೂತನ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳು ಪರೀಕ್ಷಾಪೂರಕ ದೃಷ್ಟಿಯಿಂದ ರಚಿತವಾಗಿಲ್ಲ. ಬದಲಾಗಿ ಅವುಗಳು ವಿದ್ಯಾರ್ಥಿಗಳ ಸರ್ವಾಂಗೀಣ ವ್ಯಕ್ತಿತ್ವ ವಿಕಸನಕ್ಕೆ ಪೂರಕವಾಗಿವೆ. ತನ್ಮೂಲಕ ಅವರನ್ನು ಸ್ವತಂತ್ರ ಭಾರತದ ಸ್ವಸ್ಥಸಮಾಜದ ಉತ್ತಮ ಪ್ರಜೆಗಳನ್ನಾಗಿ ಮಾಡುವ ಪ್ರಯತ್ನ ನಡೆದಿದೆ.

5ನೇ ತರಗತಿಯ ಸಮಾಜ ವಿಜ್ಞಾನ ಪಠ್ಯಪುಸ್ತಕದಲ್ಲಿ ಒಂದು ಹೊಸತನವನ್ನು ತರಲಾಗಿದೆ. ಕರ್ನಾಟಕದ ನಾಲ್ಕು ವಿಭಾಗಗಳಿಗೆ ಬೇರೆ ಬೇರೆ ಪುಸ್ತಕಗಳನ್ನು ತಯಾರಿಸಲಾಗಿದೆ. ಅವುಗಳಲ್ಲಿನ ಮೊದಲ ಅಧ್ಯಾಯ ಆಯಾ ವಿಭಾಗದ ಇತಿಹಾಸ, ಭೌಗೋಳಿಕ ಲಕ್ಷಣಗಳು, ಜನಜೀವನ, ಸಂಸ್ಕೃತಿ, ಸಂಪ್ರದಾಯಗಳು ಹಾಗೂ ಆ ವಿಭಾಗದ ಜನಜೀವನವನ್ನು ಶ್ರೀಮಂತಗೊಳಿಸಿದ ವಿವಿಧ ಕ್ಷೇತ್ರಗಳಲ್ಲಿನ ಹಿರಿಯನಾಯಕರ ವಿಚಾರ ಮಾಹಿತಿ ಇತ್ಯಾದಿಗಳನ್ನು ಕೊಡಲಾಗಿದೆ. ಎನ್‌ಸಿಎಫ್ 2005 ರ ಮಾರ್ಗಸೂಚಿಯಂತೆ ಇತಿಹಾಸ, ಭೂಗೋಳ, ಪೌರನೀತಿ, ಅರ್ಥಶಾಸ್ತ್ರ ಹಾಗೂ ವಾಣಿಜ್ಯಶಾಸ್ತ್ರಗಳ ಅಂಶಗಳನ್ನು 8 ನೇ ತರಗತಿಯಲ್ಲಿ ಸೇರಿಸಲಾಗಿದೆ. ಅನೇಕ ಅವಶ್ಯಕ ವಿಚಾರಗಳನ್ನು ಆವರಣಗಳಲ್ಲಿ ಕೊಡಲಾಗಿದೆ. ಮಕ್ಕಳು ಸ್ವಂತವಾಗಿ ಕಲಿಯುವುದಕ್ಕೆ ಅವಕಾಶ ಮಾಡಿಕೊಡುವ ನಿಟ್ಟಿನಲ್ಲಿ ಅನೇಕ ಪ್ರಾಜೆಕ್ಟ್‌ಗಳನ್ನು ಸೂಚಿಸಲಾಗಿದೆ. ಆದರೆ, ಕಂಠಪಾಠ ಮಾಡುವ ಅಂಶಗಳಾದ ಇಸವಿಗಳು, ಅನಾವಶ್ಯಕ ವಿಷಯಗಳನ್ನು ಕಡಿಮೆ ಮಾಡುವುದರ ಮೂಲಕ ಕಲಿಕಾ ಹೊರೆಯನ್ನು ಕಡಿಮೆ ಮಾಡಲಾಗಿದೆ.

ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘವು ಈ ಪುಸ್ತಕದ ತಯಾರಿಯಲ್ಲಿ ಸಹಕರಿಸಿದ ಸಮಿತಿಯ ಅಧ್ಯಕ್ಷ ರಿಗೆ, ಸದಸ್ಯರಿಗೆ, ಕಲಾಕಾರರಿಗೆ, ಪರಿಶೀಲಕರಿಗೆ, ಸಂಯೋಜಕ ಅಧಿಕಾರಿಗಳಿಗೆ, ಶಿಕ್ಷಣ ಮಹಾವಿದ್ಯಾಲಯಗಳ ಸಿಬ್ಬಂದಿವರ್ಗದವರಿಗೆ, ಜಿಲ್ಲಾ ತರಬೇತಿ ಸಂಸ್ಥೆಗಳು, ರಾಜ್ಯ ಮಟ್ಟದ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಪಾದಕ ಮಂಡಳಿಯ ಸದಸ್ಯರಿಗೆ ಮತ್ತು ಪುಸ್ತಕ ರಚನಾ ಕಾರ್ಯದಲ್ಲಿ ಸಹಕರಿಸಿದ ಎಲ್ಲರಿಗೂ, ಪುಸ್ತಕವನ್ನು ಸುಂದರವಾಗಿ ಡಿ.ಟಿ.ಪಿ ಮಾಡಿದ ಮತ್ತು ಮುದ್ರಿಸಿದ ಮುದ್ರಕರಿಗೆ ತನ್ನ ಹೃತ್ಪೂರ್ವಕ ಕೃತಜ್ಞತೆಗಳನ್ನು ಸಲ್ಲಿಸುತ್ತದೆ.

ಮುಖ್ಯ ಸಂಯೋಜಕರು
ಪಠ್ಯಕ್ರಮ ಪರಿಷ್ಕರಣೆ ಹಾಗೂ ಪಠ್ಯಪುಸ್ತಕ ರಚನೆ
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ, ಬೆಂಗಳೂರು
ದಿನಾಂಕ: 1.3.2012

ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ
ಬೆಂಗಳೂರು.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ಅಧ್ಯಕ್ಷರ ನುಡಿ

ಪ್ರೌಢಶಾಲಾ ವಿದ್ಯಾರ್ಥಿಗಳಿಗಾಗಿ ಜಾರಿಗೆ ತರುತ್ತಿರುವ ಪ್ರಸ್ತುತ ಪಠ್ಯಪುಸ್ತಕವು ಅನೇಕ ಕಾರಣಗಳಿಂದ ಭಿನ್ನವಾಗಿ, ವಿಶಿಷ್ಟವಾಗಿ ಹೊರಬರುತ್ತಿದೆ. ಈ ಸಮಾಜವಿಜ್ಞಾನ ಪಠ್ಯವು ಎಂಟನೆಯ ತರಗತಿಗೆ ಸಂಬಂಧಪಟ್ಟಿದ್ದು, ಇದುವರೆಗೂ ತಂದಿರುವ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳಿಗಿಂತ ವಿಶೇಷವಾಗಿದೆ. ಪ್ರಥಮಬಾರಿಗೆ ಚರಿತ್ರೆ, ಭೂಗೋಳದಂತಹ ಸಾಂಪ್ರದಾಯಕ ವಿಷಯಗಳೊಂದಿಗೆ ರಾಜ್ಯಶಾಸ್ತ್ರ, ಸಮಾಜಶಾಸ್ತ್ರ, ಅರ್ಥಶಾಸ್ತ್ರ ಮತ್ತು ವ್ಯವಹಾರ ಅಧ್ಯಯನಗಳನ್ನು ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮ ನೆಲೆಗಟ್ಟು 2005 ರ ಹಿನ್ನಲೆಯಲ್ಲಿ ಎಂಟನೆ ತರಗತಿಯ ಸಮಾಜವಿಜ್ಞಾನ ಪಠ್ಯವು ಒಳಗೊಂಡಿರುವುದು ಗಮನಾರ್ಹವಾಗಿದೆ.

ಜನ ಸಾಮಾನ್ಯರ ಏಕೈಕ ಆಶಾಕಿರಣವಾದ ಸರ್ಕಾರಿ ಸ್ವಾಮ್ಯದ ಯೋಜನೆಯ ಭಾಗವಾಗಿರುವ ಈ ಪಠ್ಯಪುಸ್ತಕವು ಸರಳವಾಗಿ ಓದಿಕೊಂಡು ಹೋಗುವಂತೆ ಮಾಡಲು ನಾವು ಯತ್ನಿಸಿದ್ದೇವೆ. ಪ್ರಸ್ತುತ ಪಠ್ಯವು ಕಂಠಪಾಠ ಪದ್ಧತಿಯನ್ನು ಪಕ್ಕಕ್ಕಿಡಲು ಕ್ರಿಯಾಶೀಲವಾಗಿರುವ ಪಠ್ಯಕ್ರಮವನ್ನು ಒಳಗೊಂಡಿದೆ. ಮಕ್ಕಳಿಗೆ ತಮ್ಮ ಅನುಭವಕ್ಕೆ ನಿಲುಕುವಂತೆ ಪಠ್ಯಗಳನ್ನು ನಿರೂಪಿಸಲಾಗಿದೆ. ವಿದ್ಯಾರ್ಥಿಗಳಿಗೆ ತೀರಾ ಹೊರೆ ಎಂದೆನ್ನಿಸಿದ ಇಸವಿಗಳ ಪಟ್ಟಿಗಳನ್ನು ಹಾಗೂ ಅನಗತ್ಯ ವಿವರಗಳನ್ನು ಈ ಪಠ್ಯದಲ್ಲಿ ಕೈಬಿಡಲಾಗಿದೆ. ಬದಲಿಗೆ, ಚರಿತ್ರೆಯ ಪ್ರಕ್ರಿಯೆಗಳನ್ನು, ಒಳನೋಟಗಳನ್ನು ವಿದ್ಯಾರ್ಥಿಗಳು ಗ್ರಹಿಸುವಂತೆ ಪಠ್ಯವನ್ನು ರೂಪಿಸಲಾಗಿದೆ. ಸಮಕಾಲೀನ ಸಂದರ್ಭಗಳನ್ನು ಅರ್ಥಮಾಡಿಕೊಳ್ಳಲು ಅನುಕೂಲವಾಗುವಂತೆ ಬಾಕ್ಸ್‌ಗಳಲ್ಲಿ ಹೆಚ್ಚಿನ ಮಾಹಿತಿಗಳನ್ನು ನೀಡಲಾಗಿದೆ. ಅವುಗಳು ಬೋಧಿಸುವವರ ಹಾಗೂ ವಿದ್ಯಾರ್ಥಿಗಳ ಅನುಭವದ ಭಾಗಗಳಾಗುವಂತೆ ಈ ಪಠ್ಯವನ್ನು ರೂಪಿಸಲಾಗಿದೆ. ವಿದ್ಯಾರ್ಥಿಗಳು ಪಠ್ಯಕ್ಕೆ ಮಾತ್ರ ಸೀಮಿತವಾಗದೆ ಹೆಚ್ಚಿನ ವಿಚಾರಗಳನ್ನು ಗ್ರಹಿಸಲು ಪೂರಕವಾಗುವಂತೆ ಚಟುವಟಿಕೆ ಮತ್ತು ಯೋಜನಾ ಕಾರ್ಯಗಳಿಗೆ ಅವಕಾಶ ಕಲ್ಪಿಸಲಾಗಿದೆ. ಪ್ರಸ್ತುತ ಪಠ್ಯವು ಜಾಗತಿಕ ಶೈಕ್ಷಣಿಕ ಮಟ್ಟವನ್ನು ಕಾಯ್ದುಕೊಳ್ಳಲು ನಮ್ಮ ಪಠ್ಯ ಪುಸ್ತಕ ರಚನಾ ಸಮಿತಿಯು ಶ್ರಮಿಸಿದೆ.

ಪ್ರಸ್ತುತ ಪಠ್ಯವನ್ನು ಯಶಸ್ವಿಯಾಗಿ ಹೊರತರಲು ಕಾರಣಕರ್ತರಾದ ನಮ್ಮ ಪಠ್ಯಪುಸ್ತಕ ರಚನಾಸಮಿತಿಗೆ ನಾನು ಋಣಿಯಾಗಿದ್ದೇನೆ. ಹಾಗೆಯೇ ಕಾಲಕಾಲಕ್ಕೆ ನಮಗೆ ಸಲಹೆ ಸೂಚನೆಗಳನ್ನು ನೀಡಿದ ಸಂಪಾದಕ ಮಂಡಳಿ, ಅನುವಾದಕರು ಹಾಗು ಮುಖ್ಯ ಸಲಹೆಗಾರರಿಗೆ ನಾನು ಆಭಾರಿಯಾಗಿದ್ದೇನೆ.

ಪಠ್ಯಪುಸ್ತಕ ಯೋಜನೆಯನ್ನು ಸಮರ್ಥವಾಗಿ ಹೊರತರಲು ಅವಿರತವಾಗಿ ಶ್ರಮಿಸಿದ ಈ ಯೋಜನೆಯ ಮುಖ್ಯ ಸಂಯೋಜಕರಾದ ಪ್ರೊ.ಜಿ.ಎಸ್. ಮುಡಂಬಡಿತ್ತಾಯ ಅವರಿಗೆ ಹಾಗೂ ಎಲ್ಲ ರೀತಿಯ ಸಹಕಾರ ನೀಡಿದ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘದ ಅಧಿಕಾರಿಗಳಿಗೆ, ತಾಂತ್ರಿಕ ಸಹಾಯಕರಿಗೆ ನಾನು ಆಭಾರಿಯಾಗಿದ್ದೇನೆ. ಪ್ರಸ್ತುತ ಪಠ್ಯದ ಭಾಷಾ ಪರಿಶೀಲನೆಯನ್ನು ಬಹಳ ಪ್ರೀತಿಯಿಂದ ಮಾಡಿದ ಕನ್ನಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯದ ಭಾಷಾಂತರ ವಿಭಾಗದ ಡಾ.ಎಂ.ಉಷಾ ಅವರಿಗೆ ನಾನು ಕೃತಜ್ಞನಾಗಿದ್ದೇನೆ.

ಡಾ. ವಿಜಯ್ ಪೂಣಚ್ಚ ತಂಬಂಡ
ಅಧ್ಯಕ್ಷರು, ಪಠ್ಯಪುಸ್ತಕ ರಚನಾಸಮಿತಿ

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ರಚನಾ ಸಮಿತಿ

**ಅಧ್ಯಕ್ಷರು**

**ಡಾ. ವಿಜಯ್ ಪೂಣಚ್ಚ ತಂಬಂಡ,** ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಇತಿಹಾಸ ವಿಭಾಗ, ಕನ್ನಡ ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಹಂಪಿ, ವಿದ್ಯಾರಣ್ಯ, ಬಳ್ಳಾರಿ.

**ಸದಸ್ಯರು**

**ಡಾ. ಎಂ. ಶಶಿಧರ್,** ಸಹಪ್ರಾಧ್ಯಾಪಕರು ಇತಿಹಾಸ ವಿಭಾಗ, ಬೆಂಗಳೂರು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀ. ಎನ್. ಸತ್ಯಪ್ರಕಾಶ್,** ಸಹಶಿಕ್ಷಕರು, ವಿದ್ಯಾವರ್ಧಕ ಸಂಘ ಪ್ರೌಢಶಾಲೆ, ರಾಜಾಜಿನಗರ, ಒಂದನೇ ಬ್ಲಾಕ್, ಬೆಂಗಳೂರು – 10.

**ಶ್ರೀ. ಪಿ.ಎ. ಕುಮಾರ್,** ನಿವೃತ್ತ ಮುಖ್ಯಶಿಕ್ಷಕರು, ವಿಜಯ ಪ್ರೌಢಶಾಲೆ, ಜಯನಗರ 3ನೇ ಬ್ಲಾಕ್ ಬೆಂಗಳೂರು – 11.

**ಡಾ. ಲಕ್ಷ್ಮೀಪತಿ ಸಿ.ಜಿ,** ಸಹಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಶ್ರೀಮತಿ ವಿ.ಹೆಚ್.ಡಿ. ಕೇಂದ್ರೀಯ ಗೃಹವಿಜ್ಞಾನ ಕಾಲೇಜು, ಶೇಷಾದ್ರಿ ರಸ್ತೆ, ಬೆಂಗಳೂರು

**ಶ್ರೀ. ಕೆ.ಆರ್. ಮಂಜುನಾಥ್,** ಪ್ರಾಂಶುಪಾಲರು, ಎಂ.ಇ.ಎಸ್ ಪದವಿ ಪೂರ್ವ ಕಾಲೇಜು, ಬಿ.ಟಿ.ಎಂ ಲೇಔಟ್, ಬೆಂಗಳೂರು–76

**ಶ್ರೀ. ಬಿ. ಹನುಮಂತರಾವ್,** ಉಪನ್ಯಾಸಕರು, ಸರ್ಕಾರಿ ಪದವಿ ಪೂರ್ವ ಕಾಲೇಜು, ಚಿಕ್ಕಬಳ್ಳಾಪುರ.

**ಶ್ರೀ. ಜಿ.ಎನ್. ಕೆಂಪಯ್ಯ,** ಉಪನ್ಯಾಸಕರು, ಸರ್ಕಾರಿ ಪದವಿ ಪೂರ್ವ ಕಾಲೇಜು, ದಂಡಿನಶಿವರ, ತುರುವೇಕೆರೆ ತಾಲ್ಲೂಕು, ತುಮಕೂರು ಜಿಲ್ಲೆ.

**ಶ್ರೀ. ಎ.ಎಸ್ ದೀಕ್ಷಿತ್,** ನಿವೃತ್ತ ಪ್ರಾಂಶುಪಾಲರು, ವಾಣಿ ವಿದ್ಯಾಕೇಂದ್ರ, ಬಸವೇಶ್ವರನಗರ, ಬೆಂಗಳೂರು–79

**ಶ್ರೀ. ಶೇಖ್ ಇರ್ಫಾನ್,** ಚಿತ್ರಕಲಾ ಶಿಕ್ಷಕರು, ಪೋಲೀಸ್ ಪಬ್ಲಿಕ್ ಶಾಲೆ, ಕೆ.ಎಸ್.ಆರ್‌ಪಿ ಕ್ಯಾಂಪಸ್, ಕೋರಮಂಗಲ, ಬೆಂಗಳೂರು.

**ಪರಿಶೀಲಕರು**

**ಡಾ. ರಾಜಾರಾಮ್ ಹೆಗಡೆ,** ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಇತಿಹಾಸ ವಿಭಾಗ, ಕುವೆಂಪು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಶಂಕರಘಟ್ಟ, ಶಿವಮೊಗ್ಗ.

**ಪ್ರೊ. ಟಿ.ಡಿ. ದೇವೇಗೌಡ,** ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ರಾಜಶಾಸ್ತ್ರವಿಭಾಗ, ಡೀನ್, (ಅಧ್ಯಯನ ಕೇಂದ್ರಗಳು) ಕರ್ನಾಟಕ ರಾಜ್ಯ ಮುಕ್ತ ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಮೈಸೂರು.

**ಡಾ. ರಂಗನಾಥ,** ಪ್ರಾಧ್ಯಾಪಕರು ಮತ್ತು ಮುಖ್ಯಸ್ಥರು, ಸ್ನಾತಕೋತ್ತರ ಭೂಗೋಳ ಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ಮಹಾರಾಣಿ ಮಹಿಳಾ ಕಲಾ ಮತ್ತು ವಾಣಿಜ್ಯ ಕಾಲೇಜು, ಮೈಸೂರು.

**ಡಾ. ಜೋಗನ್‌ಶಂಕರ್,** ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಸಮಾಜಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ಮಂಗಳೂರು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಮಂಗಳೂರು.

**ಡಾ. ಎಸ್.ಆರ್. ಕೇಶವ,** ಅಧ್ಯಾಪಕರು, ಅರ್ಥಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ಬೆಂಗಳೂರು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಬೆಂಗಳೂರು.

**ಡಾ. ಕೆ.ಆರ್. ಶ್ರೀಲಕ್ಷ್ಮೀ,** ಸಹಪ್ರಾಧ್ಯಾಪಕರು, ವಾಣಿಜ್ಯಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ಸರ್ಕಾರಿ ಪ್ರಥಮ ದರ್ಜೆ ಕಾಲೇಜು, ಜಯನಗರ 6ನೇ ಬ್ಲಾಕ್, ಬೆಂ.–11

**ಸಂಪಾದಕೀಯ ಮಂಡಳಿ**

**ಡಾ. ಆರ್.ಎಲ್.ಎಂ. ಪಾಟೀಲ್,** ನಿವೃತ್ತ ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ರಾಜ್ಯಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ಬೆಂಗಳೂರು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಬೆಂಗಳೂರು.

**ಡಾ. ಈಶ್ವರಪ್ಪ,** ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಭೂಗೋಳಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ಬೆಂಗಳೂರು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀ. ರಾಮಪ್ರಸಾದ್,** (ಚರಿತ್ರೆ ವಿಭಾಗ) ಪ್ರಾಂಶುಪಾಲರು, ಶ್ರೀ ಎ.ಆರ್.ಎಸ್. ಪದವಿ ಪೂರ್ವ ಕಾಲೇಜು, ಹರಿಹರಪುರ, ಚಿಕ್ಕಮಗಳೂರು ಜಿಲ್ಲೆ.

**ಅನುವಾದಕರು**

**ಶ್ರೀ ಎಂ. ನಾಗಪ್ಪ,** ಸ.ಶಿ. ವಿಜಯ ಪ್ರೌಢಶಾಲೆ, ಜಯನಗರ, ಬೆಂಗಳೂರು–11.

**ಶ್ರೀಮತಿ ವಿಜಯಲಕ್ಷ್ಮಿ ,** ಉಪನ್ಯಾಸಕರು, ಶಾರದ ಪಿ.ಯು. ಮತ್ತು ಡಿಗ್ರಿ ಕಾಲೇಜು, ಗರ್ವೆಪಾಳ್ಯ, ಬೆಂಗಳೂರು–68.

**ಪ್ರೊ. ಚಂದ್ರಪ್ಪ ,** (ನಿವೃತ್ತ ತೆಲುಗು ಪ್ರೊ.) ವೀರಶೈವ ಡಿಗ್ರಿ ಕಾಲೇಜು, ಬಳ್ಳಾರಿ.

**ಶ್ರೀ. ಬಸವರಾಜು,** ಸಹಾಯಕ ಪ್ರೊ. ಕೆ.ಎಸ್.ಸಿ. ಮಹಿಳಾ ಕಾಲೇಜು, ಗಂಗಾವತಿ, ಕೊಪ್ಪಳ ಜಿಲ್ಲೆ,

**ಶ್ರೀಮತಿ ಸೀತಾ ಮನೋಹರಂ,** ಸ.ಶಿ. ಎಸ್.ಜಿ.ವಿ. ಪ್ರೌಢಶಾಲೆ, ವಿದ್ಯಾನಗರ, ಗಂಗಾವತಿ, ಕೊಪ್ಪಳ ಜಿಲ್ಲೆ,

**ಮುಖ್ಯ ಸಂಯೋಜಕರು**

**ಪ್ರೊ. ಜಿ. ಎಸ್. ಮುಡಂಬಡಿತ್ತಾಯ,** ಪಠ್ಯಕ್ರಮ ಪರಿಷ್ಕರಣೆ ಮತ್ತು ಪಠ್ಯಪುಸ್ತಕ ರಚನೆ, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ,ಬೆಂಗಳೂರು–85.

**ಮುಖ್ಯ ಸಲಹೆಗಾರರು**

**ಶ್ರೀ. ಹೆಚ್.ಎಸ್. ರಾಮರಾವ್,** ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ, ಬೆಂಗಳೂರು–85.

**ಶ್ರೀ. ನಾಗೇಂದ್ರಕುಮಾರ್,** ಉಪನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ, ಬೆಂಗಳೂರು–85.

**ಕಾರ್ಯಕ್ರಮ ಸಂಯೋಜಕರು**

**ಶ್ರೀ. ಎ.ಟಿ. ರಂಗದಾಸಪ್ಪ,** ಹಿರಿಯ ಸಹಾಯಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯ ಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ.), ಬೆಂಗಳೂರು

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ಪರಿಷ್ಕರಣೆ ಕುರಿತು

ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಬಗ್ಗೆ ಪ್ರಕಟಗೊಂಡ ಸಾರ್ವಜನಿಕ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಗಮನಿಸಿ ಮಾನ್ಯ ಮುಖ್ಯಮಂತ್ರಿಯವರೂ ಅರ್ಥಸಚಿವರೂ ಆಗಿರುವ ಶ್ರೀ ಸಿದ್ದರಾಮಯ್ಯನವರು ತಮ್ಮ 2014–15 ರ ಬಜೆಟ್‌ನಲ್ಲಿ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ರಚಿಸುವ ಘೋಷಣೆ ಮಾಡಿದರು. ತಜ್ಞರು ಅನುಸರಿಸಬೇಕಾದ ಮೂಲ ಆಶಯವನ್ನು ಹೀಗೆ ಹೇಳಿದರು: "ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯ, ನೈತಿಕಮೌಲ್ಯಗಳು, ವ್ಯಕ್ತಿತ್ವವಿಕಸನ, ವೈಜ್ಞಾನಿಕ ಮತ್ತು ವೈಚಾರಿಕ ಮನೋಭಾವ, ಜಾತ್ಯತೀತತೆ ಮತ್ತು ರಾಷ್ಟ್ರಿಯ ಬದ್ಧತೆಗಳಿಗೆ ಅನುವಾಗುವಂತೆ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ಪುನರ್ ರಚಿಸಲಾಗುವುದು" – ಇದು ಬಜೆಟ್ ಭಾಷಣದಲ್ಲಿ ಸಾದರಪಡಿಸಿದ ಆಶಯ.

ಆನಂತರ ಶಿಕ್ಷಣ ಇಲಾಖೆಯು ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯವರೆಗಿನ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಪರಿಷ್ಕರಣೆಗಾಗಿ 27 ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ದಿನಾಂಕ: 24.11.2014 ರಂದು ಆದೇಶಹೊರಡಿಸಿತು. ಈ ಸಮಿತಿಗಳು ವಿಷಯವಾರು ಮತ್ತು ತರಗತಿವಾರು ಮಾನದಂಡಕ್ಕನುಗುಣವಾಗಿ ರಚಿತವಾದವು. ವಿವಿಧ ಪಠ್ಯವಿಷಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರು, ಅಧ್ಯಾಪಕರು ಈ ಸಮಿತಿಗಳಲ್ಲಿದ್ದಾರೆ. ಈಗಾಗಲೇ ಲಿಖಿತವಾಗಿ ಬಂದಿರುವ ಅನೇಕ ಆಕ್ಷೇಪಗಳು ಮತ್ತು ವಿಶ್ಲೇಷಣೆಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಿ, ತಪ್ಪು ಒಪ್ಪುಗಳ ಬಗ್ಗೆ ನಿರ್ಣಯಿಸಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ ಹೊಣೆಹೊತ್ತ ಈ ಸಮಿತಿಗಳಿಗೆ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪಠ್ಯವಸ್ತುವನ್ನು ಪರಿಷ್ಕರಿಸಿ ನಂತರ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು 24.11.2014ರ ಆದೇಶದಲ್ಲೇ ನೀಡಲಾಗಿತ್ತು. ಆನಂತರ 19.09.2015 ರಂದು ಹೊಸ ಆದೇಶ ಹೊರಡಿಸಿ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪುನರ್ ರಚಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು ನೀಡಲಾಯಿತು. ಹೀಗೆ ಸಮಗ್ರ ಪರಿಷ್ಕರಣೆಗೊಂಡ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು 2016–17 ರ ಬದಲು 2017–18ನೇ ಶೈಕ್ಷಣಿಕ ವರ್ಷದಲ್ಲಿ ಜಾರಿಗೊಳಿಸಲಾಗುವುದೆಂದು ಇದೇ ಆದೇಶದಲ್ಲಿ ತಿಳಿಸಲಾಯಿತು.

ಅನೇಕ ವ್ಯಕ್ತಿಗಳೂ ಸಂಘಟನೆಗಳೂ ಸ್ವಯಂಪ್ರೇರಿತರಾಗಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಮಾಹಿತಿದೋಷ, ಆಶಯದೋಷಗಳನ್ನು ಪಟ್ಟಿಮಾಡಿ ಶಿಕ್ಷಣ ಸಚಿವರಿಗೆ, ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘಕ್ಕೆ ಕಳುಹಿಸಿದ್ದರು. ಅವುಗಳ ಪರಿಶೀಲನೆ ಮಾಡಿದ್ದಲ್ಲದೆ, ಸಮಿತಿಗಳಾಚೆಗೆ ಅನೇಕ ಸಂವಾದಗಳನ್ನು ಏರ್ಪಡಿಸಿ ವಿಚಾರ ವಿನಿಮಯ ಮಾಡಿಕೊಂಡಿದ್ದೇವೆ. ಪ್ರಾಥಮಿಕ ಮತ್ತು ಪ್ರೌಢಶಾಲಾ ಅಧ್ಯಾಪಕರ ಸಂಘಗಳ ಜೊತೆ ಚರ್ಚಿಸಿದ್ದಲ್ಲದೆ ಪ್ರಶ್ನಾವಳಿ ಸಿದ್ಧಪಡಿಸಿ ಅಧ್ಯಾಪಕರಿಗೆ ಕಳಿಸಿ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಸಂಗ್ರಹಿಸಲಾಗಿದೆ. ಅಧ್ಯಾಪಕರು, ವಿಷಯ ಪರಿವೀಕ್ಷಕರು ಮತ್ತು ಡಯಟ್ ಪ್ರಾಂಶುಪಾಲರ ಪ್ರತ್ಯೇಕ ಸಭೆಗಳನ್ನು ನಡೆಸಿ ವಿಶ್ಲೇಷಣಾತ್ಮಕ ಅಭಿಮತಗಳನ್ನು ಪಡೆಯಲಾಗಿದೆ. ವಿಜ್ಞಾನ, ಸಮಾಜವಿಜ್ಞಾನ, ಗಣಿತ, ಭಾಷೆ ಸಾಹಿತ್ಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರಿಗೆ ಮೊದಲೇ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಕಳುಹಿಸಿ ಆನಂತರ ಸಭೆ ನಡೆಸಿ ಚರ್ಚಿಸಲಾಗಿದೆ. ಮಹಿಳಾ ಸಂಘಟನೆ ಹಾಗೂ ವಿಜ್ಞಾನ ಸಂಬಂಧಿ ಸಂಸ್ಥೆಗಳನ್ನು ಆಹ್ವಾನಿಸಿ ಚಿಂತನೆ ನಡೆಸಲಾಗಿದೆ. ಹೀಗೆ ಎಲ್ಲಾ ಮೂಲಗಳಿಂದ ಪಡೆದ ಅರಿವಿನ ಆಧಾರದ ಮೇಲೆ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಅಗತ್ಯವಿದ್ದಕಡೆ ಪರಿಷ್ಕರಿಸಲಾಗಿದೆ.

ಬಹುಮುಖ್ಯವಾದ ಇನ್ನೊಂದು ಸಂಗತಿಯನ್ನು ಇಲ್ಲಿ ಹೇಳಬೇಕು. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ (N.C.E.R.T) ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ತೌಲನಿಕವಾಗಿ ಅಧ್ಯಯನ ಮಾಡಿ ಸಲಹೆಗಳನ್ನು ನೀಡಲು ವಿಜ್ಞಾನ, ಗಣಿತ ಮತ್ತು ಸಮಾಜ ವಿಜ್ಞಾನಕ್ಕೆ ಸಂಬಂಧಿಸಿದಂತೆ ತಜ್ಞರ ಮೂರು ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಲಾಯಿತು. ಈ ಸಮಿತಿಗಳು ನೀಡಿದ ತೌಲನಿಕ ವಿಶ್ಲೇಷಣೆ ಮತ್ತು ಸಲಹೆಗಳನ್ನು ಆಧರಿಸಿ ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟವನ್ನು ಹೆಚ್ಚಿಸಲಾಗಿದೆ. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳಿಗಿಂತ ನಮ್ಮ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟ ಕಡಿಮೆಯಾಗದಂತೆ ಕಾಯ್ದುಕೊಳ್ಳಲಾಗಿದೆ. ಜೊತೆಗೆ ಆಂಧ್ರ, ತಮಿಳುನಾಡು, ಮಹಾರಾಷ್ಟ್ರಗಳ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ನಮ್ಮ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಲಾಗಿದೆ.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ಇನ್ನೊಂದು ಸ್ಪಷ್ಟನೆಯನ್ನು ನೀಡಲು ಬಯಸುತ್ತೇನೆ. ನಮ್ಮ ಸಮಿತಿಗಳು ಮಾಡಿರುವುದು ಪರಿಷ್ಕರಣೆಯೇ ಹೊರತು ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸಮಗ್ರ ರಚನೆಯಲ್ಲ. ಆದ್ದರಿಂದ ಈಗಾಗಲೇ ರಚಿತವಾಗಿರುವ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸ್ವರೂಪಕ್ಕೆ ಎಲ್ಲಿಯೂ ಧಕ್ಕೆಯುಂಟುಮಾಡಿಲ್ಲ. ಲಿಂಗತ್ವ ಸಮಾನತೆ, ಪ್ರಾದೇಶಿಕ ಪ್ರಾತಿನಿಧ್ಯ, ರಾಷ್ಟ್ರೀಯ ಸಮಗ್ರತೆ, ಸಮಾನತೆ, ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯಗಳ ಹಿನ್ನೆಲೆಯಲ್ಲಿ ಕೆಲವು ಪರಿಷ್ಕರಣೆಗಳು ನಡೆದಿವೆ. ಹೀಗೆ ಪರಿಷ್ಕರಿಸುವಾಗ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟು ಮತ್ತು ರಾಜ್ಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟುಗಳನ್ನು ಮೀರಿಲ್ಲವೆಂದು ತಿಳಿಸಬಯಸುತ್ತೇನೆ: ಜೊತೆಗೆ ನಮ್ಮ ಸಂವಿಧಾನದ ಆಶಯಗಳನ್ನು ಅನುಸರಿಸಲಾಗಿದೆ. ಸಮಿತಿಗಳು ಮಾಡಿದ ಪರಿಷ್ಕರಣೆಯನ್ನು ಮತ್ತೊಮ್ಮೆ ಪರಿಶೀಲಿಸಲು ವಿಷಯವಾರು ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ಅಭಿಪ್ರಾಯಪಡೆದು ಅಳವಡಿಸಲಾಗಿದೆ.

ಹೀಗೆ ಕ್ರಮಬದ್ಧವಾಗಿ ನಡೆದ ಕೆಲಸಕ್ಕೆ ತಮ್ಮನ್ನು ತಾವು ಸಂಪೂರ್ಣ ತೊಡಗಿಸಿಕೊಂಡ 27 ಸಮಿತಿಗಳ ಅಧ್ಯಕ್ಷರು ಮತ್ತು ಸದಸ್ಯರನ್ನು ಹಾಗೂ ಉನ್ನತ ಪರಿಶೀಲನಾ ಸಮಿತಿಯ ಸಮಸ್ತರನ್ನು ಕೃತಜ್ಞತೆಯಿಂದ ನೆನೆಯುತ್ತೇವೆ. ಅಂತೆಯೇ ಸಮಿತಿಗಳ ಕೆಲಸ ಸುಗಮವಾಗಿ ನಡೆಯುವಂತೆ ವ್ಯವಸ್ಥೆಮಾಡಲು ಕಾರ್ಯಕ್ರಮ ಅಧಿಕಾರಿಗಳಾಗಿ ನಿಷ್ಠೆಯಿಂದ ದುಡಿದ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘದ ಎಲ್ಲಾ ಅಧಿಕಾರಿಗಳನ್ನೂ ನೆನೆಯುತ್ತೇವೆ. ಸಹಕರಿಸಿದ ಸಿಬ್ಬಂದಿಗೂ ನಮ್ಮ ವಂದನೆಗಳು. ಅಭಿಪ್ರಾಯ ನೀಡಿ ಸಹಕರಿಸಿದ ಸರ್ವ ಸಂಘಟನೆಗಳು ಮತ್ತು ತಜ್ಞರಿಗೆ ಧನ್ಯವಾದಗಳು.

**ನರಸಿಂಹಯ್ಯ**
ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ)
ಬೆಂಗಳೂರು-85

**ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ**
ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು
ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ)
ಬೆಂಗಳೂರು-85

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ

**ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು**

**ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ,** ಅಧ್ಯಕ್ಷರು, ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ, ಬೆಂಗಳೂರು.

**ಅಧ್ಯಕ್ಷರು**

**ಡಾ. ಅಶ್ವತ್ಥ ನಾರಾಯಣ,** ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಇತಿಹಾಸ ವಿಭಾಗ, ಮೈಸೂರು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಮಾನಸ ಗಂಗೋತ್ರಿ ಮೈಸೂರು.

**ಸದಸ್ಯರು**

**ಡಾ. ಅಶ್ವತ್ಥ ನಾರಾಯಣ,** ಪ್ರಾಧ್ಯಾಪಕರು,ಇತಿಹಾಸ ವಿಭಾಗ, ಬೆಂಗಳೂರು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಬೆಂಗಳೂರು.

**ಡಾ. ಸೋಮಶೇಖರ್,** ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ರಾಜ್ಯಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ವಿಜಯನಗರ ಶ್ರೀ ಕೃಷ್ಣದೇವರಾಯ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಬಳ್ಳಾರಿ.

**ಡಾ. ಎಚ್.ಡಿ. ಪ್ರಶಾಂತ್,** ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಅಭಿವೃದ್ಧಿ ಅಧ್ಯಯನ ವಿಭಾಗ, ಕನ್ನಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಹಂಪಿ, ವಿದ್ಯಾರಣ್ಯ.

**ಪ್ರೊ. ಎಸ್.ಟಿ. ಬಾಗಲಕೋಟಿ,** ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಅರ್ಥಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ಕರ್ನಾಟಕ ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಧಾರವಾಡ.

**ಪ್ರೊ. ಪಿ ಮಲ್ಲಪ್ಪ,** ನಿವೃತ್ತ ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಭೂಗೋಳಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ಜೆ.ಎಸ್.ಎಸ್. ಮಹಾವಿದ್ಯಾಲಯ, ಮೈಸೂರು.

**ಡಾ. ಬಿ. ಶೇಖರ್,** ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ವಾಣಿಜ್ಯಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ತುಮಕೂರು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ತುಮಕೂರು.

**ಶ್ರೀ. ಎ.ಎಸ್. ದೀಕ್ಷಿತ್,** ನಿವೃತ್ತ ಪ್ರಾಂಶುಪಾಲರು, ವಾಣಿ ವಿದ್ಯಾಸಂಸ್ಥೆ, ಬಸವೇಶ್ವರನಗರ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀ. ಈರಣ್ಣ. ಎಂ. ಅಂಬಿ,** ಸಹ ಶಿಕ್ಷಕರು, ಸರ್ಕಾರಿ ಪ್ರೌಢಶಾಲೆ, ತಡಕೊಡು, ಧಾರವಾಡ ತಾ. ಮತ್ತು ಜಿಲ್ಲೆ.

**ಶ್ರೀ. ವೆಂಕಟೇಶ್,** ಚಿತ್ರಕಲಾ ಶಿಕ್ಷಕರು, ಸರ್ಕಾರಿ ಪ್ರೌಢಶಾಲೆ, ಉರಮಾರನಗೆರೆ, ಮಂಡ್ಯ ತಾ. ಮತ್ತು ಜಿಲ್ಲೆ.

**ಉನ್ನತ ಪರಿಶೀಲನಾ ಸಮಿತಿ**

**ಶ್ರೀ ಅಶೋಕ ಶೆಟ್ಟರ್,** ಸಹ ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಇತಿಹಾಸ ಮತ್ತು ಪ್ರಾಕ್ತನಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ಕರ್ನಾಟಕ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಧಾರವಾಡ.

**ಡಾ. ಎಂ.ಎಸ್. ತಳವಾರ್,** ನಿವೃತ್ತ ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಶಿಕ್ಷಣ ವಿಭಾಗ, ಬೆಂಗಳೂರು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಬೆಂಗಳೂರು.

**ಡಾ. ದಶರಥ್ ನಾಯಕ್,** ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಅರ್ಥಶಾಸ್ತ್ರ ವಿಭಾಗ, ಗುಲ್ಬರ್ಗಾ ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಕಲಬುರಗಿ.

**ಡಾ. ಹಸೀನ್ ತಾಜ್,** ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಶಿಕ್ಷಣ ವಿಭಾಗ, ಬೆಂಗಳೂರು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯ, ಬೆಂಗಳೂರು.

**ಅನುವಾದಕರು**

**ಶ್ರೀ ಜಿ. ರವಿಂದ್ರಾ ರೆಡ್ಡಿ,** ಸ.ಶಿ. ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಮತ್ತು ಕನ್ನಡ ಹಿರಿಯ ಪ್ರಾಥಮಿಕ ಶಾಲೆ, ಓ.ಪಿ.ಹೆಚ್. ರಸ್ತೆ ಶಿವಾಜಿನಗರ, ಬೆಂಗಳೂರು–1

**ಶ್ರೀಮತಿ ಆರ್.ಎಸ್. ಉಷಾರಾಣಿ,** ಮು.ಶಿ. ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಮತ್ತು ಕನ್ನಡ ಹಿರಿಯ ಪ್ರಾಥಮಿಕ ಶಾಲೆ, ಓ.ಪಿ.ಹೆಚ್. ರಸ್ತೆ ಶಿವಾಜಿನಗರ, ಬೆಂಗಳೂರು–1

**ಶ್ರೀಮತಿ ಬಿ. ಜ್ಯೋತಿರ್ಮಯಿ,** ಸ.ಶಿ. ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಹಿರಿಯ ಪ್ರಾಥಮಿಕ ಶಾಲೆ, ಯಲಹಂಕ, ಬೆಂಗಳೂರು–64

**ಶ್ರೀಮತಿ ಜಿ. ಸುಮಲತ,** ಆಮ್ಕೋ ಲೇಔಟ್, ಸಹಕಾರನಗರ, ಬೆಂಗಳೂರು–92

**ಸಲಹೆಗಾರರು**

**ಶ್ರೀ. ನರಸಿಂಹಯ್ಯ,** ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀಮತಿ. ನಾಗಮಣಿ ಸಿ.,** ಉಪನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ, ಬೆಂಗಳೂರು.

**ಕಾರ್ಯಕ್ರಮ ಸಂಯೋಜಕರು**

**ಶ್ರೀ. ಟಿ.ಜಿ. ಸಿದ್ದಯ್ಯ,** ಹಿರಿಯ ಸಹಾಯಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ, ಬೆಂಗಳೂರು.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## విషయ సూచిక


| అధ్యాయం సంఖ్య | అధ్యాయం పేరు | పుట సంఖ్య |
|---|---|---|
| | **చరిత్ర** | |
| 1 | ఆధారాలు | 1 |
| 2 | భౌగోళిక లక్షణాలు – పూర్వ చరిత్ర భారత దేశం | 6 |
| 3 | భారతీయ ప్రాచీన నాగరికతలు | 12 |
| 4 | ప్రాచీన ప్రపంచ నాగరికతలు | 23 |
| 5 | గ్రీకు–రోమన్–అమెరికాల నాగరికతలు | 30 |
| 6 | జైన మరియు బౌద్ధ మతాల ఆవిర్భావం | 44 |
| | **రాజనీత శాస్త్రం** | |
| 1 | రాజనీతి శాస్త్రం అర్థం–ప్రాముఖ్యత | 51 |
| 2 | సర్వజన పరిపాలన | 54 |
| | **సమాజ శాస్త్రం** | |
| 1 | సమాజ శాస్త్ర పరిచయం | 66 |
| 2 | సంస్కృతి | 76 |
| | **భూగోళ శాస్త్రం** | |
| 1 | భూమి మన సజీవ గ్రహం | 83 |
| 2 | శిలావరణం | 90 |
| | **అర్థ శాస్త్రం** | |
| 1 | అర్థశాస్త్రం పరిచయం | 106 |
| 2 | ఆర్థిక వ్యవస్థ అర్థం మరియు విధానాలు | 113 |
| | **వాణిజ్య శాస్త్రం** | |
| 1 | వాణిజ్య అధ్యయన అంశాలు | 122 |


©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# చరిత్ర

## అధ్యాయం-1

## ఆధారాలు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *చరిత్ర అధ్యయానికి కావలసిన ఆధారాలు*
- *వివిధ రకాల ఆధారాలు.*
- *పురావస్తు ఆధారాల అర్థం, ప్రాముఖ్యత.*
- *హల్మిడి శాసనంగురించి అవగాహనం*
- *మౌఖిక ఆధారాలు చరిత్ర అధ్యయానికి మూలం.*

©KTBS Not to be republished

చరిత్ర జరిగిపోయిన విషయాలను క్రమబద్ధంగా చెప్పెడి శాస్త్రం. ఆధారాలను ఉపయోగించుకుని చరిత్ర రాయబడుతుంది. అందువలన "ఆధారాలు లేనిదే చరిత్ర లేదు." అనునది చరిత్రయొక్క తాత్విక ఆశ్రయం . చరిత్ర ఒక న్యాయవాది ఉన్నట్లు. న్యాయవాదులు ప్రకరణలకు సంబంధించిన సాక్షి రుజువులను సేకరించి, తమ వాదనలు ప్రవేశపెట్టుతారు. అదేవిధంగా చరిత్ర కారులు ఆధారాలు సేకరించి, వాటిని విమర్శించి, విశ్లేషించి చరిత్ర రాస్తారు. ఒక్కొక్కసారి నిఖర ఆధారాలు దొరకనప్పుడు లభించిన ఆధారాలమీద ఊహించవలసివుంటుంది. దానివలన ఒక సంఘటనకు వేర్వేరు చరిత్రకారులు విభిన్న కోణాలలో అర్థం వివరించియుంటారు.

ఆధారం అనగానేమి? ప్రాచీన కాలం నుండి కూడా మానవుడు తన బ్రతుకును నిర్మాణం చేసుకోవడానికి వివిధ రకాల అనుకూలాలు చేసుకున్నాడు. మానవ సమాజాలు తమ అనుకూలాలకు వినియోగించుకున్న వస్తువులు ఇప్పటికీ రక్షించబడియున్నచో, వాటిని ఆధారాలుగా చరిత్రకారులు పరిగణిస్తారు. అందువలన వెనుకటి వారు ఉపయోగించి, వదిలి పెట్టబడిన వ్యవసాయ పరికరాలు, దేవాలయాలు మరియు ఇతర మత (ధార్మిక) నిర్మాణాలు (భవనాలు), కోటలు, శాసనాలు, నాణెములు, ఆయుధాలు మొదలగువాటిని చరిత్ర ఆధారాలుగా పరిగణించి, చరిత్రను రాయడానికి ఉపయోగించబడుతుంది. అదేవిధంగా లిఖిత స్వరూపంలోని దాఖలాలు మరియు గ్రంథాలు చరిత్ర రచనకు ప్రముఖ అంశాలవుతాయి. చరిత్ర రచనకు కావలసిన మూల సామగ్రులే ఆధార స్తంభాలు. ఈ ఆధారాలను ముఖ్యంగా రెండు రకాలుగా విభజించవచ్చు.

ఎ) సాహిత్య ఆధారాలు (వాఙ్మయాధారాలు)    బి) పురావస్తు ఆధారాలు.

**ఎ) సాహిత్య ఆధారాలు :** సాహిత్య ఆధారాలలో రెండు రకాలు

1) లిఖిత సాహిత్యం    2) మౌఖిక సాహిత్యం



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### 1) లిఖిత సాహిత్యం

సాహిత్య ఆధారాలలో ముఖ్యమైనది. లిఖిత సాహిత్యం. వివరణల ద్వారా సమకాలీన అనగా సాహిత్య రచన కాలంలో చారిత్రాత్మక అంశాలను కళ్ళ ముందుకుతేవచ్చు. ఒక సాహిత్య గ్రంథం, అది రాసిన కాలంలో ప్రసిద్ధిలో ఉన్న అనేక విషయాలను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా మనకు కట్టిస్తుంది. సాహిత్యంలో రెండు రకాలున్నాయి అవి, దేశీయ సాహిత్యం మరియు విదేశీ సాహిత్యం.

**దేశీయ సాహిత్యం** : భారతీయుల నుండే దేశీయ భాషలలో రచించబడిన గ్రంథాలను "దేశీయ సాహిత్యం" అని పిలువబడుతుంది. సంస్కృతం, ప్రాకృతం, కన్నడ, తెలుగు, తమిళు, హింది, మరాఠి, కాశ్మీరి, గుజరాతి, ఒరియా, ఇలా ఇంకా చాలా భాషలలో రాయబడినవి. ఆధారాలుగా రక్షించబడ్డాయి. కౌటిల్యుని **అర్థశాస్త్రం**, హాలరాజుగారి **గాథా సప్తసతి**, విశాఖదత్తుని **ముద్రా రాక్షసం**, కల్హణుని **రాజ తరంగిణి**, బాణభట్టుగారి **హర్ష చరిత్ర** బరానిగారి "**తారుఖ్ -ఎ- ఫిరోజ్ షాహి**", చాంద్ బర్దాయిగారి 'పృథ్వీరాజ రాసో, పంపని' విక్రమార్జుని విజయం, సంగం సాహిత్యాలు మొదలగు సాహిత్య గ్రంథాలను దేశీయ సాహిత్య గ్రంథాలుగా పేర్కొనవచ్చు. అవి తమ రచనా కాలంలోని సామాజిక, ధార్మిక (మత), సాంస్కృతిక, రాజకీయ, పరిపాలన మొదలగు విషయాల చిత్రణలను వివరిస్తాయి.

**విదేశీ సాహిత్యం** : విదేశాలనుండి భారతదేశానికి వచ్చిన పర్యాటకులు, రాయభారులు, వ్యాపారులు, యాత్రికులు, అధికారులు, మిషనరీలు, మొదలగువారు ఇక్కడి తమ అనుభవాలను లిఖిత రూపంలో నమోదు చేశారు. వాటిని విదేశీ సాహిత్యంగా పరిగణించబడుతుంది. వాటిలో మెగస్తనీస్‌గారి **ఇండికా** ఫాహియాన్ గారి **ఫో-కో-కి**, హ్యుయెన్ త్సాంగ్ గారి **సి-యు-కి**, టాలెమిగారి **జియోగ్రఫీ**, బరానిగారి **తారీఖ్ -లు-ఫిరోజ్ షాహి** ఫరిశ్తాగారి **తారీఖ్ -లు-ఫరిశ్తా** బాబర్‌గారి **తుజ్ -కి-బాబరి** మొదలగునవి ముఖ్యమైనవి. అవి మాత్రమే గాక ఇంకా అనేక గ్రంథాలు ఈ వరుసలో చేరుతాయి. అవన్నియూ ఆయా కాలాలలోని సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక, పరిపాలన మొదలగు విషయాల చిత్రణాలను గమనించవచ్చు.

దేశీయ సాహిత్యంలో అతిశయోక్తి ఉత్ప్రేక్ష మరియు స్వామి భక్తి అంశాలు తీవ్రంగా వుండగా విదేశీ సాహిత్యంలో స్థానిక జ్ఞాన కొరతవలన తప్పు అవగాహన వ్యక్తమగుతున్నాయి. అవి లిఖిత రూపంలోని సాహిత్య న్యూన్యతలు. ఈ న్యూన్యతులను దృష్టిలో పెట్టుకుని చరిత్ర రచించాల్సిన సవాలు చరిత్రకారుల ముందుంటుంది.

**2. మౌఖిక సాహిత్యం** : మౌఖిక సాహిత్యం అనగా ఒకరినుండి మరొకరికి నోటి మాట ద్వారా సాగి వచ్చిన కథ, బుర్రకథ, ఐతిహ్యం, జానపద గీతాలు మొదలగునవి. అనాది కాలం నుండి కూడా మానవులు తమ అనుభవాలు మరియు జ్ఞాపకాలను పాటలు, కథలు, బుర్రకథ రూపంలో మౌఖికంగా ఒకే ఒక తరం నుండి మరో తరానికి బదిలీ చేసుకుంటూ వచ్చారు. జానపద కళాకారులు స్థానిక వీరుల గురించి బుర్రకథలుకట్టి పాడేవారు. కుమార రాయలు, చిత్రదుర్గ నాయకులు, కెంపేగౌడ, టిప్పుసుల్తాన్, సంగొళ్ళి రాయణ్ణ, కిత్తూరు చెన్నమ్మ, సింధూర లక్ష్మణుడు, మెడోస్ టేలర్ మొదలగు వారి గురించి బుర్ర కథలు కట్టి పాడారు. ఐతహ్యం అనగా స్థళపురాణాలు, ప్రతి ఊరికి దానిదే అయిన స్థళపురాణముంటుంది. శ్రవణ బెళగొళ, బెంగళూరు, కొప్పళ, పట్టద కల్లు, గోకర్ణ, మైసూరు మొదలగు ఊర్ల పేర్ల వెనుక చాలా ఐతహ్యాలున్నాయి. అదే విధంగా ప్రతి గ్రామం, నగరాల వెనుక కూడా ఐత్యహ్యాలుంటాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


**పురావస్తు ఆధారాలు :**

పురావస్తు ఆధారాలు నాలుగు రకాలుగా విభజించబడ్డాయి.

1) శాసనాలు, 2) నాణేలు, 3) స్మారకాలు, 4) ఇతర అవశేషాలు.

పురావస్తు ఆధారాలు భూమి మీద మాత్రమేగాదు, భూగర్భంలో కూడా అణగియున్నాయి. భూమిలోపల గల అవశేషాలను వైజ్ఞానిక విధానాలు ఉపయోగించి త్రవ్వడం ద్వారా బయటికి తీస్తారు. దానినే త్రవ్వకాలు అంటారు. త్రవ్వకాల ఫలంగానే హరప్ప నాగిరికత వెలుగులోకి వచ్చింది. త్రవ్వకాల సందర్భాలలో నిర్మాణాల (కట్టడాలు) అవశేషాలు, శాసనాలు, నాణేలు, పాత్రల ముక్కలు(మట్టికుండల ముక్కలు), గాజులు, ముద్రలు, మణులు, ఎముకలు, లోహాలు, మొదలగునవి దొరుకుతాయి. వాటిని వివిధ వైజ్ఞానిక మార్గాలు వినియోగించుకుని, విశ్లేషిస్తారు.

**శాసనాలు :** శాసనం అనగా చెక్కచడినవి అని అర్థం. రాళ్ళు, బండలు, లోహాలు, దంతాలు, కాల్చిన మట్టి ఫలక మొదలైన దీర్ఘకాల మన్నిక వచ్చెడి వస్తువుల మీద శాసనాలు రాయబడేవి. ఆ నాటి ఘటనలతో పాటు నేరుగా సంబంధాలు కల్గి యుండుట వలన శాసనాలు ఎక్కువ విశ్వాసార్హం ఆధారాలయాయి. అశోకుని శాసనాలే భారత దేశంలో కనబడు ప్రారంభ (పురాతన) శాసనాలు. అశోకుని చాలా శాసనాలు బ్రాహ్మి లిపితో ఉన్నాయి. వాటి భాష ప్రాకృతమైనది. (సహజ మైనది). కన్నడ, తమిళు, తెలుగు, సంస్కృతం, ప్రాకృతి భాషలలో వేలాది శాసనాలు ఉన్నాయి. (బయటపడ్డాయి.) సముద్రగుప్తుని అలహాబాద్ స్తంభశాసనం, ఇమ్మడిపులకేశిగారి ఐహొళె శాసనం, ఖారవేల్‌గారి హాదిగుంప శాసనం మొదలగునవి వారి సైనిక సాధనలను వివరిస్తాయి. ఉత్తర మెరూరులోని శాసనాలు చోళుల గ్రామపరిపాలనలను తెలుపుతాయి. అవి మాత్రమేగాక అనేక రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, విద్యా, మత (ధార్మిక) విషయాలను శాసనాలు తెలుపుతాయి.



హల్మిడి శాసనం

**నాణెములు :** నాణెములు ఆకారంలో చిన్నవిగా ఉన్నప్పటికీ చాలా మహత్తర విషయాలతో కూడి యుంటాయి. వాటిని విడుదల జేసిన రాజు ఆధీనంలోని ప్రదేశాల వ్యాప్తి, పాలనా భాష, రాజుల బిరుదులు మరియు సాధనలు, రాజుల మతం, రాజ్య ఆర్థిక స్థితి, లోహసాంకేతిక జ్ఞానం మొదలగు విషయాలను అవగాహనచేసుకోవడంలో నాణేల పాత్ర మహత్వ మైనది. సముద్ర గుప్తుడు ఏడు రకాల బంగారు నాణేలు విడుదల చేశారు. వాటిమీద వున్న చిత్రాల ఆధారంగా సముద్ర గుప్తుడు సంగీత ప్రియుడిగావుండేవాడు. మరియు అశ్వమేధ యాగం జరిపాడని చెప్పబడుతున్నది. గౌతమి పుత్ర శాతకర్ణి నహపాణున్ని నాణేల మీదవున్న అతని పేరును తుడిచి పెట్టి



నాణేలు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

తన పేరు ముద్రించారు. దానివలన శాతకర్ణి సహపాణున్ని ఓడించినాడు. అనడానికి పుష్టి లభించినట్లువుంది. బెంగళూరులో రోమన్ నాణేలు దొరకడాన్ని గమనిస్తే, ఆ ప్రదేశం 2000 సంవత్సరాల పూర్వతు రోమ్ జతలో వ్యాపార సంపర్కం కల్గియుండేదని తెలుస్తోంది.

**స్మారకాలు:** స్మారకాలు, చరిత్ర రాయడానికి ప్రముఖ సాక్ష్యాలు రాజభవనాలు, దేవాలయాలు, కోటలు-బురుజులు, స్థంబాలు మొదలగునవన్నీ స్మారకాలే. మెహరోలిలోని ఉక్కు స్తంభం మరియు విజయపుర (బిజాపూర్) లోని గోల్ గుంబజ్ పిసుమాతు మొగసాలులు ఆకాలంనాటి విజ్ఞానం మరియు సాంకేతిక జ్ఞాన జ్ఞాపకాలకు సాక్ష్యాలు. తాజ్ మహల్ షాజహాన్ ప్రేమకథను చెప్పుతోంది. చిత్తోడఘుడ్ విజయ స్తంభం రాణాకుంభుని విజయాన్ని చాటుతోంది. అజంత, ఎల్లోరా, ఎలిఫెంటా గుహాల గోడ చిత్రాలు, ఉబ్బిన శిల్పాలు మొదలగునవి. ఆనాటి కాలంలోని కళానైపుణ్యం మరియు సాంకేతిక నైపుణ్యాలకు సాక్ష్యాలు. కర్నాటకలోని ఐహోళె మరియు పట్టద కల్లులోని దేవాలయాలు భారతీయ దేవాలయాల శిల్పకళల వికసనా విధానాన్ని పరిచయం చేస్తున్నాయి. నళందలోగల స్మారకాలు మరియు బీదర్‌లో గవాన్ కట్టించిన మదరసా శిల్పకళలు ఆనాటి కాలపు విద్యామహత్వాన్ని చాటుతున్నాయి. శ్రీరంగ పట్టణంలోని కోట రక్షణా సాంకేతిక జ్ఞాన నైపుణ్యాలను చూపుతున్నాయి. ఈ విధంగా స్మారకాలు పురాతన కాలంనాటి ధార్మికత, సాంకేతికత, వైజ్ఞానికత, సృజనశీలత మొదలైన వాటిమీద వెలుగు ప్రసరిస్తున్నాయి.

**ఇతర అవశేషాలు :** త్రవ్వకాలలో లభించిన మట్టి కుండల ముక్కలు, మణులు, ముద్రలు, లోహపుముక్కలు, మొదలైన అవశేషాల సహాయంతో ఆనాటి సమాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు ధార్మిక జనజీవనం మాత్రమే కాదు, వ్యాపార లేవాదేవీలు, ఆహార పద్ధతి, మొదలగువాటిని అర్థం చేసుకోవడం, త్రవ్వకాలలో లభించిన జైవిక (చనిపోయిన జంతువులు, పక్షులు మరియు వృక్షజాలం ) అవశేషాలను కర్బనం-14 విధానానికి లోబరచడం ద్వారా వాటి కాలాన్ని నిష్కర్ష (గుర్తించడం) చేస్తారు. త్రవ్వకాల వలన కలబురగి జిల్లాలోని సన్నతి మరియు దొడ్డబళ్ళాపురం సమీపంలోని రాజఘట్టలో బౌద్ధ వస్తువులు వెలుగులోని వచ్చాయి. తమిళునాడు లోని అరిమేడు మరియు పట్టణం అనుచోట్ల జరిగిన త్రవ్వకాలలో రోమ్ మరియు దక్షిణ భారతదేశాల మధ్య వ్యాపార సంబంధాల గురించి విపులమైన సాక్ష్యాలు దొరికాయి. ఈ విధంగా త్రవ్వకాలలో అవశేషాలు కాలగర్భంలో అదృశ్యమైన విషయాలను తెలుపుతున్నాయి.

***మీకివి తెలిసుండనీ***

*కార్బన్- 14 విధానానికి లోబరుచు అవశేషాలు జైవిక (వృక్షజాలం, జంతువులు, పక్షులు మొదలగునవి). శిలాజాలలో ఉండాలి. ప్రతి జీవిలో కూడా కార్బన్-12 మరియు కార్బన్-14 సమాన ప్రమాణంలో ఉంటాయి. జీవి చనిపోయిన తరువాత కూడా కార్బన్-12 అదే ప్రమాణంలో ఉన్నచో, కార్బన్-14 క్రమేణ క్షీణిస్తుంటుంది. అది 5700 సంవత్సరాలకు తన అర్థ భాగమంత క్షీణిస్తుంది. కార్బన్-12 మరియు 14ల మధ్య వ్యత్యాస ప్రమాణాన్ని ప్రయోగాల ద్వారా గుర్తించినచో, శిలాజాలు (అవశేషాలు) ఎన్ని సంవత్సరాల పాతలో లెక్కించవచ్చు. ఈ విధానం ద్వారా 10,000 సంవత్సరాల వెనుక వరకు అవశేషాలు కాలాన్ని గుర్తించవచ్చు.*

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

**I కింది ప్రశ్నలకు సహవిద్యార్థులతో చర్చించి, జవాబులివ్వండి.**

1. చరిత్ర కారులు చరిత్రను ఎలా రాస్తారు?
2. ఆధారం అనగానేమి? వాటిలో ఎన్నిరకాలున్నాయి?
3. ఏవైనా రెండు దేశీయ సాహిత్య గ్రంథాలను పేర్కొనండి.
4. ఎవరైనా ఇద్దరు విదేశీ సాహిత్య రచయితలను పేర్కొనండి.
5. చరిత రచనకు గల ఎక్కువ నమ్మదగిన ఆధారం ఏది?
6. చరిత రచనలో నాణేల ప్రాముఖ్యతను తెల్పండి.
7. స్మారకాలు ప్రాచీన కాలం నాటి ఏ విషయాల మీద వెలుగు ప్రసరింపచేస్తాయి?
8.

**II కార్యాచరణాలు**

1 ఉపాధ్యాయుల మార్గదర్శనంలో మీ ఊరి ఐతహ్యాలను (స్థళపురాణాలు) సేకరించి, పుస్తకంలో రాసి, మీ పాఠశాల గ్రంథాలయంలో ఉంచండి.

2 పర్యటన చేపట్టి చారిత్రాత్మక స్మారకాల విశేషతలను పట్టీ చేయండి.

**మీ కిది తెలిసుండనీ**

*చరిత్ర భాగంలోని తరువాతి పాఠాలలో క్రీ.పూ. మరియు క్రీ.శ. వాటికి బదులుగా సా.శ.పూ (సామాన్య శకం పూర్వం) మరియు సా.శ (సామాన్య శకం) అని ఉపయోగించ బడ్డాయి.*

✦✦✦✦✦

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అధ్యాయం - 2

# భౌగోళిక లక్షణాలు మరియు పూర్వ చరిత్ర భారత దేశం

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *భారతదేశం భౌగోళిక లక్షణాలు.*
- *భారతదేశం ఒక ఉపఖండం, ద్వీపకల్పం.*
- *భారతదేశం సరిహద్దు దేశాలు.*
- *పూర్వ చరిత్రకాలం దశలో మానవుని జీవన విధానం.*
- *పూర్వచరిత్ర కాలం దశలలో రాతి (శిలా) యుగాలు.*

©KTBS Not to be republished

ప్రపంచంలోని ప్రతి ఒక్క దేశం, జనసమూహం పైన, భౌగోళిక పరిసరాల ప్రభావం చూపాయి. మానవుని జీవనానికి అతని చుట్టు ప్రక్కల పరిసరాలకు దగ్గర సంబంధం ఉంది. కావున మానవ చరిత్రను తెలిసికొనుటకు భౌగోళిక పరిసరాల జ్ఞానం అత్యవసరమైంది. ఆసియాఖండం దక్షిణ భాగంలో విశాలమైన ప్రదేశాన్ని కలిగి ఉన్న భారతదేశం నిజానికి ఒక ఉపఖండం. మూడువైపుల సముద్రాలు ఒక వైపు భూభాగంచే ఆవరించ బడింది. కావున ఇది ద్వీపకల్పమైంది. ఇది ద్వీప కల్పంగా ఉంది. ప్రస్తుతం భారత దేశం పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, చైనా, నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, మయన్మార్ దేశాలను తన సరిహద్దులుగా కలిగి ఉంది. 29 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు ఒక దేశ రాజధాని (ఢిల్లీ) దీని వ్యాప్తిలో ఉన్నాయి.

భారత దేశ భౌగోళిక స్వరూపం ఉత్తరాన హిమాలయ పర్వత శ్రేణులును, సమతలమైన గంగా, సింధూ మైదానాన్ని, దక్షిణాన దక్కన్ పీఠభూమి, సముద్రతీర మైదానాలను కలిగిఉంది. ఉత్తరాన హిమావృతమైన పర్వతాలు ప్రపంచంలోనే అతి ఎత్తైన శిఖరాలను కలిగి ఉన్నాయి. భారతదేశ భద్రతను కాపాడుటలో ఇవి సహకరిస్తున్నాయి. ప్రాచీన భారతదేశం పై ఉత్తరాన హిమాలయ పర్వతాల ద్వారా జరిగిన విదేశీ దండయాత్రలు చాలా తక్కువ. భారతదేశ భూభాగాలలోనున్న బోలాన్, కైబర్ కనుమలద్వారానే విదేశీ దండయాత్రలు జరిగాయని చెప్పవచ్చు. సమతలమైన సింధూ, గంగా మైదానాలు అత్యంత సారవంతమైన ప్రదేశాలు ప్రాచీన నాగరికతలైన సింధూ, వేదకాలం నాగరికతలు ఇక్కడే ఉదయించాయి. కాలక్రమంలో ఈ సారవంతమైన ప్రదేశంపై అధికారంకోసం అనేక యుద్ధాలు జరిగాయి. సాధారణంగా ఎవరైతే సారవంతమైన గంగా మైదానం పట్టు సాధించారో ఆ రాజవంశీయులే చక్రవర్తులయ్యారు.


నర్మదానది భారతదేశాన్ని రెండుభాగాలుగా విభజించింది. అవి ఏవవనగా ఉత్తర భారత దేశంలోని ఎత్తైన ప్రదేశంలేదా మాళ్వాపీఠభూమి, దక్కన్ పీఠభూమి. ప్రాచీన కాలంలో మౌర్యులు, గుప్తులు, ఈ రెండు భాగాలను పరిపాలించారు. ఉత్తర, దక్షిణ భారతదేశం అనే విభజన సాంస్కృతిక వైవిధ్యతకు కూడా కారణ మైంది. భారతదేశ సముద్రతీరం వేలకొలది మైళ్ళుపొడువున $6100^0$ కి.మీ.టర్లాదాకా



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

విస్తరించింది. తూర్పు సముద్ర తీరాన్ని కోరమండల తీరం అనిపిలుస్తారు. పశ్చిమ సముద్రతీరాన్ని కొంకణ, మలబార్ తీరం అని అంటారు. అత్యంత ప్రాచీన కాలంనుండి ఇక్కడున్న అనేక రేవు పట్టణాలు రోమన్లను ఆకర్షించాయి. ఆకాలంలో విదేశీవ్యాపారం సాధారణంగా సముద్ర మార్గం ద్వారా జరిగింది. అందువల్ల రేవు పట్టణాల అభివృద్ధి సాధ్యపడి అది దక్షిణ భారతదేశంలో శక్తివంతమైన పాండ్య, చేర, చోళ, రాజ్యాల స్థాపనకు కారణమైంది.





Not to be republished ©KTBS



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వైవిధ్యతతో కూడిన భారతీయ భౌగోళిక పరిసరం ఇక్కడ జీవిస్తున్న జాతులపైన కూడా ప్రభావం చూపింది. అనేక జాతుల మధ్య భావనాత్మకంగా కలిసిపోయిన సంస్కృతి అన్ని వైవిధ్యతలను తనదిగా చేసుకుంది. భిన్నత్వంలోని ఏకత్వమే దీని జీవలక్షణం.




Not to be republished

**ప్రాక్ చరిత్ర కాలం లేదా చరిత్ర పూర్వకాలం :** మానవుడు లిపి కళను కనిపెట్టుటకు ముందు కాలాన్ని ప్రాక్ చరిత్ర కాలం అని అంటారు. ఈ కాలంలో భాష ఎదుగుదలను, లిపివాడుకను మనం చూడ లేక పోవుటంవల్ల దీనిని చరిత్రపూర్వకాలం అని అంటారు. ఈ కాలం చరిత్ర అధ్యయనానికి



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఎలాంటి లిఖిత ఆధారాలు మనకు లభించుటలేదు. అలాంటప్పుడు వారి జీవనాన్ని గురించి మనం ఎలా తెలిసికున్నాం? ఈ కాలం చరిత్రను అధ్యయనం చేసే శాస్త్రజ్ఞులను పురాతత్వ లేదా ప్రాచ్యవస్తు అధ్యయనకారులు అని పిలుస్తారు. ఈ కాలంలో మానవ జీవితం దేశదిమ్మరి జీవితం. వేట, ఆహార సేకరణలతో నిమగ్నమై ఉండేవాడు. ప్రాచ్యవస్తు అధ్యయనకారులకు ఆకాలంలో వేట, ఆహార సేకరణలతో నిమగ్నులైన జనులు తయారు చేసిన, ఉపయోగించిన కొన్ని పరికరాలు దొరికాయి. బహుశః అప్పటి ప్రజలు రాయి, కర్ర, ఎముకలతో తయారు చేసిన ఆయుధాలను వాడేవారు. కాలపరీక్షకు తట్టుకొని ఇప్పటికీ అధ్యయన ఆధారాలుగా మిగిలిఉన్నాయి. జంతువుల మాంసం, ఎముకలను చీల్చడానికి, చెట్ల బెరడులను, చర్మాన్నివొలవడానికి పళ్ళు, చెట్లువ్రేళ్ళను కోయడానికి రాతిపనిముట్లను వాడేవారు. మనిషి ఎముకను, కర్రను చేతి పిడులుగా వాడి వాటిని ఈటెలు, బాణాలుగా ఉపయోగించి వేటాడేవారు. చెట్లనునరికి వంట చెరుకుగా వాడటానికి, రాతినిగొడ్డలిగా ఉపయోగించుకున్నారు. గుడిసెను వేసుకోడానికి చెట్ల కొమ్మలను వాడి ఉండవచ్చు. చెట్ల కొమ్మలను కొన్ని ఆయుధాల చేతిపిడులుగా కూడా ఉపయోగించి ఉండవచ్చు.

**వీరు బ్రతుకుటకు ఏయే ప్రదేశాలను ఉపయోగించుకున్నారు ?**

వేట, ఆహార సంగ్రహణలతో జీవనాన్ని సాగించి మానవుల గుర్తులు భారతదేశంలో బింబెత్క, హుణసగి, కర్నూలు ప్రదేశాలలో లభించాయి. వేట, ఆహార సంగ్రహణలతో, నిమగ్నులైన మానవుల నివాస గుర్తులు ఇంకా వేర్వేరు ప్రాంతాలలో కూడా లభించాయి. ఇట్టిగుర్తులు నదుల, చెరువు గట్టులలో కనిపిస్తాయి. అంతేగాక ఈ కాలం మానవుల మనుగడకు రాతిపనిముట్లు అనివార్యమైనందువల్ల వారు తమ అవసరానికి తగిన రాళ్ళుదొరికే స్థలాలను తమ నివాసానికి ఎంచుకున్నారు. మానవుడు రాళ్ళను ఉపయోగించి పనిముట్లను తయారు చేశాడు. ఇటువంటి ప్రదేశాలను పారిశ్రామిక ప్రదేశాలు అని భావించారు.

ఇటువంటి పారిశ్రామిక ప్రదేశాలు ఎక్కడున్నాయి అనేది తెలుసుకోవడం ఎలా ? సాధారణంగా బండలు కనబడే కొన్ని ప్రదేశాలలో కొన్నిరాతిపనిముట్లను మనం చూడవచ్చు. బహుశః పనిముట్లను తయారు చేసేటప్పుడు కొన్నిటిని మానవుడు వదలిపెట్టి ఉండవచ్చు. అంతేగాక అలా పనిముట్లను తయారు చేసే సందర్భాలలో మిగిలిన రాతి ముక్కల రాశులు కూడా నివాసస్థలాల చుట్టు ప్రక్కల లభించాయి. మానవుడు ఇట్టి ప్రదేశాలలో అనేక సంవత్సరాలపాటు నివసించి ఉండవచ్చు. ఇట్టి ప్రదేశాలను జననివాస, పారిశ్రామిక ప్రదేశాలు అని పిలిచారు.

**నిప్పు గురించి పరిజ్ఞానం**

కర్నూలు దగ్గర గుహలలో బూడిద గుర్తులు లభించాయి. ఇవి నిప్పును గురించిన ఆనాటి మానవుల జ్ఞానాన్ని దాని వాడుకను సూచిస్తాయి. నిప్పును అనేక కారణాలకు ఉపయోగించి ఉండవచ్చు. ఆహారం తయారు చేసుకొనేందుకు, వెలుతురుకోసం, అడవి జంతువులను బెదరించడానికి, నిప్పును ఉపయోగించేవారు.

**గుహలలో కనిపించే రేఖా చిత్రాలు**

శిలాయుగం మానవులు నివసించిన అనేక గుహలలో మనం కొన్ని రేఖా చిత్రాలను చూడవచ్చు. ఈ రేఖా చిత్రాలను ఆనాటి, మానవులు గుహల గోడలమీద, బండలమీద చిత్రించినది ఈనాటికీ మనం చూడవచ్చు. ఇటువంటి కొన్ని చిత్రాలను మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, కర్నాటకలలోని కొన్ని గుహలలో మనం చూస్తున్నాం. ఈ రేఖా చిత్రాలలో అడవి జంతువులు, వేట దృశ్యాలు అందంగా చిత్రింపబడ్డాయి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**వాతావరణం లో మార్పు**

దాదాపు 12000 సంవత్సరాల క్రితం విశ్వవ్యాప్తంగా వాతావరణంలో మార్పు వచ్చిందని భావించబడింది. భూమి ఉష్ణోగ్రత పెరిగి కొన్నిచోట్ల పచ్చిక బయళ్ళు పెరగడానికి కారణమైంది. ఇంతకు ముందు ఎప్పుడూలేనంత పరిమాణంలో పశువక్ష్యాదులసంతతి వృద్ధి చెందింది. జింక, మేక, గొర్రె మొదలగు జంతువులు ఈ పచ్చిక బయళ్ళలో జీవించాయి . వీటిని వేటాడి జీవిస్తున్న మానవుడు వాటి స్వభావం, ఆహార పద్ధతి, సంతానం గురించి తెలుసుకున్నాడు. కాలక్రమంగా కొన్నిటిని, పెంచటం ప్రారంభించాడు. పశుపోషణ, ఈ రకంగా ప్రారంభమైంది. అప్పుడే నదులలోను, సరస్సులలోను, చేపలు పట్టడం నేర్చుకున్నాడు. ఆహార ధాన్యాలనిచ్చే కొన్ని గడ్డి జాతులు కూడా ఈ కాలంలోనే సహజంగా పెరిగాయి. ఈ గడ్డి జాతులునుంచి లభించిన బియ్యం, గోధుమలు, బార్లీ వంటి వాటిని ఆహారంగా ఉపయోగించడాన్ని మానవుడు తెలిసికున్నాడు. కాలక్రమంగా వాటిని పండించడం కూడా నేర్చుకున్నాడు.

మనం తెలిసికున్న ఈ కాలఘట్టాన్ని పురాతత్వశాస్త్రవేత్తలు వివిధపేర్లతో పిలిచారు. దీనిలో అత్యంత ప్రాచీన కాలాన్ని పాతరాతియుగం. అని పిలిచారు. ఇది దాదాపు 2 మిలియన్ల సంవత్సరాలనుండి 12 వేల సంవత్సరాల వరకు ఉన్నకాలం. ఈ దీర్ఘ కాలాన్ని ఆది, మధ్య, అంత్య శిలాయుగాలని మూడు భాగాలుగా విభజించారు.



**ఆయుధాలు**


సుమారు 12,000 సంవత్సరాల నుంచి 10 వేల సంవత్సరాలవరకు ఉన్న కాలాన్ని మధ్యరాతియుగం అంటారు. ఈ కాలం పరికరాలు సాధారణంగా అతి చిన్నవిగా ఉన్నందువల్ల వాటిని సూక్ష్మరాతి పరికరాలు అని అంటారు. ఈ రాతి ఆయుధాకు మానవుడఎముక కర్రపిడులను బిగించి రంపం, గొడ్డలి మొదలైనవాటిని వాడేవాడు. వీటితోపాటుగా పాత ఆయుధాలు కూడా ఉపయోగించేవాడు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పూర్వ చరిత్రకాలం రేఖా చిత్రాలు




కొత్తరాతియుగం సుమారు 10వేల సంవత్సరాల క్రితం ప్రారంభమైంది. ఈ కాలం రాతిఆయుధాలు మొదటి వాటికన్నా భిన్నమైనవి. ఇవి మెరుస్తూ, పదునైన అంచుకలిగి ఉండేవి. కందమూలాలను త్రవ్వితీయడానికి, ఆహారధాన్యాలను పిండి చేయడానికి రాతిపనిముట్లను ఉపయోగించారు. తిరుగలి వాడుకలోనికివచ్చింది. ఈ కాలపు కొన్ని మట్టి పాత్రలు లభించాయి. కొన్నింటిని అలంకరించారు. మట్టికుండలను ఆహారధాన్యాలు సేకలరణకు వాడారు. వీటిలో బియ్యం, గోధుమలు, మొదలైన ఆహార ధాన్యాలను వండేవారు. ఈ కాలం మానవుడు బట్టలు నేయడం నేర్చుకున్నాడు.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1 భారతదేశం ఒక ____________ ద్వీపం

2 బూడిద గుర్తులు ____________ గుహలలో లభించాయి.

3 మధ్యరాతియుగం పరికరాలను ____________ అని అంటారు.

**II ఈ కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.**

1 భారతదేశం భౌగోళిక స్వరూపాన్ని క్లుప్తంగా తెల్పండి.

2 భారతదేశం పై విదేశీ దండయాత్రలు ఏ కనుమల ద్వారా జరిగాయి ?

3 పాక్ చరిత్ర కాలం అనగానేమి ?

4 పశుపాలన, పాలఉత్పత్తి ఎలా ప్రారంభమైంది ?

5 చరిత్ర పూర్వకాలాన్ని పురాతత్త్వ శాస్త్రవేత్తలు వివిధ పేర్లతో పిలిచారు, అవి ఏవి ?

**III కార్యాచరణాలు**

1. ఏదైనా ఒక గుహను దర్శించి, దానిని గూర్చి ఉపాధ్యాయుల ద్వారా ఎక్కువ విషయాలను తెలిసికోండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# అధ్యాయం-3

# భారతీయ ప్రాచీన నాగరికతలు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *భారతీయ ప్రాచీన నాగరికతలు.*
- *మొదటి నగరీకరణం, ప్రత్యేకనగర ప్రణాళిక, నగర జీవనం, నగరాల పతనం.*
- *వేదాల అభివృద్ధి, రకాలు, వేదకాలం, మధ్యవేదకాలంలో జనజీవనం.*

## సంచార జీవనం స్థిరజీవనంగా మారినపుడు

పురాతత్వ శాస్త్రవేత్తలు కొన్ని స్థలాలలో గుడిసెలు, ఇళ్ల గుర్తులను కనుగొన్నారు. ఇప్పటి కాశ్మీరులోని 'బుర్జహాం' అనే ప్రాంతంలో నేలమాళిగను గుర్తించారు. అప్పటి జనులు భూమిలోపలికి రంధ్రం త్రవ్వకొని దానిలో నివసించేవారు. ఆ రంధ్రంలోపలికి వెళ్ళేందుకు మెట్లుండేవి. చలి, క్రూరమృగాలనుండి రక్షించుకునేందకు వారు ఇలా చేసుకున్నారు. ఈ నేలమాళిగల బయట, లోపల మట్టి పాత్రలు దొరికాయి. వీటిని వంట చేసుకునేందుకు ఉపయోగించేవారు.

ఇరాన్‌కు పోవుమార్గమైన బోలన్ కనుమలోని సారవంతమైన మైదాన సమీపంలో 'మెహర్‌గర్' అనే ఆవాస ప్రాంతం ఉంది. మెహర్‌గర్‌లోని ప్రజలు బార్లీ, గోధుమలు పండించుట, గొర్రెలు, మేకలను, పెంచుట, మొట్టమొదట నేర్చుకున్నారు. ఈ మెహర్‌గర్ మన గమనానికి వచ్చిన, మనకు తెలిసిన మొట్ట మొదట పల్లె. ఇక్కడి ప్రజలు ఇళ్ళల్లో నివసించేవారు. కొన్ని ఇళ్ళల్లో నాలుగు, అంతకన్నా ఎక్కువ గదులుండేవి ప్రాణుల అవశేషాలే కాక్కుండా కొన్ని సమాధాలు స్థలాలు ఇక్కడ కనిపించాయి. ఇక్కడ ప్రాణుల అవశేషలతోపాటు మరణించిన జంతువులను కూడా పాతి పెట్టేవారు.

## మొదటి దశ నగరీకరణం

సుమారు 150 సంవత్సరాల క్రితం పంజాబ్‌లోని సింధూనదీలోయ ప్రాంతంలో తొలిసారిగా రైలుమార్గం నిర్మిస్తున్నప్పుడు అక్కడి ఇంజనీయర్లు ప్రాచీన హరప్పా అనేని వాసస్థలాలను కనుగొన్నారు. వారికి అది మంచి ఇటుకలతో కూడిన దిబ్బలాగా కనబడింది. ఆ దిబ్బలో దొరికిన ఇటుకలను వారు రైలుమార్గ నిర్మాణానికి ఉపయోగించారు. ఈ విధంగా ఆ దిబ్బలో పూడుకు పోయిన అనేక కట్టడాలు కనుగొనబడ్డాయి.

సుమారు 90 సంవత్సరాల క్రితం పురాతత్వ శాస్త్రవేత్తలు హరప్పా నగరాన్ని కనుగొన్నారు. అది ఒక ప్రాచీనగరమని వారు నిశ్చయించుకున్నారు. దాని చుట్టుప్రక్కల కనబడిన ఇతర జనావాసాలకు అంతకుముందు కనబడిన జనావాసాలకు పోలికలున్నందున వాటి నన్నింటిని కలిపి 'హరప్పానాగరికత' అని పిలిచారు. ఈ నగరాలన్ని సుమారు 4600 సంవత్సరాల పురాతన కాలానికి చెందినవని భావించారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## నగరాల విశిష్టత




కాంశ్యనర్తకి ప్రతిమ

కాంశ్యనర్తకి ప్రతిమ హరప్పానగరాలలో రెండు లేదా అంతకన్నా ఎక్కువ భాగాలను మనం చూడవచ్చు. పశ్చిమ భాగం చిన్నదిగా ఉండి ఎత్తైన ప్రదేశంలో ఉంది, దానిని పురాతత్వ శాస్త్రవేత్తలు కోట అని అన్నారు. సామాన్యంగా తూర్పు భాగం విశాలంగా ఉండి, పల్లపు ప్రదేశంలో ఉంది. దీనిని దిగువ గ్రామం అన్నారు. ప్రతి భాగంచుట్టూ కాల్చిన ఇటుకలతో గోడకట్టారు. ఇటుకలు ఒకదానితో ఒకటి కలిసిపోయే రీతిలో పేర్చినందువల్ల గోడలు చాలా బలంగా ఉన్నాయి.



మానవుని భగ్నవిగ్రహం



మొహంజోదారో మహాస్నానవాటిక

కోటలోపల గమనార్హమైన కట్టడాలు ఉండేవి. మరొక పట్టణమైన మొహంజొదారోలో ఒక కొలను నిర్మించారు. దీనిని విద్వాంసులు స్నానవాటిక అన్నారు. కొలను నీరు వృథాకాకుండా దీనిని కాల్చిన ఇటుకలతో నిర్మించారు. ఈ కొలనుకు రెండువైపులా మెట్లుండి చుట్టూ గదులున్నాయి. దీనికి నీటిని బహుశః బావినుండి సమకూర్చేవారు. ఉపయోగించిన తర్వాత ఆ నీటిని బయటకు వదిలేవారు. ఈ కొలనులో ముఖ్యమైన వ్యక్తులు ప్రత్యేక సందర్భాలలో స్నానం చేయుచుండేవారని తెలుస్తుంది. ఇతర నగరాలైన కాలిబంగన్, లోథాల్‌లలో సువ్యవస్థితమైన సేకరణ గదులను నిర్మించారు.

## నగరప్రణాళిక

నగరం పల్లపు ప్రదేశంలోనున్న దిగువ గ్రామం జననివాస ప్రదేశంగా ఉండేది. దానిని చక్కని వ్యవస్థితమైన రీతిలో నిర్మించారు. క్రమబద్ధమైన ఇళ్ళు, వీధులు, మురుగునీటి కాలువలను ఇక్కడ చూడవచ్చు. సాధారణంగా ప్రజలు ఒకటి లేదా రెండు అంతస్థుల ఇళ్ళలో ఉండేవారు. ఇళ్ళు ఇటుకలతో కట్టబడి వాటిగోడలు దృఢంగా ఉండేవి. ఇంటిలోపలిప్రాంగణం చుట్టూ గదులుండేవి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఇంటి ద్వారం దారివైపు ఉండేది. కిటికీ లేవీ దారివైపుకు ఉండేవికావు. ఇళ్ళల్లో స్నానంగదులుండేవి. కొన్ని ఇళ్ళల్లో బావులుండి వాటినుండి నీరు లభించేది. నగరాలు భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థను కలిగి ఉండేవి. మురుగునీటి కాలువలను ఇటుకలతో నిర్మించి రాతి పలకలతో మూసేవారు. ఇంటి మురుగునీటి కాలువను తూముద్వారా భూగర్భ మురుగునీటి కాలువతో కలిపేవారు. ఇంటి వాడుక నీరు, స్నానం నీరు తూముద్వారా మురుగు కాల్వలోచేరేవి. మురుగు కాల్వలను కాలకాలనికి శుభ్రపరచేందుకు అక్కడక్కడ రంధ్రాలను నిర్మించేవారు.

### నగర జీవనం

కట్టడాలు కాకుండా అక్కడ లభించిన వాటిలో మనం లోహాలు, విలువైన రాళ్ళను చూడవచ్చు. వాటిలో ఎక్కువగా మణులు, ముద్రలు దొరికాయి. నగరం స్పష్టమైన పాలన వ్యవస్థను సూచిస్తుంది. ఖరీదైన లోహాలను, విలువైన రాళ్ళను చూడవచ్చు. పూసలను, ఆభరణాలను వీరు ఉపయోగించేవారు. మణులను సాధారణ జనులు వాడి ఉండవచ్చు. ఇక్కడ లభించిన ముద్రలమీద మనకు తెలియని ఏదో లిపి ఉంది. అక్షరాస్యులకు ఇక్కడేమి కొరతలేదు అని అనుకోవచ్చు. అందువలన వేలాది ముద్రలమీద లిపిని ముద్రించటం సాధ్యమైంది.

హరప్పానాగరికత ప్రజలు వ్యవసాయం, వ్యాపారాలను అవలంభించారు. గోధుమ, బార్లి, పెసలు, ఆవాలు వీరి ముఖ్య పంటలు. ప్రత్తిని పండించి బట్టలు తయారు చేయటం కూడా వీరు నేర్చుకున్నారు. కొన్ని నగరాలు నది ఒడ్డున ఉండటంవల్ల వీరికి నిటిపారుదల తెలుసునని అనుకోవచ్చు. వీరు ఆంబోతులను ఆవులను, గేదెలను, మేకలను గొర్రెలను, కుక్కలను, కోళ్ళను పెంచేవారు. ఎద్దులను బరువును మోయడానికి వియోగించేవారు. వ్యవసాయంతోపాటు, వ్యాపార, వాణిజ్యాలు, ప్రముఖ స్థానాన్ని పొందాయి. ఈ నగరాలు గ్రామీణ సంస్కృతి గల ప్రాంతాలలో వ్యవహారం నడిపేవి. బెలూచిస్తాన్, ఎoeరాష్ట్రం దక్కన్‌లోని కొన్ని ప్రాంతాలు వాటిలో కొన్ని మెసపాటేమిOEటాలో లభించిన సింధూ నాగరికతకు చెందిన కొన్ని ముద్రలు, ఈ ప్రదేశంతో ఉన్న సంబంధాన్ని సూచిస్తున్నాయి.

### నగరాల పతనం

సుమారు 4000 సంవత్సరాల క్రితం ఇక్కడి వ్యవస్థ మార్పుచెందటం మొదలైంది. హరప్పా చుట్టూ ఉన్న గోడలను మరింత భద్రంగాకాపాడారు. ఈ నగరం చివరి రోజులలో దాని పడమట ద్వారాన్ని పూర్తిగా మూసివేశారు. సింధూనగరాల పాలనా వ్యవస్థపై ఒత్తిడి ఎక్కువయింది. మొహంజోదారోలోని విశాలమైన గదులు ఇప్పుడు చిన్నవైపోయాయి. పెద్ద పెద్ద కట్టడాలు ఇప్పుడు కుటీరాలుగా మారాయి. నగర ప్రణాళికగాని, రహదారుల ప్రణాళికగాని వ్యవస్థితంగా ఉండేవికావు.

చరిత్రకారులు నగరాల పతనానికి అనేక వివరణలు ఇచ్చారు. ఎండిపోయిన నదులు, ప్రవాహదిశను మార్చుకున్న నదులు, దీనికి కారణమని అన్నారు. ఇంకాకొంతమంది అరణ్య నాశనం, దీనికి కారణమని అన్నారు. వరదలు కూడా వీటి నాశనానికి కారణమై ఉండవచ్చు. సింధూ, పశ్చిమ పంజాబులోని కొన్ని ప్రాంతాల ప్రజలు ఆ ప్రదేశాలను వదిలి తూర్పు, దక్షిణ ప్రాంతాలకు వలసపోయి ఉండవచ్చు. గుజరాతిలోని లోథాల్ నగరంలో ఈ నాగరికత అనేక సంవత్సరాలపాటు, కొనసాగింది.



Downloaded from https:// www.studiestoday.com

©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

తరువాత అది ఆ తర్వాతి కాలపు సంస్కృతిలో కలిసిపోయింది. ఏమైనాగాని సింధూ నాగరికత భారతీయులకు గర్వకారణం. అంతేగాక మన సాంస్కృతిక మూలాలకు మకుట ప్రాయంగా ఉంది.

**వేదకాలం :**

వేదాలను ఆర్యులు రాశారు. వారు దక్షిణ రష్యాలోని యూరల్ పర్వతాలలోగల ఏటవాలు ప్రదేశాలలోనున్న ఆది ఇండో యురోపియన్ సంచార జాతికి చెందినవారు. మధ్య ఆసియా ద్వారా ఇరాన్ పీఠ భూమికి వచ్చిన ఈ సంచారజాతులకు చెందిన కొన్ని గుంపులు ఆఫ్ఘన్నిస్తాన్ దాటి పంజాబ్ ప్రదేశానికి వలసలు వచ్చి స్థిరపడ్డారు అని భారతీయ విద్యా భవనం ప్రకటించిన "ది హిస్టరి అండ్ కల్చర్ ఆఫ్ ది ఇండియన్ పీపుల్" పుస్తకాల శ్రేణిలోగల మొదటి సంపుటంలో ప్రసిద్ధ చరిత్రకారుడైన B.K. ఘోషి అభిప్రాయపడ్డారు. ఈ గుంపులు నిర్మించిన సంస్కృతిని వేదాల ఆధారంగా అర్థం చేసుకుని, వాటిని వైదిక సంస్కృతిగా పేర్కొనబడింది. వేదాల కాలాన్ని క్రీ.పూ. 500 నుండి క్రీ.పూ. 700 మధ్య కాలంగా గుర్తించబడింది. దానిని రెండు భాగాలుగా విభజించబడింది. మొదటి భాగం ఋగ్వేదకాలం లేదా రెండవ భాగం ఉత్తర ఋగ్వేద కాలం లేదా తరువాతి వైదికకాలం, దాని కాలం సుమారు క్రీ.పూ. 1000 నుండి 700 అయితే, వేదాలు ఆ కాలంలో లిఖిత రూపంలో రాయబడలేదు. అవి ప్రారంభంలో మౌఖికంగా అభివృద్ధి చెంది, తరువాతి కాలంలో కావలసినంత మార్పులతో లిఖిత రూపంలోనికి వచ్చాయి.

**వేదాలు నాలుగు** : ఋగ్వేదం, సామవేదం, యజుర్వేదం మరియు అథర్వణ వేదం. వేదాలు ముఖ్యంగా ప్రకృతి ఆరాధన, యాగ యజ్ఞాదులు, మాటవిద్య మొదలగు వాటి గురించి సేకరించబడ్డాయి. వాటిని కూర్పు లేదా సంహిత (వేదాలలో సేకరించిన భాగం) అని పిలువబడింది. ప్రతి కూర్పుకు ధార్మిక ఆచరణల గురించి వివరాలు ఇచ్చేటటువంటి "బ్రాహ్మణుడు" అను పాఠాలున్నాయి. ప్రతి బ్రాహ్మణుడు ఒక అరణ్యకం మరియు ఉపనిషత్తు తో కూడియుండి, అడవులలో నివసిస్తున్న ఋషులకు అవసరమైన అతీంద్రియ ఉపదేశాలు అరణ్యకాలలో ఉన్నాయి. ఉపనిషత్తులు తత్వజ్ఞాన ఆలోచనలోని గ్రంథాలు. ఉపనిషత్తులు వేదకాలంలోని భారతీయుల బౌద్ధిక ప్రభుద్ధతకు గొప్పతనానికి సాక్ష్యాలు.

**ఋగ్వేద కాలం :**

వేదాలలో ఋగ్వేదం మొదటిది. దాని భాష, అందులో వచ్చెడి భౌగోళిక మరియు సామాజిక సన్నివేశాలు దానిని పుష్టీకరిస్తున్నాయి. ఋగ్వేదంలో 1028 సూక్తులు లేదా స్తుతిగీతాలున్నాయి. అవి 10 మండలాలు (పర్వాలు)గా విభజించబడ్డాయి. ఇవన్నియు ఒకేకాలంలో రాయిబడినవికావు. ఋగ్వేదంలోని ప్రారంభ పాఠ్యం మరియు చివరి పాఠ్యం అమరికల మధ్య 500 సంవత్సరాలంత దీర్ఘకాలం ఉంది అని చరిత్రకారులు చెప్పుతున్నారు.

ఋగ్వేద భాష ఇండో - యూరోపియన్ భాషా కుటుంబానికి చెందినది. ఋగ్వేదంలో ప్రస్తావించబడిన భౌగోళిక సరిహద్దు ఆఫ్ఘనిస్తాన్‌లోని హిందూ కుశ్ పర్వతాలనుండి, గంగా-యమునా దో-అబ్ (రెండు నదుల మధ్య ప్రదేశం-ఇప్పటి ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర పశ్చిమ భాగం.) వరకు మరియు కాశ్మీర్ నుండి సింధ్‌కు చెందిన సరిహద్దుల మధ్యలో వున్నట్లు పరిగణించబడింది.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**సామాజిక వ్యవస్థ** : భారతదేశానికి వచ్చిన ప్రారంభంలో ఆర్యులలోగల ప్రముఖ సామాజిక వర్గాలనగా సంపన్నులు, పురోహితులు మరియు సామాన్య ప్రజలు. కుల ప్రజ్ఞ దీనిని కలిగిలేదు. ఋగ్వేదంలోని పదవ (సుమారుగా క్రీ.పూ. 1000లలో) మండలంలో వచ్చె పురుష సూక్తంలో క్రొత్త సామాజిక వ్యవస్థ రూపుచెందిన చిత్రణం లభించింది. దీని ప్రకారం దేవతలు (gods) సృష్టించిన ఆదిపురుషుని నోరే బ్రాహ్మణులయ్యారు. బాహువులో క్షత్రియులయ్యారు, తొడలు వైశ్యులయ్యారు మరియు పాదాల నుండి శూద్రులు పుట్టారు. దీని ద్వారా జాతి (కులం) సృష్టికి దైవీకం మరియు పురాణ ఆధారాలను నేపథ్యంగా ఒదిగించు ప్రయత్నం చేపట్టబడింది. ఇందులో వర్ణం అను పదంలేదు. తరువాతి వేదాలలో నాలుగు వర్ణాల ప్రస్తావం ఉంది. మొదటి మూడు వర్ణాలు పాలనకు సంబంధించిన, పౌరోహితం మరియు వ్యాపార వృత్తులు చేసేవారు. అలాగే హక్కులు కల్గియుండిరి.

నాల్గవ వర్ణమైన శూద్రుడు అనునది ఋగ్వేద కాలం చివరి దశలో చేర్చబడింది. ఈ వర్ణంలో స్థానిక సంచార జాతులవారైన దస్యులు, పాణిలు మరియు దాసులు. ఆర్యులు అక్కడి స్థానిక సంచారజాతుల వారైన దాసులు మరియు దస్యుల మీద విజయం సాధించిన తరువాత వారిని బానిసలుగా పనిచేయించుకోవడం ప్రారంభించారు. యుద్ధాలలో గెలిచి, దానినుండి వచ్చిన సంపద పంపకంలో వ్యత్యాసాలు ఏర్పడి, సామాజిక తారతమ్యాలు పెరిగాయి. వాటితోపాటు విస్తరిస్తున్న వ్యవసాయం మరియు ఇతర పెట్టుబడులను ఉన్నత వర్గాలవారు కల్గియుండిరి. పై మూడు వర్ణాలకు పనిజేయడం శూద్రుల కర్తవ్యమని, వారి మీద వేయబడింది. పితృ ప్రధాన కుటుంబం ముఖ్యమైన సామాజిక అంశంగా వుండేది.

**ఆర్థిక వ్యవస్థ** : ఋగ్వేద కాలంలోని ప్రజలు ప్రాథమికంగా పాడి పరిశ్రమలో నిమగ్నమయ్యారు. ఋగ్వేద నిర్మాతల దృష్టిలో సంపద అనగా ప్రధానంగా గుర్రాలు, పశువులు, ఒంటెలు మరియు గొర్రెలు. అయిననూ ఋగ్వేదంలో సాగుచేసిన భూమిని సంపదలో ఒక భాగమని పరిగణించబడింది. వ్యవసాయం ఒక వృత్తిగా రూపు చెందిన దానిని గురించి వివరాలున్నాయి. ఎవరైనా భూమిని వశపరచుకోనేటట్లువుండేది. దాని యాజమాన్యతనం పొందవలసి వుండేది. భూమిదున్నడానికి, నీరు తోడి కట్టడానికి మరియు బండ్లు లాగడానికి అలాగే వ్యవసాయం విస్తరించడానికి పశువుల మహత్వం పెరుగుతూ వచ్చింది. వాటినుండి పాలు, మాంసం, ఉపయోగం కూడా ఉండేది. మొత్తానికి ఈ పశువుల మందలు ఎక్కువగా పొందవలసిన పరిస్థితి నిర్మాణమైంది. దానివలన గోమాళములు (గడ్డి భూములు) ఉనికిలోనికి వచ్చాయి.

ఇనుము గురించి అప్పటికి తెలియదు. అయితే లోహాలు కరిగించడానికి ఎండిన మరియు సంస్కరించిన వృక్ష జాలాన్ని బొగ్గుగా ఉపయోగించేవారు. మిశ్రమలోహమైన కంచును 'అయస్' అనేవారు. మట్టి కుండల గురించి దాఖలాలున్నాయి. కుమ్మరి గురించి దాఖలాలులేవు. ఋగ్వేదంలో చేనేత, వడ్రంగి మొదలగు చేతివృత్తుల గురించి దాఖలాలు కేవలం ప్రాసంగికంగా వచ్చాయి. ఋగ్వేదంలో 'పణిలు' అను పదం చాలాసార్లు వచ్చింది. దానిని సంపన్నుడైన స్థానిక సంచార జాతుల వారిని గుర్తించడానికి ఉపయోగించబడింది. వారికి వ్యవసాయం గురించి అవగాహనం ఉండేది.

ఋగ్వేదంలో సాగుచేసిన పొలాలను క్షేత్రం అని దున్నెడి కార్యాన్ని వ్యవసాయం అని పిలువబడింది. క్రీ.శ. 11వ శతాబ్ధంగా అంటున్న స్వాత్ లోయలోని అలి గ్రామంలో దున్ని దుక్కి చేసిన



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పొలం గుర్తించబడింది. నీరుతోడు రాతి కవిలును చక్రం ఉపయోగించి బావినుండి నీరుతోడు కొయ్య బానను గురించి దాఖలా ఉంది. నాగలి మరియు బండ్లను లాగడానికి ఎద్దులను ఉపయోగిస్తున్న అనుభవం ఆధారంగా, వాటిని కవిలు మరియు పగ్గం సహాయంతో నీటిని పైకితోడి లోతైన కాలువలను ప్రవహించడానికి ఉపయోగించేవారు. ఈ సాంకేత జ్ఞాన అభివృద్ధివలన అప్పటివరకు నదీకాలువల ప్రక్క స్థళాలకు పరిమితమైన వ్యవసాయం, ఎక్కువ భూగర్భ జలస్థాయి గల ప్రదేశాలకు వ్యాపించడానికి అవకాశం కల్గింది. ఋగ్వేదంలో విత్తనాలు ఎత్తడానికి నేల లోపలికి వేసేదాని గురించి మరియు పండిన ధాన్యాల గురించి ధాఖలాలున్నాయి. యవ అనునది 'బార్లి' గా గుర్తించబడింది.

**రాజకీయ వ్యవస్థ :** ఋగ్వేదంలో 'గ్రామం' దాఖలావుంది. గ్రామాలలో సంచార జాతులవారు నివసించేవారు. సంచార జాతివారు ముఖ్యంగా రాజన్ లేదా రాజు ఉండేవారు. రాజుల పేర్లు నిర్దిష్ట సంచార జాతివారికి సంబంధించినది. ఒక సంచార జాతిలో ఒకటి కంటే ఎక్కువమంది రాజులు వుండి వుండవచ్చు. రాజుల ఉనికి వంశపారంపర్యంగా ఉండేది. పురుష వంశావళి యొక్క తృక్షి మరియు భరత వంశస్తుల 'సుధాస' దానికి ఉదాహరణ.

రాజకీయ కార్యాచరణాలలో ఆర్యేతరులు సంచార జాతుల వారైన దస్యులు, పాణిల మీద ఆర్యులు జరిపిన ఆక్రమణలు మరియు సంచార జాతుల ఆధిపత్యం ముఖ్య విషయాలయ్యాయి. ఋగ్వేద దస్యులు, పాణిలు అమానుషులు. అన్య ప్రతస్థులు మరియు అమాత్యులుగా చెప్పబడింది. ఆర్య మరియు అర్యేతరుల ఈ ఘర్షణల గురించి ఋగ్వేదంలో ప్రస్తావాలున్నాయి.

రాజు చుట్టూ సర్వజనులు కలిసే అర్థంలో 'సభ' మరియు 'సమితి' అను శబ్దాల దాఖలావుంది. ప్రజల మీద అధికారం చలాయించేవారిని క్షత్ర అనేవారు. సైనికులు లేదా పోరాడేవారిని 'యోధులు' అనేవారు. క్షత్రియ పదం అప్పటికి వినోయోగంలోనికి రాలేదు. రాజులు, సంపన్నులు అధికారాలు కల్గియుండేవారు. వారు పురోహితులకు అపారంగా పశువులు, గుర్రాలు, బంగారం మరియు వ్యవసాయ ఉత్పత్తులు కానుకగా ఇచ్చేవారు. పశువులు గొర్రెల కొరకు దాడులు లేదా కలహాలు జరిగేవి. అలాంటి దాడులనుండి విజయం సాధించిన వారి సంపద పెరగడం తోపాటు , బందీలు కూడా దొరికే వారు.

**ధార్మిక వ్యవస్థ :** ధార్మిక వ్యవస్థకు ప్రధాన కేంద్రం యజ్ఞం. యజ్ఞంలో దేవతలను తృప్తిపరచడానికి జంతు బలులు ఇచ్చేవారు. ముఖ్యంగా రెండు ఉద్దేశ్యాలను తీర్చుకోవడానికి యజ్ఞం నెరవేర్చబడేది. ఉత్తమ వర్షం-పంటలు మరియు శత్రువులైన దస్యు సంచార జాతులను సంహరించడానికి ఇంద్రాధి దేవతల సహాయం పొందడానికి ఆర్యులు యజ్ఞాలు చేసేవారు.

యజ్ఞాలు జరిపించు పురోహితులను 'హోతర్' అని పిలిచేవారు. అందులో మంత్రాల ఉచ్చారణ మరియు 'సోమ' పాన సేవనం ఉండేది. ఆర్య మతంలో మూర్తి (విగ్రహ) పూజ లేదు. మానవుడు జంతువు లేదా ఇంకేదైనా సంకేతాలు ఉపయోగించేవారు కాదు.

ఋగ్వేదంలో నిప్పుకు చాలా ప్రాముఖ్యతవుండేది. అగ్నిని గురించి సమారు 200 శ్లోకాలున్నాయి. ఇంద్రుడు వర్షం కురిపిస్తాడు. ఆర్యుల శత్రువులను, దస్సు మరియు దాసులను నాశనం చేస్తాడు. సోమరసాన్ని విపరీతంగా త్రాగుతాడు. కోణాలు (నాలుగు కాళ్ళ పెద్ద జంతువు) తింటాడు మొదలగు సుమారు 250 శ్లోకాలను ఇంద్రునికి అర్పించబడ్డాయి. విష్ణువుకు ఇంకా అలాంటి మహత్యం రాలేదు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

తరువాత రుద్రుడు ఋగ్వేదంలో శివునిగా కనబడుతాడు. ఋగ్వేదంలో జన్మాంతర నమ్మకాల గురించి వివరాలు లేవు. పాలకులు మరియు సంచార జాతుల ముఖ్యస్థుల మహాయాగాలను పురోహితులు జరిపించేవారు.

ఋగ్వేద ప్రారంభ దశలో పురోహితుల్ల పట్టు చాలా తక్కువగా ఉన్నప్పుడు, దున్నిన చిరుదేవత క్షేత్ర స్పపతి నాగలిదేవి నేసీతా ఇంటి చిరుదేవత 'వాస్తోష్ - పతి' , ఇలాటి సాధారణ ప్రజల మతాల గురించి ప్రస్తావనలున్నాయి. ఋగ్వేదం చివరి భాగంలో వివాహ మరియు మరణాల గురించి శ్లోకాలున్నాయి. ఋగ్వేద కాలపు ప్రజలకు రాయడం తెలియదు. భాష ఉచ్చారణల మీద ఆధార పడేవారు. ఋగ్వేదం మరియు ఇండో-ఇరానియన్ మత గ్రంథం 'అవెస్త'లో వచ్చెడి పేర్లు మరియు పాత్రలు తగిన పోలికలు కల్గియున్నాయి.

**ఉత్తర ఋగ్వేద కాలం:**

ఋగ్వేదం తరువాత అది కొనసాగిన మరియు పూరకమైన స్వరూపంలో ఇతర మూడు వేదాలు- సామవేదం, యజుర్వేదం, మరియు అథర్వణవేదం వచ్చాయి. మూడు విభిన్న రకాల యజ్ఞాలను జరుపు పురోహితుడైన సామన్ (ఉద్గాత్రి - గాయకుడు) , అధ్వర్యు(యజుస్ అను స్తోత్రాలను చెప్పేవాడు) మరియు అథర్వణ (అంగిర- అగ్ని పురోహితుడు) వారి పేర్లు కలిగియున్న వేదాలున్నాయి.

సామవేదం ఋగ్వేదం నుండి ఎక్కువ భాగం ఎన్నుకొని, కొన్ని మార్పులు చేసుకుని యజ్ఞంలో పఠించు మంత్రాలతో కూడియుంది. యజుర్వేదం నలుపు (కృష్ణుడు) మరియు తెలుపు (శుక్ల) యజుర్వేదాలనబడు రెండు విభిన్న పాఠాలు కల్గియుంది, నలుపు యజుర్వేదంలో, మంత్రాలను ఏ విధమైన భాగంగా ఉచ్చరించాలో వాటి వివరణలు మరియు చర్చలయ్యాయి. తెలుపు వివరణలు కలబడవు. వాటిలో ఇనుపదాఖలా వచ్చింది. అందువలన ఈ వేదం క్రీ.పూ. 1000 కంటే మునుపటిది అని తెలుస్తోంది.

అథర్వవేదం పరిమాణం మరియు విషయాల దృష్టిలో ఋగ్వేదాన్ని ఎక్కువగా పోలియుంటుంది. అది ఋగ్వేదపు పదవ మండలంనుండి తగినంత పొందింది అథర్వణ వేదం. గద్య రూపంలో వుంది. అందులో ఎక్కువగా ప్రాచీన భాషకంటే బ్రాహ్మణ భాష వినియోగించబడింది. అందులోని భౌగోళిక వివరాలు ఋగ్వేద ప్రదేశం కంటే భిన్నంగా వుండి అనగా, ఆర్యులు తూర్పుకు చలించియుండుటను అది సూచిస్తోంది.

**సామాజిక వ్యవస్థ** : ఋగ్వేదం చివరిలో పురుష - సూక్తిలో ప్రస్తావించబడిన బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, మరియు శూద్రులు అను నాలుగు విభజనలు. ఉత్తర వేదకాలంలో చాలా మార్పులకు లోనై బలపడ్డాయి. బ్రాహ్మణులు వైదిక యజ్ఞం మరియు ఆచరణలు చేయడానికి ప్రతిఫలంగా కానుకలు స్వీకరించేవారు. వారు భూమి పొందడం, గోవులను పొందడం, పూజలో. దేవుడి విషయాలలో అధిక ప్రాముఖ్యత పొందారు.

రాజన్య (రాజు) అనునది క్షత్రియ వర్ణాన్ని సూచించేది. అధికారం పొందిన వారి మూలం ఏమైనప్పటికీ వారిని క్షత్రియులుగా పరిగణించబడేవారు. విలు విద్యలో పరిణితులు మరియు రథాలలో కూర్చొని యుద్ధాలు చేయగల యోధులుగా రాజన్య (రాజులు) ల ప్రాముఖ్యత పెరిగింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వైశ్యులు వినియోగం ఇక్కడ తక్కువగా కనబడుతున్నది వారు కానుకలు మరొకరికి ఇవ్వవలసి వచ్చేది. వారిని ఇష్టమొచ్చినప్పుడు దౌర్జన్యాలకు లోబరచపడేది. యజ్ఞం చేయు మరియు అక్కడికి ప్రవేశించు హక్కు పొందలేదు పై రెండు వర్గాల కంటే కింద ఉన్నప్పటికీ కూడా వారు ఆర్యులుగా వుండేవారు.

శూద్రులను వర్ణ వ్యవస్థ చివరిలో ఉంచేవారు. అయితే, దసులు మరియు దాసులను వర్ణ వ్యవస్థకు వెలుపల (దూరంగా) ఉంచేవారు. క్రమేణా వారు శూద్ర వర్ణంలో చేర్చబడ్డారు. శూద్రులను వర్ణ సమాజంలో భాగమని ఒప్పుకొన్నప్పటికీ వారికి ఏ హక్కులు ఇవ్వలేదు. శూద్రులను కావలసినప్పుడు దూరంగా ఉంచబడేవారు మరియు చంపబడేవారు. శూద్రుల యజ్ఞఆచరణ చేయకూడదు. పవిత్రుడైన గురువు శూద్రులను విసర్జించాలి. అంతేకాదు, శూద్రులను చూడకూడదని చెప్పబడింది. ఒక్కొక్కసారి ఈ దాసులు, దస్యులు మరియు ఇతర సంచార జాతుల నుండే శూద్రులు వచ్చియుండవచ్చు. కొన్ని ఆదికాలపు ఆహార సేకరణ సమాజాలైన 'నిషాదులు' మరియు 'చండాలు'లను అస్పృశ్య కులాలుగా చేర్చబడింది.

సామాజిక శ్రేణీకరణంలో స్త్రీ తక్కువ స్థాయిలో ఉంచబడింది. మహిళలను అసత్యపు మూర్త రూపం అని పరిగణించబడేవారు. అథర్వణ వేద కాలానికి వరకట్న పద్ధతి ప్రస్తావించ (నమోదు) బడింది. మహిళల శ్రమకు ప్రతిఫలం కూడా సరిగ్గా వుండేది కాదు. బాల్య వివాహ పద్ధతి లేదు సంపన్నులు మరియు బలాఢ్యులలో బహు భార్యత్వం ఉండేది. వితంతువులు పునర్వివాహం చేసుకొను అవకాశం వుండేది.

**ఆర్థిక వ్యవస్థ :** ఉత్తర వేదాల కాలానికి ఆర్య సంచార జాతుల సింధూనది ప్రదేశం నుండి గంగానది ప్రదేశానికి వచ్చి స్థిర పడ్డాయి. దానికొరకు అడవులను నాశనం చేయవలసివచ్చేది. అడవులను అగ్ని సహాయంతో కాల్చుతూ వ్యవసాయానికి అనుకూలమైన భూమిని సృష్టిస్తూ ఉత్తర ప్రదేశ మైదానాలకు ఈ సంచార జాతులు వచ్చాయి. సట్లేజ్ మరియు యమునా దో-అబ్ ప్రదేశాల నీటి కొరతను ఎదుర్కొనడానికి సహజంగానే గంగానది మైదానాలకు వచ్చారు. చెట్లు నరకడానికి ఇనుప కొడవళిని వినియోగించేవారు. అథర్వణ వేదంలో ఆరు మరియు ఎనిమిది ఎద్దుల నాగలి ప్రస్తావన ఉంది. యజుర్వేద సంహితలో పన్నెండు ఎద్దుల నాగలి గురించి చెప్పబడింది. అనగా వ్యవసాయం క్షేత్రంలో ఎద్దుల వినియోగం ఇంకా పెరిగిందని అది సూచిస్తోంది.

వైదిక పాఠాలలో తరువాత పేర్కొన్న పంటల ప్రస్తావన ఉంది. 1. వరి, 2.బార్లి, 3. ఉద్దులు, 4. నువ్వులు, 5. పెసర్లు, 6. కుల్థి లేదా చిక్కుడు 7. ఆముదాలు 8. చీనా లేదా సాధారణ రాగి 9. సాన్య లేదా పేదల రాగి 10. అడవి సిరి, 11. గోధుమ మరియు 12 మసూర్ , అడవి ఉసిరి వదిలి మిగతా 12లలో 9 పంటలు క్రీ.పూ. 1500 కంటే ముందు కాలంనాటివిగా పురావస్తు శాస్త్రాలు ధృవీకరించాయి. మరొక సూక్తిలో 13వ పంటగా చెరకు (ఇక్షు) గురించి ప్రస్తావించబడింది.

ఆర్యుల జీవన పద్ధతిలో అప్పుడు వేటాడుట మరియు పశుపాలన, కంటే వ్యవసాయం ప్రముఖమైంది. వ్యవసాయం మరియు వ్యాపారంలో ఎవరు పనిచేసేవారో వారిని 'వ్యాత్రలు', అనగా విదేశీయులు అని పిలువబడేవారు. అయితే, వ్యవసాయం మరియు వస్తువులు సాగించడానికి పశువుల పెంపకం అవసరం అయింది. ఆ నేపథ్యంలోనే ఆవులు మరియు ఎద్దులను తినకూడదు. అను విషయం మహత్వం పొందింది. అయితే, ఈ నిషేధాన్ని అందరూ ఒప్పుకోలేదు, ఒకరు కలిగియున్న పశువుల సంఖ్య ఆధారంగా సంపదను నిర్ణయించబడింది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

బంగారం, రాగి, ఇనుము, సీసం, కంచు మరియు తగరం లాంటి లోహాల ప్రస్తావాలు వేదాలలో ఉన్నాయి. వెండి ప్రస్తావన కూడా వుంది. పురావస్తు శాస్త్రం ప్రకారం సింధూ మరియు గంగానది ప్రదేశాలలో ముడి పదార్థాన్ని కొలిమిలో కరిగించి ఇనుమును ఉత్పత్తిచేయు దశ క్రీ.పూ. 1000 కంటే ముందుగానే వుండేదని అనడానికి ఆధారాలు లేవు. దాని ప్రకారం ఇనుమును ఉక్కుగా మార్చేడి విధానం పశ్చిమాసియాలో కనుగొనబడి, తూర్పుదేశాలకు క్రీ.పూ. 10 వ శతాబ్దం తరువాత వ్యాపించింది. అది 8వ శతాబ్దానికి ముందు ఉత్తర భారత దేశంలో కాలు పెట్టిన అవకాశాలు తక్కువ అత్రంజి ఖేరాలో (ఉత్తర ప్రదేశ్ లోని పశ్చిమ భాగం ) దొరికిన ఇనుప హస్తకృతులు దీనిని పుష్టీకరిస్తున్నాయి.

**మీకిది తెలిసుండనీ**

*రథం తయారీ కారణం వలన వడ్రంగి వృత్తి గౌరవ ప్రదంగా ఉండేది. రోలు మరియు రోకలి వినియోగంలో వుండేది. లోహాల వినియోగం పెరిగేకొద్దీ రాతి ఉపకరణాలు వినియోగం తక్కువై ఉండవచ్చు. కుమ్మర వృత్తి ఉండేది. నూలు తీసే పనిని చాలాభాగం స్త్రీలు చేసేవారు. బట్టలు అల్లడం, బట్టలకు రంగులు వేయడం, బట్టలు ఉతకడం పనులు మహిళలే చేసేవారు.*

*ఆ కాలంలో విశిష్ట వృత్తులు పెరుగుతూ వెళ్ళడం చూడవచ్చు. విల్లు బాణాల తయారీ పగ్గాలు తయారీ, విల్లుకు పగ్గం (దారం) వేయడం, వెదురు చీల్చి పనిచేయడం మలాము తయారు చేయు స్త్రీలు కట్టెలు సాగించేవారు, నిప్పు అంటించేవారు, గుర్రాలు సాకేవారు. పశుపాలకులు, వేటగాళ్ళు, మత్స్యకారులు, కంసలి, స్వర్ణకారులు, వర్తకులు, వైద్యులు జ్యోతిష్యులు, ఇలాంటి ఇంకా చాలా వృత్తిపరులు ఉండేవారు.*

*ఆ కాలంలో పట్టణాలు , లేదా నగరాలు అభివృద్ధి చెందలేదు. శతపథ బ్రాహ్మణులలో వచ్చేడి పుర్ అను శబ్దం కంచెలో ఆవరించిన, గోడతో ఆవృతమైన రక్షించ బడిన బహుశః ఒకే ద్వారంగల ఒక స్థావరం ఉండేది. ఉత్తర వేద పాఠాలలో రోడ్లు, అంగళ్ళు మరియు సంతలు లేదా నివాస్థ స్థళాలుగల పట్టణాల వివరాలు లేదా పేర్లు కనబడవు. పట్టణాలను పోషించేటంత ఆర్థికత అభివృద్ధి చెందలేదు.*

**రాజకీయ వ్యవస్థ:** ఋగ్వేదంలోని చివరి దశలో ఏదైతే ఆర్యుల ఆగ్నేయ దిక్కులో భౌగోళిక తుదిగా వుండేదో , అది ఇప్పుడు మధ్య ప్రదేశ్ అయింది. ఈ ప్రదేశాలలో కురు, పాంచాల, వశ, ఉశీన, సంచార జాతులు నివసించేవి. కురుక్షేత్రం అని పిలువబడిన ఇప్పటి ప్రదేశం అప్పటి కురు సంచార జాతి నివాస స్థళంగా వుండేది. కోసల మరియు విదేహ సంచార జాతులు ఆర్యులు ప్రదేశానికి తూర్పు తుదిలో వుండేవారు. అనగా, ఇప్పటి ఉత్తర ప్రదేశ్‌లోని ఈశాన్యం మరియు ఉత్తర బిహార్‌లలో నివసించేవారు. సంచార జాతులే రాజకీయ వ్యవస్థను నియంత్రించు ప్రధాన శక్తి కేంద్రాలుగా వుండేవి.

అథర్వణ వేదకాలంలో తూర్పు బిహార్‌లో అంగులు, మరియు గంగానది దక్షిణ భాగంలోని మధ్య బీహార్ ప్రాంతంలో మగధ సంచార జాతులు నివసించేవి. వారిని ఋషులు శత్రువులుగా చూసేవారు. ఇంకా తూర్పునగల పుండ్రలను మరియు దక్షిణ ఆంధ్రులను బహిష్కృతులుగా చెప్పబడింది. ఈ సంచార జాతులు ఇంకా ఆర్యుల భాష మరియు సంస్కృతులనుండి ప్రభావితులు కాలేదు. అనగా అథర్వణ కాలంలో సంచార జాతులు సృష్టించుకున్న రాజకీయ వ్యవస్థ కొనసాగింది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఇండో-ఆర్య ప్రజల వలస గంగానదికి రావడం, ఇరానీయులు భారతదేశ సరహద్దు ప్రదేశం మరియు పశ్చిమ పంజాబ్‌కు రావడం అతిక్రమణ మరియు యుద్ధాల నుండి అయివుండవచ్చు. వైదిక సంచార జాతులు విల్లు, బాణం మరియు గుర్రపు రథాల సహాయంతో గంగానది ప్రదేశంలోని ఆర్యేతర సంచారుల మీద తమ గెలుపు పొందారు. క్రీ.పూ. 800 తరువాత ఇనుప వినియోగం ఈ విజయానికి సహాయపడింది.

వైదిక సంచారులలో పెరుగుతున్న సైనిక సామర్థ్యం వలన ప్రదేశాలు విస్తరించబడేవి. దాని పరిణామంగా బలమైన రాజ ప్రభుత్వాలు అవతరించాయి. అథర్వణ వేదంలో ప్రజలందరిని పాలించేవాడు. నరులలోనే దేవుడుగా రాజును వర్ణించబడింది. అధికారం మరియు సంపద ఎక్కువ సేకరణ అయ్యేకొద్దీ, వాటిని రక్షించుకోవడానికి, రాజు దేవునితో సమానం లేదా దేవుడి ప్రతినిధి అను కల్పన సృష్టించబడింది. ఆకాలంలో బలి, పన్నులు, కానుకల గురించి ప్రస్తావాలు (దాఖలాలు) ఎక్కువగా వస్తాయి. రాజు చుట్టూ సంకీర్ణ మరియు సంపన్నతను సూచించు ఆచరణలు పెరిగాయి. రాజు అధికార పీఠం ఎక్కడానికి 'రాజసూయ' పేరుతో పట్టాభిషేక ఆచరణ పుట్టుకొచ్చింది. రాజు అధికార ప్రశ్నగా 'అశ్వమేధ యాగం' మహత్వం పొందింది.

**ధార్మిక వ్యవస్థ :** ఋగ్వేదంలోని ధార్మిక నమ్మకాలు మరియు ఆచరణల కొనసాగింపుకొరకు, ఉత్తర వేదాల కాలంలో అనేక మార్పులు మరియు చేర్పులతోపాటు ధార్మిక విషయాలు మరియు ఆచరణాలు పెరిగాయి. ఉత్తర ఋగ్వేద కాలానికి విష్ణువు మరియు రుద్రుడు ఇద్దరు దేవుళ్ళు ప్రముఖ స్థానం పొందారు. వేదాలకు అనుబంధంగా వచ్చిన బ్రాహ్మణుల కాలాన్ని వారు వైదిక దేవుళ్ళు వరుసలో ముఖ్యులైనారు. విష్ణువు, అవతారాల గురించి నేరుగా దాఖలాలు లేవు. రుద్రుడు స్థానిక దేవతలను కలిపిపోవడం ద్వారా వాటికున్న పురాణ కథనాలు మరియు శక్తులను తనదిగా అనిపించు కున్నాడు అనుబడింది. ప్రపంచంలోని అన్ని ఆటుపోట్లకు ఏదో ఒక యజ్ఞ ఫలం అను విధి విధానాలు మరియు పురాణాలలో తేవడమైంది.

ఉపనిషత్తులలో 'కర్మ' మరియు 'ఆత్మల' పునర్జన్మ అను క్రొత్త కల్పనలు పుట్టించబడ్డాయి. పుట్టుకతోనే హోదా నిర్ణయించు కుల వ్యవస్థ కొనసాగింపుకు అది సహాయపడింది. కుల వ్యవస్థ సంస్థాగత రూపంలో పెరగటానికి అది చాలా ముఖ్య తాత్విక ఆధారమయింది.

***అశ్వమేధ యాగం***

*అశ్వమేధయాగంలో రాజు ఒక ప్రత్యేక గుర్రం స్వేచ్ఛగా వదల బడేది. దాని వెనుక విశేష యోధుల ఒక గుంపు వెళ్ళేది. అది ప్రవేశించిన ప్రదేశాల రాజుల సార్వభౌమాధికారం ఒప్పుకొని అశ్వమేధ యజమానికి ఆధీనులై కప్పం ఇచ్చేవారు. ఎవ్వరైనా గుర్రాన్ని కట్టేస్తే అది రాజు సార్వభౌమాధికారానికి సవాలుగా ఉండేది. అది తరువాతి యుద్ధానికి నాందిగాయుండేది. అలా అన్ని ప్రదేశాలు గెలుచుకుని ఆధీనపరచిన ఒక సంవత్సరం తరువాత అశ్వమేధ యాగాన్ని చేసేవారు. అది చాలా మటుకు రాజులందరి గొప్పఆశగా ఉండేది.*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1 బొలన్ కనుమలోని, సారవంతమైన మైదాన సమీపంలో ఉన్న ప్రాంతం ______________.

2 హరప్పా ప్రాంతం పంజాబ్‌లోని ______________ లోయ ప్రదేశంలో ఉంది.

3 హరప్పా నాగరికత ప్రజలు, వ్యవసాయం మరియు ______________ మీద ఆధార పడ్డారు.

4 చాలా పురాతన వేదం ______________ .

5 ఋగ్వేదంలో యజ్ఞాలు జరుపు పురోహితులు ______________ అనిపిలువబడేవారు.

**II ఈ కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.**

1 హరప్పానగర విశిష్టతను తెలపండి?

2 మొహంజోదారోలోనిఈత కొలను గురించి రాయండి?

3 నగర ప్రణాళిక ఏ విధంగా వుండేది?

4 వేదాలను పేర్కొనండి.

5 వేదాలకాలంలో ఏ యజ్ఞ యాగాలు ముఖ్యమైనవి ?

6 తరువాత (మలి) వేదాల కాలపు వృత్తుల గురించి వివరించండి?

**III కార్యాచరణాలు**

1 మొహంజోదారో - హరప్పా నాగరికతలలో ఏదైనా ఒక ప్రణాళిక తయారు చేయండి.

2 ఉపనిషత్తులలోని కొన్ని కథలను చదవండి.

✦ ✦ ✦ ✦ ✦

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అధ్యాయం-4

# ప్రాచీన ప్రపంచ నాగరికతలు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *ప్రపంచంలోని ప్రసిద్ధ నాగరికత ఈజిప్ట్, మెసపొటోమియా. చైనా నాగరికతలు.*
- *ఆనాటి నాగరికతల కాలంలోని కళలు, వాస్తు శిల్పం, జీవనశైలులు.*

సింధులోయ నాగరికత ప్రారంభ కాలంలోనే ప్రపంచంలో అనేక నాగరికతలు వెలిశాయి. ఈజిప్ట్ నాగరికత, మెసొపొటామియానాగరికత, చైనా నాగరికతలను మనం ఆసియా, ఆఫ్రికా ఖండాలలో చూస్తున్నాం.

### ఈజిప్ట్ నాగరికత

సామాన్యంగా అన్ని నాగరికతలు నదీలోయ ప్రదేశాలలోనే పుట్టుకొచ్చాయి. ఈజిప్ట్ నాగరికత కూడ ప్రారంభమయ్యింది నైల్ నదీ లోయలోనే. ఇక్కడ లభించే అవశేషాలు ఈజిప్ట్ వైభవాన్ని చాటి చెప్తాయి. ఎత్తైన పిరమిడ్లు, విగ్రహాశిల్పాలు, దేవాలయాలు, దేవాలయాల గోడలమీద లభించిన శాసనాలు వీరిసంస్కృతి చరిత్రను చాటుచున్నవి.

ఈజిప్ట్ ప్రజలు మంచి వ్యవసాయదారులు. నీటిపారుదలను గురించి అవగాహన ఉండేది. వారు దేవాలయాల్ని కట్టారు. వారు కనుగొన్న క్యాలెండరు సమయాన్ని, తెలిసికొనేందుకు ఉపయోగపడింది. దీనికంతటికి మించి లిపిని రూపించుకున్నారు. ఇది చిహ్నాల భాషగా ఉండేది. ఈలిపి అనేక గుర్తులతో కూడి ఉండేది. దీన్ని హైరోగ్లిఫిక్‌లిపి అనిపిలిచారు.

### నైలునదిలోయ

ప్రతి సంవత్సరం వర్షాకాలంలో నైలునదిలోయ చెరువుగా తలపిస్తూ ఉండేది. నీళ్ళు ఇంకిపోయినప్పుడు పొలాలు, పచ్చిక బయళ్ళన్నియు సారవంత మైన బంకమట్టితో కూడి ఉండేది. వందల కొలది ప్రజలు చేసే పనిని నైలు నది ఒక్కటే దయతో చేసేది. ఈ రీతిగా అక్కడి ప్రజలకు ఆహారాన్ని సమకూర్చు చుండేది. వ్యవసాయానికి యోగ్యమైన అన్ని ప్రదేశాలు లోయల్లో ఉండేవికాదు. అందువల్లవారు చిన్న చిన్న కాలువలు, బావులద్వారా ఆ ప్రాంత మంతటికి నీటి పారుదల వ్యవస్థకు కారకులయ్యారు.

అభివృద్ధి చెందిన ధనికులైన ఈజిప్ట్ వ్యవసాయ దారులు, అక్కడి నగరవాసులు తీరికసమయాలలో అనేక కళాత్మక వస్తువులు తయారు చేయుటలో నిమగ్నులయ్యేవారు. ప్రకృతికి సంబంధించిన విషయాల్ని తెలిపేందుకు పురోహిత వ్యవస్థను రూపొందించారు. వీరు విద్వాంసులై ఉండి రాయటం, రాసిన దాఖలాలను రక్షించేందుకు బాధ్యతలను కలిగియుండిరి. మానవుని మరణానంతరం పునర్జన్మపై నమ్మకం ఉండేది. మానవుడు ఇహపరలోకంలో తాను చేసిన పనుల నివేదికను బ్రతుకు, చావునకు అధిపతియైన ప్రబల దైవం ఒజిరిస్‌కు ఇవ్వాలని నమ్మకం ఉండేది. వీరు బ్రతుకును కేవలం క్షణికం



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అని పరిగణించి తరువాత జీవనం కోసం బాగా ఆలోచించిన పరిణామంగా నైల్ ప్రదేశాన్నంతటిని చనిపోయిన వారి కోసం సీమితం చేశారు. చనిపోయిన వారి దేహాన్ని వివిధ రసాయనాలతో లేపనంగావించి పలుచని బట్టతో చుట్టి పెట్టేవారు. మొత్తం దేహాన్నంతటిని బట్టతో చుట్టి కాపాడేవారు. ఇట్లు పరిరక్షింపబడిన దేహాన్ని "మమ్మి" అనిపిలిచారు. ఈ శవాన్ని ప్రత్యేకంగా తయారు చేయబడిన శవపేటికలో ఉంచేవారు. ఈజిప్ట్ ప్రజల సమాధియే వారి నివాసం. అందువల్ల దేహంచుట్టు దైనందిన వస్తువులను, వంటమనిషి మంగమనిషి చిన్న బొమ్మలను చేసి మున్ముందు తమ అవసరానికి కావలసిన అన్ని ఏర్పాట్లను చేసుకున్నారు.



**పిరమిడ్లు**

ప్రారంభంలో సమాధులను, కొండలలోని బండలను తొలచి సమాధులను కట్టేవారు. క్రమంగా ఈజిప్ట్ ప్రజలు ఉత్తర దిక్కునకు వెళ్ళినప్పుడు సమాధులన్నింటిని ఎడారుల్లోనే కట్టారు. గాఢనిద్రలో ఉన్నవారిని ఎవరు బాధపెట్టకుండా బృహత్ శిలలను ఉపయోగించి గోపురం వలె సమాధిపై కట్టారు. పోటితో రాజులు, ధనికులు ఎత్తైన గోపురాలను కట్టారు. గ్రీకులు వీటిని "పిరమిడ్లు" అనిపిలిచారు.

ఈజిప్ట్‌ను పాలించిన రాజును 'ఫారో' అని పిలిచారు. ఫ్యారో అంటే గొప్ప భవనంలోనివసించు మనిషి అని అర్థం. వ్యవసాయదార్లు ఒజిరిస్ పాలనను సమ్మతించినట్లే ఫారోలపాలనను కూడా అంగీకరించారు.

20 శతాబ్దాల స్వతంత్ర జీవనా నంతరం హైక్‌సోస్ అని పిలిపించుకున్న అరేబియా ప్ఫగొర్రెలు కాసే ఆటవిక సముదాయమొకటి ఈజిప్ట్ పైదాడి చేసి 500 సంవత్సరాల వరకు పరిపాలన చేశారు. వారు అక్కడి ప్రజల సంపదనంతయు దోచుకున్నారు. ఈ కారణంవల్ల వారు పేరుప్రఖ్యాతులుగడించలేదు. యూదులను కూడ ప్రజలు ద్వేషించారు. విదేశీపాలనకు సహకరించిన వీరు పన్నుల వసూలు, పరిపాలనా సేవలో సహకరించారు.

క్రీ.పూ. 1700 లలో తేబ్స్ (Thebes) ప్రజలు విదేశీయుల విరుద్ధం తిరుగుబాటు చేశారు. వారు సుధీర్ఘ కాలం పోరాడి హైకోస్‌ను (Hykses) దేశంనుండి బయటకు పారద్రోలారు. ఈజిప్ట్ మరోసారి స్వతంత్రమయ్యింది. వెయ్యి సంవత్సరాల తర్వాత అస్సిరియా (Assyria) రాజైన సార్దాన్ ఫలస్ (Sardan Phalus) పాలనలోనికి వచ్చింది.

క్రీ.పూ. 6వశతాబ్దంలో పర్షియన్ రాజు కంబసిస్ ఈజిప్ట్ ను వశపరచుకున్నాడు. క్రీ.పూ. 4వశతాబ్దంలో అలెగ్జాండర్ పర్షియా దేశాన్ని వశపరచుకున్నాడు. ఈజిప్టు మాసిడోనియాలో ఒక ప్రాంతమయ్యింది. అలెగ్జాండర్ సేనాపతి ఒకడు ఈజిప్ట్ రాజ్యం రాజు అని ప్రకటించుకుని టాలమీ (Ptolemy) రాజవంశాన్ని స్థాపించాడు. అలెగ్జాండ్రియానగరాన్ని అతడే నిర్మించాడు. చిట్టచివరిగా క్రీ.పూ. 39 న రోమన్లు అధికారానికి వచ్చారు. ఈజిప్ట్ చివరి రాణి క్లియొపాత్ర దేశాన్ని



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

రక్షించేందుకు తనశాయశక్తులా ప్రయత్నించింది. ఈజిప్ట్ రాణి సైన్యానికన్నా ఆమె రూపాన్ని చూసి రోమనులు భయపడేవారు. ఆమె అత్యంత ధైర్యంతో రెండుసార్లు ఆక్రమణ చేసిన రోమన్‌లపై దాడిచేసింది. ఐతే క్రీ.పూ. 30న సీజరు ఉత్తరాధికారి అల్లుడు అగస్ట్ తన మామవలె రాణి రూప సౌందర్యాలకు లొంగకుండ ఆమె సైన్యాన్ని పరాభవించాడు. ఆతడు ఆమెకు ప్రాణభిక్ష పెట్టాడు. చివరకు ఆమె ఆతని వెంటపోవడానికి నిరాకరించి విషం సేవించి ఆత్మహత్య చేసికుంది. ఈజిప్ట్ అప్పటినుంచి రోమ్ సామ్రాజ్యంలో ఒక ప్రాంతమైంది.

## మెసపొటోమియా నాగరికత

మెసపొటోమియా రెండునదుల మధ్యగల లోయ ప్రాంతం. బైబిలు పాతనిబంధన వివరించు ప్రదేశాలు ఇక్కడ ఉన్నాయి. విస్మయాశ్చర్యాలను కలుగజేయు ప్రాంతమిది. దీనిని గ్రీకులు మెసొపొటేమియా లేదా నదుల మధ్యగల ప్రదేశం అనిపిలిచారు. ఇక్కడ ప్రవహించు ఈ రెండునదులు (1) యుఫ్రటస్ (2) టైగ్రిస్ ఈ నదులు పశ్చిమ ఆసియాబీడు భూములను సారవంతం చేశాయి. ఈ నదుల మధ్య గల ప్రజలను ఆకర్షింప చేశాయి. కారణం ఈ ప్రదేశం సారవంతమైనందువల్ల, ఇక్కడ ఆహారధాన్యాలు పండించేందుకు వీలుకానందున ఉత్తరం వైపు కొండప్రాంతాలలో నివసించువారు దక్షిణాన ఎడారి ప్రదేశాలలో తిరుగుచున్న ఆటవిక ప్రజలు ఈ ప్రదేశాన్ని తమ అధీనంలోనికి తెచ్చుకొనేందుకు ప్రయత్నించారు. ఈ రెండు గుంపుల ద్వేషాలు నిరంతర పోరాటాలకు దారి తీశాయి. సుమేరియనులు మెసొపొటేమియాలో లిపిని అభివృద్ధి చేశారు. సుమారు 30 శతాబ్దాల వరకు సారవంతమైన లోయకు విచ్చేసిన సుమేరియనులు బాబిలోనియనులు, అసిరియనులు, పర్షియనులు ఇదే లిపిని వాడారు. ఈ లిపిని క్యూనిఫార్మ్ (Cuneiform) అనిపిలిచారు. బాబిలోనియా ఉత్తర భాగాన్ని 'అక్కాడ్' అని దక్షిణ భాగాన్ని 'సుమేర్' అని గుర్తించారు. 'మెసొపొటేమియా' ఉత్తర భాగాన్ని అసిరియా 'అనిపిలిచారు'

ఈ నాగరికతయొక్క కేంద్రం స్థళం యుఫ్రెటిస్ మరియు టైగ్రిస్ నదుల మధ్యగల లోయ ప్రదేశంలోని దక్షిణ భాగం. ప్రాచీన కాలం నుండి కూడా దీనిని బ్యాబిలోనియా అని పిలిచేవారు. బ్యాబిలోనియా ఉత్తర భాగాన్ని అఖడ్ అని మరియు దక్షిణ భాగాన్ని సుమేర్ అని గుర్తించబడింది. మొసపటోమియాలోని ఉత్తర భాగాన్ని అసారియా అని పిలిచేవారు.

మెసొపొటేమియా చరిత్ర అంతులేని ద్వేష భావాలతో కూడిన సంఘర్షణల కథ. ఉత్తర దిక్కున పర్వతాలలో నివసించువారు సుమేరియనులు ఇక్కడికి వచ్చిన వారిలో మొదటి వారు. వీరు తమ దేవుళ్ళను పర్వత ప్రదేశాల పైన, ఆకులపైన ఆరాధించుచు వీరు సమతలమైన ప్రదేశానికి వచ్చిన తరువాత కృత్రిమ మైన పర్వతాలను కట్టి దానిపై ఆరాధనాస్థలాలను కట్టుకున్నారు. వాటిని "జిగ్గురాటు" అని పిలిచారు. మెట్లను కట్టేందుకు రానందునవారు చుట్టూ క్రిందికి దిగజారు బండలను నిర్మించుకున్నారు. యోదులు ఈ గోపురాలను బబెల్ గోపురాలని పిలిచారు.

©KTBS Not to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### బాబిలోనియా వేలాడే ఉద్యాన వనం

కల్పితకథయైన ఈ ఉద్యానవనాన్ని యుఫ్రటిస్ నది ఒడ్డున సుమారు క్రీ.పూ. 7వ శతాబ్దంలో నిరిమ్ంచారు. ఇది ప్రపంచంలోని ఏడు అద్భుతాలలో ఒకటి. ఆశ్చర్యమేమనగా బాబిలోనియా క్యూనిఫార్మ్‌లిపిలో తెలిపిన రాజభవనం. బాబిలోనియా నగరం దానిగోడలను గురించి ఉల్లేఖించునట్లు వేలాడే ఉద్యానవనం గురించి ఆవగింజంతైనా ఎక్కడారాయలేదు. అనేకమంది విద్వాంసులు వేలాడే ఉద్యానవనాన్ని నిరిమ్ంచిన రాజు రెండవ నబుచడ్నాజర్ (Nabuchadnazer) అని అభిప్రాయ పడుతున్నారు. నబుచడ్నాజర్ భార్య అమిటిస్ మీడ్ ప్రదేశానికి చెందింది. తల్లి మాతృభూమి కొండలు, చెట్లు చేమలతో పచ్చదనంతో అందంగా ఉండేది. దీనిని వదలి వేరుగా ఉన్న ఈమెను సంతోష పెట్టేందుకు నబుచడ్నాజర్ దీనిని కట్టాడని చెప్తారు. మరికొందరు ఇది అసిరియన్ రాణియైన సమ్ము-రామత్ నిర్మించారని అభిప్రాయ పడుచున్నారు. ఉద్యానవనం నిజానికి గాలిలోనే ఊగుటలేదు. చెట్లు, పొదలు, జిగ్గురాట్లు (Ziggurat) పైన వివిధ దశలలో నిర్మించ బడింది. అవి వివిధ దశలలో వ్రేలాడి ఊగుచున్నందున చూసేవారికి వేలాడే ఉద్యానవనం వలె కనిపించేది. యుఫ్రటిస్ నదినుండి వీటకి నీటిని సరపరా చేశారు.



జిగ్గురాట్

### హమ్మురబీ శాసనం

హమ్మురబీ శాసన నియమాలకు ముఖ్య ఆధారం 1901న కనిపెట్టబడిన శిలాశాసనం. దీనిని నేడు ప్యారిస్‌లోని లోర్ అనే వస్తు సంగ్రహాలయంలో ఉంచబడింది. హమ్మురబీ శాసనం కంటికి కన్ను, పంటికి పన్ను అను తత్వాన్ని ప్రతిపాదించుచున్నది. హమ్మురబీ శాసనం మనకు లభ్యమగు అత్యంత ప్రాచీన శాసనాల్లో ఒకటి. మహిళలు, బానిసలుతో కూడిన బాబిలోనియా లోని సమాజం అన్నివర్గాల రక్షణకోసం ఈ నియమాలను రచించి యుండవచ్చు.

క్రీ.పూ. 4000 సంవత్సరాల్లో సుమేరియనులు మెసొపొటేమియాను ప్రవేశించారు. తదనంతరం వీరిని అరేబియా ఎడారి భూమి ఆదివాసులు అయిన అకాడియనులు పరాభవం చేశారు 'వీరు పెమిటక్' అనియే ప్రసిద్ధులు. వెయ్యి సంవత్సరాల తరువాత మరొకసెమిటిస్ (semites) ఆటవిక తెగలైన



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అమోరైట్‌ల పాలన కింద అక్కాడియనులు వచ్చారు. అమోరైట్‌ల సుప్రసిద్ధ రాజు హమ్మురబీ. పవిత్రనగరమైన బాబిలోనియాలో అద్వితీయమైన రాజభవనాన్ని ఒకదానిని తనకొరకు కట్టించుకున్నాడు. తన ప్రజలకు అనేక శాసనాలను ప్రవేశ పెట్టాడు. ప్రపంచంలోనే బాబిలోనియా రాజ్యం అత్యుత్తమపాలనను అందించి ప్రసిద్ధి చెందటానికి కారణమైంది. తరువాత వచ్చిన హిట్టైట్ లు సారవంతమైన లోయను వశపరచుకొని, తీసికొని పోలేని దానిని నాశనం చేశారు. అసురు అనే గొప్ప ఎడారి భూమి దేవుని అనుయాయులైన అస్సిరియనులు హిటైటులను ఓడించారు. వీరు పశ్చిమ ఆసియా ఈజిప్టు ప్రదేశాన్ని అంతటను ఆక్రమించుకొని క్రీ.పూ. 7వ శతాబ్దంవరకు అక్కడి ప్రజలందరితో పన్నులను వసూలు చేశారు. క్రీ.పూ. 7వ శతాబ్దంలో మరి యొక సిమెటిక్ ఆటవికులు చాల్డియనులు బాబిలోనియాను మరలా స్థాపించి, దానిని ఆ కాలంలో అత్యంత ప్రధాన రాజధానిగా చేశారు. నబుజడ్నాజర్ వారిలో ప్రఖ్యాతి పొందిన రాజు వైజ్ఞానిక అధ్యయనానికి చాల పోత్సహాన్ని ఇచ్చాడు. క్రీ.పూ. 6వ శతాబ్దంలో పర్షియనుల ఆక్రమణానికి గురి అయ్యారు. 200 సంవత్సరాల అనంతరం అలెగ్జాండర్ సిమెటిక్ ప్రజలనుండి. దీన్ని ఆక్రమించి ఈ ప్రదేశాన్ని గ్రీకుల ప్రాంతంగా మార్చాడు. వీరి తరువాత వచ్చిన రోమనులు, తురుష్కుల అనంతరం ఈ నాగరికత పూర్తి గానాశనమై బీడు భూమిగా మారింది.

### చైనా నాగరికత

ప్రాచీన నాగరికతలన్నియు నదీలోయలలో ప్రారంభమగుట విశేషం. చైనాదేశంనాగరికతకు కారణమైన నదిని మాత్రం చైనాదేశం దుఃఖ దాయిని అనిపిలిచారు. ఇది ఇక్కడి హ్వాంగ్‌హో (Hwang-Ho) నదిని గూర్చి చెప్పబడింది. వరద తరువాత ఈ నది అప్పుడప్పుడు మార్గాన్ని మార్చినందున, ఇళ్ళు వ్యవసాయ భూమి వరదకు గురి అయ్యేవి. ఇది అక్కడి కాలువలన్నింటిని ప్రవహించ కుండా చేసేది. ఈ కారణంవల్ల అక్కడి ప్రజలు దీనిని దుఃఖదాయిని అనిపిలిచారు.

పురాతత్త్వశాస్త్రం ఆధారం ప్రకారం చైనాలో కనిపించిన నాగరికత మొదటి రాజ వంశం షాంగ్‌వంశం. వీరు క్రీ.పూ. 18వ శతాబ్దం,12వ శతాబ్దాల మధ్య పరిపాలనను చేశారు. క్రీ.పూ. 14వ శతాబ్దంనాటికి షాంగ్ ప్రజలు అత్యుత్తమ సంస్కృతినొకదానిని అభివృద్ధి పరచారు. షాంగ్ వంశాన్ని చౌవంశంవారు ఓడించి అధికారాన్ని పొందారు. చౌరాజ వంశంవారు షాంగ్ సంస్కృతిలోని అత్యుత్తమ అంశాలను యధావిధంగా కొనసాగించి క్రీ. పూ. 250 వరకు పరిపాలన చేశారు.

వీరి పాలనలో రాజుల క్రింద అధికారవర్గం ఉండేది. అధికారులకు రాజు భూమి పంచేవాడు. దాని ప్రతిఫలంగా వీరు రాజునకు యుద్ధాల్లో సహకరించేవారు. సామాజిక వర్గంలో వ్యాపారులు, చేతిపనివారు మొదటి దశలో ఉండేవారు. వీరు కాకుండా ఇక్కడ ఎక్కువ మంది వ్యవసాయదార్లు ఉండేవారు, సామాజిక శ్రేణుల్లో చిట్టచివరివర్గం బానిసలు. రాజులు యుద్ధఖైదీలను బానిసలుగా చేసుకొనేవారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## చైనా ప్రధాన గోడ


చైనా ప్రధాన గోడ

చైనా సామ్రాజ్యం చాలా చిన్న సంస్థానాలతో కూడియుండేది. చిన్న సంస్థానాలను ఐక్యపరచి, ఏడు పెద్ద రాష్ట్రాలుగా నిర్మాణం చేయబడింది. ఈ విధంగా సృష్టించబడిన ప్రతి రాష్ట్రం తన రక్షణ కొరకు సరిహద్దు యుద్ధాలకు స్వతంత్రమైన గోడలు కట్టుకొంది. ఉత్తర చైనాలోని రాష్ట్రాలు తమ సరిహద్దు గోడలను ఒకటిగా చేయాలని క్విన్ షిహుయాంగ్‌టి అను చక్రవర్తి ఆదేశించాడు. ఉత్తర భాగం నుండి ఆక్రమణ చేస్తున్న దోపిడీదారుల దౌర్జన్యాలను అణచివేయడానికి ఉత్తరంలోని గోడలను ఒకటిగా కలపడమైంది. ప్రధాన గోడను క్రీ.పూ. 7వ శతాబ్దంలో కట్టడం ప్రారంభించబడింది. ఈ గోడను క్రీ.శ. 16వ శతాబ్దం వరకు కట్టబడింది. ప్రధాన గోడ శిథిలమైన భాగాలను మరింత మరమ్మత్తు చేయబడేది. గోడ పూర్తయ్యాక 5000 కి.మీ. కంటే పొడవుగా ఉంది. అది ప్రపంచ అద్భుతాలలో ఒకటిగా నిలిచింది.

©KTBS Not to be republished

షాంగ్ రాజులు ఎక్కువ సమయాన్ని యుద్ధాలు కోసం ఆక్రమణలకోసం గడిపారు. ఈ రీతిగా సైన్యం ప్రాముఖ్యత కలిగిఉండేది. సమాజంలో సైనికునికి ఉన్నత మర్యాద, అంతస్థులుండేవి. సైనికులు కంచు శిరస్త్రాణం. శరీరానికి ఇనుప కవచాన్ని ధరించేవారు. వీరు ఉపయోగించిన కంచు పిడిబాకులు గొడ్డళ్ళు, విల్లంబులు, ఇనుప మొనపొందిన బాణాలు దొరికాయి. షాంగ్ ప్రజలు వ్యవసాయాన్ని చేసేవారు. చైనావారు మంచి వ్యవస్థితమైన నీటిపారుదల పద్ధతిని కలిగిఉండేవారు. వీరు యథేచ్ఛంగా వరిని పండించేవారు.

**_పింగాణి_**

*పింగాణి చైనాదేశంలో ఉద్భవించింది అను సాధారణ నమ్మకం ఉంది. పింగాణి వస్తువులను సుమారు క్రీ.పూ.1600 సంవత్సరాలనుండి ఉపయోగిస్తూ వచ్చారు. పూర్వ చైనా హ్యాన్ వంశం పాలనా కాలానికి (క్రీ. పూ. 2వ శతాబ్దం ) మెరిసే పింగాణి అభివృద్ధి అయ్యింది. ఈ సందర్భంవల్ల అదొక గొప్పకళయై అభివృద్ధి చెందింది. ప్రాచీన చైనీయులు చనిపోయిన వారి తోపాటు పింగాణి పాత్రలను, ప్రాణులు, వారి జీవించిన కాలంలో తమకు ప్రియమైన వస్తువులను , పూడ్చేవారు.*

చైనావారు పలుచని నూలు వస్త్రాలను ధరించేవారు. షాంగ్ ప్రజలు పట్టును ఉపయోగించేవారు పట్టుపురుగులు పెంచుచుండేవారు. పట్టు ఉత్పత్తి ప్రధాన పరిశ్రంగా ఉండేది. చైనాదేశస్తులు అత్యుత్తమ మైన మట్టి పాత్రలను తయారు చేసేవారు. పింగాణితో వివిధ వస్తువులను తయారు



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

చేసేవారు. చైనాదేశస్తులు వారి పూర్వీకులను పూజించు అభ్యాసం వీరిలో ప్రధానంగా ఉండేది. మరణించిన మానవుడు ఆత్మయై పరివర్తన మగుట ఆ ఆత్మకు ప్రత్యేకమైన శక్తులు గలవని నమ్మకంవారిది. చనిపోయిన మానవుని దేహాన్ని శవసంస్కారం చేసి దానితో పాటు చెక్క వస్తువులు, మట్టి కుండలు, కంచు పాత్రలు మొదలగు వస్తువులను సమాధిలో ఉంచేవారు. చైనవారి లిపి చిత్ర పిపితో సారంభమై తర్వాత వైచారిక సందేశాన్ని ఇచ్చే లిపిగా పరివర్తనమయ్యింది. పట్టు, వెదురు చెక్కలపై లిపిని లిఖించుచుండిరి. పింగాణి చైనా దేశం మహాకుడ్యం ఈ సంస్కృతి విశిష్ఠ కానుక.

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. హైరోగ్లైపిక్స్‌ను ______________ అనిపిలుస్తారు.
2. ఈజిప్ట్‌ను పాలించిన రాజులను ______________ అనిపిలుస్తారు.
3. గ్రీకులు మెసపాటోమియాను ______________ అనిపిలిచారు.
4. అమోరైట్‌లోని ప్రసిద్ధ రాజు ______________

**II జతపరచండి**

| | | | |
|---|---|---|---|
| 1. | హ్వాంగ్ హో నది | ఎ. | మెసొపొటోమియా |
| 2. | క్యూనిపార్మ్ | బి. | అమోరైట్ రాజు |
| 3. | క్లియోపాత్ర | సి. | షాంగ్ |
| 4. | హమ్మురబీ | డి. | చైనా |
| 5. | చైనారాజ వంశం | ఇ. | ఈజిప్ట్ చివరి రాణి |

**III ఈ కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.**

1. 'మమ్మి' లను ఏ విధంగా పరిరక్షించేవారు?
2. పిరమిడ్లను గురించి రాయండి?
3. హ్వాంగ్ హోనది చైనాదుఃఖదాయిని ఎలా?

**IV కార్యాచరణాలు**

1. నైలునది గురించి విషయాన్ని సంగ్రహించండి.

✦✦✦✦✦



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# అధ్యాయం-5

# గ్రీకు - రోమన్- అమెరికాల నాగరికతలు.

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *గ్రీకుల నాగరికత అభివృద్ధి, సేవలు*
- *రోమన్‌ల నాగరికత అభివృద్ధి, సేవలు*
- *అమెరికాలోని ప్రాచీన కొలంబియా నాగరికతలైన మాయ, ఆస్టెక్ (అజ్‌టెక్) మరియు ఇంకా నాగరకతలు.*

## గ్రీకుల నాగరికత :

గ్రీక్ మెడిటరేనియన్ సముద్రంలోగల ఒక ద్వీప కల్పం. ఎజియన్ సముద్రం గ్రీక్‌ను ఆసియా మైనర్ నుండి విభజించబడింది. గ్రీక్ మధ్యభాగంలో బాల్కన్ పర్వతాలు సాగిపోవడం వలన చిన్న చిన్న పర్వతాలు మరియు లోయలు గ్రీకును విభజించాయి. అయినను అన్ని భాగాలకు సముద్ర సంపర్కం ఉండటం వలన గ్రీకులు తమ నౌకా బలాలను పెంచుకోవడానికి అనుకూలమయింది.

గ్రీకులు ఇండో-యూరోపియన్ జాతికి చెందినవారు. ప్రాచీన గ్రీక్‌ను హెల్లెనీస్ అని పిలిచేవారు. ఎందుకనగా వారి పూర్వీకుడు హెల్లెన్. అందువలన ఆ పేరు వచ్చింది తరువాత ఇటాలియన్లు హెల్లెనీస్‌ను గ్రీక్ అని పిలిచారు. ప్రాచీన గ్రీక్‌లో అయోలియన్, అయోనియన్, డోరియన్ అను తెగలు ఉండేవి. వారు గ్రీకులోని వివిధ ప్రాంతాలలో స్థిరపడ్డారు.

**నగర రాజ్యాలు:** మూడు వేల సంవత్సరాల వెనుక గ్రీక్‌కు చెందిన ప్రతి తెగకు ఒక రాజు, అతనికి పెద్దల సలహా మండళి ఉండేది. పరిశ్రమలు మరియు వ్యాపారం వృద్ధి చెందేకొద్ది ఈ తెగలు స్థిరపడిన గ్రామాలు నిధానంగా పట్టణాలు, నగరాలుగా వికాసం చెందాయి. తరువాత అవే నగర రాజ్యాలయ్యాయి. నగర రాజ్యాలను గ్రీకు భాషలో 'పోలిస్' అంటారు. గ్రీకులు తమ నగం రాజ్యాలకు నిప్పులయ్యారే తప్ప తమ దేశ హక్కు కాదు. ప్రతి నగర రాజ్యం తనదే అయిన సైన్యం, పరిపాలన, నగరదేవత ప్రత్యేకతను కాపాడు కొన్నప్పటికీ సంస్కృతిపరంగా ఒకటిగా వుండేవి. గ్రీక్ భాష హోమర్ గారి గొప్పగ్రంథాలు, ఒలింపిక్ క్రీడలు. గ్రీకు దేవతలు మొదలగు వాటిని ఐక్యపరచడంలో విజయం సాధించాయి. గ్రీకు నగర రాజ్యాలలో అథెన్స్ మరియు స్పార్టా చాలాముఖ్యమైనవి.

**అథెన్స్** : అథెన్స్ అట్టికా రాజ్య రాజధాని. అది గ్రీక్‌లో ప్రజాప్రభుత్వ వ్యవస్థను పొందిన ఆదర్శనగర రాజ్యం మొదట అక్కడ రాజప్రభుత్వం తరువాత సంపన్న ప్రభుత్వం అమల్లోకి వచ్చింది. అర్కన్ అను పాలకులను సంపన్నులు ఎనుకొనేవారు. డ్రాకో అను అతడు అథెన్స్‌లో నిర్దాక్షణ్య చట్టాలు అమల్లోకి తెచ్చాడు. తరువాత సోలాన్ అనునతడు ఈ చట్టాలను సంస్కరించి ఎక్కువ జనప్రియం చేశాడు. సోలాన్ తరువాత అథెన్స్‌లో అరాచక వాతావరణం నిర్మాణమయింది. వ్యాపారం, వాణిజ్య

©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మరియు పరిశ్రమల వలన నగరాలలో పుట్టిన మధ్యమ వర్గాలు మరియు పేద రైతులు కలిసి ఈ అరాచక కాలంలో పుట్టుకొన్న సర్వాధికారాలను తొలగించి అథెన్స్‌లో ప్రజాప్రభుత్వం నెలకోల్పడంలో ప్రముఖ పాత్ర వహించారు. తరువాత అథెన్స్‌లో పెరిక్లిస్ కాలం ప్రారంభమయింది. అతని కాలాన్ని గ్రీక్ సువర్ణ యుగమని విజ్ఞానం తత్వజ్ఞానం మొదలగు క్షేత్రాల ప్రగతి తీవ్రగతిలో అభివృద్ధి చెందింది. అందువలన అథెన్స్ ను 'హెల్లాస్ పాఠశాల' (school of hellas) అని పెరిక్లిస్ పిలిచారు. సోక్రటీస్ ప్లేటో అరిస్టాటిల్ మొదలగు దార్శనికులు అథెన్స్‌కు చెందినవారు.

**స్పార్టా :** డేరియస్ తెగల నగర రాజ్యమైన స్పార్టా గ్రీక్ సైనిక్ రాజ్యం. బాలునికి ఏడు సంవత్సరాల వయస్సు నిండిన వెంటనే ప్రభుత్వం అతనిని కుటుంబం నుండి వేరుచేసి, కఠిణ సైనిక తర్ఫీదు ఇచ్చేది. 12 సంవత్సరాల తర్ఫీదు తరువాత సైన్యంలో చేర్చుకోనేది. ఆవిధంగా బలమైన సైనిక శక్తిని స్పార్టా నగర రాజ్యం కలిగియుండేది.

పర్షియా సామ్రాట్ (రాజు) డేరియస్ గ్రీకు మీద దండయాత్ర చేసినప్పుడు అథెన్స్ మరియు స్పార్టా నగర రాజ్యాలు కలిసి పర్షియన్‌లను మ్యారాథాన్ యుద్ధంలో ఓడించాయి. తరువాత అథెన్స్ రాజ్యం "కాన్ఫెడరిసి ఆఫ్ డీలాస్" అను నగర రాజ్యాల కూటమిని ఏర్పరచుకొని సామ్రాజ్య రూపం పొందింది దానివలన అథెన్స్ మరియు స్పార్టాల మధ్య వైరత్వం పెరిగింది. పరిణామంగా ఈ రెండు గణతంత్ర రాజ్యాల మధ్య పెలో పోనీషియన్ యుద్ధాలు జరిగాయి. అంతిమంగా అథెన్స్ ఓడిపోయి స్పార్టాకు ఆధీన రాజ్యం అయింది. స్పార్టాకు వ్యతిరేక అథెన్స్ సైనికపరంగా ఓడిపోయింది. అయితే, సంస్కృతి పరంగా ప్రగతిని సాధించింది. క్రీ.పూ. 5 వ శతాబ్దం నాటికి పర్షియన్ల ఆక్రమణ, స్పార్టా మరియు అథెన్స్‌ల మధ్య ఘర్షణల వలన గ్రీకు నాగరికత తన ప్రాముఖ్యతను పోగొట్టుకుంది.

**మతం :** గ్రీకులు దేవుళ్ళు మానవుల లాగా ఆశలు ఆకాంక్షలు కల్గియున్నవారు. ఆదేవుళ్ళు ఒలంపస్ పర్వతం మీద నివసిస్తున్నారని గ్రీకులు నమ్మినారు. జ్యూస్ (Zeus) ప్రముఖ దేవుడు. అతని భార్య హెరా(Hera), వారేకాకుండా అపోలో (Appollo) అఫ్రోడైట్ (Aphrodite), అథెనా, ఆరిస్ అథెన్స్ నగర ఆదిదేవుడు. ఒలంపియాలో జ్యూస్ దేవాలయం వుంది. అక్కడ జరుగుతున్న ప్రాచీన ఒలంపిక్ క్రీడలలో గ్రీకుల అన్ని నగర రాజ్యాలు పాల్గొనేవి.

**విద్య మరియు సాహిత్యం :** గొప్ప తత్వ శాస్త్రవేత్త సోక్రటీస్ అతని శిష్యుడు ప్లేటో అతని శిష్యుడు అరిస్టాటల్ అతని శిష్యుడు మ్యాసిడోనియా రాజైన అలెగ్జాండర్ మహాశయుడు, అదొక గొప్ప గురు పరంపర అయింది. "ప్లేటో అకాడమి" అను విద్యా సంస్థ స్థాపించగా, అరిస్టాటిల్ 'లీజియం' అను విద్యా సంస్థ స్థాపించాడు. డెమొ స్తెనిస్ అత్యుత్తమ వక్త (భాషణకారుడు) అయ్యాడు. హోమర్ అను అంధకవి ఇలియాడ్ గ్రీకులు ట్రాయ్ నగరం మీద విజయం సాధించడం మరియు ఒడిస్సి అను గొప్ప కవితలు రాశాడు. ఈ రెండు గొప్ప కవితలు గ్రీకుల అప్పటి జీవన విధానం, సామాజిక ధార్మిక వ్యవస్థల గురించి వివరాలు ఇస్తున్నాయి. ఇలియడ్ గ్రీకులు ట్రాయ్ నగరం మీద విజయం సాధించడం మరియు ఒడిస్సి గ్రీకు వీరుడు ఒడిస్సూస్ ట్రాయ్ నుండి వాపసు వచ్చేటప్పటి సాహస చిత్రణను ఇస్తుంది. హెరోడొటస్ మరియు థుసిడైడిస్ ప్రముఖ చరిత్రాకారులు హెరోడొటస్ చరిత్ర పితామహుడుగా పిలువబడ్డాడు. ఈ స్కిలస్, సొపోక్లిస్ మరియు యురిపిడిస్ ప్రముఖ నాటక కర్తలు. సొపోక్లిస్ ప్రపంచంలోని సుప్రసిద్ధ నాటకాలలో ఒకటైన 'ఇడిపస్' మరియు 'అంతిగొనె' ను రాశాడు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**కళలు మరియు శిల్పకళలు:** గ్రీకులో బానిసత్యం సర్వ వ్యాప్తిగా యుండేది. అది గ్రీకులకు కావలసిన ఖాళీసమయం కల్పించి వివిధ కళలలో పాల్గొనడానికి ప్రేరేపించింది. గ్రీకులు లైర్ అను తంతి వాద్యాలతో పాటు పాడేవారు. గ్రీకులు సంగీతం, నాటకాలు మరియు నృత్య క్షేత్రాలలో సాధన వెలుగు వెలిగారు. శిల్పకళ, మూర్తి శిల్పం మరియు చిత్ర కళలలో అపారమైన సాధన పొందారు. పెరిక్లిస్ అథెన్స్‌లోని పార్థినాన్ దేవాలయాన్ని అమృత శిలలతో నిర్మించాడు. అది సుందర వాస్తు శిల్పాల (శిల్పకళ)కు ఉదాహరణ. చక్రం విసురుతున్న క్రీడాకారుడు 'డిస్కొబలస్' అను అద్భుతశిల్పాన్ని మైరన్ అనునతడు చెక్కాడు. గ్రీకు శిల్పులు మానవుని శరీర నిర్మాణాన్ని నిజంగా చిత్రించడాన్ని చక్కటి ఉదాహరణ. పాలిగ్నాటస్ అప్పటి ప్రముఖ చిత్రకారుడు.

**విజ్ఞానం:** థేల్స్, పైథాగరస్ గణిత శాస్త్ర దిగ్గజాలు అణు సిద్ధాంతాన్ని అస్పష్టంగా ప్రతిపాదించిన డెమొక్రటీస్, చేపనుండి మానవుని వికాసం చెందిన సిద్ధాంతాన్ని చాటిన అనాక్సి మిండర్ (Anaximinder) ప్రముఖ విజ్ఞానులు. రోగాలకు వైజ్ఞానికంగా ఔషధాలు వెతుకు సాధన చేసిన 'వైద్యశాస్త్ర పితామహుడు' 'హిప్పోక్రటిస్' కూడా గ్రీకు దేశస్థుడు.

**క్రీడలు :** గ్రీకులు మనోవికాసానికి ప్రాధాన్యమిచ్చినట్లుగానే శారీరక వికాసానికి కూడా దృష్టి పెట్టారు. అందువలన క్రీడలకు గ్రీకులో ప్రత్యేక గుర్తింపు ఉండేది. క్రీడాకారులకు సమాజంలో ప్రత్యేక గౌరవం ఉండేది. వివిధ శ్రేణుల క్రీడా కూటములు జరుగుతుండేవి. వాటిలో విశేషమైనది ఒలంపిక్స్ క్రీడ అది 2750 సంవత్సరాల వెనుక ఒలంపియాలో ప్రారంభమయింది. ఈ క్రీడా కూటమిలో అన్ని నగర రాజ్యాల క్రీడాకారులు అందులో సంతోషం మరియు గర్వంగా తమ రాజ్యం తరపున పాల్గొనేవారు.

> ***ఒలంపిక్ ఆట:*** *క్రీ.పూ. 776లో ప్రథమ ఒలంపిక్ క్రీడలు గ్రీస్‌లో ప్రారంభమయ్యాయి. ఒలంపిక్ ఆటలను ఇలిస్ ప్రదేశంలోని ఒలంపియాలో నిర్వహించబడింది. అది ఒలంపిక్ పండుగలో భాగమైంది. ఇలిస్ మరియు పిసాగ్ అను నగర- రాజ్యాల మధ్య ఏర్పడిన శాంతి ఒప్పందానికి గుర్తుగా ఈ పండుగ ఆచరించబడుతుండేది. నాలుగు సంవత్సరాలకొక సారి జరుగుతున్న ఈ ఆటను కాలమాపనంకోసం గ్రీకులు వినియోగించేవారు.*
>
> *ప్రారంభంలో ఒక ఆటనే నిర్వహించేవారు రెండు వందల మీటర్ల ఈ ఆటకు 'స్టేడియమ్' అనిపిలిచేవారు అందువలననే గ్రీకుల దూర మాపనం లేదా అంతర మాపనాన్ని 'స్టేడియా' అన్నారు. ఆటలో విజయం సాధించిన వారి తల మీద ఆలివ్ చెట్టు గుచ్ఛం పెట్టేవారు. ఒలంపిక్ ఆటలు సుమారు వెయ్యికంటే ఎక్కువకాలం నిర్వహించబడినవి. క్రీ.శ. 4వ శతాబ్దంలో క్రిస్టియన్ బైజాంటైన్ చక్రవర్తి అయిన తియడొసియస్ ఈ ఆటను నిలుపుదలచేశారు. దానితో ఒలింపిక్ ఆట అంతమయింది. 19వ శతబ్ధంలో ఫ్రాన్స్ దేశ నేతృత్వంలో తిరిగి ఒలింపిక్ అట ప్రారంభించబడింది. ఇప్పటికి ఒలింపిక్స్ ఆటలు నాలుగు సంవత్సరాల కొకసారి జరుగుతున్నాయి.*

గ్రీకులకు పర్షియన్లకు 2500 సంవత్సరాల పూర్వం జరిగిన మ్యారథాన్ యుద్ధంలో గ్రీకులు విజయం సాధించారు. ఆ సంతోష వార్తను యుద్ధ భూమి నుండి 24 మైళ్ళ దూరంలోగల అథెన్స్‌కు చేరడానికి పెయ్డు పైడస్ అను సైనికుడు పరిగెత్తాడు. చివరిగా విజయ వార్తను అథెన్స్‌కు చేర్చి అలసిపోయి పడి చనిపోయాడు. అతని జ్ఞాపకార్థం ఒలంపిక్స్ క్రీడలలో మ్యారథాన్ పరుగు కలిపారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

గ్రీక్ ప్రజాప్రభుత్వ వ్యవస్థను ఉత్తర గ్రీక్ మ్యాసిడోన్ రాజు ఫిలిప్ నాశనం చేశాడు. అఖండ గ్రీక్‌ను తన పాలనలో కలుపుకున్నాడు. అతని కుమారుడే అలెగ్జాండర్ . ఇతడు గొప్ప దిగ్విజయుడు. ఇతని గురువు అరిస్టాటిల్. చిన్న వయస్సులోనే ప్రపంచాన్ని జయించడానికి దండయాత్ర చేపట్టాడు. పరిణామంగా ఈజిప్టు బ్యాబిలాన్, పర్షియాలనుగెలిచి భారతదేశం వరకు వచ్చాడు. తరువాత తన దేశానికి వాపస్సు మార్గంలో మరణించారు. అతడు అతని కాలంలో ఈజిప్టులో అలెగ్జాంద్రియా అను నగరాన్ని నిర్మించాడు.

**అలెగ్జాండర్**

*అలెగ్జాండర్ గ్రీస్ దేశం మొసిడోనియా రాజు. తన అత్యల్ప జీవితకాలంలో ప్రపంచాన్ని జయించాలని బయలుదేరాడు. అతడు విశాల సామ్రాజ్యాన్ని స్థాపించడంలో సఫలుడయ్యాడు. అతడు పర్షియన్ సామ్రాజ్యాన్ని ఓడించి, భారతదేశం మీద దండయాత్ర కొనసాగించడానికి వచ్చాడు. గ్రీకులలోని ప్రసిద్ధ విద్వాంసులలో ఒకరైన అరిస్టాటిల్ అతని గురువు. భారతదేశ సరిహద్దులో పోరాడి వెనుదిరిగినప్పుడు బ్యాబిలోనియాలో క్రీ.పూ. 323లో అలెగ్జాండర్ మరణించాడు.*

©KTBS Not to be republished

**సోక్రటీస్**

*సోక్రటీస్ జ్ఞానాన్ని సూచించు అనేక ఐతిహ్యాలున్నాయి. అందులో ఒకటి కింది విధంగా వుంది. అథెన్స్ నగరం బుద్ధివంతుల నగరంగా ప్రసిద్ధి పొందింది. ఒకసారి అక్కడ బుద్ధివంత వర్గంలో ఒక ప్రశ్న తట్టింది. మనం ఇంతమంది బుద్ధివంతులున్నాం. అయితే, మనలో ఎక్కువ బుద్ధివంతులు ఎవరు? అనేది ప్రశ్న తమలోనే ఈ ప్రశ్నకు జవాబు కనుగొనబడింది. ఆ నగర దేవత అయిన అథెనీయ దగ్గర తమ ప్రశ్నను నివేదించుకుంటారు. దానికి దేవత అథెన్స్ నగర బుద్ధివంతుడు ఎవరనగా సోక్రటీస్ అని చెప్పింది. సోక్రటిస్‌ను వెతుక్కుంటూ బయలుదేరిన ఆ బుద్ధివంతులు, అతని దగ్గరకు వెళ్ళి అతని తెలివికి మూలమేమిటి, అతనెలా వారికంటే తెలివిగలవాడు అని అడుగుతారు. దానికతడు ఇచ్చిన జవాబు ఇదే. 'నాకు కూడా ఏమి తెలియదు, అదే విధంగా మీకు కూడా ఏమీ తెలియదు.' అయితే నాకు తెలియదని నాకు తెలుసు. మీకు తెలియదని మీకు తెలియదు అనిచెప్పాడు. జ్ఞానానికిగల విస్తారాన్ని తెరచి ఉంచుతాడు.*

*పాశ్చాత్య ప్రపంచానికి తర్క బద్ధంగా ఆలోచించు విధానాన్ని తెలిసిన తత్వజ్ఞాని సోక్రటీస్ జ్ఞానానికి, వైచారికతకు మరొక పేరే సోక్రటీన్ అతడు ప్రారంభ గ్రీకు ఆలోచనలకు ఒక ఆలోచనను వివరించాడు. రాజకీయ, సామాజిక, న్యాయ, నీతి మతం, దేశప్రేమ ప్రజాప్రభుత్వం, మానవీయత నైతికత మొదలగు వాటిలో నమ్మకం కల్గినవాడు. అతని జీవితం ఒక సంకష్టాలు, బాధలు మరియు సాహసాల పోరాటంగా వుండేది. సోక్రటిస్ తాత్విక చింతన, ప్రధానంగా నైతికంగా వుండేది. జ్ఞానమే సద్గుణం, సద్గుణమే జ్ఞానం. అది సోక్రటీస్ తత్వ చింతనకు వెన్నెముక అతడు తన తాత్విక ఆలోచనలను నాలుగు గోడల మధ్య పెంచలేదు. అపరిమిత సంఖ్యలో ప్రజలు కలిసే చోట బజారులు, అంగడి వీధులకు వెళ్ళి తనకు పరిచయం లేనప్పటి కీ ప్రజల గురించి సామాజిక సమస్యలు, జ్ఞానానికి సంబంధించిన విషయాలను ప్రశ్న- జవాబు సంవాద విధానం ద్వారా తాత్విక ఆలోచనలను వివరించేవాడు.*



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఈ విధమైన సోక్రటీస్ ఆలోచనలు అథెన్స్‌లోని కొంతమందికి కోపాలు, ద్వేషాలకు గురియయింది. అథెన్స్‌లోని పూర్వాగ్రహ పీడితులైన అతనిని శిక్షించడానికి అనేక ఆరోపణాలు మోపారు. వారు మోపిన ఆరోపణలకు సోక్రటీస్‌కు న్యాయాలయం మరణ శిక్ష విధించి, చెరసాలలో బంధించింది. ఒక నెల తరువాత విషపానం చేయించమని న్యాయాలయం తీర్పు చెప్పింది. 'అందుకు సోక్రటీస్' నేను ఎప్పుడూ మరణానికి భయపడను, మతానికి, సత్యానికి, వ్యతిరేకంగా నడుచుకోవడానికి మాత్రమే భయపడుతాను. అని తనశిష్యులకు చెప్పాడు. చెరసాలలో ఉన్న సోక్రటీస్‌కు చివరి రోజు జైలు సేవకుడు విషపు గిన్నె తెచ్చి ఇచ్చాడు. ఆ విషాన్ని సోక్రటీస్ తాగి ఇహలోకాన్ని త్యజించాడు.

**ప్లేటో :** అతడు ప్రపంచ ప్రసిద్ధ తత్వ వేత్తలలో ఒకడు సోక్రటీస్ శిష్యుడైన ఇతడు సామాజిక, న్యాయం, నీతి మొదలగు విషయాలను ప్రతి పాదించాడు. అతడు ఆదర్శరాజ్యం అను కల్పనకు రూపకర్త. అథెన్స్ నగరం ప్రమాదంలో ఉన్నప్పుడు తన చుట్టుప్రక్కల వున్న మొత్తం జీవితం అతనిని కలత చెందేటట్లు చేసింది. ఆ సందర్భంలో సామాజిక మరియు రాజకీయ జీవనపు పతనాన్ని అరికట్టడానికి సామాజిక, జాతీయ జీవనానికి సంబంధిచి నీతి, తత్వం, విద్యాభ్యాసంలాంటి ఆలోచనలను అతడు ప్రతిపాదించాడు. విద్యా పక్షపాతియైన అతడు "ది అకాడమి" అను పాఠశాల అథెన్స్‌లో ప్రారంభించాడు. అది యూరోప్‌లో మొట్టమొదటి విశ్వవిద్యాలయంగా ప్రసిద్ధి చెందింది. ప్లేటో రాసిన గ్రంథాలలో ముఖ్యమైనవి. 'రిపబ్లిక్' మరియు 'దిటెక్ట్ అండ్ హిస్టరి'. సోక్రటీస్, ప్లేటో అరిస్టాటిల్ - వారు ప్రాచీన గ్రీస్‌కు చెందిన ముగ్గురు చాలాముఖ్యమైన తత్వ శాస్త్రజ్ఞులు. 20వ శతాబ్ద ప్రముఖ రాజకీయ ఆలోచనకూడా ప్రభావితం చేసిన ప్లేటో, సాక్రటీస్ మరణానంతరం ఊరు వదిలిన ప్లాటో గ్రీస్, ఈజిప్ట్ , ఇటలీలో పర్యటించాడు. రాజకీయ శాస్త్రంలో మాత్రమే కాదు, గణిత శాస్త్రం మరియు న్యాయశాస్త్రంలో కూడా ఇతడు పండితుడు.

**అరిస్టాటిల్ :** పాశ్చాత్య తత్వశాస్త్రంలో ప్లేటో అంత ప్రాముఖ్యతగల గ్రీకు తత్వవేత్త అరిస్టాటిల్. అతడు ప్లేటో గారి శిష్యుడు అతని ఆలోచనాధారలమీద సోక్రటీస్ మరియు ప్లేటోగార్ల బలమైన ప్రభావం వుంది. రాజనీతి శాస్త్ర పితామహుడిగా ప్రసిద్ధి చెందాడు. అరిస్టాటిల్ అలెగ్జాండర్ గురువు, అభిమాని అయినందువలన అక్కడి కొంతమంది పూర్వాగ్రహ (వైషమ్యాలు) పీడిత ప్రజలు అతనిని వ్యతిరేకించారు. శత్రువులు ఎక్కువైనారు. చివరకు అన్య మార్గం లేక విషం సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. అత్యుత్తమ రాజ్య నిర్మాణం, స్వరూపం స్త్రీల హోదా, బానిసత్వం, ఆస్తి ప్రమాణం, పౌరసత్వం, విద్య, విప్లవం, సమాజవాదం, ప్రజా ప్రభుత్వం మొదలగు విషయాలను అతడు చర్చించాడు. అతని తాత్విక ఆలోచనలు ప్లేటో ఆలోచనల వలన అభివృద్ధి చెందాయని చెప్పవచ్చు. ప్లేటో విద్యాలయానికి పూరకంగా అథెన్స్ లో 'లైషియమ్ 'అను విద్యా సంస్థ స్థాపించాడు. నేను నాగురువును గౌరవిస్తాను. అయితే, సత్యాన్ని అంత కంటే ఎక్కువగా గౌరవిస్తాను. అని అతని శిష్యులకు బోధించడం గమనించదగిన విషయం. గ్రీకు వైద్యశాస్త్రం మరియు వృక్ష శాస్త్రాన్ని అధ్యయనం చేశాడు. పరిశోధనలో తనఖా ప్రవృత్తి గురించి అతడు లోతైన అధ్యయనం, చేశాడు. తన 17వ ఏట అతడు ప్లేటోగారి విద్యార్థి అయ్యాడు. ప్లేటో వలన ప్రేరేపితుడైన అతనికి నీతిశాస్త్రం, సౌందర్యశాస్త్రం మరియు గ్రీకుల ప్రారంభ తత్వశాస్త్రాలు తెలిసియుండేవి. ఆ కారణాలవలన అతడు అలెగ్జాండర్ చక్రవర్తికి సహచరుడయ్యాడు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**రోమన్ నాగరికత :**

యూరప్ దక్షిణానగల మెడిటరేనియన్ సముద్రంలో విస్తారంగా చాంచుకొని యున్న ద్వీపకల్పమే ఇటలి. ఇటలీలో ఆల్ప్స్ పర్వత శ్రేణులు మరియు మధ్య భాగంలో అపెనైన్ పర్వత శ్రేణులు వ్యాపించాయి. అక్కడ ప్రవహించు టైబర్‌నది ఒడ్డున రోమ్ నగరం ఉంది. అది మెడిటరేనియన్ సముద్రానికి 25 కి.మీ. దూరంలోఉంది. అపెనైన్ పర్వతాలు మరియు సముద్రం మధ్య మైదాన ప్రదేశంలో ల్యాటిన్‌లు అను సంచార జాతులవారు నివసించేవారు. 2700 సంవత్సరాల వెనుక టైబర్ నదికి చెందిన చాలా పురాతన నివాసస్తుల వంశస్తులు ప్యాట్రిషియన్‌లు అని పిలువబడేవారు. పెట్రీషియన్ అను పదం ల్యాటిన్ లోని 'పాటెర్' (పితృ=తండ్రి) అను పదం నుండి వచ్చింది. రోమన్లు తమ మూల పురుషులు రోముల మరియు రీమన్‌గా నమ్మినారు.

రోమ్ దేశం రాజు పరిపాలనకు లోబడి వుండేది. రోమన్లకు 'అసెంబ్లి' మరియు 'సెనేట్' అను రెండు రాజకీయ సలహా సంస్థలుండేవి. అసెంబ్లి అన్ని మధ్యవయస్సు పురుషులను కలిగియుండేది. సెనేట్ ప్రధానసభగా ఉండేది. అది చాలా ప్రభావం కలిగిన సభ. అసెంబ్లి మరియు రాజు ప్రతిపాదనలను తిరస్కరించేహక్కు కూడా సెనేట్‌కు ఉండేది. క్రి.పూ. 6వ శతాబ్దంలో రాచరికాన్ని తొలిగించి, గణతంత్రరాజ్యం స్థాపించబడింది. క్రి.పూ. 3వ శతబ్దంనాటికి సమగ్ర ఇటలీ పరిపాలన గణ తంత్ర రాజ్యాల చేతికి వచ్చింది. రోమన్ గణతంత్ర రాజ్య భాగంలోని సెనెట్ మరియు అసెంబ్లి సలహా సంస్థలుగా కొనసాగాయి. ఆ సంస్థల సభ్యులే యుద్ధాలలో సైన్యాన్ని నడిపించారు. వారు చట్టాలను నియంత్రించి న్యాయాన్ని ప్రతిపాదించారు.

రోమన్ సమాజంలో పెట్రిషియన్లు మరియు ప్లెబియన్లు అను రెండు వర్గాలుండేవి. పెట్రిషియన్లు సమాజంలో గొప్పవారు. వారు ఉన్నత వర్గం వారు మరియు భూ యజమానులు. వారు సెనేట్‌ను నియంత్రించేవారు. ప్లెబియనులు సామాన్య ప్రజలు వారు సాధారణ కార్మికులు. సన్న కారు రైతులు, చేతివృత్తులవారు, చిన్న వ్యాపారులు, సైనికులు వారి హక్కులు పరిమితంగా ఉండేవి. పన్నులు కట్టేందుకు శిక్ష అనుభవించేందుకు వారు కేటాయిందారులుగా ఉండేవారు. కౌన్సిల్ మరియు సెనేట్ ప్లెబియన్లు తీసుకున్న నిర్ణయాలను ట్రిబ్యూన్‌కు తిరస్కరించే అధికారం ఉండేది. క్రీ.పూ. 5వ శతాబ్దంలో వ్యవస్థకు వ్యతిరేకంగా ప్లెబియన్లు తిరుగుబాటు చేశారు. దానివలన పెట్రిషియన్లు వారికి కొన్ని సడలింపులు ఇచ్చారు. ఆ విధంగా ప్లెబియన్లు ట్రిబ్యూన్ సభ్యులను ఎన్నుకొను హక్కు పొందారు. అదే సందర్భంలో రోమన్‌లా అను చట్టాలవలన చట్ట (శాసన) బద్ధ పాలనను తెచ్చారు. దాని వలన ప్రజల హక్కులు పరిచయం చేయడమేగాక వాటి ఉల్లంఘనను వ్యతిరేకించడం నేర్చుకున్నారు.

కొత్త ప్రదేశాల విస్తరణాభిలాష రోమన్‌లను కొత్త ఘర్షణలకు దారితీసింది. ఈ రీతిగా వీరు ఉత్తర ఆఫ్రికా తీర ప్రాంతాలలో గల కార్తేజ్ అనునగరంతో యుద్ధం చేశారు. సిసిలి అనునదొక సారవంతమైన ప్రదేశం దీనిని ఆక్రమించుకునేందుకు వీరు 118 సంవత్సరాల కాలం పోరాడారు. దీనినే ప్యూనిక్ యుద్ధాలని పిలిచారు. ఈ యుద్ధంలో కార్థేజియనులు పరాభవం పొందారు. క్రీ.పూ. 1వ శతాబ్దం ప్రారంభంలో రోమనులు గ్రీక్, ఆసియా, ఈజిప్ట్ భూ భాగాలను పొంది ఉండేవారు. ఆక్రమణాల, విజయాల కారణంగా రోమ్ నిండా సంపద కలిగిన ధనవంత దేశంగా పేరుపొందింది. అదే విధంగా బంగారం, బానిసలను కలిగిఉండేది. రోమ్ పెట్రిషియనులు ప్లెబియనులుతోపాటు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

చాలావరకు బానిసులను కలిగి ఉండేది. బానిసలకు నాగరిక హక్కులు ఉండేవికాదు. వీరు వారి వారి యజమానుల సొంత ఆస్తిగా ఉండేవారు బానిసలను అమ్మకానికి పెట్టేవారు. కొన్ని నిబంధనలకు లోనయ్యి ఒక్కోసారివారు స్వాతంత్ర్యాన్ని కూడా పొందారు. అంతస్తుల మదంలో మునిగియున్న రోమన్‌లు బానిసలను గ్ల్యాడియేటర్లుగా వాడు కున్నారు.గ్ల్యాడియేటర్ల కుస్తీ పందాన్నిపై ఎంపిథియేటర్ నుండి చూసి ఆనందించేవారు. చాలామందిబానిసలు, ఖైదిలు ఈ ఆటలలో తమ ప్రాణాలను పోగొట్టుకున్నారు.

**గ్లాడియేటర్**

*ప్రాచీన రోమ్ కుస్తీ ఆటగాళ్ళను గ్లాడియేటర్ అని పిలిచేవారు. శిక్షణపొందిన, పూర్వభావి సిద్ధతలేనివారు కూడా ఉండేవారు. నాగరిక ప్రేక్షకుల వినోదం కోసం కుస్తీ పోటిలను ఏర్పాటు చేసేవారు. మనిషి -మనిషి, మధ్య మనిషి-మృగాలనడుమ, జరిగేవి ఈ పోటీలు. కొన్ని సందర్భాలలో ఆటగాడి దారుణ మరణంతో అంత్యమయ్యేవి. గ్లాడియేటర్ల పోటీలు జరుగుచున్న స్థలాలను "ఎంపిథియేటర్" 'కలోస్సియం' లని పిలిచేవారు. పౌరసత్వ హక్కును కోల్పోయిన అపరాధులు, బానిసలు, యుద్ధఖైదీలను గ్లాడియేటర్లుగా నియమించు కొనేవారు. గ్లాడియేటర్లు ఒక్కోసారి పేరు, ధనాన్ని సంపాదించి, తమ స్వాతంత్ర్యాన్ని పొందేవారు. ఇటీవల గ్లాడియేటర్ అను పేరుగల ఇంగ్లీష్ భాషా సినిమా జగత్ ప్రసిద్ధి చెందింది.*

కొంత కాలానికి రోమన్ సామ్రాజ్యం చిందరవందరకు లోనయ్యింది. తిరుగుబాటు, దురాక్రమణాలు, అల్లకల్లోలాలు ఈ సందర్భంలో నడిచాయి. లంచగొండితనం, ఎన్నికలలో సర్వసాధారణ మయ్యింది. ఇట్టి సందర్భంలో స్పార్టకస్ నాయత్వంలో సుమారు 60,000 పేదప్రజలు, బాధితులైన బానిసలు తిరుగబడ్డారు. ఒక సంవత్సర కాలం పోరాడిన వీరిని అమానుషంగా అంతమొందించారు. సుమారు 60,000 ప్రజలను ఈ సందర్భంలో శిలువకు ఎక్కించారు.



*వృత్తాకారం బృహత్ రంగమందిరం*

నిరంతరం యుద్ధాలవల్ల సేనాధిపతులు సెనేట్ అధికారాన్నే తగ్గించారు. వేలాది సేనాధికారుల్లో పాంపె, జూలియస్ సీజర్ ముఖ్యమైనవారు.

**జూలియస్ సీజర్** : అనంతరంలో రోమ్‌లో క్రాసస్, పాంపె మరియు జూలియస్‌లతో కూడిన మొదటి త్రిమూర్తుల పాలన (First Triumvirate) ప్రారంభమయింది. సేనా (దండ) నాయకుడిగా జూలియస్ సీజర్ ఫ్రాన్స్ (గాల్), ఇంగాండులను గెలువగా, పాంపె సిరియా, టర్కిలను గెలిచాడు. క్రాసస్ పార్థియన్‌ను గెలిచి అక్కడే అసువులుబాసాడు. ఆ విధంగా నగర రాజ్యమైన రోమ్ సామ్రాజ్యంగా మార్పుచెందింది. తన ప్రత్యర్థిగా చూసిన పాంపెను జూలియస్ ఓడించి చంపాడు. తరువాత ఈజిప్టుకు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ప్రవేశించి అక్కడి రాణి క్లియో పాత్రల ప్రేమగెలిచాడు. బలాఢ్యుడైన జూలియస్ సీజర్ తనను డిక్టేటర్ (సర్వాధికారి) గా ప్రకటించు కోవడం ద్వారా రోమ్ గణతంత్ర వ్యవస్థను శిథిలం చేశాడు. ఆ సందర్భంలోనే జూలియస్ హత్యకాబడ్డాడు. ఆ సమయానికి అతని కాలంలో రోమ్‌లో వ్యవసాయం పరిశ్రమలు మరియు వ్యాపార రంగాలు తగినంత ప్రగతి సాధించాయి. జ్యూలియస్ పంచాంగాన్ని అమల్లోకి తెచ్చాడు. ఈ జూలియస్ అన్ని కార్యాలు అగస్టస్ సీసర్ కొనసాగించాడు.

**అగస్టస్ సీసర్ ;** అగస్టస్ మొదటి పేరు ఆక్టేవియస్, అతడు మార్క్ ఆంటోని, లెపిడస్ జతలో కలిసి రెండవ త్రిమూర్తుల పాలన (second Triumvirate) ప్రారంభించాడు. లెపిడెస్‌ను ఓడించి ఆంటోనియా జతలో రాజ్యాన్ని పంచుకున్నాడు. ఆంటోనియా క్లియోపాత్ర పక్షం చేరినందున అతనిని అగస్టస్ ఆక్టేవియం యుద్ధంలో ఓడించాడు. చివరిగా ఆంటోని మరియు క్లియోపాత్ర ఆత్మహత్యకు శరణాగతులైరి. తరువాత అగస్టస్ 'ఇంపరేటర్' అను బిరుదు పొందాడు. అధికారులందరిని తనలో కేంద్రీకరించుకుని పరిపాలించడం ప్రారంభించాడు. అగస్టస్ సీసర్ కాలాన్ని రోమ్ యొక్క సువర్ణయుగంగా పిలుస్తారు. ఏసుక్రీస్తు కూడా అతని కాలంలోని జీవించాడు. అగస్టస్ చాలా ప్రజా ఉపయోగ కార్యాలు చేపట్టాడు. ఇటుకల నగరమైన రోమ్‌ను అమృతశిలల నగరంగా తాను మార్చానని స్వతః అగస్టస్ చెప్పుకున్నాడు. ఆ కాలంలో రోమ్ ఆర్థిక మరియు సాంస్కృతిక ప్రగతి సాధించింది.

| |
|---|
| "ప్యాక్స్ రోమాన" స్థాపించబడింది. ప్యాక్స్ రోమాన అనగా రోమ్ యొక్క శాంతి కాలం. |

అగస్టస్ తరువాత మార్కస్ అరిలియస్ కాన్స్‌టంటైన్ మినహాంచినచో రోమ్‌కు చెందిన చివరి రాజులు అసమర్థులుగా ఉండిరి. అదే సమయంలో ఒడోసర్ అను ప్రజల ఆక్రమణ జరిగి, అంతిమంగా 1500 సంవత్సరాల వెనుక ప్రాచీన రోమ్ సామ్రాజ్యం కనుమరుగైంది.

**సాహిత్యం :** రోమన్‌లు సాహిత్య క్షేత్రంలో కావలసినంత ప్రగతి సాధించారు. 'ఈనియడ్' అతని గ్రంథం. ఒవిడ్ మరొక గొప్ప కవి. అతడు మొట 'మార్ఫసిస్'అను గ్రంథంలో గ్రీకు పురాణ కథనాలను నమోదు చేశారు. వారేకాకుండా సిసిరో, ప్లేటస్, టారెన్స్ మొదలగువారు ప్రసిద్ధి చెందినవారు. అతడు గాలిక్ యుద్ధాలను ఏడు సంపుటాలలో నమోదు చేశాడు. లివి. టాసిటస్ రోమ్‌కు చెందిన ప్రముఖ చరిత్రకారులు.

**తత్వజ్ఞానం** :రోమన్‌లు నూతన ఆలోచనలు (చింతనలు) పుట్టించకుండానే గ్రీకు తత్వం, చింతనలు కొనసాగించారు. పశ్చిమకు చెందిన సోక్రటీస్ అను ప్రసిద్ధ మైన క్యాటో ప్రముఖుడు. సిసెరొ, సెనెకా, చక్రవర్తి మార్కస్ అరిలియస్‌లు స్టోయిక్ తత్వం (Stoicism) ప్రతిపాందించాడు. అది ప్రకృతితో పొందుకుని జీవించు అని చాటి చెప్పింది.

**కళలు మరియు వాస్తుశిల్పం :** రోమ్‌కు చెందిన గొప్ప వాస్తు శిల్పానికి కలోసియం మరియు ఎంపిథేటర్ ఉత్తమ ఉదాహరణ. ప్యాంథియాన్ రోమన్ విశాల కట్టడం అయివుంది. చాలా పెద్ద గుమ్మటం కల్గియుంది. క్యుపిడ్‌కు చెందిన ప్రతిమ, అరా పెసిస్ శిల్పాలు రోమ్ శిల్ప కళకు ఉదాహరణాలు.

**విజ్ఞానం :** రోమన్‌లకు విజ్ఞానం మరియు గణిత క్షేత్రంలో లోతైన జ్ఞానం ఉంది. సీనియర్ ప్లిని నేచురల్ హిస్టరి అను విశ్వకోశాన్ని రాశాడు. సిజేరియన్ శస్త్ర చికిత్స ద్వారా ప్రసూతి (ప్రసవం) చేయించడం. కంటి పొర శస్త్ర చికిత్స చేసేవారు గ్యాలన్ రోమ్‌కు చెందిన ప్రసిద్ధ వైద్యుడు. స్ట్రాబో, టాలెమి ఆ కాలపు ప్రఖ్యాత భూగోళ నిపుణులు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

రోమన్‌ల చట్టాలు తరువాతి అన్ని చట్టాలకు పునాది అయింది. అది చట్ట రంగానికి వారు చేసిన అమూల్యమైన సేవ.

### అమెరిక నాగరికతలు

మాయ, అజ్‌టెక్స్, ఇంకా- ఇవి అమెరికాలోని ప్రాచీన కొలంబియా నాగరికతలు. ఇవి అమెరికాలోని ఇండియన్ మూల నివాసుల సంస్కృతిని సూచిస్తాయి. మధ్యకాలంలో యూరోప్ దేశాలు భారత దేశానికి కొత్త జల మార్గాలను కనుగొను ప్రయత్నంలో కొత్త భూఖండాలను కనుగొన్నారు. ఇట్లు కనుగొన్న అమెరికా, ఆస్ట్రేలియాలను భారతదేశం అని భావించి, అక్కడి ప్రజలను ఇండియన్‌లని పిలిచారు. ఇందువల్ల అమెరికా మూలనివాసులు ఆస్ట్రేలియా మూలనివాసులు ఇండియన్‌లు అని పిలిపించుకున్నారు. ఆ తర్వాత చరిత్రలో పరిచయమైన దేశాలకు పాత ప్రపంచం, కొత్తగా కనుగొన్న భూ ఖండాలను కొత్త ప్రపంచం అని పిలిచారు. అమెరికాలో కనిపించు ప్రాచీన కొలంబియా నాగరికతలు, పాత ప్రపంచంనాగరికతలైన ఈజిప్ట్, మెసోపొటేమియా మరియు చైనా నాగరికతలవలె విశిష్ట మైనవి. ఈ కొత్త ప్రపంచం నాగరికతలలో సంస్థానాలు, సామ్రాజ్యాలు, అద్భుతమైన గుర్తులు, నగరాలు, కళ, లోహ తంత్రజ్ఞానం, లిపిలను చూస్తున్నాం.

ఈ ప్రదేశం ప్రజల బ్రదుకు స్థిరపడింది దాదాపు క్రీ.పూ. 1500 సంవత్సరాల్లో. అప్పుడు వీరు జొన్న, ధాన్యాలు, పండ్లు, మిరియాలు పత్తిని పండించేవారు. ప్రారంభంలో పల్లె ప్రజలు బట్టలునేయుట, కుండలు తయారుచేయుట ఇతర కొత్త శిలాయుగం తెలివి తేటలు వీరికి తెలిసి ఉండేవి. క్రీ.పూ. 1200 నుండి 900 కాలావధిలో పిరమిడ్లు, శిలాప్రతిమలు, కట్టడ నిర్మాణ ప్రారంభం అంతవరకు ఉన్న సరళ జీవనంలో కొత్త మార్పులు కనబడ్డాయి. ఈ మార్పు మొదటకనిపించింది మెక్సికో తీరప్రాంతంలో. ప్రతిమా కట్టడాల, నాయకుల, రాజులచిత, చెక్కారు. వీటిని ఒల్‌మెక్ అనిపిలిచారు. ఇక్కడ లభించిన ఆధారాలు, శిథిలాలు, శ్రేణీకృత వ్యవస్థనులోలను, కేంద్రీకృత సమాజ మొకదాన్ని తెల్పుతాయి. క్రమంగా ఈ ప్రదేశంచుట్టూ ఇంకను కొన్ని పెద్ద రాజధాని, గ్రామాలు, నగరాలు (capitalcities) పుట్టుకొచ్చాయి. ఇక్కడ కూడ ఒల్‌మెక్ కళాశైలిని ఉపయోగించారు. ఇలా సాంస్కృతిక సరిహద్దులు ఏర్పడి మొదటి సారి ఐక్యత ఏర్పడింది. క్రీ.పూ. 500 తరువాత ఒల్‌మెక్ ఐక్యత ప్రత్యేకమైన ప్రాంతీయ శైలికి, సంస్థానాలకు దారి చూపింది. ఇవే మాయ, అజ్‌టెక్, అడ్‌టక్ ఇంకా, మొదలైన నాగరికతలు వెలలిశాయి.

### మాయనాగరికత

మెక్సికో యుకటన్ ప్రదేశంలోని అమెరికా ఇండియన్ మూల నివాసులను మాయప్రజలు అని అంటారు. సామాన్యంగా వారి భాషను ఇప్పుడు యుకటెక్ అని పిలుస్తారు. దైహికంగా మాయప్రజలు పొట్టిగాఉండి, నలుపురంగు, నిక్కబొడచిన వెంట్రాకలను కలిగి ఉంటారు. ఎక్కువమంది గుండ్రని తలను కలిగిఉంటారు. ప్రాచీన అమెరికా-ఇండియానగరాలోని మిక్కిలి అభివృద్ధి చెందినవారంటే మాయప్రజలు. వీరు అన్ని పనులకు రాతి పనిముట్లను ఉపయోగించారు. రాతితో కట్టిన నగరాల అవశేషాలు మెక్సికోలోని యుకటన్ గాటెమాలా, హోండరస్‌లలో దొరికాయి. ఇక్కడి నాగరికత సుమారు 1700 సంవత్సరాల వెనుక అభివృద్ధి చెందింది. వీరి మొట్టమొదట నగరాలు క్రీ.శ.320



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

కాలానికి నిర్మాణం అయ్యాయి. 1527 నుండి 1546 వరకు కార్టెస్ నాయ కత్వంలో నడచిన స్పెయిన్ దురాక్రమణంతో మాయ సంస్కృతి పతనాన్ని చూసింది. ఈ దమనకాండల మధ్య బ్రతికి, మిగిలిన మాయ ఇండియన్‌లు యుకటన్ ఉత్తరవలయం, గాటమాలాలో ఇప్పటికీ ఉన్నారు.

**మాయప్రజల జీవనం**

మాయప్రజలు నివాసమున్న అనేక ప్రదేశాలు, విస్తృతమైన ఆచార కేంద్రాలుగా ఉండేవి. వీటని నగరాలని అన్నారు. ఇవి ప్రజలు నివసించే ప్రదేశాలుగాఉండలేదు. ఈ ప్రదేశాలను మత కార్యాకలాపాలకు, సంతలకు, న్యాయాలయాలకు, నాగరిక పరిపాలనకోసం ఉపయోగించేవారు. దీని చుట్టూ ఉన్న గ్రామాలలో ప్రజలు నివసించేవారు. సంత, మత, పండుగల సందర్భాన్ని తప్ప వేరే సందర్భాలలో ఈ ఆచార కేంద్రాలు నిర్జన ప్రదేశాలుగా ఉండేవి. టికల్ అను పెద్ద నివేశనం పిరమిడ్లు, రాజప్రాసాదాలు, ఆవరణాలు ఒక చదరపు మైలు చుట్టూ కన్పించాయి.

అన్ని ఆచార కేంద్రాలలో ఆవరణాలు వాటి ప్రక్కనే పిరమిడ్లు ఉండేవి. వాని క్రింద కొన్ని గదులు, కట్టడాలు ఉండేవి. వీటి ఎదురుగా పెద్ద శిలాస్థంబాలుండేవి. వీటిలో కొన్ని సాదారణ స్థంభాలు. సామాన్యంగా దేవుళ్ళను పురోహితులను, పరిపాలనా ప్రముఖ వ్యక్తులను, ప్రతినిధుల బొమ్మలు హిరోగ్లైఫిక్ లిపితో దీనిపై చెక్కబడ్డాయి. ఇట్టి రాతి ఆకృతులను స్టెలిస్ అని పిలుస్తారు. వీటిలో అత్యంత ఎత్తైనది సుమారు 35 అడుగు ఎత్తు 65 టన్నుల బరువు ఉంది. పిరమిడ్డుల పైన దేవాలయలుండేవి. మైదానంలో ప్రజలు కూర్చొని దేవాలయం ఎదుట జరుగుచున్న ఆచారాలను వీక్షిస్తూండేవారు. క్రమంగా 9 వ శతాబ్దం నాటికి ఈ ఆచారా కేంద్రాలను ప్రజలు విడిచిపెట్టారు. 6 శతాబ్దాం నాటికి ఈ కేంద్రాలు ప్రాధాన్యతను కోల్పోయాయి. మాయ సామాన్య ప్రజలు ఆచార కేంద్రాల బయట వలయంలో గుడిసెలందు నివసించారు. అక్కడ చుట్టూ జొన్న చేనులు ఉండేవి. రైతులు జొన్నలు చిలగడదుంపలు మొదలగునవి పండించేవారు. చాలా మంది రైతులు తమ శ్రమనుధారపోసి అనేక పెద్ద కట్టడాలను కట్టారు.

మాయ ప్రజల్లో గమనార్హమైనది బౌధిక జ్ఞానాభివృద్ధి వారి హైరోగ్లిపిక్ లిపి ఖగోళశాస్త్రం కాలనిర్ణయంలందు తెలివి తేటలను చూస్తాం. మాయ ప్రజల హైరోగ్లిఫిక్ లిపి వైదిక సంకేతాల, శబ్దాలకు ఆధారం. ఇవి సుమారు 850 అంశాలను కలిగి ఉన్నాయి. చాలావరకు వాటి అర్థం మనకు తెలియడంలేదు. హైరోగ్లిఫిక్ లిపిని రాతి స్మారకాలు, కట్టడాలు చెట్ల దిమ్మెలపైన చెక్కబడి ఉన్నాయి. ఈ లిపిని పుస్తకంలో కూడా రాయబడింది. ఈ పుస్తకాలు స్పెయిన్ ఆక్రమణానంతరం నాశనమైనాయి. వీటిలో మూడు మాత్రం మిగిలాయి. వీటి లో ఒక్కటైన డ్రెస్‌డెన్ కొడెక్స్ గ్రహణం, దినాలను ముందుగానే తెలిపేందుకు ఉపయోగించారు.

మాయ ప్రజలు లోహం ఉపయోగించినట్లు తెలియదు. 16వ శతాబ్దం ప్రారంభంలో కూడా కంచు, బంగారం వినియోగం తక్కువ. వీరు రాయి, ఎముక, చెట్లతో చేసిన పరికరాలను వాడేవారు. 9వ శతాబ్దంవరకు వీరికి విల్లు, బాణం గురించి తెలియదు. వారి జొన్నపైరుకు, పంటకు సంబంధించిన దేవుళ్ళ మాయ ప్రజల ఆరాధ్య దైవం. వర్షం, మన్ను, గాలి సూర్యుడు, చంద్రుడు జొన్నలనే వారి దేవుళ్ళుగా చూసేవారు. నరబలిని కూడామాయా నాగరికత అంతటా మనం చూస్తున్నాం.

©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**అస్టెక్**

మెక్సికోలోని టెక్స్‌కోకో (Texcoco) అనునది ఒక సరోవరం. ఆ సరోవర ద్వీపం ఒకదాని పై అజ్‌టెక్‌లు తమ నగరాన్ని కట్టుకున్నారు. వీరికుల పెద్దలలో ఒకడు టెనోచా పేరు నేపత్య అజ్‌టెకులను టెనోచర్ (నీటినుండి ఉద్భవించురాయి) అని పిలుస్తారు. వీరి నగరాన్ని మెక్సిక (Mexica) అని పిలిచారు. అక్కడి ప్రజలను అదే పేరుతో గుర్తిస్తారు. వీరిభాష నహూవా. ఇప్పటికీమె క్సికోలో నహూవా భాషను మాట్లాడేవారున్నారు.

పెరూలోని ఇంకాలను తప్ప కొత్త ప్రపంచంలో అజ్‌టెక్ లంత పెద్ద సామ్రాజ్యాన్ని యితరలెవ్వరూ పొందియుండలేదు. ఒకే శతాబ్దంలో సామ్రాజ్యం ఒకదానిని నిర్మించి, పాలించిన ఒకదేశ దిమ్మరి సంతంతి అద్భుత చరిత్ర ఇది. అంతే త్వరగా అది పతనమయ్యింది. వారి ఈ శరవేగం అవనతి కథవారి మౌఖిక పారంపర్యం త్రవ్వకాలలో వ్యక్తమయ్యాయి, మౌఖిక పారంపర్యను స్పానిష్ చరిత్ర కారులు, సమాజ శాస్త్రవేత్తలు అనువాదం చేశారు. వీటిని ఇండియన్ కొడైసస్ అని పిలిచారు.

స్పానిష్ సైన్యం మెక్సికో లోయలకు 1519లో ప్రవేసించినపుడు సరోవరంనందు ఒక ద్వీపంలో సుందరమైన నగరం వారి కంటపడింది. ఆ నగరమే అజ్‌టెక్ రాజధానియైన టనోటిట్‌లాను నగరం. అధికారదర్పంతో, సంపదతో కూడి ఈ సుందర నగరం అభివృద్ధి చెందింది. స్పానిష్ వారు ఈ నగరానికి కాలుపెట్టినపుడు వారికి మూడు విశాలమైన దారులు కనిపించాయి. ఒకటవ దారి రాజ ప్రాసాదానికి పోవుమార్గం, రెండవది అలంకృత దేవాలయానికి పోవుమార్గం, మూడవది పిరమిడ్లకు పోవు మార్గం. ఇవన్నియు స్పానిష్‌ల ఆక్రమణలకు గురి అయ్యాయి.

అజ్‌టెక్‌లు మూలతః దేశ దిమ్మరి ప్రజలు. 13 వ శతాబ్దసం నాటికి మెక్సికోకు వచ్చారని చెప్పబడింది. ఇక్కడ కొన్ని ఆటవికుల గుంపులతో పలుమార్లు పోరాడారు. ఒక్కోసారి అధీనంలో ఉండి సేవలు చేసినది కూడా చూస్తాం. ఇట్లు వారు దాడి చేసిన ప్రదేశంలోని మంచి సంస్కృతి కల్గిన ప్రజలుఅయిన టోల్‌టెక్కర్, మాయ ప్రజలు, జపోటెక్కర్ సంస్కృతిని వారు తమదిగా చేసికొన్నారు. చివరకు 14 వ శతాబ్దంలో మెక్సికోలోని సరోవరం ఒకద్వీపంలో ఆశ్రయాన్నిపొంది టనోటిట్లాన్ నగరం ఉదయించుటకు కారకులైరి. నేటికి మెక్సికో నగరంలోని ఇండియన్‌లు ఈ సంతతివారే.

వాస్తుశిల్పకళ, విగ్రహాల్ని చెక్కడం, వీరి కట్టడాలలో అందంగా తీర్చి తిద్దబడ్డాయి. గొప్ప దేవాలయాలను అందంగా చెక్కారు. చారిత్రిక మత సంఘటనలను అంకెల సంకేతాల మూలంగా హైరోగ్లిపిక్ లిపితో వారు వ్యక్తపరిచారు. మాయ ప్రజల నుండి వారు కాలాన్ని లెక్కించుట తెలిసికొన్నారు. వీరి పంచాంగం రాతి చక్రంపై చెక్కారు. వీరి పంచాంగం పండుగ దినాలను దేవతల పట్టికను తెలియజేస్తుంది.

టెనొటిట్లాన్, సామ్రజ్యం దూర ప్రాంతాలలో వ్యాపార సంపర్కాన్ని పొంది ఉండేది. సైనికులు వ్యాపారస్తులకు రక్షణను కల్పించేవారు. బరువును మోసే ప్రాణులు లేనందున కూలీలు బరువును మోసేందుకు ఉపయోగపడ్డారు. దగ్గర పొలాలనుండి పండిన పంటలను మార్కెట్టుకు తీసికొని వచ్చేందుకు కాలువలను ఉపయోగించు కొనేవారు. వారు అక్కడికి పడవలలో వచ్చేవారు. వీరి ముఖ్యమైన పంటలు, దాన్యం, మిరియాలు, పండ్లు కూరగాయలు, పొగాకు, పత్తి. వస్తు వినిమయ పద్ధతిద్వార వ్యాపారాన్ని చేసేవారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అజ్‌టెక్‌లు తమ సంపద, అధికారాన్ని రాజధానిని బ్రతుకును సుందరంగా, సుఖంగా ఉంచటానికి ఉపయోగించారు. రాజు సుందరమైన భవనంలో నివసించేవాడు. పేరుగాంచినవారు, వేలకొలది బానిసలు రాజు అధీనంలో ఉండేవారు. రాజభవనం చుట్టూ సుందరమైన ఉద్యానవనాలు, మృగాలయాలు ఉండేవి. రహదారులు, వంతెనలు, కాలువలు నగర సంపర్క సాధనాలుగా ఉండేవి. త్రాగునీటి ప్రణాళికను కూడా ప్రవేశపెట్టారు.

నగర ద్వీపం చుట్టూ ఉన్న చిన్న చిన్న ద్వీపాలను వ్యవసాయ భూమిగా మార్చుకున్నారు. వీటిని 'చైనాంపాలని' పిలిచేవారు. రైతులు ద్వీపాలలో పూరిళ్ళల్లో నివసించేవారు. అధికార్లు రాతి లేదా కాల్చిన ఇటుకలతో కట్టిన భవనంలో ఉండేవారు. యుద్ధ తర్ఫీదులో బల్లెం, విల్లు, బాణాలు ఉపయోగించుటను నేర్చికున్నారు. ఖైదీలను సమకూర్చికోవటం కోసం యుద్ధాలు చేసేవారు. బంధింప బడిన వారిని చంపకుండా ఆహుతి ఇచ్చే సమయం కోసం వారిని అలాగే ఉంచెడివారు. అజ్‌టెక్‌ను చూసి భయ భ్రాంతులైన స్పానిష్‌లు వారిపాత నమ్మకాలను నిర్మూలన చేయుటకు అక్కడి దేవాలయాలన్నింటిని నాశనం చేశారు. అజ్‌టెక్‌ల దివ్యమైన దినాలు వీరి చివరి దినాలు అయ్యాయి. అజ్‌టెక్‌లు ప్రకృతి ఆరాధకులు దైవాన్ని సంతృప్తి పరచేందుకు వారు ప్రకృతిని పూజచేసేవారు. వీటి లో నరబలి కూడా ఒకటి. అజ్‌టెక్‌లు సామ్రాజ్యం విస్తరించినపుడంతా దేవుణ్ణి సంతృప్తి పరచేవారు. ఎక్కువగా ఆహుతిని ఇచ్చేవారు. టెనోటిక్‌లాన్‌లో పిరమిడ్ దేవాలయాన్ని సమర్పించునపుడు సుమారు 20,000 ఖైదీ ఆహుతిగా ఇచ్చారని చెప్పబడింది. 1517లో పెర్నాండోకార్పెస్ కార్పిస్ నాయకత్వంలో దూసుకొనివచ్చిన స్పానిష్ సైనిక దళం వీరి సాంస్కృతిక పతనానికి కారణమయ్యింది.

**ఇంకా నాగరికత**

15, 16 వ శతాబ్దాలలో అభివృద్ధి చెందిన ఇంకా సామ్రాజ్యం వ్యాప్తి పెరూ, ఈక్వెడార్, చిలి, అర్జెంటైనా భాగాలవరకు వ్యాపించింది. ఇంకాల పూర్వం వేరే సంస్కృతులుండేవి. ఇంకా సామ్రాజ్యం తన వెనుకటి సంస్కృతుల పరంపర ముందుకు సాగినది. ఇంకాలలో లిపి లేని కారణంగా వారి ప్రారంభంలోని బ్రదుకు గురించి, తెలిసిన విషయాలు తక్కువ. వీరు సుమారు 11వ శతాబ్దంలో పెరూ, కుస్కో (cuzco) లోయకు వచ్చి నివసించి క్రమక్రమంగా మొత్తం లోయనంతటిని ఆక్రమించుకున్నారు. ఐతే 15వ శతాబ్దంవరకు వారి బ్రతుకు గురించి వివరాలు అస్పష్టంగా ఉండేవి. ట్యూపెక్ (tupac) వీరి ప్రముఖ నాయకుడు. ఇతడు ఇంకాల కన్నా ముందున్న చిముల విరుద్ధంగా పోరాడి, వారిని ఓడించాడు. కాలక్రమేణ వీరి సంతతి సామ్రాజ్యాన్ని స్థాపించుటలో శ్రమించింది. ఐతే 1532 లో 200 కు తక్కువ ఉన్న స్పానిష్ సైన్యం ఇంకాలను ఓడించింది. వీరు ఇంకా సైనికులను అమానుషంగా హత్య చేసి రాజ్యాని వశపరచుకున్నారు.

ఇంకా ప్రతిభను వారికళా పిపాసకన్నా వారిసంఘటనా సామర్థ్యాన్ని మనం ఎక్కువగా చూస్తున్నాం. ఇంకా సామ్రాజ్యాన్ని నాలుగు ప్రాంతాలుగా విభజించారు. ప్రాంతాలను ప్రధాన నాయకులు చూసులొనేవారు. వీరి పై రాజు ఉండేవాడు. సమాజంలో ప్రబల వర్గాలుగా అధికారులు పురోహితులు ఉండేవారు. భూమిని మూడు భాగాలుగా విభజించారు. ఒక భాగం కంటుంబాలకు సీమితం. ఇక



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

రెండింటిలో సూర్య దేవునికి ఒకటి, మరోకటి రాజుకు సీమితంగా ఉండేది. పెద్ద ధాన్యాగారాలను సామ్రాజ్యం మంతట స్థాపించ బడ్డాయి. ప్రకృతి విపత్తు సంభవించినపుడు ఈ భవనాలలో సేకరించిన ఆహార పదార్థాలను, బట్టలను ప్రజలకు సమకూర్చుచుండేవారు. ప్రతి సంవత్సరం పరిశీలకులు గ్రామాల జనాభాను ఆహారం, ప్రాణిసంఖ్యను తెలుసుకోవటానికి సందర్శించేవారు. చాలామంది వీరి లో వ్యవసాయదారులై ఉండేవారు. ఇంకా కొందరు సైనికులుగా ఉండేవారు.

కొందరు వృత్తిపనిలో ఉండేవారు. మంచి సంపర్కాలవల్ల క్రమబద్ధ ప్రణాళిక సాధ్యమైంది. చిన్న చిన్న రహదారులు రెండు ముఖ్యమైన రహదారులతో కూడి ఉండేవి. త్వరగా సందేశాన్ని చేరవేయు ఉద్దేశంతో రహదారిలో ప్రజలను నియమించారు. ఇంకా అతిముఖ్యమైన కానుక వారి పెద్ద శి లాకట్టడాలలో చూడవచ్చును. వీరి వాస్తుశిల్పాలు వీరి సామ్రాజ్యం నిండా వ్యాపించాయి. వీరి అతి ముఖ్యమైన కట్టడాలు పెరూలో ఉన్నాయి. ఇలాంటి అనేక రాజ భవనాలు దేవాలయాలు కనిపిస్తాయి. ట్యూపెక్ నిర్మించిన కోట ఇక్కడ ఉంది. టిటికాక సరోవరంలోని ద్వీపం ఒక దానిపై రాజ భవనం, చంద్రుని దేవాలయం వీరి రెండు ప్రసిద్ధ కట్టడాలు. మట్టి కుండలు, బట్టలు, లోహం పనులలో వీరు కొత్త పోకడలను అనుసరించారు. బంగారు ఆభరణాలపని ఉత్తర పెరూ భాగాలలో ఎక్కువ అభివృద్ధి చెందింది. శరీర కవచాలు దేవాలయంలోని సూర్యుని బొమ్మ, రాజభవనంలోని వివిధ బంగారు ఆభరణాలు. వీరి బంగారు పని పుణ్యతకు సాక్షి.

సూర్యదేవుడు ముఖ్యమైన ఇంకాల ఆరాధ్యదైవం. వీరకోచ అను దేవుడు సృష్టికి కారణమైన వాడని వారికి నమ్మకం ఉండేది. సూర్య దేవుడు వీరకో, ప్రజలనడుమ సంబంధం కల్గి ఉండేవాడు అనునది వీరి నమ్మకం. ఈ కారణంగా అన్ని ఇంకా కేంద్రాలలో ఒక సూర్య దేవాలయం ఉండేది. ప్రకృతిలో అద్భుతమైన చంద్రుడు, నక్షత్రాలు , మెరుపులను వీరు ఆరాధించేవారు. అదే విధంగా ఇతర ప్రకృతి అద్భుతాలను కూడా వీరు ఆరాధించేవారు.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1 హోమర్ రచించిన మహాకావ్యాలు ఇలియడ్,________________ .

2 గ్రీకులు నిరంకుశ అధికారులను ________________ అనిపిలిచారు.

3 వైద్య అధ్యయనానికి పునాది వేసిన వాడు ________________ .

4 చరిత్ర పితామహుడని ________________ ని పిలిచారు.

5 ప్రిన్సెప్ అంటే ________________ .

6 రోమన్‌ల భాష ________________ .



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

7 మాయ నాగరికతలో రాతి కళాకృతులను ______________ అనిపిలిచారు.

8 టెక్స్ కోకో అనునది మెక్సికోలో ఒక ______________ .

9 ఇంకా ప్రజల ప్రసిద్ధ నాయకుడు ______________ .

10 ఇంకాల ఆరాధ్య దైవం ______________ .

**II ఈ కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.**

1 గ్రీక్ సాహిత్యానికి హోమర్ సేవలను తెల్పండి.

2 గ్రీక్ నగర రాజ్యాలను పేర్కొనండి.

3 రోమన్‌ల గణతంత్రరాజ్యం అంశాలను తెలపండి.

4 ప్రాచీన కొలంబియా నాగరికత లేవేవి?

5 మాయన్ లు ఎవరు?

6 అజ్‌టెక్ ప్రకృతి ఆరాధకులు, ఎలా ?

**III కార్యాచరణాలు**

1 ఉపాధ్యాయుల సహాయంతో గ్రీకు తత్త్వవేత్తల చరిత్రను తెలుసుకోండి.

2 షేక్స్‌పియర్ రాసిన జూలియస్ సీజర్ నాటకాన్ని చూడండి. చదవండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# అధ్యాయ-6

# జైన మరియు బౌద్ధమతాల ఆవిర్భావం

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *జైన మరియు బౌద్ధ మతాల ఆవిర్భావ నేపథ్యం.*
- *జైన, బౌద్ధ మతాలు.*
- *జైన, బౌద్ధ మతాల బోధనలు.*
- *క్రొత్త మతాల అభివృద్ధి.*

భారత దేశం వివిధ సంస్కృతి మరియు మతాలుగల దేశం. వైవిధ్యమయమైన ఈ బహుముఖ సంస్కృతిని చాలా మతాలు ప్రతిపాదించాయి. వాటిలో క్రీ.పూ. 6వ శతాబ్ధంలో మధ్య గంగానది మైదానంలో ఆవిర్భవించిన జైన మరియు బౌద్ధ మతాలు ముఖ్యమైనవి. గౌతమ బుద్ధుడు మరియు మహావీరుడు బహుముఖ సంస్కృతికి సారాలైన శాంతి, అహింస మరియు సహనం లాంటి మానవతా విలువలను భోదించారు. ఈ మతాల ఆవిర్భావ కారణాలు ఆ కాలంలోని సమాజం మరియు రాజకీయ వ్యవస్థలు.

**జైన మరియు బౌద్ధ మతాల ఆవిర్భావ నేపథ్యం :**

క్రీ.పూ. 16వ శతాబ్దం నాటికి భారతీయ సమాజం వర్ణాధారితంగా విభజించబడింది. నాలుగు వర్ణాలు, స్పష్టంగా గోచరించేవి. రెండు ఉన్నత వర్గాలలోని బ్రాహ్మణులు, క్షత్రియులు వారికంటే కింది వర్ణంలోని వైశ్యులు మరియు చివరి దశలో శూద్రులు ఉండేవారు. బ్రాహ్మణులు పురోహితులులై, యజ్ఞయాగాదుల ధార్మిక క్రియల ఆచరణలో ముఖ్యస్థులైరి. దానం, దక్షిణలు పొందు హక్కు పొందియుండిరి. రాజుకు రాజమత పాలనలో మార్గదర్శికులై క్షత్రియుల మీద కూడా పట్టు కల్గియుండిరి. రెండవ దశలో ఉన్న క్షత్రియులు పరిపాలించు వర్గంవారైయుండి, రైతుల పన్నుల మీద బ్రతికేవారు. వ్యవసాయం, పశుపాలన, మరియు వ్యాపార సంబంధ వృత్తులు చేస్తున్న వైశ్యులను ద్విజులుగా గుర్తించినప్పటికీ, వారిమీద నిర్బంధాలుండేవి. శూద్రులు వ్యవసాయదారులు, ఇండ్ల పనివారు మరియు చేతివృత్తుల సేవకొరకే కేటాయించి ఉండేవారు. సమాజంలో అన్ని సౌకర్యాలు, మర్యాదలు ఉన్నత వర్గం వారికే పరిమితమయివుండేవి. స్త్రీలతో కలిపి శూద్రులు అశుద్ధులుగా పరిగణించబడ్డారు. ఈ వర్ణాధారిత తారతమ్యాలు సమాజంలో సామాజిక విరోధాలు మరియు గడి బిడులు సృష్టించింది. ఆ సందర్భంలో ప్రజలకు గౌతమ బుద్ధుడు మరియు మహావీరుని బోధనలు భరోసా నూతన మార్గాలుగా గోచరించాయి.

ప్రాచీన కాలంలోని అన్ని సమాజాలలో మతం మరియు రాజ్య వ్యవస్థలలో చాలాపెద్ద మార్పులు జరగడానికి ఆయా సమాజంలోని వ్యవసాయ విధానాలలోని ప్రాథమిక ప్రేరణ అవుతాయి. బౌద్ధ మరియు జైన మతాల ఆవిర్భానికి కూడా ఇవే ముఖ్య కారణాలు. ఆ కాలం నాటికి ఉత్తర ప్రదేశ్‌లో తూర్పు భాగం, బిహార్‌లోని ఉత్తర మరియు దక్షిణ భాగాలలో నవీన వ్యవసాయాధారిత ఆర్థిక వ్యవస్థ రూపు చెందింది. 5వ శతాబ్ధ కాలం నాటికి అక్కడ వ్యవసాయ ఉపకరణాలు వినియోగంలోనికి వచ్చాయి. ఇనుప కాడిమానుతో నాగలి లాగడానికి ఎద్దులు అవసరమయ్యాయి. ఆహార ధాన్యాల

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఉత్పాదన పెరిగింది. ఆహార ధాన్యాల పెరుగుదలను పెంచుకోవడానికి ఎద్దుల వినియోగం చాలా అవసరమైంది. మతాచరణలలో ఎద్దులను బలి ఇవ్వడంవలన వాటి సంఖ్య తగ్గ ముఖం పట్టింది. ఈ నేపథ్యంలో జంతు బలిని తిరస్కరించి అహింసను బోధిస్తున్న క్రొత్త మతాలు ప్రజలకు నూతన భరోసా ఇచ్చినందున వారు ఆకర్షితులైరి.

ఆ కాలావధిలో నగరాలు అభివృద్ధి చెందాయి. కౌశంబి, కుశినగరం, వారణాశి, బిహార్‌లోని వైశాలి, చిరాండ్ మరియు రాజగృహాలు ప్రవర్ధమానంలోనికి వచ్చాయి. ఈ నగరాలలో చేతి వృత్తులవారు మరియు వ్యాపారులు స్థిరపడ్డారు. మొట్టమొదటిసారి నాణేలు ఉపయోగించారు. వ్యాపార-వాణిజ్యాలకు ప్రసిద్ధమైన ఆ సన్నివేశంలో వర్ణ విభజిత సమాజంలో మూడవ స్థానంలో నున్న సామాజిక గౌరవాలు లేని వైశ్యులు వైదిక మతం తమ మీద విధించిన నిర్బంధాలను ఎత్తివేసి, తమ స్థానాన్ని ఉన్నతీకరించుకోవడానికి వర్ణ వ్యవస్థకు మహత్వం ఇవ్వని బౌద్ధ మరియు జైన మతాలను స్వీకరించారు.

రాజకీయ వ్యవస్థలో ఆ కాలంలో జరిగిన మహత్తరమైన మార్పులు కూడా క్రొత్త మతాల ఆవిర్భావ నేపథ్యంలో ఉండేవి. గంగానది మైదానంలో జానపదాలు మరియు గొప్ప జానపదాలు, రాజ ప్రభుత్వాల కొరకు రూపాంతరం చెందుతుండేవి. జానపద సమాజాలకు చెందిన క్రొత్త రాజవంశాల రాజులు, వైదిక సంప్రదాయాలు మరియు పురోహితుల ప్రాబల్యాన్ని నశించునట్లు క్రొత్త మత మార్గాలను వెతుకుచుండేవారు. యుద్ధాల నిరర్థకతను మరియు అహింసను బోధించిన బుద్ధుడు మరియు మహావీరుని బోధనలను ఒప్పుకున్నారు.

బుద్ధుడు మరియు మహావీరుని మతాలు మానవుని సమస్యలకు ఆశలే మూలమని గుర్తించి వాటిని త్యజిచాలని పిలుపునిచ్చాయి. సంపద సేకరణ భోగ జీవన శైలిని తిరస్కరించి సరళ, శుద్ధ సాంసారిక జీవనాన్ని ఎత్తిపట్టు కున్నాయి. గృహస్థులు జీవనానికి ఎంత అవసరమో అంత మాత్రమే సంపద సంపాదించి, ఉపయోగించునట్లు ఉపదేశించాయి. సంస్కృతి భాషను వదిలి ప్రజల భాషయైన పాళి మరియు ప్రాకృత భాషలలో మతోపదేశం ఇచ్చారు. వైదిక మతంతో సమానరసం కాకుండా వేరే క్రొత్త మార్గాలను సమాజానికిచ్చాయి.

## జైనమతం

అత్యంత పురాతన మతాలలో జైన మతం ఒకటి. సాంప్రదాయకంగా జైనులందు 24 తీర్థంకరులున్నట్లు నమ్మకం ఉంది. రుషభ (రుషభనాథుడు) వీరిలో మొదటి తీర్థంకరుడు. పార్శ్వనాథుడు 23వ తీర్థంకరుడు. పార్శ్వనాథుడు క్రీ.పూ. 8వ శతాబ్దంలో రాజైన అశ్వసేనుని పుత్రుడుగా జన్మించాడు. పార్శ్వనాథుడు సుఖభోగాలను త్యజించి అమరుడైనాడని ప్రజల్లో నమ్మకం ఉంది. ఇతడు సర్వసంఘ పరిత్యాగియై సన్యాసి అయ్యాడు. ఇతడు సుఖకరమైనబతుకునకు నాలుగు తత్వాలను సూచించాడు.

### పార్శ్వనాథుడు బోధించిన నాలుగు సూత్రాలు

(1) అహింస, (2) సత్యం, (3) (ఆస్తేయ) దొంగతనం చేయరాదు,

(4) (అపరిగ్రహ) ఆస్తిపాస్తులుండరాదు.

5వ సూత్రంగా బ్రహ్మచర్యాన్ని వర్ధమానుడు బోధించాడు. ఇతడే 24వ తీర్థంకరుడు.




© KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**వర్ధమాన మహావీరుడు (క్రీ. పూ. 599-527)**

వర్ధమాన మహావీరుడు వర్ధమానుడు వైశాలి సమీపంలోని కుండల గ్రామంలో జన్మించాడు. ఇతని తండ్రి సిద్ధార్థుడు. జ్ఞాత్రిక అను ఆటవికరాజు. తల్లి త్రిశలాదేవి, ప్రబలగణతంత్రరాజ్యం అయిన లిచ్ఛవిల యువరాణి.



**వర్ధమాన మహావీరుడు**

ఇతడు తన 30వ ఏట సత్యాన్వేషణకు పూనుకొని, ఇంటిని, సంసారాన్ని త్యజించాడు. అనంతరం ఇతడు12 సంవత్సరాల కాలం సత్యాన్వేషణకై తిరుగుటలో శ్రమించాడు తపస్సాచరించాడు. ఇతడు ఉపవాసం చేయుటవల్ల స్వతః తన దేహాన్ని హింసించుకున్నాడు. అతడు తన 42 ఏటకైవల్య జ్ఞానాన్ని పొందాడు. కైవల్య జ్ఞానం అంటే 'జ్ఞానోదయం' అనిఅర్థం. ఇతడు ఇంద్రియాలను నిగ్రహించుకుని సుఖ, దుఃఖాల పై నియంత్రణాన్ని సాధించుకున్నాడు ఈ సాధనవల్ల ఇతడు మహావీరుడని పిలిపించుకొని 'జిను' డయ్యాడు. 'జిను'డనగా అన్నింటినీ, జయించినవాడని అర్థం. అందువల్ల ఇతని అను చరులను, జైనులని పిలిచారు.

మహావీరుడు తనమిగిలిన 30 సంవత్సరాలు బదుకును గంగానది ప్రదేశాలలోని ప్రజలకు తన జ్ఞానాన్ని బోధిస్తూ కాలం గడిపాడు. ఇతడు పశ్చిమ భారత దేశానికి ఇదే రీతిగా బోధిస్తూ పయనించాడు. 72వ వయస్సులో మహావీరుడు బీహారులోని పావాపురిలో నిర్యాణం చెందాడు. మహావీరురు 5 ప్రతిజ్ఞాలను, ప్రవర్తనకు 3 నియమాలను బోధించాడు వీటిని త్రిరత్నాలని పిలుస్తారు.

**పంచప్రతిజ్ఞాలు :** 1. అహింస 2. సత్యం 3. అస్తేయ 4. అపరిగ్రహం 5. బ్రహ్మచర్య

**త్రిరత్నాలు :** 1. సమ్యక్ దర్శనం 2. సమ్యక్ జ్ఞానం 3. సమ్యక్ చరిత

అనే వి మోక్షమార్గాలు జైనమతం నంపూర్ణంగా దేవుడు ఉన్నాడు అనుదానిని వ్యతిరేకించలేదు. అయినా అది నాస్తిక వాదాన్ని ఒప్పుకొంటుంది. ప్రపంచంలో జరిగేది, జరుగ బోవునది వీటిలో దేవుని పాత్రను నిరాకరించును ఇచ్చట 'జిద'నికన్న క్రింది స్థానంలో దేవుణ్ణి చూడడమైంది.

ఈ చరాచర వస్తువున్నింటిలో ఆత్మ (జీవం) గలదు అని వీరి నమ్మకం. ఆత్మశుద్ధివల్ల మాత్రమే పునర్జన్మనుండి విముక్తి, నిర్యాణం సాధ్యం. శుద్ధీ కరణం, తపస్సు, ఉపవాసం, దేహదండనం, మరి యు దానివల్ల శరీరం నాశనం కల్గును దేహనాశనం నుండి మాత్రమే సాధ్యం అనునది వీరి నమ్మకం. దీనిని సల్లేఖనమంటారు. కర్మసిద్ధాతం జైనుల ముఖ్యమైన ఆయామం దీని ప్రకారం ఉత్తమమైన, పుణ్య కార్యాలవల్ల మాత్రం విమొచనాన్ని పొందవచ్చు. కైవల్య జ్ఞానాన్ని పొందేందుకు శరీర బంధనం నుండి ఆత్మ విముక్తి కావాలి.

©KTBS Not to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సాంప్రదాయకంగా జైనుల్లో శ్వేతంబరులు, దిగంబరులు అను రెండు శాఖలు ఏర్పడ్డాయి. తెల్లని వస్త్రాలను ధరించిజ జైన, అనుచరులను శ్వేతంబరులని పిలుస్తారు. ఏవస్త్రాన్ని ధరించనివారిని దిగంబరులంటారు. మొట్టమొదటి జైన సమావేశా నంతరం మహావీరుని ఆలోచనలను 12 గ్రంథాలలో సంగ్రహించారు. వీటిని జైనులు 12 అంగాలని పిలిచారు. ఇవన్నియు ప్రాకృత భాషలో ఉన్నాయి.

ఎన్నో ఏండ్లు క్రిందటనే జైనుల గుంపు ఒకటి బీహారు కరువు వల్ల దక్షిణ దిశకువచ్చి శ్రవణ బెళగొళలో నివసించారు. ఇక్కడ కూడా జైనమతం ప్రచారమయ్యింది. దీనివల్ల తెలుగు, కన్నడ, తమిళు భాషలలో జైనులు గ్రంథాలు రాశారు. సుప్రసిద్ధులైన కన్నడ కవులు పంప, రన్న, జన్న, పొన్నలు జైనమతానికి చెందినవారు.

### బౌద్ధమతం


గౌతమబుద్ధుడు

గౌతమబుద్ధుడు గౌతమబుద్ధుడని ప్రసిద్ధి చెందిన సిద్ధార్థుడు క్రీ.పూ.6 శతాబ్దంలో జన్మించాడు. తండ్రి శుద్ధోదనుడు శాక్యవంశ గణతంత్ర రాజ్యానికి రాజు. తల్లి మాయాదేవి. సిద్ధార్థుడు రాజభోగాలను, సంసార సుఖాన్ని త్యజించి సన్యాసి అయ్యాడు. అప్పటి బదుకుతీరుల నిరర్ధకాలను చూసి సత్యాన్వేషణ కోసం నిమగ్నుడై జ్ఞానోదయాన్ని పొంది బుద్ధుడయ్యాడు. జ్ఞానోదయం తర్వాత ఇతడుప్రప్రథమంగా వారణాసి చేరాడు అక్కడ సారునాథ్‌లోని జింకలవనంలో మొదటి ప్రబోధన చేశాడు. దీన్ని 'ధర్మచక్రప్రవర్తనం' అంటారు. ఇక్కడ బుద్ధుడు చతుర్ ఆర్యసత్యాలను, ఆర్య అష్టాంగ మార్గాన్ని బొధించాడు.

ప్రపంచమంతా దుఃఖం, మరియు బాధతోనిండింది. దుఃఖం మూలాన్ని దానికి కారణాన్ని చతుర్ ఆర్యసత్యం వివరిస్తుంది. ఆశయు దుఃఖాలకు మూలం. అను సత్యాన్ని బుద్ధుడు కనుగొన్నాడు. దురాశ విముక్తివల్ల మాత్రమే ప్రశాంత బదుకు సాధ్యం. ఆశవిముక్తికొరకు ఆర్య అష్టాంగ మార్గాన్ని బుద్ధుడు బోధించాడు. దీనిని మధ్యమ పథమని పిలుస్తారు. 'ఆర్య' అనునది ఇచ్చట మంచి లేదా గౌరవమైనది అనే అర్థంలో వాడబడింది.

### అష్టాంగ మార్గం:

| | | | |
|---|---|---|---|
| 1. మంచినడత | 2. మంచివాక్కు | 3.మంచిచూపు(దృష్టి) | 4.మంచిప్రయత్నం |
| 5. మంచి ఆలోచన | 6. మంచి నిర్ణయం | 7. సరైనధ్యానం | 8. మంచి జ్ఞాపకశక్తి |

### కొత్తమతాల అనుచరులు:

ధనికవ్యాపారస్తులు, చేతిపనివాళ్ళు, సామాన్య ప్రజలు, ఈ కొత్త ప్రతిపాదనవల్ల ప్రేరేపితులయ్యారు. సామాన్య ప్రజల భాషయైన ప్రాకృతం, బుద్ధుని బోధనలకు ప్రచారసాధనాలయ్యాయి కొత్త నగరాల వాతావరణం, బతుకు విధానాలను మార్చివైచాయి. మారిన పరిస్థితులలో కొత్తమతాలు ఆశా కిరణాలయ్యాయి. అందులో బౌద్ధ మతం కొత్త పాత్రనుపోషించి కొత్తమార్పుదారిని చూపింది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

బుద్ధుడు, అతని అనుచరులు కోసల, మగధ, గంగానది బయలు ప్రదేశంలో మిగిలిన, కొన్ని నగరాలను సందర్శించి, వారి ఆలోచనల్ని బోధించారు. వీరు ఒక ప్రదేశంనుండి ఇంకొక ప్రదేశానికి కాలినడకతోనే పోయి తమజీవితాన్ని పరుల బ్రతుకు కోసం పనిచేశారు. సాంచీస్థూపం 80వ వయస్సులో బుద్ధుని అవిశ్రాంతజీనాన్ని సార్థకమైన బతుకు కుశినగరంలో అంత్యమైంది. దీనిని 'మహాపరినిర్వాణ'మని పిలిచారు.



సాంచీస్థూపం

బుద్ధుడు విహరించిన ప్రదేశాలలో, విహారాలను కాలక్రమేణ నిర్మించారు. అతని అస్థిపంజరాన్ని అవశేష వస్తువులను ప్రజలు అతని జ్ఞాపకార్థం, చైత్యాలయాన్ని, స్థూపాలను కట్టి అందులో వుంచి అతని సాధనలను స్మరిస్తూ పూజింపతొడగిరి. ఇట్లు ప్రారంభమైనదే మొట్ట మొదటి దేవాలయాలు, విగ్రహాలు, విగ్రహారాధనలు.

**మీకిది తెలిసుండనీ**

*బౌద్ధమతం దేశమంతటా వ్యాపించుటయేగాక దేశ విదేశాలలో కూడా వ్యాపించింది. దీని వైభవాన్ని చైనా దేశపు యాత్రికులు ఫాహియాన్, ఇట్‌సింగ్, హుయాన్‌త్సాంగ్ కన్నులకు కట్టినట్లు వారిరచనలలో వివరించారు. మలయా, బర్మా, థాయ్‌లాండ్, వియత్నాం, కంబోడియా శ్రీలంకా, బాబిలోనియావరకు బౌద్ధమతం విస్తరించింది. పర్వతాల శిలలను చెక్కి బుద్ధుని విగ్రహాలను నిర్మించారు. కొన్ని చోట్ల గొప్ప ప్రతిమలను నిర్మించటాన్ని నేటికిని కంబోడియలో అంకూర్వట్, ఆఫ్ఘనిస్థాన్‌లోని బామియాన్‌లో చూడవచ్చును. దురదృష్టం అంటే బామియాన్‌లోని బుద్ధుని బృహత్ విగ్రహాలు తాలిబన్ల దాడులకులోనై ఇటీవల నాశనమయ్యాయి.*

*1956 లో భారత దేశం ప్రముఖ సామాజిక ఆలోచనాకారుడైన రాజ్యాంగ శిల్పి బాబాసాహెబ్ డా. బి. ఆర్. అంబేడ్కర్‌గారు బుద్ధుని బోధనలవల్ల ప్రేరేపితుడై బౌద్ధమతాన్ని స్వీకరించారు.*

బుద్ధుని మరణానంతరం అతని అనుయాయులు బుద్ధుని ఆశీర్వచనం, సంప్రదాయాలను పరంపరలను, త్రిపిటకాలలో క్రోడీకరించారు. ఇవియే వినయ, సుత్త, అభిధమ్మ పీఠకాలని పిలువబడినవి. కాలక్రమంగా బోధనలందు పుట్టు కొచ్చిన భిన్నాభిప్రాయాలవల్ల లోలోపలిశాఖలు పుట్టుకొచ్చాయి. అవి హీనయానం, మహాయానం,వజ్రయానం, వీటిలో సూత్రాలు పుట్టుకొచ్చాయి. ప్రపంచం అంతటా నేడు బుద్ధుని ఆరాధించేవారు, అనేక మార్గాలను అనుసరించేవారిని మనం చూస్తున్నాం.

## విదేశీయుల దండయాత్రలు.

ఈ కాలంలోనే గ్రీకు నగర రాజ్యాలు ఏర్పడ్డాయి. ప్రాచీన పర్షియా ఒక బలమైన సామ్రాజ్యంగా వెలుగొందింది. ఈ రెండు ప్రదేశాలమధ్య నిరంతరంగా ఘర్షణలు ప్రారంభమయ్యాయి. ప్రాచీన పర్షియాను పాలించినవారిలో అఖిమెనియన్నులు కూడా ఒకరు. క్రీ. పూ. 6 వ శతాబ్ధంలో ఈ



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వంశంరాజు డేరియస్ బలమైన రాజ్యాన్ని స్థాపించాడు. ఇతని కాలంలో తన సామ్రాజ్యం భారత దేశం పొలిమేరదాకా వ్యాపించింది. క్రీ. పూ. 4 వ శతాబ్ధంలో మాసిడోనియారాజు అలెగ్జాండర్ గ్రీకు నగర రాజ్యాలను జయించి పర్షియాను వశపరచుకున్నాడు. దీనివల్ల భారతదేశపు సరిహద్దువరకు ఉన్న పర్షియా భాగం అలెగ్జాండర్ కైవశమైంది. పర్షియా దేశాన్ని జయించిన అనంతరం అలెగ్జాండుర్ కాందాహార్, హిందూకుష్ మార్గంనుండి భారతదేశంలోనికి ప్రవేశించాడు. రావి, బియాస్ నదులవరకు సాగిన ఇతడు అనంతరం ముందుకు సాగలేక జీలంనది మూలంగా భారతదేశం సరిహద్దు ప్రదేశాన్ని దాటి వెనుదిరుగు సమయాన ఆమార్గంలో బాబిలోనియావరకు వెళ్ళి అక్కడ మరణించాడు.

***అలెగ్జాండర్ - పౌరవుల యుద్ధం:*** *తక్షశిలరాజు అంభి ఆహ్వానాన్ని స్వీకరించి వచ్చిన అలెగ్జాండర్‌కు ఎదురైంది ఎంeరవుడు. ఇతనిని 'పోరస్' అని పిలుస్తారు. భయంకరమైన తుఫాను, వరదతోనిండుగా ప్రవహించుచున్న జీలం నది ఎదురుగా రెండు సైన్యాలు ఎదురు ఎదురుగా తలపడ్డాయి. ప్రవాహం మధ్యలో నదిని దాటుటను నిరీక్షించిన పౌరవునివునిపై అలెగ్జాండరు సేనలు ఆక్రమణచేశాయి. పోరాటంలో అలెగ్జాండరు సేనలు విజయాన్ని సాధించాయి. బంధియైన పౌరవుని గురించి అలెగ్జాండరు. "నిన్ను నేను ఏ రీతిగా చూడాలి" అని అడిగాడు. అపుడు ఎంeరవుడు, అత్యంత ధైర్య, స్వాభిమానంతో "ఒక రాజు ఇంకొక రాజును ఏరీతిగా చూసికొనునో ఆరీతిగా" అని బదులు పలికాడు. ఎంeరవుని ధైర్య సాహసాలు గ్రీకులరచనలలో కనబడ్డాయి. అలెగ్జాండర్ దురాక్రమణం మౌర్యుల రాజ ప్రభుత్వానికి కారణామయ్యాయి. మహాజనపదాల నడుమ ఉన్న వ్యాపార సంబంధాలు ఈ సందర్భంలో తగ్గాయి. ఐతే గ్రీకుల ప్రవేశంవల్ల ఉత్తర భారతదేశం కళ, విజ్ఞానం మీద పరిణామాన్ని చూపింది. గాంధార శిల్పకళ అని ప్రసిద్ధమైన శిల్పాలు గ్రీకుల ప్రభావితమైనదానికి సాక్షి అయ్యాయి.*

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1 జైనుల మొదటి తీర్థంకరుడు __________ .

2 వర్ధమానుడు జన్మించిన స్థలం __________ .

3 మహావీరుడు తన 42 ఏట __________ ను పొందాడు.

4 మహావీరుడు తన 72 వ ఏట __________ అనుచోట నిర్యాణం పొందాడు.

5 గౌతమ బుద్ధని మొదటి పేరు __________ .

6 బుద్ధుడు మొదటి బోధనను __________ నందు చేశాడు.

7 బుద్ధుని మొదటి బోధనను __________ అని పిలిచారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**II ఈ కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.**

1 క్రొత్తమతాల ఆవిర్భావానికి పూర్వం ఉన్న నేపథ్యాన్ని సంక్షిప్తంగా వివరించండి.

2 మహావీరుని జీవన విధానాన్ని రాయండి ?

3 త్రిరత్నాలనగానేమి ?

4 జైనుల వర్గాలను పేర్కొనండి.

5 మధ్యమ పథ అంటే ఏమిటి ?

6 కొత్తమతంవల్ల ఎవరు ప్రేరేపితులయ్యారు?

7 త్రిపిటకాల గురించి టిప్పణి రాయండి.

**III కార్యాచరణాలు.**

1 మహావీరుని జీవిత చరిత్రను గురించిన విషయాన్ని సేకరించండి.

2 గౌతమ బుద్ధుని జీవితానికి సంబంధించిన చిత్రాలను సేకరించండి.

3 మతం, పంథం ఆస్తిక, నాస్తిక పదాలకు అర్థాన్ని తెలుసుకోండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# రాజనీతిశాస్త్రం

## అధ్యాయం-1

## రాజనీతి శాస్త్రం అర్థం - ప్రాముఖ్యత

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు**

- *రాజనీతి శాస్త్రం పరికల్పన*
- *రాజనీతి శాస్త్రం అభివృద్ధి చెందిన విధానం*
- *రాజనీతి శాస్త్ర వేత్తలు*
- *రాజనీతి శాస్త్రం ప్రాముఖ్యత*

రాజనీతి శాస్త్రం సమాజ విజ్ఞానం నందు ఒక విభాగం. ఇది మానవుని రాజకీయ కార్యకలాపాలకు సంబంధించింది. ఇది రాజ్యాన్ని ప్రభుత్వాన్ని గురించి తెల్పుతుంది. ఇది రాజ్యం ఆవిర్భావం, స్వరూపం, రక రకాల రాజకీయ సంస్థలను గురించి అధ్యయనం చేస్తుంది. ఒక రాజ్యం గురించి అధ్యయనం చేసేదే రాజనీతి శాస్త్రం పరిధి.

రాజనీతి శాస్త్రం మూలాన్ని మనం మొదట గ్రీసు దేశంలో చూడవచ్చు. ఇది అధ్యయన విషయంగా గ్రీసు దేశంలో ప్రారంభమైంది. గ్రీకుల కన్నా ముందు ఈజిప్టులు, బాబిలోనియన్‌లు, భారతీయులు, చైనావారు రాజనీతిశాస్త్రానికి సంబంధించి కొన్ని విషయాలను చెప్పారు. కానీ వారు దీన్ని క్రమ బద్ధంగా అధ్యయనం చేయటానికి ప్రయత్నం చేయలేదు. రాజనీతి శాస్త్రానికి ఒక స్వతంత్ర విజ్ఞానం అనే హోదాను కల్పించిన వారు గ్రీకులు.

గ్రీకు తత్వవేత్తలను సాక్రటీస్ అతని శిష్యుడు అయిన ప్లేటో తన గ్రంథం 'రిపబ్లిక్' లో రాజనీతి శాస్త్రం సంబంధించి కొన్ని అమూల్యమైన విషయాలను మొదటిసారి వివరించాడు. గ్రీసుదేశం మరొక తత్వవేత్త అరిస్టాటల్ ను 'రాజనీతిశాస్త్ర పితామహుడు' అనిపిలుస్తారు. ఎందుకనగా అరిస్టాటల్ రాజనీతిశాస్త్రం అధ్యయాన్ని క్రమబద్ధీకరణ చేసి రాజనీతిశాస్త్రానికి పునాదివేసిన మొదటి చింతనాశీలుడు. అరిస్టాటల్ రాజనీతిశాస్త్రం గురించి రాసిన గ్రంథం 'ది పాలిటిక్స్' (The politics) ప్రపంచంలోనే మొదటి పుస్తకం ఇతనిని ప్రథమ రాజనీతి శాస్త్రజ్ఞుడు అని పేర్కొన్నారు. రాజనీతి శాస్త్రం అరిస్టాటిల్ తోనే ప్రారంభమౌతుంది. ఈ పై కారణాలవల్ల అరిస్టాటిల్‌ను రాజనీతిశాస్త్రం పితామహుడు అని పేర్కొనడమైంది.

అరిస్టాటిల్ మొదలుకొని ప్రాచీన గ్రీకులందరూ 'రాజ్యం' అను పదాన్ని అనని కార్యకలాపాలకు చేరి 'పాలిటిక్స్' అని పిలిచే వాడుక ఇప్పటికే కనబడుతోంది.

దీన్ని ఒకే అర్థంలో ఉపయోగించడం సరికాదు. రాజకీయం (politics) అనే పదం ప్రతిదినం ప్రభుత్వం ఎదుర్కొనే వివిధ రకాల సమస్యలను తెల్పుతుంది. కొన్ని సంధర్భంలో వ్యక్తుల స్వంత ఆశయాలను సూచిస్తుంది. ఇంకనూ రాజకీయం, అధికారం కోసం పోటీని, అధికారంలో ఉన్నవారిపై ఒత్తిడిని కనబరుస్తుంది. రాజనీతిశాస్త్రం (political science) రాజ్యం పుట్టుక, అభివృద్ధి, స్వరూపం, పరిపాలనా పద్ధతి, కార్యవ్యాప్తి, ప్రాథమిక హక్కులు, విధులు మొదలగు విషయాలను అధ్యయనం చేస్తోంది. రాజనీతి శాస్త్రం రాజ్యం గురించి అన్ని విధాల అధ్యయనం చేపడుతుంది. ఆధునిక కాలంలో చెప్పబడిన నిర్వచనాల ప్రకారం రాజనీతి శాస్త్రం అంటే రాజ్యాన్ని, ప్రభుత్వాన్ని గురించి అధ్యయనం చేసే శాస్త్రం.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

రాజ్యం, ప్రభుత్వం, మానవుని రాజకీయ కార్యకలాపాల గురించి అధ్యయనం చేసేది రాజనీతి శాస్త్రం అని సాధారణంగా చెప్పవచ్చు.

**రాజనీతిశాస్త్రం ప్రాముఖ్యత**

ఆధునిక కాలంలో రాజనీతిశాస్త్రజ్ఞానం ప్రతి ఒక్కరికీ చాలా అవసరం. రాజ్యం అభివృద్ధి, సాధనా, అక్కడి ప్రజల ఆలోచనా జ్ఞానం, రాజకీయంలో పాలుపంచుకోవటం దీనిపై ఆధారపడి ఉంటుంది.

- రాజనీతి శాస్త్రం రాజ్యం ఉదయం, అభివృద్ధిని అర్థం చేసుకోవటానికి సహాయపడుతుంది. రాజ్యం నిర్వహణయందు రాజకీయ కార్యకలాపాలు, వివిధ ప్రభుత్వాలు ఎలా పాలుపంచుకోవాలి మొదలగు వాటి గురించి అవగాహనాన్ని అందిస్తోంది.
- ఇది రాచరికం, స్వాతంత్ర్యం, న్యాయం, సమానత, మంచి ప్రభుత్వం, యుద్ధం, శాంతి మొదలైన ఆదర్శాల ఆలోచన అభివృద్ధి గురించి విషయాన్ని సూచిస్తుంది.
- ఇది రాజ్యం, ప్రభుత్వాల నిర్మాణం, కార్యాల గురించి తెలుసుకోవటానికి తోడ్పడుతుంది.
- ఇది ప్రభుత్వం భూత, వర్తమాన కాలంలో ప్రవేశ పెట్టిన కార్యకలాపాల ఆధారంగా భవిష్యత్తులో కార్యకలాపాల ప్రణాళికను తెచ్చుటకు దోహద పడుతుంది. ఇంతనూ ఆధునిక సంక్షేమ రాజ్య స్థాపనకు సహకరిస్తుంది.
- ఇది దేశ రాజ్యాంగం, శాసనాలు మొదలగు వాటి గురించిన జ్ఞానాన్ని అందిస్తుంది.
- ఇది ప్రభుత్వ అంగాలైన శాసన నిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖ, న్యాయశాఖ, వాటి అధికారాలను తెలుపుతుంది.
- ఇది సాధారణ ప్రజల్లో రాజకీయ ప్రజ్ఞను పెంపొందించటంతో పాటు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు జాగ్రత్తగా, చురుకుగా పాల్గొనేటట్లు ఉపకరిస్తుంది.
- ఇది నాయకులకు, సంఘసేవకులకు ప్రజల సమస్యలను తెలుసుకోవటానికి తోడ్పడుతుంది. వాటి నివారణకు తీసుకొను పరిహార చర్యలను తీర్చిదిద్దటానికి కావలసిన జ్ఞానాన్ని సమకూరుస్తుంది.
- ఇది మంచినాయకులను, మంచిఎంeరులను తయారు చేయుటానికి దోహద పడుతుంది.
- ఇది రాజకీయ సంస్థలైన రాజకీయ పార్టీలు, సమస్యలు, స్థానిక స్వపరిపాలనా సంస్థలు మొదలైన వాటిని తెలుసుకోవటానికి తోడ్పడుతుంది.
- ఇది ప్రజలు చురుకుగా రాజకీయంలో పాల్గొనేటట్లు చేయు తత్వాన్ని, నీతిని ప్రోత్సాహించటానికి ఉపయోగ పడుతుంది.
- ఇది అంతర్జాతీయ సంబంధాల గురించిన జ్ఞానాన్ని అందించటంతో పాటు ప్రత్యేకంగా దేశ విదేశాల మధ్య సంభవించు యుద్ధాలు, శాంతి సహకారం మొదలగు ప్రాధాన్యతను తెల్పుతోంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పైన వివరించిన అన్ని అంశాలవల్ల రాజనీతి శాస్త్రం అధ్యయనం రాజ్యస్థాపన, అవసరం, పరిపాలనా, నాయకుల పాత్ర, ప్రజల క్రియాశీల పాత్ర మొదలైన వాటిని స్పష్టంగా వివరిస్తుంది. ఇది ప్రజలందరూ మంచివారుగా, బాధ్యతాయుతంగా, మంచి ప్రవర్తనా పరులుగా, క్రియాశీల పౌరులుగా తీర్చిదిద్దటానికి ఉపకరిస్తుంది. రాజనీతిశాస్త్రం విచక్షణా జ్ఞానం, శాంతి, ప్రగతి, సంక్షేమ రాజ్యాన్ని స్థాపించుటలో గొప్పకానుకను ప్రసాదించటంతో పాటు వేలాది ప్రజల కల నిజమౌతుంది.

## అభ్యాసాలు

**I కింది వాక్యాలలో ఖాళీ వదిలిన స్థళాలను పూరించండి.**

1. రాజకీయం అనే పదం ____________ అనే గ్రీకు పదం నుంచి పుట్టింది.
2. రిపబ్లిక్ గ్రంథం రచయిత ____________ .
3. రాజనీతిశాస్త్రాన్ని గోప్ప విజ్ఞానం అని పేర్కొన్న తత్త్వవేత్త ____________ .
4. రాజనీతి శాస్త్రం గురించి రాసిఉన్న కౌటిల్యుని గ్రంథం ____________ .

**II. ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. రాజనీతి శాస్త్రం అనగానేమి ?
2. రాజనీతి శాస్త్రాన్ని క్రమబద్ధ శాస్త్రంగం ప్రారంభించింది ఎవరు?
3. రాజనీతిశాస్త్ర పితామహుడు అని ఎవరిని పిలుస్తారు?
4. రాజనీతి శాస్త్రం ఏదేని ఒక నిర్వచనాన్ని రాయండి?
5. రాజనీతి శాస్త్రం ఏదేని ఒక ఉపయోగాన్ని తెల్పండి.

**III. కార్యాచరణాలు :**

1. భారతదేశంలో ప్రాచీన రాజకీయ వ్యవస్థను ప్రతిబింబించు చిత్రాలను సేకరించి ఒక పుస్తకాన్ని తయారుచేయండి.
2. మీ తరగతిలో ఉపాధ్యాయుని సహాయంతో అరిస్టాటిల్ గ్రంథం 'ది పాలిటిక్స్ ' గురించి చర్చించండి.
3. మానవుని సామాజిక అవసరాలు రాజ్యం నిర్మాణానికి నాంది పలికింది. అలా అయితే, ఈ విషయం మీద వాదన జరపండి.

**IV. ప్రణాళికా కార్యక్రమాలు (Project Work)**

1. నీవు ఒక ప్రాచీనా గ్రీసు దేశం ఎంeరుడని భావించి, నగర రాజ్యం ఏ దేని ఒక నిర్దిష్ట విషయాన్ని గురించి వాదించండి.
2. నిరంకుశ అధికారం వ్యక్తిస్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్య సంస్థలను అణగద్రొక్కును. దీని గురించి చిత్రాలను సేకరించండి.
3. మన పురాణాల్లో కనబడు రాజకీయ అంశాలను సేకరించండి.

✦ ✦ ✦ ✦ ✦

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# అధ్యాయం-2
# సర్వజన పరిపాలన

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు**

- *సర్వజన పరిపాలన అర్థం మరియు ప్రాముఖ్యత*
- *సర్వజన పరిపాలనా వ్యాప్తి*
- *తర్భీదు అర్థం మరియు విధాలు*
- *కర్నాటక ప్రజా(లోక) సేవా కమిషన్*
- *రాష్ట్ర సచివాలయం*
- *నియామకం అర్థం మరియు విధానాలు*
- *కేంద్ర సచివాలయం*
- *చట్టం మరియు సువ్యవస్థ*

## సర్వజన పరిపాలన

ఆధునిక సమాజం సంకీర్ణ మరియు శీఘ్రగతిలో మార్పులకు లోనవుతున్న సర్వజన పరిపాలన ప్రముఖ స్థానం పొందింది. సర్వజన పరిపాలన నుండి సమాజానికి కలిగే ప్రయోజనాల అవగాహనం మరియు ప్రాముఖ్యత రోజురోజుకూ పెరుగుతోంది. అందువలన సర్వజన పరిపాలన మానవ సమాజాన్ని పౌర సమాజంగా తయారు చేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. వాటి గురించిన పరిపాలనాత్మక ప్రయోగాలు మానవ సమాజం అంత పురాతనమైనవి, అయితే, సర్వజన పరిపాలన యొక్క అధ్యాయం అభివృద్ధికి విశేషంగా అమెరికాలో ప్రారంభమైంది. అమెరికా మాజి అధ్యక్షుడైన వుడ్రో విల్సన్ సర్వజన పరిపాలనా పితామహుడుగా పిలువబడ్డారు. ప్రస్తుత సర్వజన పరిపాలన అన్ని దేశాలలో ఒక ప్రముఖ అధ్యయన విషయంగా అభివృద్ధి చెందుతున్నది.

'సర్వజన పరిపాలన' అనునది పరిపాలన అను సమగ్ర వ్యాప్తి క్షేత్రంలో ఒక నిర్ణీత భాగం. సర్వజన అనుపదం ప్రభుత్వం (Government) అను అర్థం సూచిస్తుంది. సర్వజన పరిపాలన అనుపదం 1812లో మొట్టమొదట సారి అలెగ్జాండర్ హ్యామిల్టన్ ఉపయోగించారు. అ తరువాత కొంతమంది రచయితలు తమ పరిభాషలోని అర్థాలలో వ్యాఖ్యానించారు.

1. వుడ్రో విల్సన్ ప్రకారం "చట్టం యొక్క సమగ్ర మరియు క్రమబద్ధ జారీ చేయడం సర్వజన పరిపాలన అవుతుంది".
2. ఫిఫ్‌నర్ ప్రకారం "సర్వజన నియమాలను జారీచేయు సామూహిక ప్రయత్న సంయోజనమే సర్వజన పరిపాలన అవుతుంది"
3. లూథర్ గలిక్ ప్రకారం "సర్వజన పరిపాలన ప్రభుత్వ కార్యాలను నిర్వహించు కార్యాంగ (యంత్రాంగం) శాఖకు సంబంధించినది"

మొత్తానికి ప్రభుత్వ మొత్తం వ్యవస్థలోని సమస్త కార్యాచరణకు సంబంధించి వుంటుంది. రాష్ట్రంలో నిత్య వ్యవహారాలను జరుపుకొని వెళ్ళు ప్రభుత్వ అంగ(భాగ)మే సర్వజన పరిపాలన అవుతుంది.



Not to be republished ©KTBS

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ప్రాముఖ్యత**

రాష్ట్రం రక్షణా రాజ్యంనుండి సంక్షేమ రాష్ట్రమై మార్పు చెందుతున్న రాష్ట్ర స్వరూపానికి తగినట్లు సర్వజన పరిపాలన ప్రాముఖ్యత పెరుగుతోంది. దానివలన సర్వజన పరిపాలనా క్షేత్రం కూడా విస్తరిస్తున్నది. మానవుని సర్వతోముఖ అభివృద్ధి మరియు మానవ సమాజ నాశనం మరియు రక్షణ సర్వజన పరిపాలన మీద ఆధారపడి ఉంది.

వ్యక్తి పుట్టినప్పటినుండి మరణించేవరకు సర్వజన పాలనా వ్యవస్థకు లోబడి వుంటాడు. అది రాష్ట్ర వ్యవస్థలో హృదయం లాంటిది. సర్వజన పాలన లేని రాజ్య కల్పనే అసాధ్యం. అందువలన ఆధునిక రాష్ట్రాన్ని పరిపాలనాత్మక రాష్ట్రంగా (Administration state) పరిగణించబడింది.

కింది అంశాలు సర్వజన పాలనయొక్క ప్రాముఖ్యతను తెలుపుతాయి.

1) **సర్వజన పరిపాలన ప్రభుత్వ ఆధార స్తంభం :** రాష్ట్రంలో శాసనాంగం మరియు న్యాయ వ్యవస్థ లేకుండా ప్రభుత్వం ఉండవచ్చు, అయితే, పరిపాలనా యంత్రాంగం లేకుండా ప్రభుత్వం లేదా రాష్ట్ర ఉనికిలో ఉండటానికి సాధ్యం కాదు. సర్వజన లేదా ప్రభుత్వ నియమాలను కార్యరూపం దాల్చడానికి పరిపాలనాత్మక యంత్రం అన్ని దేశాలలో కూడా చాలా అవసరం. అందువలన పాల్ అపల్‌బిగారు "పాలన లేకుండా ప్రభుత్వం కేవలం ఎండిన పనికిరాని మాటల కూటమి" అని అభిప్రాయపడ్డారు.

2) **సర్వజన హితాసక్తికోరకు వివిధ సేవలు చేస్తుంది:** సర్వజన పరిపాలనా వ్యవస్థ వ్యక్తి గర్భంలో ఉన్నప్పటినుండి మొదలుగుకొని మరణించేవరకు అవసరమైన సేవలను ఒదిగిస్తుంది. శాంతి మరియు సమృద్ధతను కాపాడి, ప్రజల ప్రాణం మరియు ఆస్తుల రక్షణ, న్యాయం ఒదిగించడం, విద్యనివ్వడం, ఉద్యోగావకాశాలు కల్పించడం, అవసరమైన వస్తువులు సమకూర్చడం, దేశ సంరక్షణ, ఆర్థిక సమానత్వాలను ఏర్పరచడం. ఈ విధంగా చాలా రకాల సేవలు ఒదిగిస్తుంది.

3) **చట్టం మరియు నియమాల అమలు :** చట్టం మరియు నియమాలను అమలు చేయడం ద్వారా సర్వజన పరిపాలన సమాజంలో ప్రజల కార్యాచరణాలను నియంత్రించి చట్టం మరియు వ్యవస్థను కాపాడుతుంది. సర్వజన పరిపాలన నిజాయితి మరియు దక్షతతో పనిచేయనిచో ఉత్తమ నియమాల ధ్యేయాలు కేవలం కాగితాల ప్రకటనలుగా మిగిలిపోతాయి.

4) **సామాజిక భద్రతను కాపాడటానికి అవసరం :** సర్వజన పరిపాలన సామాజిక భద్రతయొక్క ఒక సాధనంగా పని చేస్తుంది ప్రభుత్వాలు మారినప్పటికి సర్వజన పరిపాలన శాశ్వత వ్యవస్థగా ఉండటం వలన అది పరిపాలనకు స్థిరత్వం ఒదిగిస్తుంది. దానివలన పరిపాలనా కార్యాలు సులభంగా నిర్వహించడానికి సాధ్యమవుతుంది. ఉత్తమ పాలనా వ్యవస్థ లేనిచో, అత్యంత బలమైన దేశం కుసించి పడిపోతుంది. ఉదా: ప్రాచీన రోమ్ సామ్రాజ్య అధః పతనం కావడం సర్వజన పాలన సమస్యలను పరిష్కరించి, సమాజంలో ఐక్యత మరియు సామరస్యాన్ని ఏర్పరచడంలో ముఖ్య పాత్ర వహిస్తుంది.

5) **శాసనాంగం (శాసన వ్యవస్థ) మరియు యంత్రాంగానికి (కార్యాంగం) సహాయ పడుతుంది:** సర్వజన పరిపాలన శాసనాంగం తయారుచేసిన సర్వజన నియమాలను కార్యరూపానికి తేవడానికి సహాయపడుతుంది. అలాగే ప్రభుత్వాలు తమ నియమాలను రూపించడానికి అవసరమైన గణనాంశాలు మరియు సలహాలనిస్తుంది, వాటిద్వారా పాలనా యంత్రాంగం కేవలం నియమాలను అమలుచేయడంతో పాటు నియమాల రచనా కార్యంలో కూడా పాత్ర వహిస్తుంది. నియోజిత చట్టంలో

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పాలనాంగం (శాసనాంగం) చట్టాలకు అవసరమైన వివరాలను నింపడం ద్వారా యంత్రాంగానికి సహాయపడుతుంది.

**వ్యాప్తి:** సర్వజన పరిపాలనా వ్యాప్తి గురించి చింతనాకారులలో భిన్నాభిప్రాయాలున్నాయి. వుడ్రోవిల్సన్, ఎల్.డి.వైట్ మొదలగువారు సమగ్ర దృష్టికోణం కల్గియుందని ప్రతిపాదించారు. వారి ప్రకారం ప్రభుత్వంలోని మూడు అంగాలైన శాసన వ్యవస్థ, యంత్రాంగం (కార్యాంగం) మరియు న్యాయ వ్యవస్థల అన్ని కార్యాచరణాలను సర్వజన పరిపాలన లోబడి వుంటుంది.

లూథర్ గలిక్, సైమన్ మొదలగువారు సంకుచిత దృష్టికోణం కల్గియుంటుందని ప్రతిపాదించారు. వారి ప్రకారం సర్వజన పాలన వ్యాప్తి కేవలం ప్రభుత్వ అంగమైన యంత్రాంగ కార్యాచరణాలకు మాత్రమే పరిమితమైయుంటుంది.

**పోస్డ్ కార్బ్ (POSD CORB) దృష్టికోణం:**

లూథర్ గలిక్ సర్వజన పరిపాలనా వ్యాప్తిని "పోస్డ్ కార్బ్" (POSD CORB) అను ఆంగ్ల పదంలో సూచించారు. ఆంగ్లపదంలోని ప్రతి అక్షరం కూడా సర్వజన పరిపాలనలో ఒక్కొక్క కార్యాన్ని సూచిస్తుంది.

**1) P- ప్రణాళిక (Planning)** : ప్రభుత్వ యంత్రాంగం చేపట్టవలసిన కార్య సూచిక, నిర్వహించవలసిన కార్యాలు మరియు వాటిని అమల్లోకి తేవడానికి విధానాలను గురించిన స్థూల రూపురేఖల ప్రణాళిక తయారు చేయడం.

**2) O - సంస్థ (Organisation)** : ఉద్దేశించిన లక్ష్యాల సాధనకొరకు శాఖ, నిగమం విభాగం, ఉపవిభాగం మొదలగు పరిపాలనా వ్యవస్థను తయారు చేయడం మరియు నిర్వహించవలసిన కార్యాలను వివిధ శాఖలకు పంచడం.

**3) S - సిబ్బంది వ్యవస్థ (Staffing)** : పరిపాలనా కార్యాలను నిర్వహించడానికి అవసరమైన సిబ్బంది నియామకం తర్ఫీదు మరియు సేవా నియమాలను నిర్ణయించడం.

**4) D - నిర్దేశనం (Directions)** : ప్రభుత్వంలోని వివిధ శాఖలకు ఆదేశాలు మరియు నిర్దేశనాలివ్వడం మరియు నిర్ణయాలు చేపట్టడం

**5) Co - సమన్వయం (సహకారం) (coordination)** : ప్రభుత్వంలోని వివిధ శాఖలలో ఘర్షణలు, భిన్నాభిప్రాయాలను నిర్మూలించి, వాటి కార్యాలను సమన్వయ పరచడం.

**6) R. నివేదిక (Reporting)** : ఉన్నతాధికారులకు అధీనాధికారులు వివిధ శాఖలకు కార్య కృత్యాల గురించి నివేదిక పంపడం మరియు దాఖలా పరశోధన మరియు తనిఖీల ద్వారా శాసనాంగానికి నివేదిక నివ్వడం.

**7) B-ఆదాయ-వ్యయం (Budgeting)** : ఆర్థిక ప్రణాళిక, ఆదాయవ్యయం, లెక్కాచారం, లెక్కపరిశోధన, మొదలగువాటి నిర్వహణ.

సర్వజన పరిపాలనా వ్యాప్తి ఇటీవల రోజులలో సమగ్రంగా పెరుగుతోంది. అది రక్షణాత్మక మరియు నియంత్రణాత్మక కార్యాచరణాలను నిర్వహిస్తుంది. పౌరసమాజం పెరిగేకొద్దీ సర్వజన పరిపాలనా వ్యాప్తి విస్తరించబడుతుంది. ప్రజల అపేక్షలు మరియు ఆకాంక్షలు వాటి వ్యాప్తిని మరింత విస్తృతం చేస్తాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**నియామకం (Recruitment) :**

సర్వజన పరిపాలన విజయానికి పరిణామకర సిబ్బంది / అధికారులు అవసరం. ఈ సిబ్బంది / అధికారులను క్రమబద్ధ విధానంలో ఎంపిక చేయవలసి ఉంటుంది. ఎంపిక చేయడంలో చాలా రకాల ప్రక్రియలు అనుసరించవలసి ఉంటుంది. ఈ ప్రక్రియలను నియామక ప్రక్రియలో గమనించాలి.

ఉత్తమ మరియు దక్షతగల సర్వజన పరిపాలన నియామకం మరియు వాటి విధానాల మీద ఆధారపడింది. అర్హత, దక్షత మరియు నిజాయితి వ్యక్తిని పాలనలో నియమించినప్పుడు వారు క్రియాశీలకం, బుద్ధివంతం మరియు సరైన విధానంలో సర్వజన పాలనను జరిపి, అభివృద్ధికి ప్రయత్నిస్తారు. నియామక విధానం ఎక్కువగా సమర్థవంతం, వైజ్ఞానికం అయినప్పుడు దక్షతగల సిబ్బంది వర్గాన్ని పొంది సర్వజన పరిపాలనను విజయవంతంగా జరపపడానికి సాధ్యమవుతుంది.

నియామకం సిబ్బంది పాలనలో చాలా ప్రముఖ స్థానం పొందింది. ఓ.జి. స్టాల్‌గారి ప్రకారం నియామకం సర్వజన సిబ్బంది నిర్మాణంలో పునాది అవుతుంది.

**నియామక విధానాలు**

ఎ) నేరుగా నియామకం    బి) ఆంతరిక నియామకం ( ప్రమోషన్ ద్వారా నియామకం)

**నేరుగా నియామకం :** నియామక విధానాలలో నేరుగా నియామకం ప్రజాదరణ మరియు వైజ్ఞానిక విధానం. అర్హులైన అభ్యర్థులను పోటీ పరీక్షల ద్వారా నిశ్చిత విధానంలో ఎంపిక చేయడమే నేరుగా నియామకం అవుతుంది. వాటి ద్వారా సేవలో చేరవలసిన అభ్యర్థులు కొన్ని సాధారణ అర్హతలు మరియు విశేష అర్హతలు కల్గియుండాలి.

**ఆంతరిక నియామకం :** ప్రభుత్వం సేవలో ఉన్నవారిలో అర్హులైనవారికి పై ఉద్యోగాలకు ఎంపిక చేయడమే ఆంతరిక నియామకం. ఇలాంటి పద్ధతిని సాధారణంగా అన్ని దేశాలలో అలవరచుకోవడవై ంది. ఈ పద్ధతి భారతదేశంలో కూడా ఉంది.

**తర్ఫీదు :**

సర్వజన సిబ్బంది దక్షత వారు పొందిన తర్ఫీదు స్థాయి మీద ఆధారపడి వుంటుంది. ఆధునిక రాష్ట్ర పరిపాలనా కార్యాలు కష్టంగా ఉండటం వలన అభ్యర్థులు తాము నిర్వహించవలసిన కార్యాల గురించి సరైన జ్ఞానం పొందడానికి తర్ఫీదు అవసరం. వ్యవస్థితమైన తర్ఫీదు వలన మాత్రమే ఉద్యోగులను తమ దక్షత కార్య నిర్వహణకు అవసరమైన జ్ఞానం పొందడానికి సాధ్యమవుతుంది.

నిర్ణీత పని చేయడానికి అవసరమైన జ్ఞానం మరియు పరిణితిని అభివృద్ధి చేసుకోవడమే తర్ఫీదు అవుతుంది. తర్ఫీదు ఉద్యోగులకు తాము నిర్వహించవలసిన కార్యాల గురించి తాత్వికంగా, ప్రాయోగికంగా, అవగాహనం మరియు జ్ఞానాన్నిస్తుంది.

సర్వజన పాలనలో తర్ఫీదుకు విశిష్ట స్థానం ఉంది. నిరంతరంగా క్రొత్త క్లిష్ట మరియు సాంకేతిక కార్యాలను నిర్వహించవలసి ఉన్నందున ఆధునిక ప్రభుత్వంలో తర్ఫీదు ప్రాముఖ్యత పెరుగుతుంది. తర్ఫీదు నిరంతరమైన ప్రక్రియ అవుతుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**తర్ఫీదు రకాలు**

తర్ఫీదు విధానం, అవధి, దశ, తర్ఫీదునిచ్చే సంస్థ మరియు ఉద్దేశ్యాల ఆధారంగా తర్ఫీదు ముఖ్యంగా 5 రకాలుగా విభజించబడింది.

**i) ఔపచారిక మరియు అనౌపచారి తర్ఫీదు :** ఔపచారిక తర్ఫీదు ఉద్యోగులు పనిచేయవలసిన కార్యాలకు పూర్వభావిగా తయారు చేసిన క్రమబద్ధమైన ప్రణాళికల నుండి పొంది, పని చేయడం ఔపచారిక తర్ఫీదు అవుతుంది. తర్ఫీదును నిపుణుల మార్గదర్శనంలో ఇవ్వబడుతుంది.

అనౌపచారిక తర్ఫీదు అనగా ఉద్యోగులు కార్యాలయంలో పని చేయడం ద్వారా పొందు తర్ఫీదు. ఉద్యోగులు ఈ తర్ఫీదును తమ నిత్య కార్యాలయ పనులు చేయడం ద్వారా పొందుతారు.

**ii) ఉద్యోగ పూర్వ మరియు ఉద్యోగ ప్రారంభోత్తర తర్ఫీదు:** ఉద్యోగ పూర్వ తర్ఫీదు భావి ఉద్యోగులను సర్వజన సేవకొరకు తయారు చేస్తుంది. ఉద్యోగంలో చేరడానికి ముందుగా ఆ ఉద్యోగులకు పూరకవై ౧న తర్ఫీదును నిర్ణయించబడుతుంది. ఉదా : ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కావడానికి బి.ఇడి తర్ఫీదు నిర్బంధంగా ఉంటుంది.

**iii) అల్పకాల మరియు ధీర్ఘకాల తర్ఫీదు :** అల్పకాల తర్ఫీదు నాలుగు నుండి ఆరు వారాల కాలావదికి ఇచ్చెడి తర్ఫీదు ఉదా : ప్రజా (లోక) సేవా కమిషన్ నుండి ఎంపికైన వైద్యులకు ఆరు వారాల పాటు తర్ఫీదు నివ్వబడుతుంది. తర్ఫీదు నిరంతర స్వరూపంలో ఉండి దాని అవధి ఒకటి నుండి రెండు సంవత్సరాల కాలం ఇచ్చినచో అది ధీర్ఘకాల తర్ఫీదు అవుతుంది. ఉదా : అఖిల భారతీయ సేవలకు ఎంపికైన వారికి ఇచ్చెడి తర్ఫీదు.

**iv) శాఖాపరమైన మరియు కేంద్రీయ తర్ఫీదు :** తమ శాఖకు నియామకం చెందు అభ్యర్థులకు శాఖ ఇచ్చెడి తర్ఫీదు శాఖాపరమైన తర్ఫీదు అవుతుంది. ఉదా: పోలీస్ శాఖలో తర్ఫీదు ఒక కేంద్రీయ సంస్థ తర్ఫీదునిచ్చినచో అది కేంద్రీయ తర్ఫీదు అవుతుంది. ఉదా : ముస్సోరిలో లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ పరిపాలనా సంస్థ ఇచ్చెడి తర్ఫీదు.

**v) పరిణిత తర్ఫీదు మరియు నేపథ్య తర్ఫీదు :** తర్ఫీదు ఉద్దేశ్యం అభ్యర్థి నిపుణతను కార్యనైపుణ్యాన్ని పెంచేదయితే దానిని పరిణిత తర్ఫీదు అని అంటారు. ఉదా : ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు బి.ఇడి తర్ఫీదు నిర్బంధం చేయబడింది. తర్ఫీదు కొన్ని సాధారణ విషయాల గురించి జ్ఞానాన్ని ఇచ్చేటట్లయితే, అది నేపథ్య తర్ఫీదు అవుతుంది. ఉదా : మైసూరు పరిపాలనా తర్ఫీదు సంస్థ, ఇచ్చెడి తర్ఫీదు.

ప్రభుత్వ ఉద్యోగులకు / అధికారులకు సేవలో చేరిన తరువాత వృత్తిపర దక్షతను పెంచడానికి అప్పుడప్పుడు సేవావధి తర్ఫీదులను ఇస్తూనే ఉంటుంది. దానికొరకే జిల్లా స్థాయిలో తర్ఫీదు కేంద్రాలుంటాయి. రాష్ట్ర స్థాయిలో కూడా తర్ఫీదు కేంద్రాలుంటాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**కేంద్ర ప్రజా(లోక) సేవా కమిషన్ (మండళి) :**

కేంద్ర ప్రజా సేవా మండళి రాజ్యాంగంలోని 315 విధి ప్రకారం స్థాపించబడిన రాజ్యాంగపరవైన మండళి. ఈ మండళిలో ఒకరు అధ్యక్షులు మరియు 10 మంది సభ్యులు ఉంటారు. వారిని రాష్ట్రపతి నియమిస్తారు. సభ్యుల అధికారావధి నియామకమైన రోజునుండి ఆరు సంవత్సరాల కాలం లేదా వారికి 65 సంవత్సరాల వయస్సువరకు అవకాశం ఉంటుంది. వాటిలో ఏది ముందో దానిని పరిగణించి సభ్యత్వ అవకాశాన్ని అంత్యం చేయడమవుతుంది. రాష్ట్రపతి మండళి అధ్యక్షులు మరియు సభ్యులను దుర్నడవడిత ఆధారంగా తొలగించు అధికారం కలిగి యుంటాడు. కమిషన్ (మండళి) శాసనాంగం మరియు కార్యాంగాల హస్తక్షేపం నుండి స్వతంత్రంగా పనిచేస్తుంది. మండళిలో కార్యదర్శి ఉంటారు. మండళి కార్యాలయం ప్రస్తుతం ఢిల్లీలో ఉంది.

**కార్యాలు :**

రాజ్యాంగంలోని 320 విధి కింది కార్యాలు నిర్వహించడానికి సూచించింది.

1. కేంద్రంలో ఎ మరియు బి బృంద (గ్రూప్) సేవలకు నియమించడానికి పరీక్షలు జరపడం.
2. నేరు నియామకాలకు సందర్శనలు జరపడం.
3. సేవా ఉద్యోగాలకు ప్రమోషన్ మరియు బదిలీలు అనుసరించడానికి సూత్రాల గురించి ప్రభుత్వానికి సలహాలివ్వడం.
4. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలలోని వివిధ పదవులలో (హోదాలు) గల అధికారుల ప్రవర్తన మేరకు చర్యలు తీసుకోవడం గురించి ప్రభుత్వానికి సలహావివ్వడం.
5. రాష్ట్రపతి సూచన ప్రకారం ఏ విషయాలకైనా ప్రభుత్వానికి సలహాలివ్వడం.

మండళి (కమిషన్) జాతీయ స్థాయిలో సివిల్ సేవలు, సాంకేతిక సేవలు, వైద్య సేవలు, అరణ్య సేవలు మరియు రక్షణా సేవలకు సంబంధించి నియామకాల కొరకు పోటీ పరీక్షలు జరుపుతుంది. వాటిలో సివిల్ సర్వీస్ కొరకు జరుపు పరీక్షలు మహత్వమైనవి. ఐ.ఎ.ఎస్. (భారతీయ పరిపాలనా సేవ), ఐ.పి.ఎస్. (భారతీయ పోలీస్ సేవ) ఐ.ఎఫ్.ఎస్. (భారతీయ విదేశీ సేవ) ఐ.ఆర్.ఎస్. (భారతీయ రెవెన్యూ సేవ) ఐ.ఎ.ఎ.ఎస్. (భారతీయ లెక్కలు మరియు పరిశోధనా సేవ) పరీక్షలు ముఖ్యమైనవి. సాధారణంగా ఈ పరీక్షలను మూడు దశలలో జరుపుతుంది.

1) పూర్వభావి పరీక్ష

2) ముఖ్య పరీక్ష

3) వ్యక్తిత్వ పరీక్ష

**కర్నాటక ప్రజా(లోక) సేవా మండళి (కమిషన్) :**

కేంద్ర స్థాయిలో కేంద్ర ప్రజా సేవా మండళి ఉన్నట్లుగానే, రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ప్రజాసేవా మండళి రాజ్యాంగ నిర్దేశనా ప్రకారం ఉనికిలో ఉంది. దానిని కర్నాటకలో కర్నాటక ప్రజా(లోక) సేవా మండళి అని పిలుస్తారు. అది 18-05-1951లో స్థాపించబడింది. మండళి ఒకరు అధ్యక్షుడు మరియు 9 మంది సభ్యులతో కూడియుంటుంది, వారిని గవర్నర్ నియమిస్తాడు. వారి అధికారావధి నియామక తేదినుండి ఆరు సవత్సరాలు లేదా వారికి 62 సంవత్సరాల వయస్సువరకు ఉండి వాటిలో ఏది



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ముందుగా వస్తుందో దానిని పరిగణించబడుతుంది. కమిషన్ బెంగళూరులో కేంద్ర కార్యాలయం కల్గియుంది. మైసూరు, బెళగావి, కలబురగి మరియు శివమొగ్గలలో ప్రాంతీయ కార్యాలయాలు కలిగియుంది.

**కార్యాలు :**

1) రాష్ట్ర ప్రభుత్వ సేవలో గెజిటెడ్ అధికారులు మరియు నాన్ గెజిటెడ్ సిబ్బందిని పోటీ పరీక్షలు మరియు సందర్శనల ద్వారా ప్రభుత్వం అప్పుడప్పుడు విడుదల చేయు నియామక నియమాలు మరియు సంబంధించిన శాఖా బృందం మరియు నియామిక నియమాల మేరకు ఎంపిక చేయడం. ఉదా: ఉపవిభాగాధికారి, పోలీస్ ఉప కమిషనర్, తహశీల్దారు మొదలగు పదవులు.

1) నేరుగా నియమించబడు అభ్యర్థులను సందర్శించడం

3) ప్రభుత్వ ఉద్యోగులకు ఏడాదికి రెండుసార్లు శాఖా పరీక్షలు జరపడం.

4) చర్య మరియు పూర్వాన్వయ ప్రమోషన్ ప్రకరణల గురించి ప్రభుత్వానికి సలహాలివ్వడం.

5) కేంద్ర ప్రజాసేవా మండళి రాష్ట్రంలో జరుపు వివిధ పరీక్షల సమన్వయ కార్యం నిర్వహించడం.

## సచివాలయం (కేంద్రం మరియు రాష్ట్రం)

**కేంద్ర సచివాలయం:**

పరిపాలనలో దక్షత మరియు విజయవంత కార్య నిర్వహణకు వివిధ శాఖల నిర్మాణం చేయడం కేంద్ర సచివాలయం కేంద్రప్రభుత్వంలోని వివిధ శాఖల మిశ్రమం ఈ సచివాలయం ముఖ్య బాధ్యత అనగా వివిధ శాఖల రాజకీయ ముఖ్యస్థులైన మంత్రులకు వారి కార్య నిర్వహణ మరియు బాధ్యతలు నిర్వహించడానికి సహాయపడటం. అది కార్య దర్శులను పరిపాలనాత్మక ముఖ్యస్థునిగా, మంత్రులను రాజకీయ ముఖ్యస్థులుగా కల్గియుంటుంది.

**కేంద్ర సచివాలయ నిర్మాణం :**

కేంద్ర సచివాలయం వివిధ శాఖల సేకరణ. రాజ్యాంగంలోని 77(3) విధి ప్రకారం దేశాధ్యక్షుడు భారత ప్రభుత్వ పరిపాలనా వ్యవహారాల సుగమ నిర్వహణ కొరకు మరియు మంత్రులలో ఆ వ్యవహారాల పంపకాల కొరకు నియమాలు తయారు చేయడానికి అధికారం కల్గియుంటారు.

ప్రతియొక్క క్యాబినెట్ మంత్రి ఒక స్వతంత్ర శాఖ కల్గియుంటారు. వారు పొందియున్న శాఖ పెద్దదిగాయున్నచో వారికి సహాయ పడటానికి ఒక సహాయ మంత్రి ఉంటారు. మంత్రి శాఖకు రాజకీయ ముఖ్యస్థుడైవుంటాడు. ఒక శాఖ ఒకటి కంటే ఎక్కువ శాఖలు కలిగియుండవచ్చు. ఉదా: హోం, వ్యవసాయం, రక్షణ, ఆర్థిక మొదలగునవి. శాఖ పరిపాలనా కేంద్రమైయుండి పరిపాలనాత్మక ముఖ్యస్థుడిగా ఒక కార్యదర్శి నియంత్రలో నిర్దిష్టంగా పనిచేస్తుంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

శాఖను కింది విధంగా విభాగాలుగా విభజించి, ప్రతి విభాగాన్ని ఒక్కొక్క అధికారికి వహించబడి యుంటుంది. సచివాలయ శ్రేణి వ్యవస్థ కింది విధంగా ఉంటుంది.

1. శాఖకు ప్రధాన కార్యదర్శి/ అధనపు కార్యదర్శి / ప్రత్యేక కార్యదర్శి
2. శాఖ (వింగ్) - సంయుక్త / అదనపు కార్యదర్శి
3. విభాగం (డివిజన్) - నిర్దేశకుడు / కార్యదర్శి
4. శాఖ (బ్రాంచ్) - అధీన కార్యదర్శి
5. భాగం (సెక్షన్) - శాఖాధికారి (సెక్షన్ - ఆఫీసర్)

**సచివాలయ పాత్ర మరియు కార్యాలు :**

1. సచివాలయం ప్రభుత్వానికి వాటి లక్ష్యాల సాధనకు సహాయపడు సంస్థ. ప్రభుత్వ నియమాలను రూపించినప్పుడు మంత్రులకు అది సహాయపడుతుంది.
2. మంత్రులు తమ పార్లమెంటు బాధ్యతలను నిభాయించడానికి సచివాలయం సహాయం, సహకారం ఒదిగిస్తుంది.
3. పరిపాలనలోని విది-విధానాలను సచివాలయం తయారు చేస్తుంది.
4. సచివాలయం సమస్యలను కూలంకుషంగా పరిశీలిస్తుంది.
5. ఆర్థిక శాఖతో దగ్గరి సంపర్కం పెట్టుకుని ఆదాయ-వ్యయాల అందాజు పట్టికను తయారుచేస్తుంది.
6. కేంద్ర ప్రభుత్వం మరియు మిగిలిన రాష్ట్ర ప్రబుత్వాల మధ్య సచివాలయం ప్రముఖ సంపర్క సేతువులాగా పనిచేస్తుంది.

మొత్తానికి సచివాలయం ప్రభుత్వ 'నాడీ వ్యవస్థ' అది నియమాలు తయారుచేయు బౌద్ధిక కేంద్రం (Brain centre for policy making) గా పనిచేస్తుంది.

**రాష్ట్ర సచివాలయం**

ప్రతి రాష్ట్ర సచివాలయం 'నాడీ వ్యవస్థ' లాగా పనిచేస్తుంది. సచివాలయం వివిధ శాఖలు కలిగియుంటుంది. ఈ శాఖలకు మంత్రులు రాజకీయ ముఖ్యస్థులైతే, ప్రధాన కార్యదర్శులు పరిపాలనాత్మక ముఖ్యస్థులు. ప్రదాన కార్యదర్శి రాష్ట్ర సచివాలయ ముఖ్యస్థుడు. కార్యదర్శి ఒకటి లేదా రెండు శాఖలకు ముఖ్యస్థుడుగా ఉంటారు. వారు సాధారణంగా భారతీయ పాలనాసేవా స్థాయి అధికారి అవుతారు.

**సచివాలయ నిర్మాణం :** ముఖ్యమంత్రి మంత్రులకు శాఖ పంపకం చేస్తారు. మంత్రుల శాఖల సంఖ్యలో ఒక రాష్ట్రనుండి మరొక రాష్ట్రానికి భిన్నత్వం ఉంటుంది. సాధారణంగా శాఖల సంఖ్య 16 నుండి 35 వరకు ఉంటుంది.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభుత్వ పరిపాలనాత్మక ముఖ్యస్థుడు మరియు సచివాలయ ముఖ్యస్థుడు అవుతారు. ప్రభుత్వంలోని ప్రతిశాఖకు ఒక కార్యదర్శి ఉంటాడు. వారు మంత్రులకు పరిపాలనా సలహాలు ఇస్తారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ప్రధాన కార్యదర్శి కార్యాలయాన్ని వివిధ భాగాలలో విభజించబడియుంటుంది. ప్రతి విభాగం కూడా సెక్షన్ ఆఫీసర్ మార్గదర్శనంలో పనిచేస్తాయి. వారు తన విభాగపు కాగిత పత్రాలు మరియు ఫైళ్ళు పరిశీలించి సంబంధించినవారికి చేర్చే బాధ్యత కల్గియుంటారు. ప్రతి విభాగంలో కొన్ని నిపుణ శీఘ్ర లిపికారులు మరియు టైపిస్టులు, ప్రథమశ్రేణి సహాయకుడు ద్వితీయ శ్రేణి సహాయకుడు ఉంటారు.

సచివాలయంలోని శాఖలు చాలా స్థాయిల అధికారులను కల్గియుంటారు. నియమించబడుతారు. సచివాలయ శ్రేణి వ్యవస్థ కిందివిధంగా ఉంటుంది.

ప్రధాన కార్యదర్శి
↓
ప్రత్యేక కార్యదర్శి /అదనపు కార్యదర్శి
↓
సంయుక్త కార్యదర్శి
↓
ఉప కార్యదర్శి
↓
ఆధీన కార్యదర్శి
↓
సహాయ కార్యదర్శి
↓
సెక్షన్ ఆఫీసర్

**సచివాలయ కార్యాలు**

సచివాలయం సలహా వర్గమైయుండి, కింది కార్యాలు నిర్వహిస్తుంది.

1) రాష్ట్ర ప్రభుత్వంలో అత్యున్నత కార్యాలయం ప్రభుత్వ పాలనాయంత్రాంగ సాధన. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన సమస్త విషయాల మీద ధోరణులను మరియు కార్యక్రమాలను రూపించడానికి మంత్రులకు సహాయపడుతుంది.

2) రాష్ట్ర ప్రభుత్వానికి సలహానిచ్చు నిపుణుల మండళిగా పనిచేస్తుంది.

3) రాష్ట్ర పాలనా సమన్వయ అంగంగా ప్రభుత్వ నీతి మరియు కార్యక్రమాలను సమన్వయ పరచి, వివిధ శాఖల ఆంతరిక పరిపాలనలో సమన్వయాన్ని సాధిస్తుంది.

4) చట్ట (శాసనం)పు శుద్ధప్రతిని తయారు చేసినప్పుడు నియమాలను రూపించిడం మరియు ఆర్థిక నియంత్రణ కొరకు విధివిధానాలను తయారు చేయడంలో మంత్రులకు సహాయపడుతుంది.

5) రాష్ట్ర ఆదాయ - వ్యయాలను తయారుచేయడం మరియు సర్వజన ఖర్చుల మీద పరిమితి విధించడం.



Downloaded from https:// www.studiestoday.com

©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

6) రాష్ట్ర సచివాలయం రాష్ట్ర రాజకీయ మరియు పరిపాలనాత్మక వ్యవస్థయొక్క కార్యాచరణ కేంద్రంగా పనిచేస్తుంది.

**చట్టం మరియు సువ్యవస్థ :**

రాష్ట్ర సుఖ-శాంతులకు ఐక్యతకు మరియు అభివృద్ధికి చట్ట సువ్యవస్థ చాలా అవసరం, త్వరితగతిలో అభివృద్ధి చెందుతున్న సమాజంలోని ప్రస్తుత రోజులలో చట్టం సువ్యస్థ చాలా ముఖ్య స్థానం పొందింది.

చట్టం మరియు సువ్యవస్థ ఇవిరెండూ ఒకే నాణ్యానికి రెండు ముఖాలున్నట్లుగా అవిభాజ్యంగా ఉన్నాయి. అందరి సంరక్షణకు చట్ట పరిపాలన చాలా అవసరం. రాజ్యాంగంలోని 7వ అనుసూచి (కర్తవ్యం) రాష్ట్ర పట్టికలో చట్ట సువ్యవస్థను తెలుపబడింది. అందువలన చట్ట సువ్యవస్థ కాపాడటం రాష్ట్రంలోని ముఖ్య కర్తవ్యాలలో ఒకటి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు చట్ట సువ్యవస్థ కాపాడటంలో నిర్దేశనమిచ్చు రాజ్యాంగ పరమైన అధికారం కల్గియుంది.

**కేంద్రం పాత్ర**

చట్టం మరియు సువ్యవస్థను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యతకు సంబంధించి, రాజ్యాంగంలో చాలా విధులలో తెలుపబడింది. ఉదా- రాజ్యాంగంలోని 355వ విధి ప్రకారం బాహ్యదాడులనుండి రాష్ట్రాలను కాపాడటం రాజ్యాంగంలోని 356వ విధి ప్రకారం రాష్ట్రంలో రాజ్యాంగపరమైన పాలన విఫలమైనప్పుడు రాష్ట్రం అత్యవసర పరిస్థితి లేదా రాష్ట్రపతి పాలనను అమలు చేయడం.

సార్వజనికి భద్రత ఒదిగించడానికి కేంద్ర హోంమంత్రి కార్యాలయం సెమిసైనిక దళాలను కలిగియుంది. వాటి ద్వారా పాలన మరియు నియంత్రణా బాధ్యత కల్గియుంది. అవి:

**1) కేంద్ర రిజర్వ్ పోలీస్ దళం (CRPF)** : ఈ దళం చట్ట సువ్యవస్థను కాపాడటానికి, తిరుగుబాట్లు అణచివేయడానికి మరియు ఏదైనా ప్రాంతం ప్రకృతి విపత్తులకు లోనైనప్పుడు పరిహార కార్యాలను చేపడుతుంది.

**2) సరిహద్దు భద్రతా దళం (BSF)** : సరిహద్దు ప్రాంతాలలో నేర కృత్యాలను అరికట్టడానికి నిర్మాణం చేయబడింది. దేశ సరిహద్దులలో పోలీస్ బందోబస్తు ఏర్పరచవచ్చు. గస్తీ తిరగడం మరియు సరిహద్దు ప్రదేశాల ప్రజలకు మరియు వారి ఆస్తులకు రక్షణ ఒదిగించడం సరిహద్దు భద్రతా దళం కార్యం.

**3) రైల్వే రక్షణా దళం (RPF)** : రైల్వేలలోని నేరాలను అరికట్టడం, వాటి తనిఖీ చేయడం, రైల్వే ఆస్తులు, ట్యాంకులు మొదలగు వాటిని రక్షిస్తుంది.

**4) కేంద్రీయ పరిశ్రమల సంరక్షణా దళం (CISF)** :

సర్వజన రంగంలోని భారత ప్రభుత్వ పెద్ద (భారీ) తరహా పరిశ్రమలకు రక్షణ ఒదిగిస్తుంది. ఈ దళాన్ని విమానాశ్రయాల సంరక్షణకు కూడా వినియోగించబడుతుంది.

దేశంలో చట్టం మరియు సువ్యవస్థ రక్షణలో కేంద్ర ప్రభుత్వం సంయోజనా కార్యం మరియు విశేష బాధ్యతలు నిర్వహించడంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. కేంద్ర ప్రభుత్వం కల్గియున్న అధికారం, బాధ్యత, నిపుణ సేవ మొదలగునవి చట్టం మరియు సువ్యవస్థను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక పరిధిని ఒదిగిస్తుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**రాష్ట్ర పాత్ర-రాష్ట్ర పోలీస్ వ్యవస్థ**

శాంతి మరియు సువ్యవస్థను కాపాడటం. రాష్ట్ర ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత, తమ బాధ్యతల నిర్వహణకొరకు రాష్ట్రాలు కార్యనిర్వహణా వర్గం మరియు సలహా వర్గాలతో కూడిన పోలీస్ సంస్థ కలిగియుంది.

రాష్ట్రాలలో పోలీస్ శాఖ హోంమంత్రి ఆధీనంలో ఉంటుంది. హోంమంత్రి పోలీస్ పాలనకు సంబంధించిన బాధ్యత కల్గియుంటారు. హోంశాఖ కార్యదర్శి భారతీయ పాలనా సేవ స్థాయి అధికారిగాయుండి, పరిపాలనాత్మక ముఖ్యస్థుడిగా ఉంటారు. వారు హోంమంత్రికి కర్తవ్య నిర్వహణలో సలహాలు మరియు సహాయంచేస్తారు. హోంశాఖ పోలీస్ పాలనలో పర్యవేక్షణ మరియు సమన్వయ కార్యం నిర్వహిస్తుంది.

**రాష్ట్ర పోలీస్ సంస్థ నిర్మాణం కింది విధంగా ఉంటుంది.**

హోం మంత్రి / హోం కార్యదర్శి
↓
పోలీస్ డైరెక్టర్ జనరల్ **(DGP)**
(రాష్ట్ర పోలీస్ శాఖ ముఖ్యస్థులు)
↓
అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ **(ADGP)**
↓
డిప్యూటి ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ **(DIGP)**
↓
మండల కార్యాలయ ముఖ్యస్థుడు)
↓
సూపరింటెండ్ ఆఫ్ పోలీస్ **(SP)**
(జిల్లా పోలీస్ ఉన్నతాధికారి)
↓
డిప్యూటి సూపరింటెండ్ ఆఫ్ పోలీస్ **(DYSP)**
(ఉపవిభాగ కార్యాలయ ముఖ్యస్థుడు)
↓
ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్ **(CPI)**
(వృత్త కార్యాలయ ముఖ్యస్థుడు)
↓
సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ **(PSI)**
↓
అసిస్టెంట్ సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్ **(ASI)**
↓
హెడ్ కాన్స్టేబల్
↓
పోలీస్ కాన్స్టేబల్

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పోలీస్ వ్యవస్థ చట్టం మరియు సువ్యవస్థ నిర్వహణ మరియు రక్షణలో ప్రముఖ పాత్ర వహిస్తుంది.

**మీకిది తెలిసుండనీ :** *ఏదైనా అసాంఘిక ఘటనలను సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. అక్కడ ఫిర్యాదు చేసిన తరువాత ప్రథమ వివరాల నివేదిక (ఎఫ్.ఐ.ఆర్)ను నమోదుచేయబడుతుంది.*

## అభ్యాసాలు

**I కింది వాక్యాలలో ఖాళీ వదిలిన స్థళాలను పూరించండి.**

1 సర్వజన పరిపాలన పితామహుడు ____________

2 సర్వజన పరిపాలన పదాన్ని ____________ మొదటిగా ఉపయోగించారు.

3 కేంద్ర ప్రజా(లోక)సేవా మండళి (కమిషన్) సభ్యులను ____________ నియమిస్తారు.

4. రాజ్యాంగంలోని ____________ విధి రాష్ట్ర ప్రజాసేవా మండళి గురించి తెలుపుతుంది.

5. రాష్ట్ర సచివాలయ ముఖ్యస్థుడు____________

**II కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి**

1. సర్వజన పరిపాలన ప్రస్తుతం చాలా అవసరం, చర్చించండి
2. సర్వజన పరిపాలన వ్యక్తి పుట్టినప్పటినుండి మరణించేవరకు సమగ్రంగా పనిచేస్తుంది. వివరించండి.
3. నియామక విధానాలను గురించి వివరించండి.
4. తర్ఫీదు విధాలు ఏమి?
5. కేంద్ర సచివాలయ నిర్మాణం తెల్పండి.
6. చట్టం సువ్యవస్థ నిర్వహణలో రాష్ట్రం పాత్ర ఏమిటి? వివరించండి.

**III కార్యయోజనం**

1. కేంద్ర ప్రజా సేవా మండళి జరుపు సేవలను పట్టీ చేయండి.
2. రాష్ట్ర సచివాలయ అధికారుల శ్రేణీకృత పట్టీ తయారుచేయండి.

**IV కార్యాచరణం**

1. చట్టం మరియు సువ్యవస్థలో పోలీస్ శాఖ పాత్ర మరియు రహదారి (సంచార) నియమాలను గురించి సమీపంలోని పోలీస్ స్టేషన్ కు వెళ్ళి, పోలీస్ అధికారితో చర్చించండి.

✦ ✦ ✦ ✦ ✦

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



# అధ్యాయం-1

# సమాజ శాస్త్ర పరిచయం

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు**

- *సమాజ శాస్త్ర పుట్టుక, అర్థం, స్వరూపం వ్యాప్తి మరియు మహత్వం*
- *సమాజ శాస్త్రం మరియు ఇతర సమాజ విజ్ఞానుల మధ్య సంబంధం మరియు వ్యత్యాసం*
- *ప్రారంభ విదేశీ సమాజ శాస్త్రజ్ఞులు*
  *1. ఆగస్ట్ కామ్టు, 2. కారల్ మార్క్స్, 3. ఎమిలి డర్ఖైమ్, 4. మ్యాక్స్ వేబర్*
- *భారతదేశ ప్రముఖ సమాజ శాస్త్రజ్ఞులు*
  *1. బి.ఆర్. అంబేడ్కర్ 2. జి.ఎస్ ఘుర్యె, 3. యం. ఎన్. శ్రీనివాస్*
  *4. సి. పార్వతమ్మ, 5. ఇరావతి కర్వే, 6. ఎ.ఆర్. దేశాయి*

**సమాజ శాస్త్ర పుట్టుక**

మానవ జీవనం కుతూహలకరమైనది. చాలా వెనుకటి నుండి కూడా మానవుడు తాను నివసిస్తున్న పరిసరాలు, ప్రకృతి మరియు తానే సృష్టించిన సామాజిక ప్రపంచాన్ని ఎక్కువ లోతుగా మరియు నిఖరంగా అర్థం చేసుకొను ప్రయత్నం చేస్తూ రావడం తెలుస్తున్నది. ఇతర జంతువుల కంటే భిన్నంగావున్న 'చింతనాజీవి' లేదా 'ఆలోచనాజీవి' మానవుడు. మానువునికి మరియు జంతువులకు చాలా వ్యత్యాసాలు ఉన్నాయి. ఉదాహరణకు శారీరక నిర్మాణం మరియు పెరుగుదల, ఆహారసేవనం, క్రియాశీలకం, మెదుడు వికాసనంలో ఎక్కువ వ్యత్యాసాలు మనం చూడవచ్చు.

మానవ సమాజం దశ-దశలుగా వికాసం చెందుతూ వచ్చి ప్రస్తుతం విజ్ఞానం, సమాచార సాంకేతిక జ్ఞాన యుగానికి చేరి, తాను నివసిస్తున్న గ్రహంతోపాటు ఇతర గ్రహాలలో ఏముందో అని తెలుసుకోవడానికి ప్రయత్నించు / శోధించు స్థాయికి చేరింది.

**మానవుడు సంఘజీవి / సమాజజీవి:**

వ్యక్తి మరియు సమాజం మధ్య సంబంధం అనన్యమైనది. వ్యక్తి లేనిదే సమాజంలేదు, సమాజంలేనిదే వ్యక్తిలేడు. మనం సాధారణంగా ఆలోచించినప్పుడు, తానొకుడినే భూమిమీద ఉండటానికి సాధ్యమా? అప్పుడు అందరికి లభించు జవాబు ఒకటే 'అసాధ్యం' అనునది. మానవుడు / సంఘజీవి, అందరితోపాటు జీవించడానికి ఇష్టపడు తాడు / తుంది. మనందరి వికాసం మరియు అభివృద్ధికి సంఘ జీవనం అవసరం. అందువలననే మానవ సమాజాన్ని 'సామాజిక సంబంధాల జాలం' అని పిలువబడుతోంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**సమాజశాస్త్ర అర్థం**

"సోషియాలజి" అనునది 'సమాజశాస్త్రం' అను తెలుగుకు తత్సమాన అర్థంగల ఆంగ్లపదం. సోషియాలజి అను పదం ల్యాటిన్ భాషలోని 'సోషియస్' మరియు గ్రీకు భాషలోని 'లాగోస్' అను శబ్దాలనుండి ఉత్పత్తి చెందింది. సోషియస్ అనగా జతగారుడు (భాగస్వామి), సహచరుడు అలాగే లాగోస్ అనగా శాస్త్రం లేదా విజ్ఞానం అను అర్థం ఉంది. ఈ విధంగా 'సమాజ శాస్త్రం' అనునది వైజ్ఞానిక అధ్యయన శాస్త్రం.

**సమాజశాస్త్ర నిర్వచనాలు**

**ఆగస్ట్ కామ్టే :** సమాజ శాస్త్రం ప్రకృతి సహజమైన మరియు స్థిరరూపంలోని నియమాలకు లోబడిన విజ్ఞానం. అలాంటి నియమాలను కనుగొనడమే "సమాజ శాస్త్రం" అని చెప్పారు.

**మ్యాక్స్ వేబర్ :** సామాజిక వర్తనను అర్థం చేసుకొను అధ్యయనమే "సమాజ శాస్త్రం" అని చెప్పారు.

**డర్ఖీ :** సామాజిక సంస్థల విజ్ఞానమే "సమాజ శాస్త్రం" అని చెప్పారు. సాధారణంగా చెప్పాలంటే సర్వ మానవ సమాజ అధ్యయనమే సమాజ శాస్త్రం అని చెప్పవచ్చు.

**సమాజశాస్త్ర పుట్టుక**

సమాజ శాస్త్రం ఒక స్వతంత్ర మరియు ప్రత్యేక అధ్యయన శాస్త్రంగా రూపుగొనడం ప్రారంభించింది. 19వ శతాబ్దం మధ్యభాగంలో అనవచ్చు. తరువాత 50 సంవత్సరాలలో అది వైజ్ఞానిక స్వరూపాన్ని పొందింది. సమాజ విజ్ఞానాలైనా చరిత్ర, రాజనీతి శాస్త్రం, అర్థశాస్త్రం, మనఃశాస్త్రం మొదలగునవి. తమదే అయిన సుధీర్ఘ నేపథ్యం కల్గియున్నప్పటికీ, సమాజ విజ్ఞానాలు అను గుర్తింపు వాటికి లభ్యమైనది క్రీ.శ. 18 మరియు 19వ శతాబ్దాలలో యూరప్‌లో జరిగిన పారిశ్రామిక విప్లవం మరియు ఫ్రెంచి విప్లవం అభివృద్ధి వలన క్రీ.శ. 16 మరియు 18వ శతాబ్ధాలలో సంభవించిన జ్ఞాన పునరుత్థానం, మత సంస్కరణలు, ఇంకా భౌద్ధిక ప్రక్రియలు అలాగే భౌతిక విజ్ఞానాలకు లభించిన ప్రేరణ సమాజశాస్త్రం అవతరణకు కారణమయ్యాయి.

**సమాజ శాస్త్ర వ్యాప్తి :** సమాజ శాస్త్రం మానవ సమాజాన్ని అధ్యయనం చేస్తుంది. ఈ శాస్త్రం మానవుని సామాజిక జీవనం, సామాజిక సంబంధాలు సామాజిక సంస్థలు మరియు సామాజిక ప్రతిమలను తన వ్యాప్తి పరిగణిస్తుంది.

**సమాజ శాస్త్ర స్వరూపం :** సమాజ విజ్ఞానాల సమూహంలో సమాజ శాస్త్రానికి తనదే అయిన విశిష్ట స్థానం ఉంది. తన కొన్ని లక్షణాలవలన అది, ఇతర సమాజ విజ్ఞానాల కంటే భిన్నంగా ఉంది. సమాజశాస్త్రం ఒక ప్రత్యేకమయిన మరియు స్వతంత్రమైన అధ్యయన శాస్త్రంగా పరిగణించబడినది.

1. **సమాజశాస్త్రం ఒక సమాజ విజ్ఞానం అయిందే తప్ప భౌతిక విజ్ఞానం కాలేదు.** సమాజ శాస్త్రం సమాజ విజ్ఞానాల కుటుంబానికి చేరిందే తప్ప భౌతిక విజ్ఞానాల సమూహానికి చెందదు. సమాజ విజ్ఞానంలో ఒకటైన సమాజ శాస్త్రం మానవ సమాజపు సామాజిక కార్యాచరణాలు మరియు సామాజిక జీవనాన్ని అధ్యయనం చేస్తుంది. అదేవిధంగా సమాజ శాస్త్రం చరిత్ర, రాజనీతి శాస్త్రం, అర్థశాస్త్రం, మనః శాస్త్రం, మానవ శాస్త్రాలతో పాటు నికట సంపర్కం కల్గియుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

2. **సమాజశాస్త్రం ఒక నిశ్చయాత్మక శాస్త్రమే తప్ప నిర్దేశక శాస్త్రం కాదు.** సమాజ శాస్త్రం తన అధ్యనంలో విషయం ఎలాగుందో అలాగే అధ్యయనం చేయడమే తప్ప అది "ఎలా ఉండాలి" అను దృష్టితో అధ్యాయనం చేయదు. ఈ దృష్టి కోణం నైతికం కూడా కాదు. అనైతికమూ కాదు. అయితే, నిరపేక్షమైనది. అనగా, నైతిక విషయాలలో సమాజ శాస్త్రం తటస్థ ధోరణులు కల్గియుంది.

3. **సమాజ శాస్త్రం ఒక శుద్ధ శాస్త్రమే తప్ప ప్రాయోగికం లేదా అన్వయక విజ్ఞానం కాదు.** ఒక శుద్ధ శాస్త్రంగావున్న సమాజ శాస్త్ర ఉద్దేశ్యాలు జ్ఞాన సంపాదనే తప్ప, ప్రయోగిక శాస్త్రం కాదు.

4. **సమాజ శాస్త్రం రూపుగొనని, రూపు గొన్న విజ్ఞానం కాదు.** సమాజ శాస్త్రం కొన్ని నిర్దిష్ట మానవ ఘటనల రూపుగొన్న రూపంలో ఆసక్తి కాలేదు. అయితే, సామాన్య స్వరూపంలోని మానవ ఘటనల రూపం మరియు నమూనాలలో మాత్రమే ఆసక్తి కల్గింది. ఉదాహరణకు సమాజశాస్త్రం చరిత్రలాగా ఎటువంటి నిశ్చితమైన యుద్ధం లేదా విప్లవంలో ఆసక్తిగా లేదు అర్థాత్ విభిన్న రీతిలో సామాజిక సంఘర్షణలని భావించి వాటి సాధారణ స్వరూపం మరియు లక్షణాలను అధ్యయనం చేస్తుంది.

5. **సమాజ శాస్త్రం ఒక సాధారణ విజ్ఞానం అయిందే తప్ప విశేష విజ్ఞానం కాదు.** సమాజ విజ్ఞానాలలో సమాజశాస్త్రం మాత్రమే మానవుని అంతర్ క్రియలు కలుగు ఆర్థిక, రాజకీయ, ధార్మిక, నైతిక, భౌద్ధిక మొదలగు చాలా స్థితుల సాధారణ స్వరూపాన్ని అధ్యయనం చేస్తుంది. దాని అధ్యయన వ్యాప్తి విశాలమవుతుందే తప్ప, మిగిలిన సమాజ విజ్ఞానాల లాగా పరిమితమైనవి కాదు.

**సమాజ శాస్త్ర ప్రాముఖ్యత.**

సమాజ విజ్ఞానాలలో సమాజశాస్త్రం చిరు విజ్ఞానం అయినప్పటికీ దాని ఉపయోగాలను సార్వత్రికంగా గుర్తించ బడింది.

1. **సమాజ శాస్త్రం వైజ్ఞానికంగా మానవ సమాజాన్ని అధ్యయనం చేస్తుంది** సమాజశాస్త్రం వైజ్ఞానిక విధానం ద్వారా మానవ సమాజం గురించి క్రమబద్ధమైన జ్ఞానాన్ని సంగ్రహించబడి, అది వివిధ క్షేత్రాలలో ప్రగతి సాధించడానికి సహాయపడుతుంది.

2. **వ్యక్తిత్వ అభివృద్ధికి పూరకం.** మానవుడు ప్రాథమికంగా సంఘజీవి. సమాజంలో మార్పుచెందే సన్నివేశాలకు అతడు పొందుకోవలసి ఉంటుంది. సమాజ నిర్మాణం, అభివృద్ధి, మార్పులు, సమస్యలు, వ్యక్తుల బాధ్యతలు మొదలగునవి. వాటి గురించి సమగ్రమైన జ్ఞానం కల్గించి అన్నిరకాల వ్యక్తిత్వ అభివృద్ధికి దారికల్పిస్తుంది.

3. **సామాజిక ప్రక్రియల పరిచయం.** ఇతర సమాజాల మతం సంప్రదాయాలు, సంస్కృతి, నీతి-నియమాలు, సంఘసంస్థలు, విలువలు, ఆదర్శాలు మొదలగు వాటి గురించి వైజ్ఞానిక మరియు వైచారిక దృష్టిని పెంచుకోవడంలో సమాజంలోని వివిధ సమూహాలు మరియు ప్రజలతో సహజీవనం, సహ సంబంధాను తెలుసుకోవడానికి సమాజ శాస్త్రం సహాయపడుతున్నది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

4. **సామాజిక సమస్యలను అర్థం చేసుకోవడంలో మరియు పరిష్కారం కనుగొనడంలో సహాయకారి.** ప్రతి సమాజం తనదే అయిన సమస్యలను ఎదుర్కొంటున్నది. ఉదాహరణకు నేరాలు, బాలనేరాలు, మతకలహాలు, మద్యపానం, ఆకలి, అపౌష్టికత, జాతీయత, పేదరికం, నిరుద్యోగం, భయోత్పాదన, పేకాట(జూదం), వేశ్యావాటిక, పిల్లలశ్రమ, అసమానతలు, హింస మొదలగు సామాజిక సమస్యలను మనం ఎదుర్కొంటున్నాం. ఇలాంటి సామాజిక సమస్యలను అర్థం చేసుకుని, వాటి పరిష్కారానికి ఉపయోగకర సలహాలను సమాజశాస్త్రం వైజ్ఞానికంగా ఇస్తున్నది.

5. **అభివృద్ధి ప్రణాళికలను పరిణామక్రమంగా తయారుచేయడానికి సమాజ శాస్త్రం సహాయ పడుతున్నది.** సమాజంలోని వైజ్ఞానిక అధ్యయనం ద్వారా సామాజిక అభివృద్ధి ప్రణాళికలను ఎక్కువ పరిణామక్రమంగా నిర్మాణం చేయడానికి సమాజ శాస్త్రం సహాయపడుతుంది.

**సమాజ శాస్త్రం మరియు ఇతర సమాజ విజ్ఞానాల మధ్య సంబంధం మరియు వ్యత్యాసం.**

సమాజ శాస్త్రం చాలా చిరు సమాజం. అది తనదే అయిన అధ్యయన విషయాలతోపాటు, ఇతర సమాజ విజ్ఞానాల జతలో కూడా సంబంధాలు కల్గియుంది.

**సమాజ శాస్త్రం మరియు రాజనీతి శాస్త్రాల మధ్య సంబంధం:** రాజనీతి శాస్త్రం మరియు సమాజ శాస్త్రాల మధ్య చాలా దగ్గరి సంబంధం ఉంది. రాజనీతి శాస్త్రం మానవుని రాజకీయ కార్యాచరణాలను, రాజకీయ సంస్థలు మరియు రాజకీయ వ్యవస్థల మధ్య వ్యవహారాలను అధ్యయనం చేస్తుంది. సమాజశాస్త్రం రాజకీయ వ్యవస్థ పథంలో వచ్చే వ్యవస్థిత సామాజిక గుంపులు మరియు సంస్థలను అధ్యయనం చేస్తుంది.

**సమాజశాస్త్రం మరియు చరిత్రల మధ్య సంబంధం:** సమాజ శాస్త్రం మరియు చరిత్ర చాలా పరస్పరంగా ఉన్నాయి. చరిత్ర సమాజంలోని వెనుకటి జీవనంయొక్క పునర్నిర్మాణం సమాజ శాస్త్రం సమకాలీన మానవ సమాజంలో వివిధ సామాజిక ఘటనలు మరియు వాటి వివరణలను చరిత్ర రచయితలకు దాఖలాలతోపాటు వైజ్ఞానిక వివరాలివ్వడంలో సమాజ శాస్త్రం సహాయపడుతున్నది.

**సమాజశాస్త్రం మరియు మానవ శాస్త్రాల మధ్య సంబంధం:** సమాజ శాస్త్రం మరియు మానవ శాస్త్రాల మధ్య సంబంధం విస్తారంగా గుర్తించబడింది. మానవశాస్త్రం కులం, సమాజం మరియు సంస్కృతులు సాగివచ్చిన దారిని తెలుపుతుంది. మానవుల సామాజిక జీవనపు సమగ్ర అధ్యయనం ద్వారా సమాజ శాస్త్రం చాలా విస్తారంగా అభివృద్ధి చెందడంతో పాటు, వివిధ సమాజాల గురించి, అక్కడి సామాజిక సంస్థల గురించి విశ్లేషణాత్మక వివరాలిస్తుంది.

**సమాజ శాస్త్రం మరియు మనో విజ్ఞానాల మధ్య సంబంధం :** సమాజశాస్త్రం మరియు మనోవిజ్ఞానం ఒకదానికొకటి సహాయక విజ్ఞానాలయ్యాయి. మనోవిజ్ఞానం మానవుల వర్తనను మనోవిజ్ఞాన దిశలో అధ్యయనం చేస్తుంది. సమాజశాస్త్రం సమాజంలో వ్యక్తుల సామాజిక నడవడికలను, సామాజిక సంస్థల కార్యాలను, వైజ్ఞానిక అధ్యయనం ద్వారా అర్థాన్నిస్తుంది.

**సమాజశాస్త్రం మరియు అర్థశాస్త్రాల మధ్య సంబంధం:** అర్థశాస్త్రం సమాజంలోని ఆర్థిక కార్యాచరణాలను అధ్యయనం చేస్తే, సమాజ శాస్త్రం ప్రజల సామాజిక అంశాలతోపాటు, ఆర్థిక అంశాలు ఎలా వ్యవహరిస్తాయి. ఆర్థిక అంశాలు ప్రజల వర్తనలను ఎలా రూపిస్తాయి అనుదానిని విశ్లేషణకు లోబరుస్తుంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మొత్తానికి ఒక సమాజంలోని సామాజిక వర్తనలను అర్థంచేసుకునేటప్పుడు సమాజ శాస్త్రం ఇతర అన్ని సమాజ విజ్ఞానులతో పాటు తనదే అయిన సహ సంబంధాలు కల్గియుంది.

### ప్రాచీన సమాజ శాస్త్రజ్ఞులు




ఆగస్ట్ కామ్టె

**1. ఆగస్ట్ కామ్టె (1798-1857)** : ఆగస్ట్ కామ్టె ఫ్రాన్‌కు చెందిన గొప్ప చింతనాకారుడు. మొదటి సామాజిక తత్వవేత్త. సమాజశాస్త్ర పితామహుడు అని ఆగస్ట్ కామ్టె పిలువబడేవారు. ఆగస్ట్ కామ్టె సమాజాన్ని వైజ్ఞానికంగా అధ్యయనం, చేసి సమాజ శాస్త్రానికి విజ్ఞాన స్థానం లభించునట్లు చేశారు. ఆగస్ట్ కామ్టెగారి ప్రయత్నాన్ని బలంగా సమర్థించిన వారిలో హర్బట్ స్పెన్సర్, మిమిలి డర్ఖై, మ్యాక్స్ వేంబర్ ప్రముఖులు. క్రీ.శ. 1839లో "పాసిటివ్ ఫిలాసఫి" అను విషయం గురించి సార్వజనిక ఉపన్యాసం ఇచ్చేటప్పుడు ఆగస్ట్ కామ్టె మొదటిసారి సమాజ శాస్త్రం అను పదాన్ని ఉపయోగించారు.

వారి పూర్తి పేరు-ఇసిడూర్ ఆగస్ట్ మేరి ఫ్రాంకోయిస్ క్సేవియర్ కామ్టె సాధారణంగా ఆగస్ట్ కామ్టెగా పరిచయం అయ్యాడు. వారు దక్షిణ ఫ్రాన్స్‌లోని మౌంట్ పెలియర్ అను చోట 1798 జనవరి 19న క్యాథొలిక్ సమాజంలో జన్మించారు. వారు ఇంపీరియల్ పాఠశాలలో తన ప్రారంభ విద్య ముగించారు. తరువాత ఇకోల్ పాలిటెక్నిక్ కళాశాలలో అధ్యాపకులైరి.

- **ఆగస్ట్ కామ్టెగారి ముఖ్యసేవలు** : పాసిటివ్ ఫిలాసఫి-1839, పాసిటివ్ పాలిటి-1851, మానవతా మతం-1857, మూడు దశల సూత్రం. ఈ విధంగా వారు చాలా సమాజశాస్త్రం గ్రంథాలను రాశారు. ఆగస్ట్ కామ్టెగారు 05-09-1857లో తన 59వ ఏట మరణించారు.



కారల్ మార్క్స్

**2. కారల్ మార్క్స్ (1818-1883)** : కారల్ మార్క్స్ క్రీ.శ. 19వ శతాబ్దంలో ప్రపంచ ప్రసిద్ధ సామాజిక తత్వవేత్త. కారల్ మార్క్స్ ఒక రాజకీయ విప్లవకారుడు. చతుర నిర్వాహకుడు మరియు తీక్షణ రచయిత. కారల్ మార్క్స్‌ను సంఘర్ష సిద్ధాంతపు ప్రవర్తకుడిగా పిలువబడ్డాడు. వారు పనిచేయు వర్గాలు మరియు కార్మికుల గురించి జరిపిన చింతన, అధ్యయనం మరియు రచనలు కార్మికుల పోరాటానికి నూతన దిక్కు నిచ్చింది.

మార్క్స్ క్రీ.శ. 1818 మే 5న జర్మనీలోని ట్రియర్‌లో జన్మించారు. తల్లిదండ్రులు హెన్రిచ్ మరియు హెన్రియట్ మార్క్స్ మరియు భార్య జెన్నివాన్ వెస్ట్ పెలీన్, హెగెలిన్ కారల్ మార్క్స్‌గారికి ప్రియమైన గురువు క్రీ.శ. 1841లో న్యాయశాస్త్రంలో పి.హెచ్.డి డిగ్రీపొంది వ్యక్తి జీవనం ప్రారంభించారు.

©KTBS Not to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

● **కారల్ మార్క్స్ ముఖ్య సేవలు** : దాస్ క్యాపిటల్-1865, ద హోలి ఫ్యామిలి, ద జర్మన్ ఐడియాలజి-1845, ద మ్యానిఫెస్టో ఆఫ్ ది కమ్యూనిస్ట్ పార్టి-1848 మొదలగునవి. కారల్ మార్క్స్ గారు 18-03-1883లో మరణించారు. వారు మరణించి ఒక శతాబ్దం గడిచినప్పటికీ వారి విచారాలు, సిద్ధాంతాలు ఇప్పటికీ ప్రాణంతోనే ఉన్నాయి.

**3. ఎమిలి డర్ఖేమ్ (1858-1917)** : ఎమిలి డర్ఖేమ్ 19వ శతాబ్దంలో ఫ్రాన్స్ కు చెందిన ప్రముఖ సమాజ శాస్త్రజ్ఞుడు, సమాజ శాస్త్ర అధ్యయన విధానాలు విజ్ఞానాలకు సమానంగా రుజువు చేసిన విశ్లేషణాత్మక రచయిత. ఆగస్ట్ కామ్టె సమాజ శాస్త్ర రచనకు పితామహుడైతే, డర్ఖేమ్ సమాజశాస్త్ర అభివృద్ధికి పితామహుడిగా పిలువబడ్డాడు.



**ఎమిలి డర్ఖేమ్**

ఎమిలి డర్ఖేమ్‌గారు ఫ్రాన్స్‌లోని లోరోయిన్ ప్రాంతంలోని ఎపినాల్‌లో 15-04-1858లో జన్మించారు. యూదుల సమాజానికి చెందిన వీరు ఫ్రాన్స్‌లోని డి.ఎపినాల్ అను పాఠశాలలో ప్రతిభావంత విద్యార్థిగా, అధ్యాపకులుగా వృత్తి జీవనం ప్రారంభించారు.

● **ఎమిలి డర్ఖేమ్ గారి ముఖ్య సేవలు** : ద డివిజన్ ఆఫ్ లేబర్ ఇన్ సొసైటి-1893, సుసైడ్ (ఆత్మహత్య)-1897, దరోల్స్ ఆఫ్ సోసియలాజికల్ మెథడ్ -1895, ద ఎలిమెంటరి ఫార్మ్స్ ఆఫ్ రిలిజియస్ లైఫ్- 1912 మొదలగునవి. వారు తన 59వ ఏట ప్రాణాలొదినారు.

**4. మ్యాక్స్ వేబర్ (1864-1920)** : మ్యాక్స్ వేబర్ సమాజ విజ్ఞాన క్షేత్రంలో చిరస్మరణీయ వ్యక్తి. వారు జర్మనీకి చెందిన ఒక గొప్ప రచయిత మరియు ప్రతిభావంత రాజకీయ నాయకుడు కూడా. వేబర్ న్యాయం (చట్టం) అర్థశాస్త్రం, మతం, కళలు, చరిత్ర, సమాజశాస్త్రంలో ఎక్కువగా ఆసక్తి మరియు అభిరుచి కల్గియుండేవారు. మ్యాక్స్ వేబర్ పశ్చిమ జర్మనీలోని ఏర్ఫర్ట్ లో 21-4-1864 లో ప్రొటెస్టెంట్ కుటుంబంలో జన్మించారు. వేబర్ 18వ ఏట జర్మనీలోని హీడల్ బర్గ్ విశ్వవిద్యాలయంలో న్యాయ శాస్త్ర విద్యార్థిగా న్యాయశాస్త్రంలో పి.హెచ్.డి డిగ్రీ పొంది, బెర్లిన్ విశ్వవిద్యాలయంలో బోధకునిగా సేవచేశారు. వారు తన 56వ ఏట మరణించారు.



**మ్యాక్స్ వేబర్**

● **మ్యాక్స్ వేబర్ గారి ముఖ్య సేవలు** : ద జర్మన్ సోసియలాజికల్ సొసైటి -1910, ద ప్రొటెస్టెంట్ ఎథిక్ అండ్ ద స్పిరిట్ ఆఫ్ క్యాపిటలిజమ్, దసిటి, బ్యూరోక్రసి, ఎకానమి అండ్ సొసైటి మొదలగునవి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### భారతదేశ ప్రముఖ సమాజ శాస్త్రజ్ఞులు



డా॥ బి.ఆర్. అంబేడ్కర్

**డా॥ బి.ఆర్. అంబేడ్కర్ (1891-1956)** : ఆధునిక భారతదేశ నిర్మాతల శ్రేణిలో డా. బి.ఆర్. అంబేడ్కర్‌సేవ చాలా మహత్తరమైనది. వారి పూర్తి పేరు భీమరావ్ రామ్‌జి అంబేడ్కర్. వారు ప్రపంచంలోని ప్రముఖ సమాజ సంస్కర్త, న్యాయశాస్త్రజ్ఞుడు భారతదేశంలో దళితులు ఎదుర్కొంటున అస్పృశ్యతతో కలిసి చాలా సామాజిక బేధభావనలకు వ్యతిరేకంగా పోరాడారు. దళితులు, మహిళల హక్కుల కొరకు సామాజిక పోరాటాలు సర్వహించి, చైతన్యం కల్గించారు.

వాటికన్నింటి కంటే ముఖ్యంగా భారతదేశ సాంస్కృతిక అసమానతలతో కలిపి అన్ని రకాల శ్రేణీకృత శోషణ తారతమ్యాలు మరియు దౌర్జన్యాలను విద్య ద్వారా సరిచేయు భరోసా గురించి డా. బి.ఆర్. అంబేడ్కర్ గాని స్థితి చాలా తత్వశాస్త్ర స్థితుల ప్రముఖ సాధన / మాధ్యమం అని ప్రతిపాదించాడు. అంబేడ్కర్ ప్రకారం విద్య అనునది తార్కిక సమ్మతమైన మరియు విమర్శనాత్మకమైన విశ్లేషణ చేయడానికి కావలసిన వనరులు పొందడానికి గల మార్గం. విశేషంగా భారతీయ సామాజిక సందర్భంలో పూర్వాగ్రహాల ప్రమాదాలు మరియు పూర్వాగ్రహాల నుండి రూపం పొందు సామాజిక తేజోవధనాలకు కారణాలు తర్క సమ్మతంగా చర్చించడానికి విద్య అవసరమని డా. బి.ఆర్. అంబేడ్కర్ చెప్పారు.

విద్య అందరికి నిర్బంధ మరియు ఉచితంగా ఇవ్వాలి. ఎందుకనగా విద్య సర్వజనపరంగా సమాజంలోని మార్పులకు లాభకరమైన లక్షణాలు పొందిందని తెలుసుకున్న అంబేడ్కర్ విద్య సర్వజన ఆస్తి కావాలని ప్రతిపాదించారు. ఈ విధంగా విప్లవాత్మక చింతనలనుండి అంబేడ్కర్ గారు రాజ్యాంగ శుద్ధ ప్రతి (కరుడు) రచనలో అత్యంత నిర్మాణాత్మకమైన పాత్ర నిర్వహించారు.

బహుశః ఈ కారణ వల్లే భారత రాజ్యాంగం ప్రపంచంలోనే విశిష్టమైన న్యాయం మరియు సమానత్వాన్నిచ్చు దిశలో మహత్వం పొందింది.

**జీవనం మరియు విద్య** : బి.ఆర్. అంబేడ్కర్ మహారాష్ట్రలోని అంబావాడె అను గ్రామంలో 14-04-1891న జన్మించారు. అంబేడ్కర్ తన 6వ ఏటనే తల్లిని పోగొట్టుకుని, చిన్నమ్మ మీరాబాయి ఆశ్రయంలో పెరిగారు. వారు సతారాలో ప్రాథమిక విద్య ప్రారంభించారు.


ముంబైలోని ప్రఖ్యాత ఎల్ఫిన్ స్టన్ ఉన్నత పాఠశాలలో చేరి 1907లో మెట్రిక్ దశలో మొదటి శ్రేణిపొంది ఉత్తీర్ణుడయ్యాడు. రమాబాయిగారిని వివాహమాడారు. మహారాజు నుండి రూ. 25-00 విద్యార్థి వేతనం పొంది బి.ఎ., యం.ఎ డిగ్రీ పట్టాపొంది, 1916లో కొలంబియా విశ్వ విద్యాలం నుండి డాక్టరేట్ డిగ్రీ పొందాడు. 1920లో మూకనాయకుడు అను పాక్షికను ప్రారంభించాడు. డా. బి.ఆర్. అంబేడ్కర్ గారి ప్రముఖ పుస్తకాలు జాతి వినాశం -1936, ఎవరు శూద్రులు -1946, బుద్ధుడు మరియు అతని మతం -1957 మొదలగునవి. వారి రచనలన్నింటిని కర్నాటక ప్రభుత్వం 26 సంపుటాలలో ముద్రించి, ప్రకటించింది. వారు డిశంబర్ 06-12-1956 న మరణించారు.

Not ©KTBS to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



జి.ఎస్. ఘర్యే

**జి.ఎస్. ఘర్యే (1893-1984) :** భారతీయ విశ్వవిద్యాలయాల దశలో సమాజశాస్త్ర అధ్యయనం మరియు బోధనా విభాగాలను ప్రారంభించడంలో ఘుర్సె గారు ముఖ్యపాత్ర వహించారు. వారి పూర్తి పేరు గోవింద సదాశివ ఘుర్యే. వారు 12.12.1893 న మహారాష్ట్రలోని మాల్యన్‌లో జన్మించారు. ముంబై విశ్వవిద్యాలయంలో కళాశాల విద్య పూర్తి చేశారు. లండన్‌లోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో పి.హెచ్ .డి డిగ్రీ పొంది, 1924లో భారతదేశానికి వచ్చి బొంబాయి విశ్వవిద్యాలయంలో సమాజ శాస్త్ర బోధన మరియు అధ్యయన విభాగం ప్రారంభించి, దానివ్యవస్థాపక ముఖ్యస్థుడిగా పనిచేశారు. కాస్ట్ అండ్ రేస్ ఇన్ ఇండియా 1932 షెడ్యూల్డ్ ట్రైబ్స్ 1943, భారతీయ సాధువులు 1953 మాత్రమేగాక వారు 30 కి పైగా పుస్తకాలు రాశారు.



యం.ఎన్. శ్రీనివాస్

**యం.ఎన్. శ్రీనివాస్ (1916-1999) :** యం.ఎన్. శ్రీనివాస్‌గారు అంతర్జాతీయ ప్రఖ్యాతిలో భారతదేశ ప్రధాన సమాజ శాస్త్రజ్ఞుడు. క్షేత్రాధారిత దృష్టికోణం అను అధ్యయనాన్ని ఉపయోగించి, సమాజ పరిశోధనను ప్రజాదరణచేశారు. వారు, స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఉన్నప్పుడు అక్కడ జరిగిన విద్యార్థి ఉద్యమంలో వారి క్షేత్ర కార్యం టిప్పణిలు అగ్నికి ఆహుతైన దురంతం తరువాత ద రిమెంబర్డ్ విలేజ్ అను సర్వకాలిక గ్రంథం 1976లో మొదటి ప్రకటించారు. తరువాత అది అనేక పునర్ ముద్రణలు చేయబడింది. దానికిముందు 1952 లో యం.ఎస్. శ్రీనివాస్ గారి గురువు గారైన ఎ.ఆర్. ర్యాడిక్లిఫ్ బ్రౌన్ మార్గదర్శనంలో "దక్షిణ భారతదేశ కొడవులమతం మరియు సమాజం" అను పుస్తకం రాశారు.

వారి పూర్తి పేరు మైసూరు నరసింహాచార్ శ్రీనివాస్. వారు 16-11-1916 న మైసూరులో నరసింహాచార్ మరియు రుక్మిణి దంపతులకు జన్మించారు. బొంబాయి విశ్వవిద్యాలయంలో యం.ఎ., ఎల్.ఎల్.బి. మరియు పి.హెచ్.డి పొందారు. తరువాత ఆక్స్‌ఫర్డ్‌లో డి.ఫిల్ పొంది, డెల్లీలో అధ్యాపకుడిగా సేవచేశారు. వారి ప్రముఖ సేవలు: దక్షిణ భారతదేశ కొడవుల మతం మరియు సమాజం 1952, ఇండియన్ విలేజస్, సోషియల్ చేంజ్ ఇన్ మోడరన్ ఇన్ ఇండియా -1966, రిమెంబర్డ్ విలేజ్ -1976 మొదలగునవి.

**పార్వతమ్మ .సి :** కర్నాటకకు చెందిన పార్వతమ్మ సమకాలీన భారతదేశ ప్రముఖ మహిళా సమాజశాస్త్రజ్ఞులలో ఒకరు. పార్వతమ్మగారు చాలా కష్టంలో పెరిగారు. వారు పుట్టినప్పటి నుండి ఎన్నో కష్టాలు ఎదుర్కొని భారతదేశ ప్రముఖ సమాజ శాస్త్రజ్ఞురాలిగా ఎదిగారు. పార్వతమ్మ దావణగెరె జిల్లాలోని (మొదటి చిత్రదుర్గా జిల్లా దావణగెరె తాలూకాకు చెందినది) స్యాగల్లి అనుగ్రామంలో జూన్ 1928లో జన్మించారు. వారి నిఖరమైన పుట్టిన తారీఖు ఆధారాలు లభించని కారణంగా పాఠశాలలో ప్రవేశం పొందిన దాఖలాను మాత్రమే పరిగణించబడింది. పార్వతమ్మకు 9 నెలల ప్రాయంలోనే తండ్రి మరణించాడు. ఆమె అవ్వగారింట్లో లభించిన నైతిక మరియు భౌతిక మద్దతుతో చిన్న వయస్సులో తల్లితోపాటు పెరిగారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పార్వతమ్మగారు తన ప్రాథమిక విద్యను తమ పుట్టినూరిలోగల ఏకోపాధ్యాయ పాఠశాలలో ముగించారు మాధ్యమిక విద్యను ప్రక్కఊరు లోకికెరెలో, తరువాత ప్రభుత్వ ఉన్నత పాఠశాల, దావణగెరెలో ఇంటర్ మీడియట్ కళాశాల ఉన్నాకూడా పార్వతమ్మగారి ఒక ఉపాధ్యాయుడు వారి విద్య కొనసాగించాలనే శ్రద్ధతో కాంతరాజు శెట్టి అను డి.డి. పి.ఐ సహకారంతో మైసూరు లోని సముదాయ వసతి నిలయంలో వసతి వ్యవస్థకల్పించి, మైసూరు మహారాణి కళాశాలలో ఇంటర్ మీడియట్ ప్రవేశం పొందడానికి అవకాశం కల్పించారు.

చాలారకాల సవాళ్ళ మధ్య విద్య కొనసాగించిన పార్వతమ్మగారు కళా (ఆర్ట్స్ ) విషయంలో ఇంటర్ మీడియట్ ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణురాలై, తరువాత బి.ఎ. ఆనర్స్‌లో మహారాజ కళాశాలలో సామాజిక తత్వశాస్త్రంలో ప్రవేశం పొందారు. మాధ్యమిక పాఠశాలనుండి బి.ఎ. ఆనర్స్‌లో విద్య వరకు విద్యార్థి వేతనం పొంది, చదివి బి.ఎ. ఆనర్స్‌లో మొదటి ర్యాంకు పొంది ఉత్తీర్ణురాలయింది. తరువాత వారి ఒక అధ్యాపకుడు ఉన్నత విద్యను విదేశాలలో కొనసాగించడానికి సలహానిచ్చారు.

పార్వతమ్మ గారు కర్నాటక నుండి విదేశాలకు వెళ్ళి చదువుకుని తిరిగి కర్నాటకకు వచ్చి స్థిరపడి, సమాజ శాస్త్రాన్ని మొత్తం భారతదేశంలో విస్తరింపజేయడానికి చేసిన ప్రయత్నం వారి సామాజిక శ్రద్ధ మరియు బద్ధత యొక్క మహత్వం తెలుపుతోంది. వారి ప్రముఖ సేవలు-పాలిటెక్స్ మరియు రిలిజన్, సోషియలాజికల్ ఎస్సేస్ ఆన్ వీర శైవిజమ్. షెడ్యూల్డు కులాలు మరియు తెగల సామాజిక ఆర్థిక పరిస్థితి గురించి వారు చేసిన పరిశోధన ఇప్పుడు కూడా చాలా మహత్వం పొందింది.

**ఇరావతి కర్వే :** ఐరావతి కర్వే గారిని ప్రముఖ సమాజ శాస్త్రజ్ఞురాలిగా గుర్తించబడింది. ఆమె జి.యస్. ఘుర్యె గారి శిష్యురాలు. ప్రసిద్ధ సంస్కరణా వాది, మహర్షి కర్వేగారి కోడలుగా వచ్చిన ఐరావతి కర్వేగారిలో సాంఘిక, జాతీయ మరియు రాజకీయ విషయాలపై శ్రద్ధ ఉండేది. ఆమె బొంబాయి విశ్వవిద్యాలయంలో యం.ఎ పొంది, పూనా కళాశాలలో అధ్యాపకురాలిగా సేవచేశారు. వారి సేవలు- కిన్ షిప్ ఆర్గనైజేషన్ ఇన్ ఇండియా, ఫ్యామిలి ఇన్ ఇండియా, భారతీయ సమాజం, సంస్థలు మరియు బంధుత్వం మొదలగు గ్రంథాలు ముఖ్యమైనవి.



ఇరావతి కర్వే

**ఎ.ఆర్. దేశాయి(1915-1994) :** భారతీయ సమాజ శాస్త్రజ్ఞుల వరుసలో ఎ.ఆర్. దేశాయి ప్రముఖులు. యు.జి.సి. యొక్క నేషనల్ ఫెలోగా బొంబాయిలోని విశ్వవిద్యాలయ సమాజ శాస్త్ర ముఖ్యస్థులుగా పనిచేశారు. వారి పూర్తిపేరు అక్షయ్ రమణలాల్ దేశాయి. వారు. క్రీ.శ.1915 జన్మించారు. బొంబాయి లోని విశ్వవిద్యాలయంలో ఘుర్యేగారి విద్యార్థిగా, తదనంతరం అక్కడే అధ్యాపకుడిగా, శాఖా ముఖ్యస్థులైరి. వారు సమాజశాస్త్ర అధ్యయనంలో మార్క్స్ వాద దృష్టిలో అనుసరించినందున వారు మార్క్స్ వాద సమాజ శాస్త్రజ్ఞుడిగా పిలువబడ్డారు. వారి సోషియలాజికల్ బ్యాక్ గ్రౌండ్ ఆఫ్ ఇండియన్ నేషనలిజమ్ అనునది వారి అత్యుత్తమ గ్రంథం. భారతదేశంలో గ్రామీణ సమాజశాస్త్రం, ఇండియన్ సోషియలిజమ్ సొసైటి, స్లమ్స్ అండ్ అర్బనైజేషన్ మొదలగు గ్రంథాలు ప్రసిద్ధిచెందాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను పూరించండి.**

1. మానవుడు ________________ జీవి.
2. లాగోస్ అనగా________________ .
3. సమాజ శాస్త్ర పితామహుడు________________ .
4. సంఘర్ష సిద్ధాంత ప్రవర్తకుడు అని ________________ ను పిలుస్తారు.
5. కుల వినాశకం పుస్తకాన్ని రాసినవారు ________________ .

**II కింది ప్రశ్నలకు జవాబులివ్వండి.**

1. ఎవరిని సమాజ శాస్త్ర పితామహుడిగా పిలుస్తారు?
2. సమాజ శాస్త్రం అనగానేమి?
3. సమాజ శాస్త్రం స్వరూపాన్ని వివరించండి.
4. ప్రాచీన ప్రముఖ సమాజ శాస్త్రజ్ఞులను పేర్కొనండి.
5. ప్రముఖ భారతదేశ సమాజ శాస్త్రజ్ఞులను పేర్కొనండి.

**III కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబు లివ్వండి.**

1. మానవుడు సంఘ (సమాజ )జీవి ఎలాగో వివరించండి.
2. సమాజ శాస్త్రం చరిత్రతోపాటు కల్గియున్న సంబంధాలను వివరించండి.
3. సమాజ శాస్త్రం ఏమేమి అధ్యయనం చేస్తుంది?
4. కారల్ మార్క్స రాసిన గ్రంథాలేవి?
5. అంబేడ్కర్ గారి ప్రారంభ జీవితం గురించి రాయండి.
6. కర్నాటకకు చెందిన ప్రముఖ సమాజ శాస్త్రజ్ఞురాలైన డా.సి. పార్వతమ్మను గురించి రాయండి.
7. భారతదేశ ప్రముఖ సమాజ శాస్త్రజ్ఞుడైన డా. యం.ఎన్ శ్రీనివాస్‌గారిని గురించి రాయండి.

**IV కార్యాచరణాలు**

1. భారతదేశ ప్రముఖ సమాజ శాస్త్రజ్ఞుల చిత్రాలు సేకరించండి.
2. కర్నాటకకు చెందిన ప్రముఖ సమాజ శాస్త్రజ్ఞుల చిత్రాలు సేకరించండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# అధ్యాయం-2

# సంస్కృతి

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు**

- *సంస్కృతి అర్థం మరియు స్వరూపం*
- *సంస్కృతి లక్షణాలు*
- *సంస్కృతి మరియు సమాజం మధ్య సంబంధం*
- *సంస్కృతి ఆచరణ, సాంస్కృతిక వైవిధ్యత, మహత్వం మరియు ప్రాముఖ్యత.*

**సంస్కృతి అర్థం :**

మానవుడు సామాజిక-సంఘజీవి మాత్రమేగాక, సాంస్కృతిక జాలికూడా. సంస్కృతి మానవ సమాజాన్ని జంతు సమాజం నుండి భిన్నంగా ఉంచెడి విశిష్ట అంశం. ప్రతి మానవుడు సంస్కృతి ప్రతినిధిగా పరిగణించవచ్చు. సంస్కృతి మరియు సమాజం నాణ్యానికి రెండు ముఖాలున్నట్లు. మానవుని సామాజిక , ధార్మిక (మత), రాజకీయ ఆర్థిక మరియు ఆధ్యాత్మిక మొదలగు అంశాలు సంస్కృతి నుండే నిర్ణయించబడుతాయి. సంస్కృతిని సామాజిక మార్పులోని అంశంగా పరిగణించబడింది. సంస్కృతిని మానవుని సామాజిక పరంపరలోని జైవిక వ్యవస్థగా విశ్లేషించబడింది.

సంస్కృతి ఒక నిర్ణీత ప్రజా సమాజంలోని జీవన విధానం, సంగీతం, సాహిత్యం, కళలు, విజ్ఞానం, సాంకేతికజ్ఞానం మొదలగు సాధనలను సూచిస్తుంది. మానవ సమాజాన్ని అర్థపూర్ణం మరియు విశిష్టంగా ఉంచునది సంస్కృతి. సమాజశాస్త్రం మరియు మానవ శాస్త్రంలో ఈ పరికల్పనను విశిష్ట అర్థంలో ఉపయోగించబడినది.

సంస్కృతి అనునది జ్ఞానం, అనుభవం, నమ్మకాలు, విలువలు, నడవడిక, శ్రేణీకరణం, సంబంధాలు మొదలగు విషయాలను తరతరాల ప్రజలనుండి పొందు ప్రక్రియను వివరిస్తుంది. అందువలన సంస్కృతి అనగా విస్తృతమైన ప్రజా సమూహం పంచుకొన్న వ్యవస్థిత జీవనం మరియు జ్ఞానంగా పిలువబడుతోంది.

సంస్కృతి అనగా ఒక సమూహంలోని ప్రజల జీవన విధానం. అక్కడ వడవడికలు, నమ్మకాలు, విలువలు మరియు ప్రజా సమూహం ఒప్పుకొన్న జీవన సంకేతాలు ఉంటాయి సాధారణంగా వాటిని ఒక తరంనుండి మరొక తరానికి రవాణా చేయబడుతుంది.

**సంస్కృతి పదం అర్థం :** 'కల్చర్' అను ఆంగ్ల పదం ల్యాటిన్ భాషలోని కొలెర్ అనుమూల పదంనుండి ఉత్పత్తిచెందింది. దాని అర్థం పెంచు పోషించు, భూమిని దున్ను అను అర్థంకల్గియుంది. మధ్య కాలీన యుగంలో కల్చర్ అను పదానికి విత్తిన పంట యొక్క ప్రగతిదాయక సంస్కరణలు సూచించడానికి అగ్రికల్చర్ అనురూపం ఇవ్వబడింది. అయితే, 18 మరియు 19వ శతాబ్దాలలో మానవుని ప్రవర్తనల స్వరూపాలను సూచించడానికి కల్చర్ పదాన్ని వినియోగించు పరిపాఠి ప్రారంభమైంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**సంస్కృతి గురించిన నిర్వచనాలు**

**ఇ.బి. టేలర్ ప్రకారం :** మానవుడు సమాజంలోని ఒక సభ్యుడిగా గుర్తించుకొను జ్ఞానం, నమ్మకం, కళలు, నియమాలు, చట్టాలు, సంప్రదాయాలు మరియు ఇతర ఏవైనా సామర్థ్యాలు మరియు రూఢీలు కల్గియున్న అఖండమైన సంకీర్ణ వ్యవస్థే సంస్కృతి.

**మాలినోవ్ స్కి ప్రకారం :** మానవుడు తన జీవితంలో తెలిసిన లక్షణాలు తయారు చేసుకోవడానికి నిర్మించుకునే సాధనమే సంస్కృతి.

**సంస్కృతి విధానాలు:**

సంస్కృతిని భౌతిక మరియు అభౌతిక సంస్కృతి అను రెండు రకాలుగా విభజించవచ్చు. భౌతిక సంస్కృతిలో కంటికి గోచరించు వస్తువులు. మనం ఉపయోగించు ఉపకరణాలు మొదలగునవి. మన ఆలోచనలు, చింతనలు, నమ్మకాలు, విలువలు మొదలగునవి అభౌతిక సంస్కృతికి చెందుతాయి.

సంస్కృతి యొక్క సమగ్రతను వివరించడానికి ఆగ్‌బర్న్ సంస్కృతిని భౌతిక సంస్కృతి మరియు అభౌతిక సంస్కృతిగా విభజించియుండుటను ఇక్కడ సూచించవచ్చు. ఈ రెండు మానవ నిర్మితాలు. ఆగ్‌బర్న్ ప్రకారం భౌతిక సంస్కృతి అనగా సహజ వనరుల నుండి పరివర్తన చేసిన మానవ నిర్మిత వస్తువులైన ఇల్లు, భవనాలు, పాఠశాలలు, సేతువులు, రోడ్లు, యంత్రాలు, ఉత్పాదనా విభాగం, పరిశ్రమలు, సాంకేతికజ్ఞానం, కంప్యూటర్ మొదలగునవి. భౌతిక సంస్కృతిని నాగరికత అని కూడా పిలువబడుతున్నది. భౌతిక సంస్కృతి చాలా తక్కువ కాలంలో చాలా వేగంగా మార్పులు చెందుతుంది. రూపుగొనని అభౌతిక సంస్కృతి అనగా మానవ నిర్మిత సాధనలు. ఉదాహరణకు సంప్రదాయం, లోకరూఢి, నమ్మకం, ఆచార-విచారాలు, నైతిక నియమాలు, విలువలు, ఆదర్శాలు, కళలు, సంగీతం, సాహిత్యం, మతం, భాష మొదలగునవి. భౌతిక సంస్కృతితో పోలిస్తే, అభౌతిక సంస్కృతి ప్రతి సమాజంలో చాలా నిధానంగా మార్పుచెందుతోంది.

**సంస్కృతి లక్షణాలు :**

1. **సంస్కృతి రూపుగొననిది :** సంస్కృతి అనగా ఒక సమూహంలోని ప్రజల జీవన విధానం. అనగా, ఒప్పుకున్న సంకేతాలను ఒక తరంనుండి మరొక తరానికి రవాణా అగు ప్రక్రియ జరుగుతుంటుంది. అ ప్రక్రియ అమూర్తంగా అనగా దృష్టికి గోచరించకుండా జరుగుతుంటుంది. అందువలన సంస్కృతి అమూర్తంగా ఉంటుంది.

2. **సంస్కృతి సామాజికమైనది :** సంస్కృతి వ్యక్తిగతమైనది కాదు. సమాజంలో గల అందరితో కలసి బ్రతకడం, ఆహారం, ఆచారాలు దుస్తులు మొదలగువాటిని సమాజపరంగా అనుసరించడం సాధారణంగా ఉంటుంది. అందువలన సంస్కృతి అనునది సామాజికంగా ఉంటుంది.

3. **సంస్కృతి అభ్యసనం :** సంస్కృతి మానవుని పుట్టుకతోనే వచ్చేడి ప్రవృత్తికాదు. ప్రకృతి నిర్మితమైనవి కాదు. అయితే, మానవ సమాజంలో వ్యక్తుల మధ్య పరుగులలో రూపించబడి ఉంటుంది. అనగా సామాజీకరణ ప్రక్రియల ద్వారా పిల్లలు ఆయా సమాజ నడవడికలను తనదిగా

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అనిపించుకుంటారు. నిరంతర అభ్యాసం, సంవాదం, చర్చ, జీవనానుభవం, మరియు ఆలోచనల ద్వారా నేర్చుకునే లక్షణాలే సంస్కృతి అవుతాయి. ఉదాహరణకు పిల్లలు తమ పెద్దలు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, సమాజంలోని సభ్యులు మరియు సహపాఠు (విద్యార్థులు) ల నుండి క్రొత్త క్రొత్త నడవడికలు నేర్చు కుంటుంటారు.

4. **సాంస్కృతిక సహజీవనం** : సంస్కృతి సమాజంలో ప్రతి సభ్యునికి తమ విలువలు, నమ్మకాలు పంచుకొను అవకాశాలిస్తుంది. వాటి ద్వారా సమాజంలోగల అన్ని రకాల సంప్రదాయాలు, లోకాచారాలు, నైతిక నియమాలు, నమ్మకాలు, ఆచరణలు, విలువలు, ఆదర్శాలు మరియు భాషలు మొదలగు అంశాలు భాగస్వామ్యం చెందు అవకాశాలను సంస్కృతి ఇస్తుంది.

5. **సంస్కృతి నిరంతరమైనది** : ప్రతి సంస్కృతి కూడా క్రొత్త క్రొత్త అంశాలు చేరికతో నిరంతరం. అభివృద్ధి చెందుతుంది. జ్ఞానం, కల్పనలు, నియమాలు విలువలు, ఒక సంయోజిత వ్యవస్థలో నిర్మాణమైనప్పటికీ వెనుకటి నడవడికలు, విలువలను సంపూర్ణంగా మార్చుకోకుండా, అందులో కొద్దిపాటి మార్పులు చేసుకుని కొనసాగుతుంటుంది.

6. **సంస్కృతి బహుత్వమైనది** : ప్రతి ప్రజా సమూహానికి తమదే అయిన సంస్కృతి ఉంటుంది. అందువలన సంస్కృతి ఏక రూపంగాలేదు. సంస్కృతిలో వివిధాంశాలైన సంప్రదాయం, లోకరూఢి ., నైతిక నియమాలు, కళలు, నడవడికలు, నమ్మకాలు, భాష మొదలగునవి ఒకసమాజం నుండి మరో సమాజానికి వేర్వేరుగా ఉంటాయి. ఆదివాసి, గ్రామీణ మరియు నగర సమాజాలలో వేర్వేరు విధానాలలో వాటిని గుర్తించవచ్చు. ఉదాహరణకు ఉత్తర కర్నాటకలోని భోజన ఉపహారాలు, దక్షిణ కర్నాటకలోని భోజన ఉపహారాల కంటే విభిన్నంగా ఉంటాయి. అవి మాత్రమే కాదు ఒకే ఊరిలో నివసించు వివిధ సమూహాల సంస్కృతి విభిన్నంగా ఉంటుంది. ఈ భిన్నత్వాల మధ్య ఐక్యత సాధించడం మహత్వమవుతుంది.

## సంస్కృతి మహత్వం

1. **సంస్కృతి జ్ఞాన భండారం:** మానవులు సామాజిక మరియు భౌతిక ఉనికికి అవసరమైన జ్ఞానాన్ని సంస్కృతి నిస్తుంది. జంతువులు-పక్షులు తమ ప్రకృతి సహజమైన మూల ప్రవృత్తులనుండి పరిస్థితితోపాటు పొందుకొను ప్రయత్నం చేస్తాయి. అలాగే జీవిస్తుంటాయి. అయితే, మానవులు మాత్రం తన అభ్యసనా శక్తికనుగుణంగా బ్రతుకును మార్పు చేసుకుంటూ రావడాన్ని చూస్తుంటాం. దానికి మానవుల వ్యవస్థిత సాంస్కృతిక నడవడికలు కారణం. ఉదాహరణకు సంస్కృతిలోని ఒక ఉప అంగభాగమైన భాష, దాని ముఖ్య రూపాలైన మాటలు మరియు రచనల వలన ఇప్పటి వరకుగల సాధనలను సేకరించి, ఆయాసందర్భాలు మరియు పరిస్థితికి అనుగుణంగా ఎలా నడుచుకోవాలో ఇప్పటి తరాల ద్వారా, భవిష్యత్ తరాలవారికి సామెతలు, జాపదాలు, చిత్రకళలు, రచనలద్వారా అవసరవైన అభ్యసనా సాధనలను తయారు చేయడం. అది మన వెనుకటి తరంలోని పెద్దలు తయారు చేసిన జ్ఞాన సాధనలను ఉపయోగించుకొని, మనం పరిస్థితికి అనుగుణంగా ఎలా జీవించాలో అనుదానిని పొంది క్రొత్త తరం మరొకటి ప్రగతివైపుకు కొనసాగుతుంది. దాని వలననే సంస్కృతి అనునది కేవలం ఆచార విచారాలు కాకుండా అది సామాజిక అభివృద్ధికి కావలసిన జ్ఞాన భండారం.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**2. సంస్కృతి పరిస్థితిని వివరిస్తుంది:** సంస్కృతి మనకు ఆయా సందర్భాలలో సామాజిక పరిస్థితిని వివరించి పరిచయం చేస్తుంది. ఆయా సమయ సందర్భం మరియు పరిస్థితికి అనుగుణంగా మానవ సమాజం ఎలా వికాసం చెందిందో అనుదానిని సంస్కృతి అధ్యయనాలు మనకు తెలుపుతాయి. ఉదాహరణకు బాగలకోట జిల్లాలోని బాదామి, ఐహొళె చుట్టుప్రక్కలగల గుహలు మరియు అక్కడి శిల్పకళలు మన సమాజంలోని వికాసాన్ని వివరిస్తాయి.

**3. సంస్కృతి విలువలను వివరిస్తుంది:** మానవుడు సమాజంలో ప్రవృత్తి మానోభావం మరియు నడివడికల విచారాలను కొలువబడు సాధనమే విలువ. ఉదాహరణకు మన రాజ్యాంగ ఆశయంలాగా సంస్కృతులన్నింటికి చెందిన ప్రజలు, మతాలన్నింటిలో తారతమ్యాలు లేకుండా సమానంగా జీవించాలనేది బహు సంస్కృతిని గౌరవించు విలువ, మనం అందరం ఒకటే మనమధ్య సామాజికంగా ఎటువంటి భిన్నత్వాలు లేవు అనునది విలువ. ఈ విధమైన చింతనా విధానాలు మనో ధర్మాన్ని తయారు చేస్తాయి. అందువలన సంస్కృతి మానవ సంబంధాలను పెంచు విలువలు కల్గియుంటుంది.

**4. సంస్కృతి వర్తనల నమూనాలు తెలుపుతుంది :** సంస్కృతి మనకు గురిలు (ధ్యేయాలు) మరియు వాటిని సాధించడానికి మార్గాలనిస్తుంది. మన సమాజంలో జరుగు మానవ నడవడికలను, సమాజపరమైన సాధనలను సంస్కృతి పురస్కరిస్తుంది. అదేవిధంగా సమాజ వ్యతిరేక, మానవ వ్యతిరేక కార్యాచరణాలను గౌరవించు వర్తనా నమూనాలను సంస్కృతి కల్గియుంది. ఉదాహరణకు మనం ఏదైనా తప్పు చేసినప్పుడు, మన పెద్దలు మరియు ఉపాధ్యాయులు మనకు అది సరైన ప్రవర్తనకాదు, అని చెప్పడం ద్వారా మన ప్రవర్తనలను తిద్దుతారు.

**సమాజం మరియు సంస్కృతుల మధ్య సంబంధం.**

**1. సమాజం మరియు సంస్కృతుల మధ్య అవినాభావ సంబంధం ఉంది:** మానవుడు సమాజ వికాసానికి సంస్కృతే పునాది. నాగరికత వికాసం కాలం నుండి కూడా సంస్కృతి మానవ జీవితంలో పరుచుకొని, కలిసిపోయింది. సామాజిక జీవనంలో సంస్కృతి అవిభాజ్య అంగం. సామాజిక జీవనం ఉన్నచోట్లంతా సమాజం ఉంటుంది. ఒక సమాజంలో మానవ సంబంధాల నడకే సంస్కృతి మానవ నడకలు లేనిదే మానవ సమాజం నిర్మాణం కావడానికి అవకాశం లేదు అదే విధంగా సంస్కృతి లేకుండా మానవ బ్రతుకు మరియు మానవ సమాజం పరిపూర్ణం కాదు.

**2. సంస్కృతి మరియు సమాజం రెండు కూడా ఒకే నాణెమునకు రెండు ముఖాలున్నట్లు :** మన సామాజిక ప్రపంచం వేలాది మానవ సంబంధాలను కల్గియున్న చాలా సమాజాలను కూడియుంది. ప్రతి సమాజం సంస్కృతి పరంగా విభిన్నంగా ఉంటుంది. సంస్కృతి మరియు సమాజం రెండు కూడా ఒకే నాణెమునకు రెండు ముఖాలున్నట్లు. సాంస్కృతి మానవులను ఇతర జీవుల నుండి ప్రత్యేకిస్తున్నది. సంస్కృతిక నియమాలను అనుసరించడం ద్వారా ఒక సమాజంలోని సామాజిక నియంత్రణలు రూపుగొంటాయి.

సంస్కృతి పుట్టించు సామాజిక నియమాలకు సమాజానికి దగ్గరి సంబంధం ఉంటుంది. ఈ నియమాలు సమాజంలో ప్రతివ్యక్తియొక్క నడవడికలను నియంత్రిస్తాయి. అది వ్యక్తుల మీదగల సామాజిక నిర్బంధనలను సూచిస్తుంది. వ్యక్తులు జీవితంలో అనేక సామాజిక సంస్థల సభ్యులుగా

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఉంటారు. ప్రతి సామాజిక సంస్థ తనదేఅయిన సాంస్కృతిక నియమాలు, వ్యక్తిగత సంబంధాలను బంధించివుంటాయి. ఉదాహరణకు మన ఇండ్లలో మనం పెద్దలతో పాటు నడుచుకోవలసిన నియమాలు ఆయా కుటుంబాలలో కుటుంబ సంబంధాల నియమాలను అనౌపచారికంగా పాటిస్తుంటాయి. అదే సంస్కృతి - సమాజానికి గల సంబంధాలను వివరించు మూల లక్షణం.

**సాంస్కృతిక ఆచరణల మహత్వం. సాంస్కృతిక వైవిధ్యత-వాటి ప్రాముఖ్యత**

మన జీవితంలో ప్రతి రోజు ఏదో ఒక సాంస్కృతిక ఆచరణాలు మనం చూస్తుంటాం. వాటిలో అన్నింటిని మనం పరిశీలించడం కష్టం. మానవీయతతో జరుగు సాంస్కృతిక ఆచరణలు ఎలా మానవ సమాజ ఉన్నతికి కారణ భూతమయ్యాయో ఇక్కడ చర్చిద్దాం.

జాతరలు భారతదేశ గ్రామీణ ప్రదేశ సాంస్కృతిక ఆచరణలలో చాలా మహత్వమైనవి. జాతరలు కేవలం ధార్మిక వేడుకల ఉత్సవాలుకాదు. జాతర జరుగు చుట్టుప్రక్కల పదుల సంఖ్యలో గ్రామాలకు జాతర ఒక మార్కెట్ అవుతుంది. అక్కడ వస్తువులను అమ్మేడి మరియు కొనెడి ప్రక్రియ జరుగుతుంది. అక్కడ తాము పెంచిన పశువులను అమ్మేడి మరియు అవసరమున్నచో కొనెడి ప్రక్రియ జరుగుతుంది. జాతర పంటకోత తరువాత ఒక రకమైన వినోదంగా కూడా ముఖ్యం అవుతుంది.

ఎటువంటి కులం, వర్ణం, మతం, బేధ-భావాలు లేకుండా అందరూ కలసి పాల్గొనడం ద్వారా జాతరలు జరుగుతాయి. అవి సాంస్కృతికంగా అనేక సామాజిక సంబంధాలను భద్రపరుస్తాయి. వివిధ భాషలు మాట్లాడు ప్రజలు తమ్మ చేతి చాతుర్యాలు, శరీర భంగిమలను ప్రదర్శించడంతోపాటు చిన్న చిన్న సర్కస్‌లు జాతరలలో ఉంటాయి. ఈ విధంగా వివిధ వృత్తులు, వివిధ భాషలు మాట్లాడు ప్రజలు తమ చాతుర్యాలను అక్కడ ప్రదర్శలో ఉంచుతారు. వారి ప్రదర్శన కేవలం ప్రదర్శన మాత్రమే కాకుండా వారి సాంస్కృతిక ప్రవృత్తి కూడా అవుతుంది. ఉదాహరణకు వేషగాళ్ళు మన గ్రామాలలో జరుగు జాతరలలో రామాయణం మరియు మహాభారతంలోని స్థానిక ఆవృత్తులను పటా పటా చెప్పుతుంటారు. అంత మాత్రమేగాక, తంతిమీద నడవడం, కోతులు, ఎలుగుబంట్లను ఆడించడం, పాములను ఆడించడం, ఏనుగులు, ఒంటెలు, గుర్రాలను తమ పిల్లల్లాగా పెంచి, వాటిని ప్రదర్శనలో ఉంచి, వాటి ద్వారా తమ బ్రతుకును నిర్మించుకున్న వారు మన జాతరలలో ఇప్పుడు కూడా ఉన్నారు.

ఈ అన్ని వర్గాల ప్రజలు వివిధ సంస్కృతులు, భాషలు, సాంస్కృతిక ఆచరణలకు చెందిన వారుంటారు. వారు ఉర్దు, మరాఠి, కన్నడ, తెలుగు మొదలగు భాషలను మాట్లాడుతుంటారు. ఈవిధంగా మాట్లాడేటప్పుడే తమ శరీర నిర్మాణం నుండి మొదలుకొని ప్రతి విషయంలో కూడా స్థానికుల కంటే భిన్నంగా వుంటారు. ఈవిధంగా భిన్నంగానున్న ప్రజలు ఒకచోట కలిసి జాతరలో వేడుక చేసుకుంటారు. ఈ వేడుకలు కేవలం వేడుకలలా ఉండవు. అవి మన దేశ రాజ్యాంగంలోని ఆశయాలు చెప్పు భిన్నత్వంలో ఏకత్వం సాధించు ప్రయత్నంలాగా వుంటాయి. ఈవిధంగా సామూహికంగా సాంస్కృతిక ఆచరణలలో పాల్గొను మనం వ్యక్తిగత వైవిధ్యాలను ఆచరిస్తుంటాం. ఈ ఆచరణలు జానపదాలని, స్థానిక జ్ఞానమని కొంతమంది తెలుపుతారు. మరికొంతమంది తమ జీవన ప్రేరకాంశంగా చెప్పుతుంటారు. ఈ విధంగా మన సాంస్కృతిక ఆచరణలు మానవ సమాజంలో అత్యంత మహత్వవైన స్థానాలను కల్గియున్నాయనడంలో ఎటువంటి సంశయం కాదు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మన గణతంత్ర దినోత్సవ వేడుకలలో మొత్తం దేశంలోని సాంస్కృతిక వైవిధ్యతలు స్తబ్ద చిత్రాలు, నృత్యాల ద్వారా చూడటానికి లభిస్తాయి. ఉత్తర కర్నాటకలోని సాంస్కృతిక జీవనాన్ని ప్రతిపాదించు ఒకస్తబ్ధ చిత్రం కర్నాటకలోని గ్రామీణ పరిసరాలను ప్రతిపాదిస్తుంటుంది. అదే సందర్భంలో రాజస్తాన్‌లోని గ్రామీణ పరిసరాల సంస్కృతిని ప్రతినిధిస్తుంటుంది. ఈవిధంగా మొత్తం భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలోని సాంస్కృతిక బ్రతుకును ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవ ఊరేగింపులో చెప్పెడి లేదా చూపెడి ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా మనసాంస్కృతిక వైవిధ్యతలో ఐక్యతను ఎలా సాధించబడుతున్నదో చెప్పడం.

దానికొక భాష ఉదాహరణను వివరించుకోవచ్చు చాలా భాషలను మాట్లాడుతూ, ఒకే పరిసరంలో పెరుగు పిల్లలు ఒకే సమయంలో మూడు నుండి నాలుగు భాషలు నేర్చుకుంటుంటారు. అలాగే మాట్లాడుతుంటారు. ఈ సందర్భంలో భాష మాత్రమే నేర్చుకోకుండా భాషా పరిసరాలలోగల అంశాలను లోపలకూడా చేసుకుంటుంటారు. ఆవిధంగా మతం, కులం ఆధారిత అంశాలను మీరెడి ప్రయత్నాలు చేస్తుంటారు. దానికి సరళమైన ఉదాహరణ-ఒక పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు వివిధ భాషలకు చెందిన వారుంటారు. ఆ భాషా పరిసరంలో పెరుగు పిల్లలు అన్ని భాషల సంస్కృతులు , పండుగలతో పాటు అన్ని సాంస్కృతిక పర్వదిన ఆచరణలను ఆచరించేవారుగా ఉంటారు. ఆవిధంగా మనమందరం ఒకటే అను భావనను నిర్మించుకుంటారు. దాని వలన సాంస్కృతిక వైవిధ్యతను గౌరవించడం బహుత్వాన్ని ప్రేమించడం మానవ సమాజ అభివృద్ధికి మరియు శాంతికి చాలా మహత్తరమైన అంశం అవుతుంది.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. సంస్కృతి అనగా ______________ అని అర్థం
2. లోకోక్తులు (లోక రూఢీలు) అనగా మనం -______________ మళ్ళీ మళ్ళీ ఆచరించే కార్యాచరణాలు.
3. భారతదేశంలో ______________ లో ఐక్యత కనబడుతుంది.
4. సంస్కృతికి, సమాజానికి ______________ సంబంధం ఉంది.
5. సంస్కృతి ఇప్పటి తరాల ______________ భవిష్యత్ తరాలకు సాగించు వాహకం.

**II కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులివ్వండి.**

1. సంస్కృతి అనగానేమి?
2. మీ చుట్టుప్రక్కల పరిసరంలోగల సాంస్కృతిక వైవిధ్యతకు ఉదాహరణమివ్వండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

3. సంస్కృతిని ఎవరు రెండు రకాలుగా విభజించారు?

4. అభౌతిక సంస్కృతి అనగానేమి?

5. భౌతిక సంస్కృతి అనగానేమి?

**III కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులివ్వండి.**

1. లోకోక్తులు (లోకరూఢీలు) అనగానేమి? ఉదాహరణమివ్వండి.

2. సాంస్కృతిక వైవిధ్యతను వివరించండి.

3. సంస్కృతి లక్షణాలు తెల్పండి.

4. సంస్కృతి మరియు సమాజం ఒకే నాణేనికి రెండు ముఖాలున్నట్లు ఎలా?

5. జాతరల వైవిధ్యతలు తెల్పండి.

**IV కార్యాచరణాలు**

1. మీ ఊరిలో జరుగు జాతరకు సంబంధించి, పెద్దలనుండి వివరాలు సేకరించండి. జాతరల మహత్వం వాటిని ఏ కాలంలో జరుపుతారు, వాటి నీతి-నియమాలను పట్టీ తయారు చేయండి.

2. ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి పాఠశాలలో సాంస్కృతిక వైవిధ్యాలను చూపు కార్యక్రమాలు ఏర్పాటుచేయండి.

✦✦✦✦✦

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# భూగోళ శాస్త్రం

## అధ్యాయం-1

## భూమి - మన సజీవ గ్రహం

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *భూపరిచయం మరియు వివిధ పేర్ల పరిచయం.*
- *భూమి పరిమాణం, భూమిలోని ఆకారాలు.*
- *భూభాగం మరియు జల భాగాల పంపకం.*
- *భూ ఖండాలను, మహా సముద్రాలను, గుర్తించడం.*
- *అక్షాంశ, రేఖాంశాల పరిచయం, వీటివల్ల కాలం, వాటివలన ఉనికి, దిక్కు, సమయాలను నిర్ణయించడం.*
- *ప్రపంచ ప్రాకృతిక భూపటంలో భూ ఖండాలు, మహా సముద్రాలను గుర్తించడం.*


*మనం ఎక్కడ జీవిస్తున్నామో మీకు తెలుసా?*

©KTBS Not to be republished

మనం భూమిపైన జీవిస్తున్నాం. ఇది సూర్యునినుండి మూడవ గ్రహం. సౌరవ్యూహంలోని గ్రహాలలో ఒక్క భూమి మాత్రమే జీవరాశులను కలిగిఉంది. భూమి అన్నిరకాల జీవులకు నివాసస్థానంగా ఉంది. దీనికి కారణం సూర్యుడు, భూమికి మధ్యగల అనుకూలకరమైన దూరం, ఉష్ణోగ్రత, వాయువులు, వాతావరణం మరియు జలచక్రాలు. అందువలననే భూమిని సజీవగ్రహం, విశిష్టగ్రహం, జలావృతగ్రహం నీలి గ్రహం - ఇలా వివిధ పేర్లతో పిలుస్తారు. ఇది మానవులు, అన్నిరకాల ప్రాణులు, వృక్షజాతులకు నివాస స్థానంగా ఉంది.

### భూపరిమాణం మరియు ఆకారం

సౌర కుటుంబంలో భూమి ఐదవ పెద్ద గ్రహం. భూమి వ్యాసం చంద్రుని వ్యాసంకన్నా సుమారు నాలుగురేట్లు పెద్దదిగా ఉంది. సూర్యుని కన్నా రెట్లు చిన్నదిగా ఉంది.



భూమి


భూమి మొత్తం విస్తీర్ణం 510 మిలియన్. చ.కి.మీ దీనిలో 361మిలియన్. చ. కి.మీ. భాగం (70.78%) నిటిలో నిండి ఉంది. మిగిలిన 149 చ. కి. మీ(29.229%) భూ భాగం. ఈ విధంగా భూమి OEుక్క బొభాగం, జలభాగం అసమానంగా ఉన్నాయి. భూ, జలభాగాల నిష్పత్తి 1:2.43 గా ఉంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**భూమి ఆకారం :** భూమి ఆకారాన్ని 'గోళాకారం' లేదా జియాడ్ అని పిలిచారు. ఎందుకంటే ఇది భూమధ్య రేఖవద్ద ఉబ్బినట్లుగా ఉంది, ధృవాల వద్ద కొద్దిగా నొక్క బడినట్లుగా ఉంది. అందువలన భూమి చుట్టుకొలత భూమధ్యరేఖ వద్ద 40,076 కి.మీ, ధృవాల వద్ద 40,008 కి.మీ ఉంది. ఇదే విధంగా భూమధ్యరేఖ వ్యాసం 12,756 కి.మీ, ధృవవ్యాసం 12,714 కి.మీ ఉంది. ఈ విధంగా చుట్టుకొలతలో 68 కి. మీ వ్యత్యాసం, వ్యాసంలో 42 కి. మీ వ్యత్యాసం ఉండటం భూమి గోళాకారంగా ఉన్నదని రుజువు చేస్తున్నాయి.



భూమి ఆకారం

**భూ భాగం మరియు జల భాగాల పంపకం**

భూగోళంలోని భూభాగాలు ముఖ్యంగా ఏడు ఖండాలుగా విభజించబడ్డాయి. అవి ఆసియా, ఆఫ్రికా, ఉత్తరఅమెరికా, దక్షిణఅమెరికా, అంటార్కిటికా, యురోప్, ఆస్ట్రేలియా ఈ ఖండాలు విశాలమైన భూప్రదేశాలు, వీటి లో ఆసియా ఖండం అతి పెద్దది. ఆస్ట్రేలియా అతి చిన్నది. అదే విధంగా భూమి జలరాశిని నాలుగు మహాసముద్రాలుగా విభజించారు. అవి పెసిఫిక్, అట్లాంటిక్, హిందూమహాసముద్రం, ఆర్కిటిక్ మహాసముద్రం. మహా సముద్రాలు విస్తారమైన జలరాశులు. దీనిలో పసిఫిక్ మహాసముద్రం అతి పెద్దది, అత్యంతలోతైనది. ఆర్కిటిక్ మహాసముద్రం అతి చిన్నది, తక్కువ లోతైనది.

భూభాగాలు, జలరాశులు ఉత్తరార్ధ, దక్షిణార్ధ గోళాల్లో అసమంగా ఉన్నాయి. ఉత్తరార్ధా గోళంలో 60% భూభాగం, 40%, జలరాశి ఉంది, ఉత్తరార్ధ గోళంలో భూభాగం ఎక్కువగా ఉండటం వల్ల ఇది 'భూ ప్రధానగోళం' (భూగోళార్థం) అని పిలువబడింది. దీనికి విరుద్ధంగా దక్షిణార్ధా గోళంలో 81% జలరాశి, 19%, భూభాగం ఉంది. అందువల్ల దీనిని 'జలప్రధానగోళం' (జలగోళార్థం) అని పిలుస్తారు.

**అక్షాంశాలు - రేఖాంశాలు**

*ఒక ప్రదేశం ఉనికి, కాలం, తేదీని మనం ఎలా తెలుసు కుంటాం?*


భూమి గోళాకారంగా ఉంది. అందువల్ల భూమిపైన ప్రదేశాలను, దిక్కులను, రెండుప్రదేశాల మధ్యగల దూరాన్ని గుర్తించడం కష్టం. భూమిపై న ఒక ప్రదేశ, స్థానం, దూరం మరియు దిక్కులను తెలుసు కోవడానికి ఒక ఊహాజనిత రేఖాజాల వ్యవస్థను భూపటం లేదా గ్లోబుపైన గుర్తించారు. ఈ ఊహాజనిత రేఖలు తూర్పు, పడమరలుగా, ఉత్తర, దక్షిణాలుగా గీయబడ్డాయి. వీటినే అక్షాంశాలు, రేఖాంశాలు అంటారు. దీనినే 'భౌగోళిక నిర్దేశాంకాలు' (Geographical co-ordinates) లేదా 'భౌగోళిక జాలవ్యవస్థ' అని కూడా అంటారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




ప్రపంచ భూభాగం మరియు జల భాగాల పంపకం

Not to be republished © KTBS




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**అక్షాంశాలు :** భూమి అక్షాన్ని ఆధారంగా చేసుకొని గోళంపైన అక్షాంశ, రేఖాంశాలు గీయబడ్డాయి. వీటిద్వారా గోళంపై భౌగోళిక జాలం రచించబడింది. ఉత్తర, దక్షిణ ధ్రువాలకు మధ్యలో అక్షానికి లంబంగా భూమధ్యరేఖ గీయబడింది. ఈ భూమధ్య రేఖకు సమాంతరంగా తూర్పు, పడమరలుగా గోళంపై గీయబడిన కోణాంతర రేఖలనే 'అక్షాంశాలు' (Latitudes) అంటారు. అన్ని సమాంతర అక్షాంశాలు చిన్న వృత్తాలుగా ఉంది, భూమధ్యరేఖ పెద్ద వృత్తంగా ఉంది. అయితే 900 ఉత్తరం 900 దక్షిణం అక్షాంశాలు బిందువులుగా ఉన్నాయి. భూమధ్య రేఖ లేదా 00 ల నుండి ఉత్తరార్ధగోళంలో 900 లు, దక్షిణార్ధగోళంలో 900 అక్షాంశాలు గీయబడి గోళంపై మొత్తం 1800 అక్షాంశరేఖలు ఉన్నాయి. రెండు అక్షాంశ రేఖల మధ్యదూరం 110.4 కి. మీ

**ప్రధాన అక్షాంశ రేఖలు**




**అక్షాంశ, రేఖాంశాల జాలం**

1) భూమధ్య రేఖ లేదా 00 అక్షాంశం

2) $23\frac{1}{2}^{o}$ ఉత్తర అక్షాంశ రేఖ. దీనినే కర్కాటక అక్షాంశ, రేఖాంశాలు సంక్రాంతి వృత్తం అంటారు.

3) $23\frac{1}{2}^{o}$ దక్షిణఅక్షాంశ రేఖ. దీనినే మకరసంక్రాంతి వృత్తం అంటారు.

4) $66\frac{1}{2}^{o}$ ఉత్తర అక్షాంశ రేఖశం దీనినే ఆర్కిటిక్ వృత్తం అంటారు.

5) $66\frac{1}{2}^{o}$ దక్షిణ అక్షాంశ రేఖను అంటార్కిటిక్ వృత్తం అంటారు.

6) ఉత్తరార్ధ, దక్షిణార్ధ గోళాలలోని ధ్రువాలను $90^{0}$ ఉత్తర, అక్షాంశ$90^{0}$ దక్షిణ అక్షాంశ రేఖలు అంటారు.

7) $90^{0}$ దక్షిణ అక్షాంశం - దక్షిణ ధ్రువం

**రేఖాంశాలు:** భూమధ్య రేఖను సమాంతరంగా ఖండిస్తూ ఉత్తర, దక్షిణ ధ్రువాలను సందించేరేఖలనే రేఖాంశాలు అంటారు. ప్రధాన రేఖాంశం(00) నుండి తూర్పున, పడమరన గీయబడిన కోణాంతర రేఖలే రేఖాంశాలు.

ఇవి ఉత్తర దక్షిణ ధ్రువాలనుండి భూమధ్యరేఖమీద పోవుచున్నాయి. రేఖంశాలను మద్యాహ్నం లేదా మెరిడియన్‌రేఖలంటారు. (మేరి-మధ్య, డియన్ - దినం) ఎందుకంటే ఒక రేఖంశాం పొడువునా అన్ని ప్రదేశాలోను ఒకే సమయంలో మధ్యాహ్నం అవుతుంది.

ఇంగ్లాండ్‌లోని గ్రీన్‌వి ప్రాంతంనుండి పోయి రేఖాంశాన్నే ప్రధాన రేఖాంశం లేదా 'గ్రీన్‌వి రేఖాంశం' అంటారు. గ్రీన్‌వి రేఖాంశంనుండి తూర్పుకు180, పడమరకు 180 రేఖంశాలున్నాయి. ఉత్తర, దక్షిణ ధ్రువాలనుండి గీయబడిన మిగతా అన్ని రేఖలను మధ్యాహ్నరేఖలని అంటారు. గోళంపై మొత్తం 360 రేఖాంశాలు ఉన్నాయి. ఇవి అర్ధవృత్తాలుగా ఉండి అన్ని మధ్యాహ్నరేఖలు సమాన పొడవుతో ఉన్నాయి. ప్రధన రేఖాంశనుండి $180^{0}$ తూర్పురేఖంశం వరకు గల వలయాని పూర్వార్ధ గోళమంటారు. దాని వ్యతిరేఖ వలయాన్ని పశ్చిమార్ధ గోళమంటారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

భూమధ్యరేఖనుండి ధ్రువాలకు పోయేకొద్ది రెండు రేఖాంశాల మధ్య దూరం క్రమంగా తగ్గుతూ పోతుంది. దీనికి కారణం అన్నిరేఖాంశాలు రెండు ధ్రువాలలో సంధిస్తున్నాయి. భూమధ్య రేఖపైన రెండు రేఖాంశాల మధ్యదూరం అతి ఎక్కువంటే సుమారు 111 కి.మీ. ఉంటుంది.

**రేఖాంశాలు - సమయం :** రేఖాంశానికి, సమయానికి దగ్గరి సంబంధముంది. భూమి తన అక్షం చుట్టూ తిరుగుతూఉంటుంది. ఒక చుట్టు తిరగటానికి 24గంటలు సమయం పడుతుంది. అనగా 360 రేఖాంశాలను చుట్టి తిరుగుటకు 24 గంటలు కావాలి. ఒక రేఖాంశానికి, మరొక రేఖాంశానికి మధ్య సమయ వ్యత్యాసం 4 నిమిషాలు. ప్రతి 15 రేఖాంశాలను చుట్టటానికి ఒక గంట లేదా 60 నిమిషాలు పడుతుంది. (360 × 4 = 1440/60 = 24 గంటలు)

మనం పడమరనుండి తూర్పుకు వెళ్ళేటప్పుడు సమయం పెరుగుతుంది (EGA- East Gain Add) తూర్పునుండి పడమరకు చలించేప్పుడు సమయం తగ్గుతూ పోతుంది (WLS - West Lose Subtracts).

**స్థానిక కాలం :** ఒక ప్రదేశం స్థానిక కాలాన్ని ఆ ప్రదేశం రేఖాంశం లేదా సూర్యుని స్థానాన్ని అనుసరించి చెప్తారు. స్థానిక కాలం ఆప్రదేశం స్థానిక రేఖాంశాన్ని అందులోనూ స్థానిక మధ్యాహ్న రేఖను అనుసరించి ఉంటుంది. ఆ ప్రదేశంపై సూర్యకిరణాలు నేరుగా పడినప్పుడు మధ్యాహ్నం 12 గంటలు అవుతుంది. ఆ మధ్యాహ్న రేఖ అన్ని ప్రదేశాలలోను ఒకే స్థానిక కాలముంటుంది. ప్రతి రేఖాంశం తనదైన స్థానిక కాలాన్ని కలిగి ఉంటుంది.

**ప్రామాణిక కాలం :** ఒక ప్రదేశానికి, ఇంకొక ప్రదేశానికి మధ్య స్థానిక కాలంలో వ్యత్యాస ముంటుంది. ప్రతి ప్రదేశం తనదైన స్థానిక కాలాన్ని అనుసరించటంవల్ల అది చాలా గందరగోళాన్ని కలగిస్తుంది. ఈ అOEూమయాన్ని నివారించాటానికి అనేక దేశాలు మొత్తం దేశానికి ఏకరూపమైన సమయాన్ని అనుసరిస్తున్నాయి. ఈ ఏకరూపమైన సమయం ఆదేశం మధ్యగుండా వెళ్లే రేఖాంశాన్ని సమయాన్ని అనుసరించి ఉంటుంది. లేదా ఆరేఖాంశం పైనున్న ప్రముఖ నగర సమయమై ఉంటుంది. ఆ సమయాన్ని దేశపు అని భాగాలలోను అనుసరించడంవల్ల దీనిని ప్రామాణిక కారం అంటారు.

భారతదేశంలో $82\frac{1}{2}^0$ తూర్పు రేఖాంశాన్ని దేశం మధ్యరేఖాంశమని నిర్ధారించారు. ఇది ఉత్తర ప్రదేశ రాష్ట్రంలోని అలహాబాద్ నగరం గుండా పోతోంది. భారతదేశ కాలం ఈ రేఖాంశాన్ని ఆధారంగా చేసుకొని ఉండటంవల్ల దీనిని భారతదేశ ప్రామాణిక కాలం (ISI) అంటారు. ఇది గ్రీన్ విచ్ కాలం కన్నా 5 గంటల 30 నిమిషాలు ముందుంటుంది.

**కాలవలయాలు :** ప్రపంచంలోని కొన్ని దేశాలలో 45 కంటే ఎక్కువ రేఖాంశాలు పోవుచున్నందున ఒక ప్రదేశానికి, ఇంకొక ప్రదేశానికి మధ్య 3నుంచి 4గంటల వ్యత్యాసముంటుంది. ఇక్కడ ఒకే పామాణిక కాలాన్ని అనుసరించడం సాధ్యం కాదు. అందువల్ల మొత్తం దేశాన్ని ాలవలయాలుగా విభంజించారు. మొత్తం గోళాన్ని 24 కాలవలయిలుగా విభజించారు. ప్రతి కాలవలయానికి ఒక గంట మాత్రం వ్యత్యాస ముంటుంది.

విశాలమైన దేశాలలో అనేక రేఖాంశాలు పోవుచున్నందువల్ల ఎక్కువ కాలవలయాలను కలిగిఉన్నాయి. ఉదాహరణకు రష్యాలో 11 కాలవలయాలు, అమెరికా కెనడాలలో 5 కాలవలయాలు ఆస్ట్రేలియాలో 3 కాలవలయాలు ఉన్నాయి.




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**అంతార్జాతీయ దినరేఖ (IDL) :** ప్రపంచ కాలం సమస్య మొదట ప్రామాణిక కాలం ద్వారా, కాలవలయాల ద్వారా పరిష్కరించబడింది. అయితే ప్రపంచాన్ని చుట్టివచ్చె ప్రయాణీకులకు వారంలో సరైన తేదీని దినాన్ని గుర్తించే కొత్త సమస్యే ఎదురువుతుంది. అందువల్ల గ్రీన్‌విచరేఖాంశానికి ($0^0$), వ్యతిరేఖమైన $180^0$ రేఖాంశ ప్రపంచ పర్వటన చేయువారు తమ అనుకులానికి వారం, లేదీలను సరిచేసుకోవాల్సి ఉంటుంది. ఇది పెసిఫిక్ మహాసముద్రం మీదగా పోయే 180 రేఖాంశపై ఉన్ననూ కొన్ని భూ భాగాలను తప్పించుటకు అక్కడక్కడ వంకరగా గీయబడింది. దీనినే 'అంతర్జాతీయ దినరేఖ' అంటారు.

నౌకలలో విమానాలలో ప్రయాణించేవారు. ఈ రేఖను దాటేటప్పుడు వారం, లేదీలను మార్పు కోవాల్సి ఉంటుంది. ఏదైనా నౌక ఈ రేఖను పడమరనుంచే తూర్పుకు దాటినప్పడు (ఆసియానుంపి ఉత్తర అమెరికా) ఒకేరోజును రెండుసార్లు పొందుతుంది. అదే విధంగా ఆరేఖను తూర్పునుండి పడమరకు దాటునప్పడు (ఉత్తర అమెరికానుండి ఆసియ) ఒక రోజును తీసి వేయాల్సి ఉంటుంది.




ప్రపంచ కాలవలయాలు అంతర్జాతీయ దినరేఖ

Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. భూమి మొత్తం విస్తీర్ణం ______________ చ కి.మీ.
2. భూమి ______________ ఆకారంలో ఉంది.
3. భూమధ్య రేఖ వద్ద, ధ్రువాలవద్ద భూమి వ్యాసం ______________ మరియు కి. మీ.లు.
4. $23\frac{1}{2}^0$ ఉత్తర అక్షాంశాన్ని ______________ అని అంటారు.
5. భారత దేశ ప్రమాణిక కాలం ______________ రేఖాంశంపై ఆధారపడి ఉంది .

**II. కింది ప్రశ్నలకు 'ఒకటి' లేదా రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి:-**

1. భూమిని 'సజీవ గ్రహం' అని ఎందుకు అంటారు?
2. ఉత్తరార్ధగోళంను 'భూప్రధానగోళం' దక్షిణార్ధగోళాన్ని జల ప్రధానగోళం అని ఎందుకు అంటారు?
3. అక్షాంశ, రేఖాంశాలనగా నేమి?
4. ప్రామాణిక కాలానికి, స్థానిక కాలానికి మధ్యగల వ్యత్యాసాలను తెలపండి.
5. 'అంతర్జాతీయ దినరేఖ' అనగానేమి?

**III. ఈ కింది పదాల అర్థం రాయండి.**

1. విశిష్టగ్రహం.
2. భూమధ్య రేఖ
3. గోళాకారం (Geoid)
4. భూఖండాలు
5. ప్రధానరేఖాంశం
6. భారత దేశం ప్రామాణిక కాలం

**IV. గుర్తుంచుకోవలసిన విషయాలు.**

1. సజీవగ్రహం.
2. భూ మధ్యరేఖ
3. ఆర్కిటిక్ ధ్రువం
4. అంటార్కిటిక్ వృత్తం
5. కాలవలయాలు
6. అంతర్జాతీయద్వీరేఖ

**V. కార్యాచరణం**

1. రేఖాంశాలు ఆధారంగా పూర్వార్ధగోళం, పశ్చిమార్ధ గోళంలోని దేశాలను పట్టీ చేయండి.

✦ ✦ ✦ ✦ ✦

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# అధ్యాయం-2

# శిలావరణం

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**


- *శిలావరణం అర్థం, ప్రాముఖ్యత.*
- *భూ అంతర్భాగ నిర్మాణం మరియు సంయోజనాలు.*
- *శిలల ఉత్పత్తి మరియు వాటి పరిచయం*
- *భూమి అంతర్భాగం శక్తులైన అగ్ని పర్వతాలు, భూ కంపాలు ఏర్పడుట.*
- *భూమి బాహ్య శక్తులైన ఉష్ణోగ్రత, పవనాలు, వర్షం, నది, వీటి మహత్వం.*

***అర్థం - ప్రాముఖ్యత:*** *భూమిపై భాగం ఘనరూపంలో ఉంది.* 'శిలావరణం' అని పిలువబడుతోంది. ఇది భూఖండాలమీద ఎక్కువ మందంగా ఉంది, సముద్రాల అడుగున పలుచగా ఉంది. శిలావరణం అనేక రకాల శిలలు, ఖనిజాలు, మట్టితో కూడి ఉంది. వాతావరణం జలావరణం సహాయంతో శిలావరణంలోనే అన్ని రకాల జీవులు నివసిస్తున్నాయి. భూఖండాలు కూడా శిలావరణంలోని భాగాలే, వీటిలోనే పర్వతాలు, పీఠభూములు, మైదానాలు మొదలైన భూస్వరూపాలు కనబడతాయి.

©KTBS Not to be republished

### భూ అంతర్భాగం నిర్మాణం మరియు సంయోజనం

మన భూగ్రహం 4.6 మి. కోట్లసంవత్సరాల కన్న ప్రాచీనమైనది ఇప్పటికి మార్పు చెందుతుంది. భూమిలోపల ఏముందో తెలుసుకోవడానికి మానవుడు చాలా కాలంనుండి ప్రయత్నిస్తున్నాడు. ఇప్పటివరకు అనేక అధ్యయనాలవల్ల భూమిమీదనుండి కేవలం 5 కి.మీ నుండి 10నుండి 12 కి.మీ లోపలివరకు మాత్రమే భూరచన ఎలా ఉందనేది ప్రత్యక్షంగా తెలుసుకోగలిగారు అంతకన్నా లోతుకు వెళ్ళటానికి సాధ్యపడలేదు. ఎందుకంటే లోతుకు వెళ్ళిన కొద్ది (ప్రతి 32 మీటర్ల లోతుకు 10C అంత) ఉష్ణోగ్రత పెరుగుతుంది.



భూమి అంతర్భాగం

భూ అంతర్భాగం నిర్మాణం గురించి తెలుసుకోవడానికి పరోక్ష పద్ధతులు పాటించబడ్డాయి. అవి ఏవనగా భూకంప అలలు, అగ్నిపర్వతాల నుండి వెలువడు వస్తువులు, వేడినీటిబుగ్గలు మొదలైనవి. వీటిలో భూకంప అలలు ముఖ్యమైనవి.భూ అంతర్భాగం అనేక రూపాల్లో ఉన్న అనేక పదార్థాలను కలిగిఉంది. ఈ పదార్థాల లక్షణాలను బట్టి దానిని మూడు వలయాలుగా విభజించవచ్చు. అవి 1) భూపటలం 2) భూప్రావారం (మ్యాంటల్ వలయం) 3) కేంద్ర మండలం.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**i. భూపటలం : (Crust)** ఇది భూమిపై భూమి అంతర్భాగం భాగం. ఇది సిలికా, అల్యూమినియం మరియు మ్యాగ్నీషియంలను కలిగిఉంది. దీనిని సామాన్యంగా 'శిలాగోళం' అని పిలుస్తారు ఈ వలయం 60 కి.మీ లోతువరకు విస్తరించింది. ఈ వలయం పై భాగం తేలికపాటి వస్తువులతో కూడి ఉంది. వీటిలో సిలికా, అల్యూమినియంల ప్రమాణం ఎక్కువ అందువల్ల ఈ పైభాగాన్ని 'సియాల్'(Sial) అని పిలుస్తారు. దీనిని 'భూఖండముల పై పొర' అని కూడా అంటారు. దీని కింది భాగం సిలికా, మ్యాగ్నీషియంలను కలిగి ఎక్కువ సాంద్రత కలిగి ఉంది. దీనిని 'సిమా' (Sima) అని పిలుస్తారు. కొన్ని సార్లు దీనిని 'సాగరవలయపు పై పొర' అంటారు.

**ii. భూప్రావారం (Mantle):** ఇది భూమి రెండవ, మధ్యభాగపు పొర. భూప్రావారం భూ పై భాగంనుండి సుమారు 2900 కి. మీ లోతువరకు ఉంటుంది. దీనిలో అన్ని పదార్థాలు పాక్షికంగా ద్రవస్థితిలో ఉన్నాయి. దీనినే శిలారసం (మాగ్మా) అని పిలుస్తారు. మ్యాంటల్ వలయం ఎక్కువ సాంద్రత కలిగి కఠిన శిలావస్తువులతో ముఖ్యంగా ఖనిజాలను ఎక్కువగా కలిగిఉంది. అవి ఏవంటే మెగ్నిష్షియం, ఇనుము. మ్యాంటల్ లో రెండు భాగాలున్నాయి, a) మ్యాంటల్ పైపొర లేదా ఎస్తెనోస్పియర్. b) మ్యాంటల్ క్రింది పొర లేదా మెసాస్పియర్. ఇది ఘనరూపంలో ఉంటుంది.

భూపటలం, భూప్రావారాలను కలిపే వలయాన్ని మోహోరోవిసిక్ లేక మోహో వలయం అంటారు. అదే విధంగా భూప్రావారం, కేంద్రమండలాను వేరుచేసే సరిహద్దులను గుటెన్ బర్గ్ సీమావలయం అంటారు. దీనిపైన క్రింద శిలలు రసాయనిక మిశ్రమాలతో కూడి ఉంటాయి.

**iii. కేంద్రమండలం (Core):** ఇది భూమి అత్యంత లోపలిభాగం. ఇది భూమిపై నుండి 6,371 కి. మీ లోతువరకు ఉంటుంది. ఈ కేంద్ర మండలాన్ని 'గుటెన్ బర్గ్ సిమావలయం' భూ ప్రావారం నుండి వేరు చేస్తుంది. కేంద్రమండలం అతి ఎక్కువ సాంద్రత కలిగిన నికెల్ (Ni) ఇనుము (Fe) లను కలిగి ఉంది. అందువల్ల దీనిని 'నిఫె' (Nife) అని కూడా అంటారు. కేంద్రమండలం ఉపరితల కేంద్రమండలం లోపలి కేంద్రమండలం అని రెండు భాగాలుగా విభజించబడింది. ఉపరితల కేంద్ర మండలంలోని పదార్థాలు పాక్షికంగా ద్రవస్థితిలో ఉంటాయి. లోపలి కేంద్ర మండలంలో అత్యధిక ఒత్తిడి వల్ల ఘన రూపంలో ఉన్నాయి. దీనిని ఘన కేంద్రగోళం అని అంటారు.

***ఇది మీరు తెలుసుకోండి.***

***ప్రపంచంలోని కొన్ని లోతైన గనులు***

*1. రష్యాలోని అకోల ద్వీపకల్పం - సుమారు 12 కి.మీ. లోతు ఉంది.*

*2. దక్షిణాఫ్రికాలోని కింబర్లి వజ్రపు గని - సుమారు 3.9 కి.మీ. లోతు ఉంది.*

*3. భారతదేశం కర్నాటకలోని K.G.F గని - 1.5 కి.మీ. లోతు ఉంది.*

**శిలలు (Rocks):** శిలలు అనేక రకాల ఖనిజాలను కలిగిఉంటాయి. ఇవి శిలావరణంలో సహజంగా ఘనరూపంలో ఉండి అజైవిక (అకార్బనిక - inorganic) పదార్థాలను కలిగి ఉన్నాయి. అందువల్లనే శిలలను ఖనిజాల మిశ్రమాలు అని కూడా అంటారు. ఈ శిలలు వివిధ నైసర్గిక ప్రక్రియలవల్ల నిరిమితమవటంవల్ల వీటిని మూడు విధాలుగా విభజించారు. అవి ఏవనగా అగ్ని శిలలు, అవక్షేప శిలలు, రూపాంతర శిలలు.


©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


**అగ్ని శిలలు (Igneous rocks)** : అగ్ని శిలలను ఆంగ్లభాషలో 'ఇగ్నియస్ రాక్స్' అని అంటారు. ఇగ్నియస్ అంటే నిప్పు. ఇది లాటిన్ భాషలోని ఇగ్నిస్ లేదా సంస్కృత భాషలోని 'అగ్ని' అనే పదంనుండి వచ్చింది. ఇవి అగ్ని పర్వతాలవల్ల ఏర్పడతాయి. అగ్నిపర్వతం పేలినప్పుడు అనేక పదార్థాలు వెలువడతాయి. వీటిలో 'లావా' అతి ముఖ్యమైనది. ఇలా అగ్నిపర్వతం నుండి వెలువడిన లావా భూమిపైన చల్లబడి. ఘనీభవించటంవల్ల అగ్నిశిలలు ఏర్పడతాయి. అగ్ని శిలలు రెండు రకాలు ఉన్నాయి.




i) **అంతర్గమ అగ్నిశిలలు:** కొన్నిసార్లు శిలాద్రవం లేక మాగ్మా భూ పై భాగానికి రాకముందే ఘనీభవించడంవల్ల అంతర్గమ అగ్నిశిలలు లేక అంతరాగ్ని శిలలు ఏర్పడతాయి. ఈ శిలలు మందమైన స్ఫటికతో కూడి ఉంటాయి. భూమిలోపల ఎక్కువ లోతులో ఉంటాయి. ఉదా: గ్రానైట్, డయోరైట్, గ్యాబ్రో ముదలైనవి.

భూమిలోపల ద్రవం లేదా పాక్షిక ద్రవరూపంలో ఉన్న శిలావస్తువులను 'మాగ్మా' అనియు బయటకు వచ్చిన శిలా వస్తువులకు 'లావా' అనియు అంటారు.

ii) **ఉద్గత అగ్నిశిలలు** : అగ్నిపర్వతాలనుంచి వెలువడిన లావా భూమి పైన క్రమంగా ఘనీభవించడంవల్ల ఈ శిలలు ఏర్పడతాయి. ఈ శిలలు సామాన్యంగా చిన్న స్ఫటికాలతో కూడి ఉండి గాజులాగ నున్నితంగా ఉంటాయి. ఎందుకంటే లావారసం భూమిపైన చాలావేగంగా చల్లబడి, ఘనీభవించి శిలలుగా మారుతాయి. ఉదా: బసాల్ట్, ఆండ్సైట్.



**శిలామార్పు చక్రం**


©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

2. **అవక్షేప శిలలు (Sedimentary rocks):** ఇది ఆంగ్లభాషలోని సెడిమెంటరీ లేదా లాటిన భాషలోని సెడిమేంటమ్ అనే పదంనుండి వాడుకకు వచ్చింది. శిలల ముక్కలు గాలిద్వారా, నీటిద్వారా రవాణా చేయబడి ఒకచోట పోగుబడటంవల్ల ఇవి ఏర్పడతాయి. అందువల్లనే అవక్షేప శిలలను పొరశిలలు లేక ద్వితీయ శిలలు అంటారు. సామాన్యంగా ఇవి సముద్రం, మహాసముద్రం మొదలైన జలరాశులలో ఏర్పడటంవల్ల వీటిని 'జలశిలలు' అనికూడా అంటారు. వీటి నిర్మాణంలో నీరు ముఖ్యపాత్ర వహిస్తుంది. ఇవి అగ్నిశిలలు, రూపాంతర శిలలు కాని ఇతర శిలల ముక్కలతో నిర్మించబడటంవల్ల వీటిని ద్వితియ శిలలు అంటారు, ఇవి పొరలు, పొరలుగా ఏర్పడటంవల్ల వీటిని పొరశిలలు అనికూడా అంటారు. అవక్షేప శిలలను రెండు రకాలుగా విభజించవచ్చు. అవి ఏవనగా భౌతికచర్యవల్ల ఏర్పడిన అవక్షేప శిలలు రసాయనిక చర్యవల్ల ఏర్పడిన అవక్షేప శిలలు.




**భౌతిక చర్యవల్ల ఏర్పడే అవక్షేప శిలలు:** శిలల శిథిలీ కరణం, వికోశీకరణం వల్ల ఏర్పడిన శిలల ముక్కలతో ఇవి ఏర్పడతాయి. ఉదా: ఇసుకశిలలు, మృత్తికా శిలలు.

**రసాయనిక చర్యవల్ల ఏర్పడే అవక్షేప శిలలు:** లవణాంశంతో కూడిన నీరు ఉష్ణాంశంవల్ల బాష్పీకరణం చెంది రసాయానిక చర్యవల్ల ఈ శిలలు ఏర్పడుతున్నాయి. ఉదా: జిప్సం, రాతి ఉప్పు. జైవిక చర్యవల్ల ఏర్పడే అవక్షేప శిలలు: వృక్షాలు, జంతువుల అవశేషాలు మట్టిలో చేరి గట్టిగా ఏర్పడంవల్ల ఈ శిలలు ఏర్పడుతాయి. ఉదా: సున్నపు రాయి, బొగ్గు.

3. **రూపాంతర శిలలు (Metamorphic rocks) :** ఉష్ణోగ్రత, ఒత్తిడి పరిణామంవల్ల అగ్ని శిలలు, అవక్షేప శిలలు మార్పుచెంది రూపాంతర శిలలు ఏర్పడతాయి. ఉదా:

a) గ్రానైట్ - నైస్ శిల **(Gneiss)**
b) బసాల్ట్ - సీళుశిల **(Schist)**
c) సున్నపు రాయి - పాల రాయి
d) ఇసుక రాయి - స్ఫటికశిల
e) రాతిబొగ్గు - గ్రాఫైట్
f) గ్రాఫైట్ - వజ్రం
g) షేల్ - స్లేట్ మొదలైనవి.

రూపాంతర శిలలు అతి కఠినమైనవి. అమూల్యమైన వజ్రాలు, రుబీలు మొదలైనవి రూపాంతర శిలలు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## భూపటలం శక్తులు:


భూమి రెండు రకాల శక్తులు కలిగి ఉంది. ఈ శక్తులు భూమి పై భాగము స్వరూపం మీద ప్రభావం చూపిస్తాయి. అవి ఏవనగా అంతర్భాగం లేదా ఆంతరిక శక్తులు **(Internal force)** మరియు బహిర్భాగం లేదా బాహ్య శక్తులు **( External forces).**

### 1. అంతర్భాగం శక్తులు:

ఇవి భూమిలోపలి లేక ఆంతరిక శక్తులు వీనివల్ల భూమి పై భాగపు స్వరూపాలు వేగంగా మార్పుచెందుతాయి. ఉదా: అగ్ని పర్వతాలు మరియు భూకంపాలు.

### అగ్ని పర్వతాలు (Volcanoes) :

భూమిపై భాగంలోపగుళ్ళులేకఅగ్నిపర్వతాల స్వరూపం అగ్నిపర్వతాల స్వరూపం రంధ్రాలు లేక ద్వారాలు ఏర్పడి వీటి ద్వారాభూమిలోపలి శిల ద్రవం వెలువడటాన్ని అగ్నిపర్వతం అంటారు. భూపటలంనుంచి నేరుగా లోతులో ఉన్న శిలాద్రవం ప్రదేశానికి సంపర్కం కల్పించే రంధ్రాలను బిలం అంటారు. దీని ద్వారా శిలాద్రవం శిలల ముక్కలు, బూడిద నీటి ఆవిరి, మంటలు ఇతర వ్వాయువులు భూమి అంతర్భగంనుండి వెదజల్ల బడతాయి.




**అగ్నిపర్వతాల నిర్మాణం**

గరాటు ఆకారం అగ్నిపర్వతం ద్వారాన్ని **crater** అన్ని అంటారు. లోతైన, విస్తర్తమైన ఆగ్నిపర్వాత ద్వారాన్ని 'కల్డెరా' అన్ని అంటారు. అగ్ని పర్వతకాలు: అగ్ని పర్వతాలను వాటి కార్యచరణల అవధిని బట్టి మూడు రకాలుగా విభజించారు. అవి క్రియా శీల అగ్ని పర్వతాలు, నిద్రాణ అగ్ని పర్వతాలు, విలుప్త అగ్నిపర్వతాలు.

**i) క్రియాశీల అగ్ని పర్వతాలు (Active Volcanoes)** : ఇవి తరచుగా ప్రేలినీటినుండి లావా, వ్వాయువులు, బూడిద మొదలగు వాటిని వెదజలూతాయి. వెలువడుతుంది ప్రపంచ వ్యాప్తంగా సుమారు 600 క్రియాశీల అగ్ని పర్వతాలు ఉన్నాయి. ఉదా:- పిలిప్పైన్ ద్వీపం లోని పినాటుబొ, ఇటలీలోని స్ట్రాంబోలి, ఎట్నా, అమేరికాలోని సైంట్ హేలెనా, హవాయ్ ద్వీపంలోని మౌనలోవా మోదలగునావి.

**ii) నిద్రాణ అగ్నిపర్వతాలు (Dormant volcanoes):** ఒకానొకప్పుడు ప్రేలి తరువాత చాలా కాలంనుండి క్రియాశీలంగా లేక నిద్రాణంగా ఉండి తిరిగి క్రియా శీలంగా మారే అగ్ని పర్వతాలను నిద్రాణ అగ్నిపర్వతాలు అంటారు. ఉదా: ఇటలీలోని మౌంట్ వెసూల్బియస్, జపాన్‌లోని ప్యూజియామ, ఇండోనేషియాలోని క్రకటోవా, టాంజానియాలోని కిలిమాంజిరో మొదలైనవి.

**iii) విలుప్త అగ్నిపర్వతాలు (Extinct volcanoes):** ఇవి పురాతన కాలంలో క్రియాశీలంగా ఉండి, ఆతరువాత ఎటువంటి క్రియాశీలతను చూపించలేదు. ఉదా: అర్జెంటైనాలోని అకాంకగువా, టాంజానియాలోని గొరాంగారొ, స్కాంట్లండోలోని ఆర్థరసీట్ మొదలైనవి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**అగ్ని పర్వతాలనుండి వెలువడే పదార్థాలు:**

అగ్ని పర్వతాలనుండి మూడు రకాల పదార్థాలువెలువడతాయి. అవి ఏవనగా:-

ఘన పదార్థాలు - అగ్ని పర్వత బాంబులు, ధూళి, బూడిద. వాయువులు - సల్ఫర్, హైడ్రోజన్, కార్బన్ డై ఆక్సైడ్, నీటి ఆవిరి మొదలైనవి. ద్రవపదార్థం - లావా రసం

**అగ్ని పర్వతాల వ్యాప్తి:** ప్రపంచంలో అనేక ప్రదేశాలలో అగ్నిపర్వతాల ప్రేలుళ్ళు సంభవిస్తాయి. ద్వీపాలు, పర్వతాలు, శ్రేణులు, భూకండలోని పీఠ భూమిలో కనబడుతాయి.అగ్ని పర్వతాలు కనిపించే ప్రముఖ ప్రదేశాలేవనగా

**మీరు తెలుసుకోవాలి**

*ప్రపంచ ప్రఖ్యాత అగ్నిపర్వత ప్రేలుళ్ళు.*

1. *మౌంట్ వెసూవ్వియస్ - ఇటలీ.*
2. *క్రకటోవా - ఇండోనేషియా.*
3. *మౌంట్ పీలీ - వెస్ట్ ఇండీస్.*
4. *జపాన్‌లోని ప్యూజియామా అగ్నిపర్వతం దేవతగా ఆరాదించ బడుతోంది.*


**పసిఫిక్ అగ్ని పర్వత వలయం:** ఇది పెసిఫిక్ మహాసముద్ర తీర ప్రాంతం దీనిలో జపాన్, ఇండోనేషియా, పిలిప్పైన్స్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, మధ్య అమేరికా మరియు దక్షిణ అమేరికా తీరాలు ఉన్నాయి.

**మధ్య అట్లాంటిక్ వలయం :** ఐస్‌ల్యాండ్, వెస్ట్ ఇండిస్ ద్వీపలు.

**మధ్యధరా అగ్ని పర్వతవలయం:** దీనిలో ఇటలీ, గ్రీస్, స్పెయిన్, పోర్చుగల్ మరియు ఇతర ద్వీపాలు ఉన్నాయి.

**ముఖ్య ద్వీపాలు:** హవాయ్, ఇండోనేషియా మొదలైనవి.

**భూకంపాలు: (Earthquakes)** భూమి పైపొర వణకటం లేదా భూకంప క్రియారూపం కంపించడం, వరుస కంపనలనే 'భూకంపం' అంటారు. భూపటలంలోని శిలల శీఘ్ర చలనం వల్ల భూపటలం లేదా మ్యాంటల్ పొరలలో ఇవి సంభవిస్తాయి. భూకంప తీవ్రత భూకంప అధి కేంద్రం సమీపంలో గరిష్టంగా ఉంటుంది. అధికేంద్రం నుండి దూరం వెళ్ళినకొద్ది కంపానాల తీవ్రత తగ్గుతూ పోతుంది. భూకంపనాభి భూమి ఉపరితలం సమీపంలో ఉంటే భూకంప అలలు ప్రభలంగా ఉండి తీవ్ర పరిణామాల్ని కలిగిస్తాయి. భూమి ఆంతరికశక్తి, అగ్ని పర్వతాలు, మానవుని చర్యలవల్ల భూకంపాలు సంభవిస్తాయి.



**భూకంప క్రియలు**

భూమియొక్క శిలా వరణం అనేక భాగాలను కలిగి ఉంది. వీటిని ఫలకాలు అంటారు. ఈ ఫలకల చలనంవల్ల ఎక్కువ భూకంపాలు సంభవిస్తాయి. భూమిలోపల భూకంపం ప్రారంభమైన కేంద్రాన్ని 'భూకంపనాభి' అంటారు. భూకంపనాభికి ఊర్ధ్వంగా భూమి ఉపరితలం పై ఉన్న బిందువును 'భూకంప అధికేంద్రం' అంటారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

భూకంపాల గూర్చి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'భూకంపనశాస్త్రం' (Seismology) అని అంటారు. భూకంపన తీవ్రతను నమోదు చేసే పరికరాన్ని 'భూకంపన లేఖిని' లేదా 'భూకంపన గ్రాహకం' (Seismograph) అంటారు.

**భూకంపాలు సంభవించడానికి కారణాలు :** భూనిర్మాణ కారణాలు: భూపటలం అనేక పెద్ద, చిన్న శిలాఫలకాలతో కూడిఉంది. ఈ ఫలకాల అంచులు చలనాల స్థలాలై, భూకంపాలు సంభవించే మూలబిందువులయ్యాయి (పసిఫిక్ మహా సముద్ర వలయం). అగ్నిపర్వత సంబంధ కారణాలు: అగ్ని పర్వతాలు బద్దలైనప్పుడు జరిగే పేలుడుకు భూకంపాలు సంభవిస్తాయి. (ఇండోనేషియాలోని క్రకటోవ అగ్నిపర్వతం)

**విరూపక కారణాలు :** భూపటలంనందు రాతి పొరలలో బలాల వ్యత్యాసాల మూలంగా కొన్ని ప్రాంతాలలో భ్రంశాలు ఏర్పడుతాయి. స్థాన భ్రంశ, భూమి క్రుంగుటవల్ల అవి పైకి, కిందికి జరిగి పగులు ఏర్పడుతాయి. ప్రతిబలం సడిలి భూకంపలు ఏర్పడుతాయి. (అమెరికాలోని కాలిఫోర్నియానందలి సాన్ ఆంద్రి యాస్ ప్రదేశం).

**మానవ సంబంధ కారణాలు:** మనవుడు ప్రకృతిలో చేపట్టే అనేక కార్యకలాపాల వల్ల భూకంపానికి కారణమవుతాయి. అవి ఏవనగా గనుల త్రవ్వకం బహుళార్థ సాధక ప్రాజెక్టులు, రిజర్వాయర్‌లు, అణు పరీక్షలు మొదలగునవి. (మహారాష్ట్రలోని క్లోయన ప్రాజెక్ట్, అమెరికాలోని హూవర్ ప్రాజెక్ట్.

**భూకంప తరంగాలు (Earthquake waves) :** భూకంపనాభినుండి భూకంప తరంగాలు ఏర్పడతాయి. భూకంప తరంగాలు మూడు రకాలు.

**1. ప్రాథమిక లేక తోసే తరంగాలు (Primary or Push waves-PW) :** ఇవి భూకంపనాభినుండి భూకంప అధికేంద్రానికి మొదట చేరుకొంటాయి. ఇవి అత్యధిక వేగంలో చలిస్తాయి. ఇవి ఘన, ద్రవ, వాయువుల ద్వారా చలిస్తాయి.

**2. ద్వితీయ తరంగాలు (Secondary waves - S.W):** వీటిని అడ్డతరంగాలు (transverse) అని కూడా అంటారు. ఇవి ద్రవ పదార్థాల గుండా చలించలేవు. ఇవి ప్రాథమిక తరంగాల తర్వాత భూకంప అధికేంద్రాన్ని చేరు కొంటాయి.

**3. ఉపరితల తరంగాలు (Surface Waves) (L.W) :** వీటిని దీర్ఘ తరంగాలు (Long Waves) అని కూడా అంటారు. ఇవి అత్యంత హానికారకమైన తరంగాలు. కాని భూమి ఉపరితలంపై గొప్ప నష్టానికి కారణమవుతాయి.

*భూకంప తీవ్రతను పరిమాణాన్ని రిక్టర్ స్కేలులో కొలుస్తారు.*

**పరిణామాలు:** భూకంపాలు అతి వినాశకారకాలు వీటివల్ల అపారమైన జననష్టం, ఆస్థినష్టం సంభవిస్తుంది. భూకంపాలవల్ల భూమి క్రుంగటం, ఆకస్మిక వరదలు మొదలైన వాటివల్ల జననష్టం జరుగుతుంది. కట్టడాలు, వంతెనలు, రోడ్లు, రైలు మార్గాలు దెబ్బతింటాయి.

**సునామి (Tsunami):** సముద్రం లేదా మహాసముద్రం అడుగుభాగాన భూకంపం సంభవించినపుడు అతి ఎత్తైన, భయంకరమైన అలలు లేచి తీర ప్రాంతానికి నష్టాన్ని కలుగచేస్తాయి. వీటినే 'సునామి' అని పిలుస్తారు. ఇది జపాన్ భాషలోని పదం 'తీరాన్ని ఢీకొనే ఎత్తైన అలలు' (బందరు అలలు) అని దీని అర్థం. ప్రపంచ మంతట ఇప్పుడు భయంకరమైన అలలను గురించి వివరించడానికి ఈ పదాన్ని వాడుతున్నారు.



Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

**మీకు తెలుసా**

1. *2004 డిసెంబరు 26 న సునామి అలలు భారత, ఇండోనేషియా, థాయ్‌లాండ్, శ్రీలంక మొదలైన దేశాల తీరాన్ని ఢీకొని అపార నష్టాన్ని కలిగించాయి.*
2. *2011 మార్చి 11 న సునామి అలలు జపాన్ దేశపు పుకుషిమా, సెండై, మీయాగి మొదలైన ప్రదేశాలను ఢీకొని అపారమైన హానిని కలిగించాయి.*
3. *భారతదేశంలోని కొన్ని భూకంప నమోదు కేంద్రాలు ఏవనగా గౌరిబిదనూరు, కొడైకెనాల్, పూనా, హైద్రాబాద్ మరియు డెహ్రాడూన్.*

**భూకంపాల పంపకం : భూకంప పంపకం క్రింది విధంగా ఉంది.**

- పెసిఫిక్ మహాసముద్రం చుట్టూ ఉన్న తీరప్రదేశం. ఇది జపాన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు (USA), మెక్సికో, పిలిప్పైన్స్, పెరు, చిలి మొదలైన దేశాలను కలిగిఉంది.
- మధ్యధరా సముద్రం చుట్టూ ఉన్న తీరప్రదేశం.
- భారత దేశపు హిమాలయ పర్వత ప్రదేశం (శివాలిక ప్రదేశం) భూకంప అగ్ని పర్వత ప్రదేశాలు




**భూకంపాలు మరియు అగ్ని పర్వత ప్రదేశాలు**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## బాహ్య శక్తులు:- (External forces)

ఇవి భూమిపైన గల ప్రాకృతిక శక్తులు. ఇవి తమ చర్యలవల్ల భూమి ఉపరితలం స్వరూపాలను మారుస్తాయి. ఈ బాహ్యశక్తులేవనగా ఉష్ణోగ్రత, పవనాలు, వర్షపాతం, హిమవృష్టి, నదులు, హిమనదులు, గాలులు మొదలైనవి.

**శిథిలీకరణం:** శిలలు పగిలి ముక్కలవటం, క్షీణించటం అనే సహజ ప్రక్రియనే శిథిలీకరణం అంటారు. శిథిలీకరణం ప్రక్షియలోని ముఖ్య రకాలేవనగా:

**1. భౌతిక శిథిలీకరణం:** వాతావరణపు ముఖ్య అంశాలైన ఉష్ణోగ్రత, వర్షం, గురుత్వాకర్షణ శక్తులవల్ల శిలలు పగిలి ముక్కలయ్యే ప్రక్రియను భౌతిక శిథిలికరణం అంటారు. ఉదా: రేణువులుగా విభజన, పొర విభజన.

**2. రస్థాయనిక శిథిలీకరణం:** రస్థాయనిక శిథిలీకరణంలో వర్షపు నీరు వాతావరణంలోని వ్థాయువులలో చేరి శిలలను పగుల గొట్టి నశింప చేస్తుంది. దీనిలో నాలుగు రకాలున్నాయి.

**ఎ) ఆక్సీకరణం (Oxidation):** ఆక్సిజన్‌తో కూడిన వర్షపు ముఖ్యంగా నీరు ఇనుప అంశకలిగిన శిలలను నశింప చేస్తుంది.ఇనుము ఇనుప ఆక్సైడుగా మారుతుంది.

**బి) కార్బనేటీకరణం (Carbonation) :** కార్బన్‌తో కూడిన వర్షపు నీరు సున్నపు రాయిపై పడినపుడు శిలలోని కాల్షియం కార్బోనేట్ వర్షంనీటిలోని కార్బన్ డైఆక్సైడ్‌ను గ్రహించి కాల్షియం బైకార్బొనేట్‌గా మారుతుంది.

**సి) ఆర్ద్రీకరణం (Hydration) :** కొన్ని రకాల శిలలు నీటిని పీల్చడంవల్ల ఉబ్బి క్రమంగా నశిస్తాయి. ఉదా: ఫెల్డ్సఫర్. ఇది స్ఫటికాలతో ఏర్పడిన ప్రముఖ శిల.

**డి) ద్రావణీకరణం (solution) :** వర్షపు నీరు కొన్ని రకాల శిలలను కరిగించి ద్రవీకరిస్తుంది ఉదా:- జిప్సం, ఉప్పు, ఫాస్ఫేట్ మొదలైనవి.

**3. జైవిక శిథిలీకరణం (Biological weathering) :** మానవులు, ప్రాణులు, వృక్షాలవల్ల శిలలు పగిలి ముక్కలై పోవడాన్ని జైవిక శిథిలీకరణం అంటారు. దినిలో భౌతిక, రసాయనిక కార్యాలవల్ల శిథిలీకరణం జరగుతుంది.

**సస్యవర్గం-**వృక్షల వేళ్ళు పెరిగి పోవటంవల్ల శిలలు పగిలి ముక్కలవుతాయి.

**జంతువర్గం-** గుహలలో నివసించు జంతువులు, కుందేళ్ళు, ఎలుకలు మొదలగునవి.

**మానవుడు-** గనులు, రాతిగని, కట్టడ నిర్మాణం మొదలగునవి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

### వికోషీకరణం (Denudation):

**వికోషీకరణపు అర్థం మరియు కర్తలు:** వివిధ రకాలైన ప్రకృతి శక్తులు భూమిపై పొర హరించివేసే ప్రక్రియను వికోషీకరణం అంటారు. వికోషీకరణానికి కారణమైన శక్తులేవనగా నదులు, హిమనదులు, అంతర్జలాలు, గాలి మరియు సముద్రపు అలలు, ఇవి హరించుట, రవాణా చేయుట, ప్రోగుచేయుట లవల్ల భూమి ఉపరితలంపై విశిష్టమైన భూస్వరూపాలను నిర్మిస్తాయి.

**నది పని:** తన జన్మ స్థానంనుండి ముఖద్వారంవరకు ప్రవహించే మంచి నీటి జలరాశియే నది. ప్రవహించే నది భూ ఉపరితలంపై విశాల ప్రదేశంలో వికోషీకరణం జరపటంలో ముఖ్య కర్తగా ఉంది. నీటి బుగ్గలు, హిమనదులు మరియు వర్షపు నీటివల్ల సామాన్యంగా నదులు ఆరంభమవుతాయి. జన్మస్థానంనుండి ముఖద్వారంవరకు నది ప్రవహించే మార్గాన్ని 'నదీ ప్రవాహమార్గం నది ఆరంభమయ్యే భాగాన్ని నదిమూలం అనీ, నది అంతమయ్యే భాగాన్ని నది ముఖద్వారం అని అంటారు. ఒక చిన్ననది తన మార్గంలో మరొక ప్రధాన నదిలో కలిసే దానిని ఉపనది అంటారు. ఒక నది ఇంకొక నదిని కలిసే ప్రదేశాన్ని సంగమం అంటారు. నదీ ప్రవాహాల వివిధ మట్ట ములు, దానికి సంబంధించిన భూ స్వరూపాలు.

**నది పాత్ర:** నది ప్రవాహమార్గాన్ని మూడు దశలుగా విభజించవచ్చు. అవి ఏవనగా ఎగువ మట్టం, మధ్య మట్టం, దిగువ మట్టములు. ప్రతి మట్టంలోను ప్రవహించే నీటి పరిమాణం, వేగం మరియు నదీల్లోయ యొక్క ఆకృతులు వేరువేరుగా ఉంటాయి, ప్రతి మట్టంలోను నది యొక్క చర్యవల్ల ఏర్పడే భూస్వరూపాలు విశిష్టంగా ఉంటాయి.




*నదీ ప్రవాహాల వివిధ మట్ట ములు, దానికి సంబంధించిన భూ స్వరూపాలు.*

**i) ఎగువ మట్టం:** ఈ మట్టంలో నది ఎత్తులో ఉండి ప్రధానంగా కోత, కార్యాన్ని నిర్వహిస్తుంది. అందులోనూ ముఖ్యంగా నిట్టానిలవుగా కోతకోస్తుంది. దానివల్ల అగాధ ధరులు, 'V' ఆకారపు

©KTBS Not to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

లోయలు, జలపాతాలు, (ఏంజల్ జలపారం నయాగర జలపాతం జోగ జలపాతం మొదలగునవి) కుంభాకార బిలాలు (Pot holes) ఏర్పడతాయి.

**ii) మధ్య మట్టం:** ఇక్కడ నది మైదాన ప్రాంతంలోకి ప్రవేశిస్తుంది. భూమి వాలు తగ్గటంవల్ల నదీ ప్రవాహ వేగం కూడా తగ్గుతుంది. ప్రధాన నదికి అనేక వాగులు, ఉపనదులు వచ్చి కలవడంవల్ల నది పరిమాణం పెరుగుతుంది. ఈ మట్టంలో నది ముఖ్యంగా రవాణాకార్యాన్ని నిర్వహిస్తుంది. అక్కడక్కడ సంచ్ఛయన కార్యాన్ని కూడా నిర్వహిస్తుంది. అందువల్ల అనేక రకాల విశిష్టమైన భూ స్వరూపాలు ఏర్పడతాయి. అవి ఏవనగా ఒండలి దీవనలు, (Alluvial fans) ఎద్దు మూపర సరోవరాలు (ox - bow lakes) నదీవక్రాలు (meanders) మొదలైనవి.




**నది ప్రవాహాల వలన ఏర్పడిన భూ స్వరూపాలు**

**iii) దిగువ మట్టం:** ఇక్కడ నేల సమతలంగా ఉండటం వాలు చాలా తక్కువగా ఉండటం వల్ల వల్ల నది అత్యంత నిదానంగా ప్రవహిస్తుంది. నది పరిమాణం పెరుగుతుంది. ఇక్కడ సంచ్ఛయనమే నది ముఖ్యమైన పని. అందువల్ల ఇక్కడ వరద మైదానాలు, సహజ కరకట్టలు (national levees), శృంగ సరోవరం నదీ ముఖద్వారం, సుందర్బన్ ముఖద్వారం నైలునది ముఖద్వారం. మొదలగు భూస్వరుపాలు ఏర్పడయి.

*నది కార్యక్రమాన్ని (నది ఆవర్తనం) నదీకృత చక్రం **(fluvial cycle)** అని అంటారు.*

**మీరు తెలుసుకోండి**

***(Estuary)*** *నది సముద్రంలో కలిసే ప్రదేశంలో ఏర్పడే విశాలమైన మడుగు.*

***Delta):*** *నది చివరి భాగంలో పదార్థాల సంచ్ఛయనంవల్ల ఏర్పడిన భాగం.*

***హిమనది:*** *పర్వతపు అత్తి ఎత్తులోను, ధ్రువ ప్రదేశాలలోను మంచు గడలతో కూడిన అగాధమైన హిమరాశి కనిపిస్తుంది. ఈ హిమరాశి దాని బరువు, గురుత్వాక్షరణ బలంతో వాలును అనుసరించి జారటాన్ని హిమానది అంటారు.*

©KTBS Not to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**హిమనదుల రకాలు:** అధికమైన ఒత్తిడివల్ల హిమరాశి యొక్క అడుగు భాగం కరిగి వాలును అనుస రించి చలిస్తుంది. హిమనదులలో రెండు ముఖ్య రకాలున్నాయి. అవి పర్వత లేదా లోయ హిమనదులు మరియు ఖండాంతర హిమనదులు.

**పర్వత లేదా ఆల్ప్ఫైన్ లేదా ల్ఫోయ హిమనదులు:** ఇవి పర్వతాల వాలును అనుసరించి ప్రవహిస్తాయి. ల్ఫోయలలో ప్రవహిస్తు, ఇవి నదుల పుట్టుకకు కారణమవుతాయి. ఉదా: గంగోత్రి హిమనది, యమునోత్రి హిమనది.

**ఖండాంతర హిమనదులు:** శీతల వలయపు విశాల భూప్రదేశాలు అగాధమైన హిమరాశితో కప్పబడి ఉన్నాయి. ఇవే ఖండాంతర హిమనదులు. ఉదా: అంటార్కిటిక్ మరియు గ్రీన్‌లాండ్. హిమనదులు కూడా వికోషీకరణ కార్యాలైన కోత, రవాణా, సంఛ్ఛయన కార్యాలను నిర్వహిస్తాయి.




**హిమనది**

హిమనది కోత చాలావరకు పార్శ్వపు కోత అందువల్ల అనేక రకాలైన విశిష్టమైన భూస్వరూపాలు హిమానీనదాల కార్యకలాపం ఏర్పడతాయి. అవి ఏవనగా 'U' ఆకారపు లోయలు, హిమగరం, గిరిశృంగం, శిలాసోపానాలు, ఊగులోయ మొదలైనవి.

హిమనది రవాణా సంచయన కార్యాలను ఒకేసారి నిర్వహిస్తుంది. సంచయన కార్యంవల్ల ఏర్పడే భు స్వరూపాలేవనగా మొరైన్లు, (హిమానీనదలో నిక్షిప్తమైన శిథిల శిలాఖండ సముద్ఘాయం) అనియత శిలలు, డ్రమెలిన్స్, బహిక్షాళన మైదానాలు, అండాకారపు దిబ్బలు, సర్పాకారపు దిబ్బలు, త్రికోణాకృతి దిబ్బలు మొదలైనవి.

హిమనది వికోషీకరణ ప్రదేశంలో కనబడే అతి ముఖ్యమైన భూస్వరూపాలు మొరైన్లు. ఇవి హిమనదివల్ల సంఛ్ఛయనం (ప్రోగు) చేయబడిన వివిధ ఆకారముల మరియు పరిమాణముల శిలావస్తువులు. వీటిని అవి సంచయనం చేయబడిన ప్రదేశాలను బట్టి నాలుగు విధాలుగా విభజించారు. అవి ఏవనగా:

**ఎ) పార్శ్వపు మొరైన్లు** :- హిమనదిలోయ పొడవునా రెండు వైపులా శిలా వస్తువులు సంచయనం అగుటను పార్శ్వపు మొరైన్లు అంటారు.

**బి) మధ్యభాగం మొరైన్లు** :- రెండు హిమనదులు కలిసినపుడు వాటి మొరైన్లు పరస్పరం కలిసిపోగా ఏర్పడిన శిలా నిక్షేపమును మధ్యభాగం మొరైన్లు అంటారు.

**సి) అడుగు భాగం మొరైన్లు** :- హిమనది అడుగున శిలావస్తువులు సంచయింప బడితే దానిని అడుగు భాగం మొరైన్లు అంటారు.

**డి) అంత్యభాగం మొరైన్లు** :- ఇవి హిమనది చివరి భాగంలో సంచయించ బడతాయి.

| |
|---|
| *హిమనది కార్యక్రమాన్ని హిమానినది చక్రం (**Glacial Cycle**) అంటారు.* |

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**అంతర్జలం పని:**

భూమి మీద పడే వర్షపు నీటిలో కొంత భాగం ఇంకిపోయి భూమిలోపలకు చేరుతుంది. ఈ విధంగా భూమి లోపల పొరలో సంగ్రహించబడిన నీటిని 'అంతర్జలం' అంటారు. ఈ అంతర్జలం భూమి వివిధ పొరల ద్వారాలోనికి వెళ్తుంది. అంతర్జలం సులభంగా ప్రవహించదగిన శిలాపొరలాను 'ప్రవేశశిల' లేక 'వ్యాప్యశిల' అంటారు. అంతర్జలం ప్రవేశించలేనటువంటి శిలాపొరను 'అప్రవేశ్యశిల' లేక 'అవ్యాప్యశిల' అంటారు. కొన్ని ప్రవేశశిలలు అపారమైన ప్రమాణంలో అంతర్జలాన్ని కలిగి ఉంటాయి. వీటిని జలశిల అక్విఫర్ అంటారు.

ప్రవేశ శిలలనుండి కొన్ని సందర్భాలలో నీరు సహజంగా బ్బయటకు వస్తుంది. ఇలా అంతర్జలం సహజంగా బ్బయటకు వచ్చే ప్రదేశాన్ని నీటిబుగ్గ (Spring) అని అంటారు.

**నీటిబుగ్గలలోని రకాలు:**


1) **నిరంతరమైన నీటిబుగ్గలు:** వీటినుండి సంవత్సరమంతా నిరంతరంగా నీరు బ్బయటకు వస్తుంది.

2) **విరామ నీటిబుగ్గలు:** వీటినుండి సంవత్సరంలో కొంతకాలం వర్షకాలా మాత్రమే అంతర్జలం బ్బయటకు వస్తుంది.

3) **వేడి నీటిబుగ్గలు :** కొన్ని నీటి బుగ్గలనుండి వేడి నీరు బ్బయటకు వస్తుంది వీటిని వేడినీటి బుగ్గలు అంటారు. ఇవి సామాన్యంగా అగ్ని పర్వత ప్రదేశాలలో కనబడతాయి.

4) **గీజర్లు:** కొన్ని నీటి బుగ్గలనుండి వేడి నీరు నీటి ఆవిరితో కలిసి అప్పుడప్పుడు తగినంత ఎత్తుకు చిమ్ముతుంది. వీటినే గీజర్లు అంటారు. ఉదా: USAలోని ఓల్డ్ ఫేత్ ఫుల్ గీజర్

5) **ఆర్టిస్థియన్ బావులు:** కొన్ని చోట్ల ఒక ప్రవేశ శిల పొరమీద మరియు క్రింద మూకుడు ఆకారంలో అప్రవేశ శిలాపొరలు ఉంటాయి. అందువల్ల ప్రవేశ శిలాపొరలో చేరిన నీరు సహజంగా బ్బయటకు రాలేదు. ఇటువంటి చోట్ల ప్రవేశ శిలవరకు రంధ్రంపెడితే నీరు సహజంగా బ్బయటకు చిమ్ముతుంది. వీటినే ఆర్టిస్థియన్ బావులు అంటారు. ఇవి ఆస్ట్రేలియాలో ఎక్కువ కనబడతాయి.




ఆర్టీసియన్ బావులు

©KTBS Not to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ఆర్టీసియన్ బావులు**

అంతర్జలం కూడ కోత, రవాణా, సంచయన కార్యాలను నిర్వహిస్తుంది సున్నపు రాయి ఉన్న ప్రదేశాలలో భూగర్భ జలం కార్యం అంతర్జల పని యొక్క ప్రభావం ఎక్కువ అంతర్జల పనివల్ల ఏర్పడే భూస్వరూపలేవనగా లేపిస్, నిమజ్జనకృతరంధ్రాలు, డోలైన్, ఆరోహణ, అవరోహణ శంకువులు, పోల్జెస్, సున్నపు రాయి గుహలు, ఊడశిలలు, పుట్టశిలలు మొదలైనవి. తెలుసుకోండి:



భూగర్భ జలం కార్యం

**మీరు తెలుసుకోండి**


కర్నాటకలోని ఉత్తర కన్నడ జిల్లా ఉళవి దగ్గరి అకాలాగవి, ఆంధ్రప్రదేశ్‌లోని బోర్రా, బెలుం గుహలు సున్నపు రాయి గుహలకు ఉదాహరణలు సున్నపు రాయి ప్రదేశాలలో

అంతర్జల ప్రభావంవల్ల ఏర్పడిన అన్ని భూస్వరూపాలను 'కార్స్ట్ స్థలాకృతి' (Karst to pography) అంటారు.

©KTBS Not to be republished

**పవనాలు:**

గాలులవల్ల అర్ధచంద్ర ఆకారం గల ఇసుమ దిన్నె-భార్కనులు వికోశీకరణం సామాన్యంగా ఎడారులలో జరుగుతుంది ఎడారులలో ఎటువంటి ఆటంకం లేకుండా అతి వేగంగా వీచే గాలులు భూ పై భాగాన్ని కోతకోసి, రవాణాచేసి, సంచయింప జేసి అనేక రకాల భూస్వరూపాలను నిర్మిస్తాయి. అలా నిర్మింపబడిన భూస్వరూపాలలో ముఖ్యమైనవి పుట్టగొడుగు ఆకారపు శిలలు, శిలాపీఠాలు, శిలాద్వీపాలు, ఇసుక దిన్నెలు, అర్ధ చంద్రాకారపు ఇసుక దిన్నెలు మరియు 'లోయస్' మైదానం ముఖ్యమైనవి.



అర్ధచంద్ర ఆకారం గల ఇసువ దిన్నె-భార్కనులు

ఎడారులలో సామాన్యంగా కనబడే భూస్వరూపాలేవనగా అర్ధ చంద్రాకారపు ఇసుక దిన్నెలు వీటిని బార్కన్స్ (Barchans) అంటారు. ఎడారుల అంచులలో మృదువైన నిమ్మపండు రంగు గల ఇసుక సంచయించబడుతుంది. దీనినే 'లోయస్ 'అంటారు. ఉదా: చైనాలోని లోయస్ మైదానం.

*పవనాల నగ్నీకరణ కార్యాన్ని గాలికృత చక్రం **(Aeolian cycle)** అంటారు.*




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**సముద్రపు అలలు:**

అన్ని సముద్రపు కెరటాలు బాహ్యశక్తులవలె సముద్రపు అలలు కూడా వికోశీకరణం చేయు ముఖ్య బాహ్య శక్తులే. సముద్ర అలల యొక్క ప్రభావం సముద్ర తీరం వద్ద గమనార్హంగా ఉంటుంది. సముద్రపు అలలవల్ల ఏర్పడే భూస్వరూపాలేవనగా సముద్ర బృగువులు, సముద్ర గుహలు, బ్లోహోల్, సీస్టాక్స్, సీ ఆర్చ్‌లు, శీర్ష భూములు, సాండ్‌బార్స్, బీచ్‌లు, లాగూన్లు మొదలైనవి.




సముద్రపు కెరటాలు

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. భూఖండాల పైపొర అని _____________ ను అంటారు.
2. లోతైన, విస్తారమైన అగ్ని పర్వత ద్వారాన్ని _____________ అంటారు.
3. అత్యంత హానికారకమైన భూకంప తరంగాలు _____________ .
4. ఆరోహణ, అవరోహణ శంకువులు లో సామాన్యంగా _____________ ఉంటాయి.
5. ఇసుక దిన్నెలు _____________ కార్యాలవల్ల ఏర్పడుతాయి.

**II ఈ క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలివ్వండి.**

1. భూమి అంతర్భాగంలోని మూడు ప్రధాన పొరలను తెల్పండి?
2. కార్యాచరణల అవధిని బట్టి అగ్ని పర్వతాల రకాలను పేర్కొనండి.
3. ప్రపంచంలో భూకంప వలయాలను పేర్కొనండి.
4. 'శిథిలీకరణం' అనగానేమి దానిలోని మూడు రకాలను పేర్కొనండి.
5. వికోశీకరణం కర్తలుగా నదులు నిర్మించే భూస్వరూపాలేవి ?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**III జతపరచండి.**

| A | B |
|---|---|
| 1 సిమా | a) భూకంపం |
| 2 ఇసుక శిలలు | b) పసుపు రంగు |
| 3 వెలుపలి కేంద్రం | c) సాగర వలయపు పైపొర |
| 4 వేడినీటిబుగ్గలు | d) అవక్షేప శిలలు |
| 5 లోయస్ | e) అంతర్జలం |

**IV కింది వానిని నిర్వచించండి:-**

1. జలశిలలు
2. పెసిఫిక్ అగ్ని పర్వత వలయం
3. భౌతిక శిథలీకరణం
4. కర్బనీకరణ శిలలు
5. రసాయనిక శిలలు
6. సునామి
7. భూఖండ హిమానినది
8. వేడినీటిబుగ్గ

**V గుర్తుంచుకోవాల్సిన అంశాలు:-**

1. అంతర్గమ అగ్నిశిలలు
2. చూర్ణాదిఖ్య శిలలు మరియు మృణ్మయ శిలలు
3. భూరచనా శక్తులు (Tectonic forces)
4. పర్వత హిమానినది
5. గాలికార్యం
6. సముద్ర తీరాలు

**VI కార్యాచరణాలు:**

1. మీ ప్రాంతంలో లభించు వివిధరకాల శిలలను సేకరించివాటి పేర్లను పేర్కొనండి.
2. మీ దగ్గరిక జలపాతాన్ని సందర్శించి అది ఎలా నిర్మాణమైంది తెలుసుకోండి.

✦ ✦ ✦ ✦ ✦

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# అర్థశాస్త్రం

## అధ్యాయం-1

# అర్థశాస్త్రం పరిచయం

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు**

- *అర్థశాస్త్ర అర్థం మరియు అర్థశాస్త్ర మూల పరికల్పనలు*
- *అర్థశాస్త్ర అధ్యయన మహత్వం*
- *ప్రాథమిక ఆర్థిక సమస్యలను వివరించడంలో ఆర్థిక కార్యాచరణాలు*
- *సూక్ష్మ అర్థశాస్త్రం మరియు విశాలాత్మక అర్థశాస్త్రాల మధ్య వ్యత్యాసాలు*

**అర్థశాస్త్రం అర్థం మరియు మహత్వం**

మన నిత్య జీవితంలో మనం వివిధ రకాల వస్తువులను వినియోగిస్తుంటాం. వాటిని సరుకులు మరియు 'సేవలు' అని అంటారు. సరుకులు భౌతిక మరియు గోచరించు వస్తువులు. అవి ఆహారం, దుస్తులు, పుస్తకాలు, సైకిల్, ఫోన్, టి.వి. మొదలగునవి ఉంటాయి. మరొకవైపు అగోచరమైనవి. అవి కూడా మనకు వినియోగానికి అవసరమైనవి. విద్యుచ్ఛక్తి, రవాణా, విద్య, వైద్యం, దర్జీ, సంగీతం, మొబైల్ మరియు అంతర్జాల సేవలు మొదలైనవి మనం వినియోగించు సాధారణ సేవలు సరుకులు మరియు సేవలు వినియోగించువారిని వినియోగదారులు మరియు సరుకులు, సేవలు ఉత్పత్తి చేయువారిని **ఉత్పాదకులు** అంటారు. ఈ సరుకులు మరియు సేవలను మనం ఉన్న స్థళంలో లభించునట్లు చేయు రవాణాదారులు, వ్యాపారస్థులు మరియు అంగడివాళ్ళను **సరఫరాధారులు** అనబడుతుంది.

అవసరమైన సరుకులు మరియు సేవలను మనం నిర్ణయించిన వెల (దర) ఇచ్చుకుంటాం. ఇది డబ్బురూపంలో వ్యక్తపరచిన సరుకులు లేదా సేవల విలువ అనగా మన నిత్య జీవనంలో అవసరమున్న వివిధ సరుకులు మరియు సేవలు కొనడానికి మనకు కావాలి. అలాగయితే, డబ్బు ఎలా పొందవచ్చు? దానికొరకు మనమందరం ఉద్యోగాలు చేస్తుంటాం. లేదా ఉద్యోగులవుతాం. మనం ఉద్యోగం నుండి 'ఆదాయం' పొందుతాం. మనం మన ఆదాయాన్ని ఖర్చు చేసినప్పుడు అది ఉత్పాదకులు మరియు సరఫరాదారుల ఆదాయం అవుతుంది. శాంతి మరియు సువ్యవస్థను కాపాడటం 'ప్రభుత్వ' బాధ్యత అది అంతర్గత మరియు బాహ్య భద్రంతోపాటు ఉత్తమ రోడ్లు, విద్యుచ్ఛక్తిలాంటి ప్రాథమిక సౌకర్యాలు ఒదిగిస్తుంది. ప్రభుత్వం తాను ఒదిగించు సరుకులు మరియు సేవలకు పన్నులు విధిస్తుంది.

అందువలన ఒక సాధారణ రోజులో ప్రతి ఉత్పాదకుడు, సరఫరాదారుడు, వినియోగదారుడు మరియు ప్రభుత్వం మధ్య పరస్పర సంబంధం కనబడుతుంది. ఈ ప్రతియొక్కరి ఆదాయం పొందడం మరియు ఖర్చుచేయు కార్యం ఆర్థిక కార్యాచరణాల ప్రాథమిక అంశం. అర్థశాస్త్రాన్ని వ్యక్తులు ఇలాంటి ఆర్థిక కార్యాచరణాల అధ్యయనం చేయు విషయం లేదా ఉత్పాదన, సరఫరా మరియు సరుకులు సేవల వినియోగం గురించి అభ్యసించు విజ్ఞానం.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అయితే, ఒక మహత్తర విషయం ఏమిటనగా, మనం కోరుకొను అన్ని సరుకులు మరియు సేవలు పొందడానికి సాధ్యంకాదు. ఎందుకనగా, వాటిని కొనడానికి కావలసిన డబ్బు మితంగా ఉంటుంది. లేదా కొరతగా ఉంది. ఇలా వున్నప్పుడు, చాలా అవసరమైనవాటిని ముందుగా ఎంచుకొని అక్కడ అవసరంగల వాటిని వినియోగం కొనసాగుతుంది. అందువలన ఆహారం, చలనచిత్రం కంటే చాలా మహత్వమైనది. ట్రాక్టర్లు కొనడం కంటే విత్తనాలు మరియు ఎరువులు కొనడం చాలా మహత్వమైనది. మొదలగునవి. ఈ విధమైన కోరికలను ఎక్కువ లేదా తక్కువ మహత్వం అని వర్గీకరించడానికి ప్రాధాన్యత నివ్వడం అంటాం. ప్రాధాన్యత నిచ్చిన కోరికలను తృప్తి పరచడానికి ఎక్కువ వనరులు (డబ్బు) మనం వినియోగిస్తాం. అందువలన వనరుల కొరత ఉన్నప్పుడు, మనం ఎక్కువ అవసరంవున్న కోరికలను ఎన్నుకొంటాం. లేదా వాటి మహత్వం ఆధారంగా పట్టీ చేస్తాం.

*మీకిది తెలిసుండనీ : మీ దగ్గర రూ. 20 ఉంది అనుకుందాం. మీ ఉపాధ్యాయుడు ఒక పుస్తకం కొనమని చెప్పాడు. ఇటీవలి చలనచిత్రం చూడటానికి ఇష్టపడి వుంటారు. తలనొప్పికి ఔషధాలు కొనాలని కోరుకొనియుంటారు. మీరు ఇంటికి వెళ్ళాలి. మరియు మీరు ఆకలితో ఉన్నారు కూడా. చేతిలోని రూ 20లతో అన్ని అవసరాలు తీర్చుకోవడం కష్టం, అప్పుడు మీరు ఏ అవసరాన్ని ముందుగా తృప్తి చెందుతారు. తరువాత ఏదో ఎంచుకోండి అనగా, మీరు ముందుగా ఏదైనా తింటారు, కొన్ని మాత్రలు కొంటారు. అ తరువాత ఇంటికెళ్ళడానికి డబ్బు ఖర్చు చేస్తారు. పుస్తకాలు కొనడం, చలన చిత్రం చూడటం కొద్దిరోజులు ఆగుతారు. దీనినే ప్రాధాన్యత నివ్వడం అంటారు. అందుకొరకు మన దగ్గవున్న వనరులను (రూ. 20) మినియోగించడం అవుతుంది.*

అందువలన కొరతలు మరియు ఎంపికలు మనమందరం ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్యలు అవి అర్థశాస్త్ర ప్రముఖ సమస్యలు.

ఈ నేపథ్యంలో అర్థశాస్త్రం ప్రజలు తమ అపరిమితమైన అవసరాలు తృప్తి పరచుకోవడానికి మితంగా ఉన్న లేదా కొరతగల వనరుల ఉపయోగాన్ని ఎలా చేస్తారో పరిశీలించు సమాజ విజ్ఞానానిది అని వ్యాఖ్యానించబడింది. అర్థశాస్త్రాన్ని వివిధ రకాలుగా వ్యాఖ్యానించినప్పటికీ పైవ్యాఖ్య అర్థశాస్త్ర మూల సమస్యను వివరిస్తున్నది.

***అర్థశాస్త్రం నుండి అర్థశాస్త్ర వ్యాఖ్యలు :***

*"సంపదను అధ్యయనం చేయు విషయమే అర్థశాస్త్రం"- ఆడంస్మిత్ (1776) (అర్థశాస్త్ర పితామహుడు)*

*"ప్రజల సాధారణ జీవన వ్యవహారాలను అధ్యయనాన్ని అర్థశాస్త్రం చేస్తుంది." ఆల్ఫ్రెడ్ మార్షల్ (1890)*

*"వివిధ ఉపయోగాలు కల్గియున్న కొరతలలోగల వనరులు మరియు మానవుల అపరిమిత అవసరాల మధ్య సంబంధంగా మానవ నడవడికలను అధ్యయనం చేయు విజ్ఞానమే అర్థశాస్త్రం" - లియోనిల్ రాబిన్స్ (1932)*

*"వివిధ సమాజాలు కొరతలు గల వనరులను వినియోగించి, ఉపయోగకర వస్తువులను ఉత్పత్తిచేసి, వాటిని ప్రజలలో ఎలా సరఫరా చేస్తారో అభ్యసించు విషయమే అర్థశాస్త్రం" - పాల్. ఎ. సామ్యూయెల్సన్ (1948)*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

'అర్థశాస్త్రం' ఎకనామిక్స్ అను ఆంగ్ల పదపు తెలుగు రూపమైయుండి, ఆ పదం గ్రీకు పదం ఓ కోస్ అనగా 'కుటుంబం' మరియు నమోస్ అనగా 'నిర్వహణ' అను పదాల నుండి వచ్చింది. అందువలన అర్థశాస్త్రం కుటుంబ నిర్వహణ అనుదానిని సూచిస్తుంది. అది కుటుంబ ప్రాథమిక అవసరాలను తృప్తిపరచడానికి మరియు కుటుంబ ప్రగతికి లభ్యంగల వనరులను ఉపయోగించుదానితో కూడి యుంది. ఇదే నియమాన్ని మొత్తం సమాజానికి అన్వయించినప్పుడు ప్రజల ప్రాథమిక అవసరాలు తృప్తిపరచడానికి ఆర్థిక సమృద్ధికి సమాజం ఎలా తన వనరులను ఉపయోగిస్తుందో అర్థశాస్త్రం మూల అధ్యయనం విషయం అవుతుంది వివిధ ఆర్థిక కార్యాచరణాల సంస్థను "ఆర్థిక వ్యవస్థ" అనబడింది.

**అర్థశాస్త్రం అధ్యయన ప్రాముఖ్యత**

అర్థశాస్త్రం అధ్యయనం వ్యక్తికి మరియు సమాజానికి చాలా మహత్వమైనది. అర్థశాస్త్ర అధ్యయనం వలన ఈ క్రింది కార్యాలకు సహాయపడుతుంది.

- అపరిమిత కోరికల సన్నివేశంలో వనరుల కొరతను పరిగణించడం.
- వనరుల ఉపయోగంలో ప్రాధాన్యతనిచ్చి వాటిలో ఏది ఎక్కువ మహత్వమైనది మరియు ఏది తక్కువ మహత్వమైనదని గుర్తించడం.
- వనరుల ఉపయోగంలో మితవ్యయం (పొదుపు) చేయడం మరియు వనరుల;ను ఉపయోగించడంలో అధిక దక్షత మార్గాలను వెతకడం.
- ప్రతి వ్యక్తి తన కుటుంబం మరియు దేశాల అభివృద్ధికి ఆర్థిక కార్యాచరణాలలో పాల్గొనజేయడం.
- ప్రభుత్వ ఆదాయానికి సేవ చేయడం మరియు దానికి అభివృద్ధిపర మరియు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడంలో సహాయపడటం.
- దేశంలోని సామాజిక - ఆర్తిక సమస్యలు లాంటి పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు మొదలగు వాటిని తెలుసుకోవడానికి మరియు వాటికి పరిష్కార మార్గాలను ఒదిగించడానికి ప్రయత్నించాలి.
- దేశ నిరీక్షిత ప్రగతి మరియు అభివృద్ధికి ఉత్తమ పద్ధతులు తయారుచేసి, వాటిని అమలు చేయడానికి ఉత్తమ మార్గాలు సూచించడానికి.

| |
|---|
| *అర్థశాస్త్ర అధ్యయనం జ్ఞానాన్ని పెంచడమేగాక లాభదాయకం అయింది - ఎ.సి.పీగూ* |

**ఆర్థిక కార్యాచరణాలు:**

మనం ప్రతిదినం వినియోగించే సేవలకు వస్తువులకు చాలా వరకు కొరత ఉంటుంది. అవి ఉచితంగా లభించవు కనుక వాటికి డబ్బు చెల్లించి కొనుగోలు చేయాలి. ఇలాంటి సేవలను, వస్తువులను ఆర్థిక వస్తుసేవలంటారు. అలాగైతే దీనికి మనం కావలసిన డబ్బును ఎలా సంపాదించాలి? మనం డబ్బు సంపాదన కోసం ఏదో ఒక పని చేయాలి. ఈ విధంగా మానవుడు తన నైపుణ్యాన్ని, శ్రమను ఉపయోగించి డబ్బును సంపాదిస్తాడు. ప్రజలు ఏదో ఒక పనిలో నిమగ్నమౌతారు. మానవుడు డబ్బుతో తన కోరికలను సంతృప్తిపరచుకుంటాడు. మానవుడు ధనాన్ని సంపదను సంపాదించి దాని ద్వారా తన కోరికలను సంతృప్తి పరచు కోవటానికి వివిధ కార్యకలాపాలలో నిమగ్నమౌతాడు. ఈ కార్యకలాపాలను ఆర్థిక కార్యకలాపాలు

Not to be republished ©KTBS



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అని అంటారు.

i. **ఉత్పత్తి కార్యకలాపాలు** : మానవుడు వస్తు, సేవలను ఉత్పత్తి చేయటానికి చేపట్టే కార్యకలాపాలే ఉత్పత్తి కర్యాకలాపాలు. ఉదాహరణ వ్యవసాయం, పశుపోషణ, మత్స్యపరిశ్రమ, గనుల త్రవ్వకం, అడవుల పెంపకం, వివిధరకాల పరిశ్రమలు, రవాణా, సమాచార సాధనాలు మొదలగునవి .

ii. **వినియోగ కార్య కలాపాలు** : వస్తు సేవలను వినియోగం కోసమే ఉత్పత్తి చేస్తాడు. వ్యక్తులు తమ ప్రస్తుత కోరికలను సంతృప్తిపరచుకోవటానికి వస్తు సేవలను ఉపయోగిస్తునే ఉంటారు. ఈ కార్యకలాపాలను వినియోగ కార్యకలాపాలని పేర్కొవచ్చు..

iii. **వినిమయ కార్యకలాపాలు** : ఉత్పత్తిదారుడు వినియోగదారుని కోసం వస్తువులను ఉత్పత్తి చేస్తాడు. ఉత్పత్తిదారుడు తను ఉత్పత్తిచేసిన వస్తువులను వినియోగదారునికి సరఫరా చేయటానికి మార్కెట్ వ్యవస్థ స్థాపించబడ్డాది. అంటే ఇక్కడ వస్తువుల సేకరణ, సరఫరా, క్రయ విక్రయాల ప్రక్రియ కార్యకలాపాలు జరుగును.

iv. **పంపిణీ కార్యకలాపాలు** : ఉత్పత్తినుంచి వచ్చే ఆదాయాన్ని ఉత్పత్తికి సహాయపడే ఉత్పత్తి కారకాల మధ్య పంచవలెను. ఇది ఉత్పత్తికారకాలకు ఇవ్వవలసిన ధరను నిర్ణయించును. అనగా వచ్చిన ఆదాయన్ని ఎలా పంచవలెనని తెలియజేస్తుంది. ఆదాయాన్ని ప్రజల మధ్య న్యాయంగ పంచటానికి జాగ్రత్త తీసుకోవాలి. మానవుడు తన దైనందిన జీవితంలో కేవలం ఆర్థికకార్యకలాపాలను మాత్రం చేపట్టలేడు. అతడు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, మతం ఇలా అనేక ఆర్థికేతర కార్యకలాపాల్లో కూడా నిమగ్నమై ఉంటాడు.

అనేక ఆర్థికేతర కార్యాకలాపాలు కొన్నివేళల ఆర్థిక కార్యకలాపాలగును. ఉదాహరణ: ఉపాధ్యాయుడు ఇంటిలో ఉచితంగా విద్యాబోధన చేస్తే అది ఆర్థికేతర కార్యకలాపమగును. ఆ ఉపాధ్యాయుడే డబ్బు తీసుకొని విద్యాబోధన చేస్తే అది ఆర్థిక కార్య కలాపమగును.

**సూక్ష్మ మరియు విశాలాత్మక అర్థశాస్త్రం:**

అర్థశాస్త్రం మానవుని ఆర్థిక కార్యాచరణాలను అధ్యయనం చేయడం వలన అది చాలా విశాలమైన విషయం. అందువలన వివిధ ఆర్థిక కార్యాచరణాలను అధ్యయనం చేయడానికి దానిని "సూక్ష్మ అర్థ శాస్త్రం" (మైక్రో) మరియు విశాలాత్మక అర్థశాస్త్రం (మ్యాక్రో) అను రెండు విభాగాలుగా విభజించబడింది.

**సూక్ష్మ అర్థశాస్త్రం :**

సూక్ష్మ (మైక్రో) అనగా చాలా చిన్నది అని అర్థం అర్థశాస్త్రం చాలా చిన్న స్థాయిలో అర్థశాస్త్ర అధ్యయనాన్ని సూచిస్తుంది. మీరు ముందుగా నేర్చుకున్నట్లుగా వస్తువులు మరియు సేవలు ఉపయోగించడం గురించిన నిర్ణయాలను చేపట్టడంతో కూడియుంది. సమాజంలోని చిన్న అంశాలులాంటి వ్యక్తులు, కుటుంబాలు మరియు వ్యవహార సంస్థల వనరుల ఉపయోగపు నిర్ణయం



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

చేపట్టు అధ్యయనాన్ని సూక్ష్మ అర్థశాస్త్రం చేస్తుంది. అలాంటి కొన్ని నిర్ణయాలు అనగా,

1) మీ కోరికలను తృప్తి పరచడానికి మీరు వివిధ వస్తువులు మరియు సేవలు కొనాల్సివుంటుంది. మీరు ఏ కోరికను తృప్తిపరచగలరు? నిర్ధిష్ట వస్తువులు లేదా సేవలు పొందడానికి ఎంత దరను మీరు చెల్లించడానికి ఇష్టపడుతారు? మీరు ఎన్ని గంటల అవధికి మరియు ఎక్కడ పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారు? మొదలగు నిర్ణయాలను చేపట్టవలసి వుంటుంది. ఒక వినియోగదారుడు అనుభవించడంతో గరిష్ట తృప్తి పొందడానికి ఈ నిర్ణయాలు తీసుకోవాల్సివుంటుంది.

2) ఒక వాణిజ్య సంస్థ సరుకులను మరియు సేవలను ఉత్పత్తి చేయు ఒక ఉత్పాదనా కేంద్రమై ఉయుండి, అది ఉత్పాదనా ప్రమాణాన్ని మరియు సరుకులు లేదా సేవలను అమ్మడానికి దర నిర్ణయించాల్సి వుంటుంది. కనిష్ట ఖర్చుతో ఉత్పత్తి చేయడానికి ఉత్పాదనాంగాల నిర్వహణను అది నిర్ణయించాల్సి వుంటుంది.

3) మార్కెట్‌లో వెల కొనేవారి మరియు అమ్మేవారి పరస్పర సంబంధంతో నిర్ణయించబడుతుంది. వారు పరస్పరం వ్యవహరిస్తారు? ఏ ఆధారంగా పరస్పర ఆమోదపు దర నిర్ణయిస్తారు? అనునది కూడా సూక్ష్మ అర్థశాస్త్ర విషయ వస్తువు అవుతుంది.

**విశాలాత్మక అర్థశాస్త్రం :** విశాలాత్మక (మ్యాక్రో) అనునది మొత్తం లేదా పెద్దది అని అర్థం. వ్యక్తితో పోల్చినప్పుడు సమాజం లేదా దేశం లేదా ఆర్థిక వ్యవస్థ చాలా బృహత్తరమైనది. కొన్ని నిర్ణయాలను ఆర్థిక వ్యవస్థ సమగ్ర స్థాయిలో తీసుకున్న ఆర్థిక నిర్ణయాలు విశాలాత్మక అర్థశాస్త్ర విషయ వస్తువు అవుతుంది. మొత్తం ఆర్థిక వ్యవస్థ మీద ప్రభావం ఏర్పడునటువంటి ఆర్తిక నిర్ణయాలులాంటి పన్నుల సేకరణ, సార్వజనిక వస్తువులు మరియు సంక్షేమపర కార్యాచరణాల మీద ఖర్చు, డబ్బు వృదావ్యయ నియంత్రణ, ఆర్థిక ప్రగతికి ఉత్తేజనం, మొదలగునవి విశాలత్మక అర్థశాస్త్ర వ్యాప్తిలోకి వస్తాయి. సాధారణంగా అలాంటి నిర్ణయాలను ప్రభుత్వం తీసుకుంటుంది.

సూక్ష్మ అర్థశాస్త్రం ఒక కొనేవాడి మరియు అమ్మేవాడిగా ఒక వ్యక్తి నడవడికకు సంబంధించినది. ఒక కొనేవాడిగా, వ్యక్తి సరుకులు మరియు సేవల మీద ఖర్చు అతని/ఆమె వినియోగంతో ఖర్చవుతుంది. అందరి వ్యక్తుల వినియోగ ఖర్చును కలిపినప్పుడు మనకు మొత్తం వినియోగ ఖర్చు అవుతుంది. వ్యక్తులందరి వినియోగ ఖర్చును కలిపినప్పుడు మనకు మొత్తం వినియోగ ఖర్చు దొరుకుతుంది. అదేవిధంగా వ్యక్తులందరి ఆదాయం కలిపినప్పుడు మనకు మొత్తం ఆదాయం లేదా జాతీయాదాయం దొరుకుతుంది. ఈ సమగ్ర అంశాల - జాతీయ ఆదాయం, దేశంలోని మొత్తం వినియోగ ఖర్చు మొదలగునవి విశాలాత్మక అర్థశాస్త్రంలోనికి వస్తాయి. డబ్బువృధా వ్యయం లేదా దరల పెరుగుదల విశాలాత్మక అర్థశాస్త్రపు మరొక అంగం. దానికి కారణాలు పరిణామాలు మరియు వాటిని నియంత్రించు సాధనాలను విశాలాత్మక అర్థశాస్త్రం అధ్యయనం చేస్తున్నది. అదేవిధంగా నిరుద్యోగం, ఆర్థికాభివృద్ధి మరియు అభివృద్ధి మొదలగునవి మొత్తం దేశాన్ని పరిణమించడం వలన అవి కూడా విశాలాత్మక అర్థశాస్త్ర భాగాలయ్యాయి. అదేవిధంగా రెండు విభాగాలు మహత్వమైనవి, పరస్పరం పూరకంగా ఉంటాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**మీకిది తెలిసుండనీ**

సూక్ష్మ అర్థశాస్త్రం అడవిలోని ఒక వృక్షం అధ్యయనం చేస్తే, విశాలాత్మక అర్థశాస్త్రం మొత్తం అడవి గురించి అధ్యయనం చేస్తుంది. సూక్ష్మ అర్థశాస్త్రం ఆర్థిక వ్యవస్థలోని క్రియల వివరాలు ఒదిగించినచో, విశాలాత్మక అర్థశాస్త్రం ఆర్థిక వ్యవస్థయొక్క పక్షి పలుకులు ఒదిగిస్తుంది.

**ప్రాథమిక ఆర్థిక సమస్యలు :**

అర్థశాస్త్రంలో సమస్యలు వనరుల కొంతవలన ఏర్పడుతాయి. అవి సరైన రీతిలో ఎంపికలు చేయడానికి ఒత్తిడినిస్తాయి. ఇది సూక్ష్మ మరియు విశాలాత్మక స్థాయి రెండింటిలోనూ ఉంటుంది. ఈ దిశలో అర్థశాస్త్రం కింది ప్రశ్నలకు జవాబులివ్వడానికి ప్రయత్నిస్తున్నది.

i. **ఏమేమి ఉత్పత్తి చేయాలి ?** ఒక వ్యక్తి లేదా ఒక సమాజం ఏ సరుకులు మరియు సేవలు ఉత్పత్తి చేయాలని నిర్ణయించబడుతుంది. అధిక ప్రమాణంలో ఆహార వస్తువులు లేదా శస్త్రాస్త్రాలో, వ్యవసాయ వస్తువులో లేదా పారిశ్రామిక వస్తువులో, విద్యనో లేదా ఆరోగ్యమో వినియోగ సరుకులను ఉత్పత్తి చేయాలా? లేదా యంత్రోపకరణాలు ఉత్పత్తిచేయాలా సరుకుల ఉత్పాదనా రకాలు మరియు ప్రమాణం ఒక వైపు వనరుల లభ్యత మరియు మరొకవైపు ప్రజా అవసరాలను ఆధారపడింది.

ii. **ఎలా ఉత్పత్తి చేయాలి ?** నిర్ణయించిన వస్తువులను ఉత్పత్తి చేయడానికి చాలారకాల మార్గాలున్నాయి. నిశ్చిత ప్రమాణంలో వస్తువులు లేదా సేవలు ఉత్పత్తి చేయడానికి ఉత్పాదనాంగాలు మరియు వనరుల వివిధ సంయోజనాలను ఉపయోగించవచ్చు. దీనిని ఉత్పాదనా సాంకేతిక జ్ఞానం లేదా (శ్రమ సాంద్ర సాంకేతిక జ్ఞానం) దీనిని ఉపయోగించాలో సమాజం నిర్ణయించాల్సివుంది. ఇది కనిష్ట ఉత్పాదనా ఖర్చుకు మరియు ఉనికిలోగల వనరుల నిజాయితీ ఉపయోగానికి చాలా అవసరం.

iii) **ఎవరికోసం ఉత్పత్తి చేయాలి ?** ఉత్పత్తిచేసిన వస్తువులను ఎవరు పొందుతారు మరియు ఏ ప్రమాణంలో పొందుతారు? ఇది పంపకాలకు సంబంధించిన విషయమైనయుండి. వినియోగానికి ప్రతివ్యక్తి కనీస ప్రమాణంలో వస్తువులు మరియు సేవలు పొందునట్లు ఉండాలి. ఉదాహరణకు ఇది ఆహారం లభ్యత, ప్రాథమిక విద్య లేదా ప్రాథమిక ఆరోగ్యం ఉండవచ్చు. అందువలన ప్రతి సమాజం కూడా వివిధ వ్యక్తులలో కొరతలుగల వనరులు మరియు సరుకులు అలాగే సేవలు పంపకం చేయడాన్ని నిర్ణయించాల్సి ఉంటుంది.

అందువలన, అర్థశాస్త్రం అధ్యయనం వనరుల విస్తారమైన ఉపయోగం మరియు భవిష్యత్తులో వాటి నిష్ట ఉపయోగానికి ప్రణాళిక చేపట్టడానికి సహాయపడుతుంది. సాధారణంగా అర్థ శాస్త్రజ్ఞులు ప్రభుత్వానికి ఈ విషయాలకు సంబంధించి సలహాలిస్తారు. దీనివలన వ్యక్తులు మరియు దేశ యోగక్షేమాలను సంస్కరించాలి.

©KTBS Not to be republished.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైనా పదాలతో పూరించండి.**

1. 'అర్థశాస్త్రం' అనే మూల పదం గ్రీకు భాషలోని ________ మరియు ________ పదాలనుంచి ఆవిర్భవించింది.
2. ____________ ఇచ్చెడి కార్యాచరణాలను మాత్రమే ఆర్థిక కార్యాచరణం అని అంటారు.
3. సూక్ష్మ అర్థశాస్త్రం ____________ అంశాల అధ్యయనం
4. విశాలాత్మక అర్థశాస్త్రం ____________ అంశాల అధ్యయనం

**II కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలు రాయండి.**

1. అర్థశాస్త్రం అంటే ఏమి ?
2. కొరతను నిర్వచించండి ?
3. వివిధ ఆర్థిక కార్యకలాపాలు పట్టి చేయండి.
4. మీరు ఒక కలం కొన్నప్పుడు అర్థశాస్త్రంలోని ఏ శాఖ మీ నిర్ణయాలను విశ్లేషిస్తుంది?
5. సూక్ష్మ అర్థశాస్త్రం అనగానేమి?

**III కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. ఆర్థిక కార్యకలాపాలు అనగా ఏవి ?
2. అర్థశాస్త్రాన్ని మనం ఎందుకు అధ్యయనం చేయాలి ?
3. సూక్ష్మ మరియు విశాలాత్మక అర్థశాస్త్రాలు మధ్య వ్యత్యాసాలు తెల్పండి
4. ప్రాథమిక ఆర్థిక సమస్యలు ఏవి?
5. ప్రభుత్వం ఏ ప్రముఖ ఆర్థిక నిర్ణయాలు తీసుకుంటుంది.

**IV కార్యాచరణాలు**

1. మీ కుటుంబ సభ్యులు చేయుచున్న ఆర్థిక కార్యకలాపాల జాబితాను తయారు చేయండి.
2. మీ చుట్టుప్రక్కల చేయు రకరకాల ఆర్థిక కార్యకలాపాలను గుర్తించండి.
3. ప్రతిదినం మీరు ఉపయోగిస్తున్న వస్తువుల జాబితాను తయారు చేయండి.
4. రైతులు తమ భూమిలో ఏ విధమైన పంటలను పండించాలన్న నిర్ణయాన్ని ఎలా తీసుకుంటారు? తెలుసుకోండి.
5. మీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్థశాస్త్రాన్ని అలవరచుకున్నారా? ఒక చిన్న సందర్శన ఏర్పాటు చేయండి.

✦✦✦✦✦

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అధ్యాయం-2

# ఆర్థిక వ్యవస్థ అర్థం మరియు విధానాలు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *ఆర్థిక వ్యవస్థ అర్థం మరియు విధానాలు*
- *ఆర్థిక వ్యవస్థ రకాలు మరియు వాటి స్వభావాలు-దోషాలు*
- *భారతీయ ఆర్థిక నిర్మాణ లక్షణాలు*
- *భారతదేశంలో సార్వజనిక రంగంలో కార్య సాధన*

ఆర్థిక వ్యవస్థ సమాజంలోని ఆర్థిక కార్యాచరణాల సంస్థ స్వరూపాన్ని చూపుతుంది. మీరు నేర్చుకున్నట్లుగా లభ్యంగల కొరతగల వనరుల పరిధిలో సరుకులు - సేవలను కొని కోరికల అవసరాలను నెరవేర్చుకోవడానికి, ఆదాయం పొందడానికి ఆర్థిక కార్యాచరణాలు చేపట్టుతుంటారు. ఆర్థిక వ్యవస్థ ప్రజలు పొందుకున్న ఆర్థిక కార్యాచరణాల స్వరూపం మరియు స్థాయి ఆధారంగా వారి ఆధాయం భిన్నంగా వుంటుంది. కొన్ని కార్యాచరణాలలో [ఉదా: సాంకేతికాంశం (సాఫ్ట్‌వేర్) అభివృద్ధి] ఆదాయం అధికంగా ఉంటుంది. అంతేగాక తీవ్రంగా పెరిగితే వ్యవసాయం లాంటి కార్యాచరణాల వలన, అవి పెరిగిన ఆదాయం పొంది వేగంగా లేదా తక్కువ ఆదాయం పొంది, నిధానంగా అభివృద్ధి చెందుతాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న కార్యాచరణాలు కల్గియున్న ఆర్థిక వ్యవస్థలు మిగిలిన దేశాలకంటే వేగంగా అభివృద్ధి చెందుతాయి. వనరుల పెట్టుబడుల ఆదాయంగా కూడా ఆర్థిక వ్యవస్థలు విభజించబడుతాయి. వనరులు ప్రైవేట్ పెట్టుబడులు లేదా సామూహిక పెట్టుబడితనంలో ఉండవచ్చు. ఆర్థిక వ్యవస్థలను పరిపాలనాత్మక అంశాలాధారంగా విభజించబడుతాయి. అనగా, గ్రామ ఆర్థిక వ్యవస్థ, జిల్లా ఆర్థిక వ్యవస్థ, రాష్ట్ర ఆర్తిక వ్యవస్థ (ఉదా : కర్నాటక) మరియు దేశ ఆర్థిక వ్యవస్త (ఉదా: భారతదేశం) లు ఉంటాయి. అవి వివిధ స్థాయిలలో అభివృద్ధి చెంది వుండవచ్చు. అందువలన ఆర్థిక వ్యవస్థను మరియు దాని అభివృద్ధి స్థాయిని వీక్షించడానికి చాలా రకాల మార్గాలున్నాయి.

**అర్థం :** మానవ కోరికలు నెరవేర్చడానికి నిర్మించిన మానవ నిర్మిత ఒక సంస్థ అని ఆర్థిక వ్యవస్థను వివరించవచ్చు. ఎ.జె. బ్రౌన్ గారి ప్రకారం ప్రజలకు జీవనోపాధి అవకాశాలను లభింపచేయడానికి నిర్మించిన వ్యవస్థే ఆర్థిక వ్యవస్థ. జీవనోపాధి పొందడానికి వ్యక్తి, వివిధ కార్యాచరణాలలో పాల్గొంటాడని మీరు గమనించియుండవచ్చు. అది ఒక స్థళం నుండి మరొక స్థళానికి అలాగే కాలం నుండి కాలానికి భిన్నంగా ఉంటుంది. పురాతన రోజులలో జీవనోపాధి మూలాలు సరళంగా ఉండేవి. నాగరికత పెరిగేకొద్దీ అవి సంకీర్ణమవుతూ సాగిరావడం మీరు గమనించవచ్చు. ముఖ్యంగా, వ్యక్తి జీవనోపాధి పొందే న్యాయసమ్మత మరియు చట్ట విధానంలో ఉండాలి. చట్ట వ్యతిరేకమైన అనగా దోపిడి, అక్రమ దొంగ రవాణానుండి స్వంతానికి ఆదాయం సంపాదించడమూ సామాజికంగా హానికరమైనందున వాటిని ఆర్థిక కార్యాచరణాలుగా పరిగణించబడదు. అందువలన వ్యక్తి మరియు సమాజ యోగక్షేమాలను పెంచెడి ఆర్థిక వ్యవస్థ అని వ్యాఖ్యానించవచ్చు. ఆవిధంగా వివరించినప్పుడు ఆర్థిక వ్యవస్థ కింది లక్షణాలు కలిగి యుంటుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

1. ఒక ఆర్థిక వ్యవస్థ వ్యక్తులు, ఆర్థిక సంస్థలు మరియు ప్రభుత్వం అలాగే వాటి పరస్పర సంబంధాలతో కూడి యుంటుంది.

2. ఒక ఆర్థిక వ్యవస్థ క్రియాశీలత కలిగియుండి, నిరంతరంగా మారుతుంటుంది. ఆర్థిక సంస్థలు నిరంతరం నిర్మాణమవుతుంటాయి. నాశనమవుతుంటాయి మరియు మారుతుంటాయి. ఉదాహరణకు, 1950లో భారతదేశ అభివృద్ధికి సామాజి-ఆర్థిక ప్రణాళికలు తయారుచేయడానికి ప్రణాళికా సంఘం నిర్మాణమైంది. అయితే, 2015లో దానిస్థానంలో నీతి ఆయోగ్ స్థాపించబడింది. అదేవిధంగా 1917లో సామ్రాజ్యవాద (కమ్యునిజం) ఆర్థిక వ్యవస్థ అలవరచబడి, 1989లో పెట్టుబడి దారి ఆర్థిక వ్యవస్థనుండి మార్చబడింది. మొదట సమాన వినిమయ పద్ధతి ఉనికిలో ఉండేది అయితే, ప్రస్తుతం డబ్బులేనిదే ఏ లావాదేవీ జరుగదు.

3. ఉత్పాదన, వినియోగం మరియు పెట్టుబడులు ఆర్థిక వ్యవస్థలో అత్యంత ప్రముఖ కార్యాచరణాలు.

4. వివిధ ఆర్థిక వ్యవస్థలలో ఆర్థిక కార్యాచరణాలు నిరంతరం మార్పులు చెందుతుంటాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో తక్కువ ఆదాయం ఒదిగించు ప్రాథమిక (వనరుల ఆధారిత) కార్యాచరణాలు ముఖ్యంగా కనబడుతాయి. అయితే, అభివృద్ధి చెందిన దేశాలలో అధికాదాయం సమకూర్చు ద్వితీయ మరియు తృతీయ (ఉత్పాదన మరియు సేవల ఆధారిత) రంగ కార్యాచరణాలు ప్రముఖంగా ఉంటాయి. అదేవిధంగా ఉత్పాదనా సంకేతిక జ్ఞానం కూడా మారుతుంటుంది.

5. వ్యక్తులు ఉత్పాదకులు మరియు వినియోగదారులు రెండూ అవుతారు. ఉత్పాదకులై వారు సరుకులు మరియు సేవలు ఉత్పత్తిచేస్తారు. వినియోగదారులై వాటిని సేవిస్తారు. మనమందరం వినియోగదారులమే, అయితే, మనలో కొంతమంది ఉత్పాదకులు కూడా ఉన్నారు.

6. ఆధునిక ఆర్థిక వ్యవస్థ సంకీర్ణమైయుండి. వ్యక్తుల కార్యాచరణాలను చాలా సంస్థలు నియంత్రిస్తుంటాయి. అందువలన, మనం భారతీయ రిజర్వ్ బ్యాంక్ (RBI), భారతీయ షేరు వినిమయ మండళి (SEBI), ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ఆర్థిక నిధి (UMF), ప్రపంచ వ్యాపార సంస్థ (WTO), దక్షిణాసియా ప్రాదేశిక సహకార సంస్థ (SAARC), ఆసియా అభివృద్ధి బ్యాంకు (ADB) మొదలగు సంస్థలు కలిగియుండి, అవి వ్యక్తులు మరియు దేశాల కార్యాచరణాలను నియంత్రిస్తాయి మరియు ప్రోత్సహిస్తాయి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| | | |
|---|---|---|
| RBI | : | Reserve Bank of India |
| SEBI | : | Securities Exchange Board of India |
| IMF | : | International Monetary Fund |
| WTO | : | World Trade organisation |
| SAARC | : | South Asian Association for Regional Co-operations |
| ADB | : | Asian Development Bank |

Not to be republished ©KTBS

**పెట్టుబడిదారి, సమాజవాద మరియు మిశ్రమ ఆర్థిక వ్యవస్థలు**

ఆర్థిక వ్యవస్థలను వాటిలోని ఉత్పాదనా సాధనల పెట్టుబడులేగాక, ఆర్థిక కార్యాచరణాలలో ప్రభుత్వ మధ్య ప్రదేశ ప్రమాణం మరియు నియంత్రణ ఆధారంగా పెట్టుబడిదారి, సమాజవాద మరియు మిశ్రమ ఆర్థిక వ్యవస్థలుగా విభజించబడ్డాయి. ఈ ఆర్థిక వ్యవస్థల అర్థం, లక్షణాలు, స్వభావాలు మరియు దోషాలు తెలుసుకుందాం.

**పెట్టుబడి దారి ఆర్తిక వ్యవస్థ :**

పెట్టుబడి వ్యవస్థలో వ్యక్తులు ఉత్పాదనా సాధనం పెట్టుబడి కలిగియుంటారు. వారికి ప్రయోజనం కలిగే విధంగా, వాటిని ఉపయోగించడానికి స్వతంత్రులైవుంటారు అందువలన దానిని స్వతంత్ర పరిశ్రమ ఆర్థిక వ్యవస్థ అని పిలుస్తారు. అందులో ఆర్థిక కార్యాచరణాలలో ప్రభుత్వ హస్తక్షేత్రం కనిష్ట స్థాయిలో వుంటుంది. పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ ప్రముఖ లక్షణాలు కింద విధంగా ఉన్నాయి.

i. **ప్రైవేట్ ఆస్తి :** ఇందులో వ్యక్తులు వారి కోరికమేరకు ఆస్తి పొందడానికి, సంపాదించడానికి మరియు మరణానంతరం ఆస్తిని వదిలి ఇవ్వడానికి స్వతంత్రులుగా వుంటారు. అందువలన ఆస్తిని వారి వారి స్వంత లాభాలకు ఉపయోగించడం వలన, సంపద పొందు మరియు సేకరించు భావన చాలా ప్రబలంగా ఉంటుంది.

ii. **పరిశ్రమ స్వాతంత్ర్యం :** పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలో వ్యక్తులు ఏ ఉద్యోగమైనా ఎంచుకోవచ్చు. వ్యవహార సంస్థలు వనరులు పొందడానికి, వాటిని ఏదైనా సరుకులు లేదా సేవల ఉత్పాదనకు ఉపయోగించవచ్చు. తమ ఎంపిక మేరకు మార్కెట్‌లో అత్యధిక లాభం పొందవచ్చు అలాగే అమ్ముకోవచ్చు.

iii. **వినియోగ సార్వభౌమత్వం :** పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలో వినియోగదారుడే సార్వభౌమం అని చెప్పబడుతోంది. తమకు ఎక్కువ తృప్తి నిచ్చేడి సరుకులు, సేవల మీద ఖర్చు చేయడానికి వారు స్వతంత్రులుగా ఉంటారు. అక్కడ ఉత్పాదనల వినియోగదారుల ఎంపిక ఆధారంగా నిర్ణయించబడుతుంది.

iv. **లాభాల ఉద్దేశం :** పెట్టుబడి పద్ధతిలో సంపద స్వాధీనం మరియు క్రోఢీకరణ మీద నిర్బంధం ఉండదు. వ్యక్తులు తమ స్వహితాసక్తితో నిర్దేశించబడుతారు. ప్రత్యేకంగా, పెట్టుబడిదారి వర్గం అని పిలువబడు ఉత్పాదకులు తక్కువ ఖర్చు చేసి, ఎక్కువ ఆదాయం మరియు ఎక్కువ లాభాలు పొందడానికి ప్రయత్నిస్తారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

v. **పైపోటి, మార్కెట్‌లు మరియు దరలు :** పెట్టుబడిదారి వ్యవస్థలో ప్రతియొక్కరు లాభాలు పొందడానికి తమ ఎంపిక మేరకు ఉద్యోగం పొందడానికి స్వతంత్రులు కావడంవలన తీవ్ర పైపోటి ఉంటుంది. దరల నిర్ణయంలో మార్కెట్ శక్తులైన అవసరాలు మరియు సరఫరాలు స్వేచ్ఛగా పనిచేస్తాయి.

vi. **ప్రభుత్వ హస్తక్షేపం లేకుండుట :** పెట్టుబడి దారి ఆర్థిక వ్యవస్థలో స్వతంత్ర మార్కెట్ కార్యాచరణ, దరల పద్ధతి నియంత్రణం మరియు నిర్ణాయకం అయివుంటుంది. అక్కడ ప్రభుత్వ హస్తక్షేపం ఉండదు. లేదా చాలా తక్కువ ప్రమాణంలో ఉంటుంది.

అయితే, ప్రజల సంక్షేమం మరియు ఆర్థికాభివృద్ధిని పెంచడంలో ప్రభుత్వం క్రియాశీలక పాత్ర అవసరమని భావించి, ఆర్థిక కార్యాచరణాల మీద దాని నియంత్రం మరియు హస్తక్షేపం క్రమేణ పెరిగి, సంపూర్ణ పెట్టుబడిదారి పద్ధతి ఇప్పుడు కనబడదు. అమెరికా మరియు యూరప్‌లోని చాలా దేశాలు ఎక్కువ పెట్టుబడిదారి వ్యవస్థలున్నాయి.

**సమాజవాద ఆర్థిక వ్యవస్థ :**

సమాజంలోని సమగ్ర హితాసక్తిని వృద్ధిచేయడానికి ప్రభుత్వం ఉత్పాదక వనరుల పెట్టుబడి మరియు నియంత్రణ కల్గియున్నచో దాని సమాజవాద వ్యవస్థ అంటారు ఈ వ్యవస్తలో, అందరి హితాసక్తికొరకు ఒక కేంద్ర ప్రణాళికా సంస్థ ప్రణాళికలు తయారు చేస్తుంది, ఆర్థిక కార్యాచరణాలను నియంత్రిస్తుంది. సమాజవాద ఆర్థిక వ్యవస్థ కింది లక్షణాలు కలిగియుంది.

i. **ఉత్పాదనా సాధకాలు మరియు సామూహిక సంపద పెట్టుబడి:** సమాజవాద ఆర్థిక వ్యవస్థలో ఉత్పాదనా సాధనల పెట్టుబడిని ప్రజల పరంగా ప్రభుత్వమే పొందియుంటుంది. సంపదలన్నింటి పెట్టుబడి సామూహికంగా వుంటుంది.

ii. **సామాజిక సంక్షేమ ఉద్దేశ్యం :** ప్రజల సంక్షేమాన్ని పెంచడానికి వారి పరంగా ప్రభుత్వం నిర్ణయాలు చేపడుతుంది. మొత్తానికి హితాసక్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఉత్పాదనా ప్రమాణం, వాటి పంపకాలు నిర్ణయిస్తుంది.

iii. **కేంద్రీకృత ప్రణాళిక :** దేశాభివృద్ధి ప్రాధాన్యతలను నిర్ణయించి, వాటిని నెరవేర్చుకోవడానికి అవసరమైన వనరుల పంపకాన్ని ఆర్థిక ప్రణాళిక ద్వారా చేయబడుతుంది. దేశ అవసరాలను ప్రాధాన్యతలను గుర్తించి, వాటిని నెరవేర్చడానికి కార్య తంత్రాలు నిర్మించి, సమగ్ర అభివృద్ధి మరియు అందరి సంక్షేమం కొరకు, ఆ కార్యతంత్రాల అమలు కొరకు ఒక కేంద్రీయ ప్రణాళికా సంఘంను నిర్మాణం చేయబడుతుంది. ఆ సంస్థ దేశంలోని ప్రాధాన్యతలను, అందు బాటులోగల వనరులను దృష్టిలో పెట్టుకొని వనరుల వినియోగం చేస్తుంది. ప్రసిద్ధ మరియు భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఉత్పాదన, వినియోగం మరియు పెట్టుబడి గురించిన అన్ని ఆర్థిక నిర్ణయాలను ప్రభుత్వం చూస్తుంది. సమాజవాద ఆర్థిక వ్యవస్థలో దరలు మరియు మార్కెట్‌ల పాత్ర సంకుచితంగా ఉంటుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

iv. **అసమానతల తగ్గుదల** : సమాజవాద ఆర్థిక వ్యవస్థలో ప్రైవేట్ ఆస్తుల సేకరణకు అస్వాసన లేనందున ఆర్థిక అసమానతలు తగ్గుతాయి.

v. **వర్గ సంఘర్షణలు లేకుండట** : సమాజవాద సమాజంలో అందరు కూడా పనిచేసేవాళ్ళే అయినందున వర్గ సంఘర్షణ ఉండదు.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం రష్యా మరియు పశ్చిమ యూరప్‌లోని అనేక దేశాలు సమాజవాదాన్ని అలవరచుకున్నాయి. అయితే, 1990 ఉదారీకరణం అల ఈ దేశాల మీద కూడా ప్రభావం చూపి, ప్రస్తుతం చాలా మటుకు అన్ని దేశాలు ప్రైవేట్ రంగం విస్తరణను పెంచుకున్నాయి.

## మిశ్రమ ఆర్థిక వ్యవస్థ

మిశ్రమ ఆర్థిక వ్యవస్థ పెట్టుబడిదారితనం మరియు సమాజవాద వ్యవస్థల ఉత్తమ అంశాలతో కూడియుండి. అది పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలో స్వతంత్ర పరిశ్రమశీలత్వం మరియు సమాజవాద ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ నియంత్రణల మిశ్రమాన్ని కల్గియుంది. దానిని సార్వజనిక మరియు జతజతలో పని చేయు ఆర్థిక పద్ధతిగా వ్యాఖ్యానించబడింది. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ లక్షణాలు కింది విధంగా ఉన్నాయి.

i. **సర్వజన మరియు ప్రైవేట్ రంగాల భాగస్వామ్యం** : లాభాల ఉద్దేశ్యం కల్గియున్న ప్రైవేట్ పరిశ్రమలు మరియు సంక్షేమపర ఉద్దేశ్యం కలిగిన ప్రభుత్వ పెట్టుబడుల పరిశ్రమలు జతలోనే ఉనికిలో ఉన్నాయి. ప్రైవేట్ మరియు సర్వజన రంగాల రెండింటి కార్య క్షేత్రాలను విభజించి నిర్ధిష్టపరచబడింది మొత్తానికి అభివృద్ధి సాధించు దిశలో, ఆర్థిక వ్యవస్థలో వనరుల వినియోగాన్ని నిర్దేశించడానికి ప్రభుత్వం ప్రణాళికా సాధనలకు వినియోగిస్తుంది. అది ప్రైవేట్ రంగంలోని కార్యాచరణాలను లైసెన్స్, పన్నులు, దరలు, డబ్బు మరియు ఆర్థిక నియమాల ద్వారా నియంత్రణకు లోబరుస్తుంది.

ii. **వ్యక్తిగత స్వాతంత్ర్యం** : వ్యక్తులు తమ ఆసక్తి కనుగుణంగా ఉద్యోగం మరియు వినియోగం ఎంచుకోవడానికి స్వతంత్రులైవుంటారు. ఉత్పాదకులు వినియోగదారులు మరియు కార్మికులను శోషించ(పీడించ)డానికి అవకాశం లేదు. ప్రజల యోగ క్షేమాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నియమాలు తయారు చేస్తుంది. ప్రైవేట్ రంగాన్ని నియంత్రిస్తుంది. ఈ ప్రభుత్వ నియమాలు, నియంత్రణలు మరియు నిర్భంధాల పరిధిలో ప్రైవేట్ రంగం తన కార్యాచరణలో స్వాతంత్ర్యం పొందియుంటుంది.

iii. **ఆర్థిక ప్రణాళిక** : ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికొరకు ప్రభుత్వం అభివృద్ధిపర ప్రణాళికలను తయారు చేయడానికి ప్రణాళికా విధానాలు ఉపయోగిస్తారు. తద్వారా ప్రైవేట్ మరియు సర్వజన రంగాలపాత్రలను నిర్ణయిస్తుంది. సార్వజనిక రంగం నేరుగా ప్రభుత్వ నియంత్రణలోవుండి, ఉత్పాదనా లక్ష్యాలు మరియు ప్రణాళికలకనుగుణంగా పనిచేస్తే, ప్రైవేట్ రంగ ప్రోత్సాహకాలు, మద్దతు మరియు సహాయధనాల ద్వారా పోషించబడుతాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

iv. **దరల నియమాలు (పద్ధతులు)** : మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ నియమాలు దరల మీద గమనించదగిన ప్రభావం చూపుతాయి. సర్వజన రంగంలోని పరిశ్రమల సరుకులు లేదా సేవల దరలను ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. వాటిని పరిపాలనాత్మక దరలు అని పిలుస్తాం. (ఉదా : భారతదేశంలో రైళ్ళు).

మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు భారతదేశం ఒక ఉత్తమ ఉదాహరణ. సార్వజనిక మరియు ప్రైవేట్ రంగాల కార్యక్షేత్రాలను సువ్యవస్థితంగా నిర్దిష్టపరచబడివుంది, అభివృద్ధి సాధించడానికి ఆర్థిక ప్రణాళిక ముఖ్య తంత్రం అవుతుంది. నేడు ప్రపంచంలోని చాలా దేశాల ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వాలు క్రియాశీలక పాత్ర నిర్వహిస్తూ, మిశ్రమ ఆర్థిక వ్యవస్థ లక్షణాలు పొందాయి.

**అభివృద్ధి స్థాయి ఆధారంగా ఆర్థిక వ్యవస్థల విధానాలు**

అభివృద్ధి స్థాయి ఆధారంగా, అనగా జాతీయాదాయం మరియు తలసరి ఆదాయాలాధారంగా ఆర్థిక వ్యవస్థను రెండు వర్గాలుగా విభజించబడింది. అవి i) అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ మరియు ii) అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ.

అభివృద్ధి చెందిన దేశాలు అధిక జాతీయ మరియు తలసరి ఆదాయం, అధిక పొదుపు మరియు పెట్టుబడి కలిగియుండి, దానివలన పెద్దమొత్తంలో పెట్టుబడి నిర్మాణం సాధ్యమవుతుంది. ఆ దేశాలలో ఉత్తమ నైపుణ్యం మరియు తర్ఫీదు పొందిన మానవ వనరులు, మంచి పౌరసౌకర్యాలు, ఉత్తమ ఆరోగ్యం మరియు పరిశుద్ధ సౌకర్యాలు ఉండి, తక్కువ ప్రజల దరలు, తక్కువ మరణాల రేటు మరియు తక్కువ శిశు మరణాల రేటు ఉన్నాయి. అవి దృఢమైన డబ్బు మరియు పెట్టుబడి మార్కెట్లతో కూడియుండి, అభివృద్ధి చెందిన పారిశ్రామిక మరియు సామాజిక ప్రాథమిక సౌకర్యాలు కలిగి యుంటాయి. అభివృద్ధి చెందిన దేశాలలో ప్రజలు ఉన్నత జీవన స్థాయి కల్గియుంటారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలు అభివృద్ధి నిచ్చెనలో కిందిస్థాయిలో ఉంటాయి. వాటిని పార్శ్వ అభివృద్ధి చెందిన, వెనుకబడిన లేదా పేద దేశాలు అని కూడా పిలుస్తారు. ఆ దేశాల జాతీయ మరియు తలసరి ఆదాయాలు తక్కువగా ఉంటాయి. అవి తక్కువ పొదుపు, పెట్టుబడుల నిర్మాణంతోపాటు వెనుకబడిన వ్యవసాయం మరియు పారిశ్రామిక రంగాలను కల్గియుంటాయి. ఆ దేశాలు సాధారణంగా ప్రాథమిక వ్యవసాయం మరియు సహజ వనరులపై ఆధారపడిన వస్తువులను ఎగుమతి చేస్తున్నాయి. సంక్షిప్తంగా, అవి తక్కువ జీవన స్థాయి, అనారోగ్యం, అపరిశుభ్రత, పెద్ద మొత్తంలో శిశుమరణాలు, అధిక జనాభా మరియు మరణరేట్లు అలాగే బలహీన ప్రాథమిక సౌకర్యాలకు బాధితులయ్యాయి.

**మిశ్రమ ఆర్థిక వ్యవస్థగా భారతదేశం :**

ప్రభుత్వ ప్రణాళిక గ్రాంటు (అనుదానం), నియంత్రణల పరిధిలోపల సార్వజనిక మరియు ప్రైవేట్ రంగాలు రెండూ కార్యం నిర్వహిస్తున్న భారతదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు ఒక ఉత్తమ ఉదాహరణ, భారతదేశం ఎక్కువ మరియు త్వరితగతిలో అభివృద్ధి సాధించడానికి స్వాతంత్ర్యం పొందిన తరువాత మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అలవరచుకొంది, భారతదేశ మిశ్రమ ఆర్థిక వ్యవస్థ ప్రముఖ లక్షణాలు కింది విధంగా ఉన్నాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

i) **సార్వజనిక మరియు ప్రైవేట్ రంగాల భాగస్వామ్యం :** భారత ప్రభుత్వం జారీచేసిన 1948 మరియు 1956 పారిశ్రామిక నియమాలు సార్వజనిక రంగ విస్తృత పాత్రతోపాటు సార్వజనిక మరియు ప్రైవేట్ రంగాల భాగస్వామ్య అవకాశం కల్పించింది. సర్వజన రంగంలో ప్రాథమిక మరియు భారీ పరిశ్రమలు ఉండేవి. అయితే 1990 తరువాత ఉదారీకరణ నియమాల వలన ప్రైవేట్ రంగ వ్యాప్తి విస్తరించింది.

ii) **ప్రణాళికాధారిత అభివృద్ధి :** దేశం మరియు ప్రజా సమగ్ర అభివృద్ధికొరకు, రాజ్యాంగంలో దాగివున్న జాతీయ నియమాల నిర్దేశనా సూత్రాల పరిధిలోపల పంచ వార్షిక ప్రణాళికలను తయారు చేయడానికి 1950లో ప్రణాళికా సంఘం స్థాపించబడింది. ప్రణాళిక సంఘం ఇప్పటివరకు పన్నెండు పంచవార్షిక ప్రణాళికను, అనేక వార్షిక ప్రణాళికలను తయారు చేసి, వాటిని కార్య రూపంలోనికి తెచ్చింది. ఈ ప్రణాళికలు భారత దేశ ఆర్థిక వ్యవస్థను క్రియాశీలకం చేశాయి. 2015లో, ప్రణాళిక సంఘానికి బదులుగా (NITI- National Institution for Transforming In india) భారతదేశ పరివర్తనకు జాతీయ సంస్థ అను క్రొత్త సంస్థ నిర్మాణమైంది.

భారతీయ ప్రణాళికల ముఖ్య ఉద్దేశ్యాలు : a) ఆర్థిక ప్రగతి, b) ఆధునీకరణం, c) స్వావలంబనం, d) సామాజిక న్యాయం e) పేదరిక నిర్మూలన f) పూర్ణోద్యోగాలు సాధించడం g) ప్రాథమిక అవసరాలైన ఆహారం, బట్టలు, వసతి, విద్య, ఆరోగ్యం మొదలగునవి సమర్థవంతంగా ఒదిగించడం.

iii. **సార్వజనిక రంగ పాత్ర :** భారతదేశ ఆర్థిక వ్యవస్థలో సార్వజనిక రంగం మహత్తర పాత్ర కల్గియుంది, అది ఆర్థిక ప్రగతిని పెంచింది. ఆదాయం మరియు సంపదల అసమానతలను తగ్గించింది. అది (అ) ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధి, (ఆ) ప్రాథమిక మరియు భారీ పరిశ్రమల స్థాపన, (ఇ) చాలా వెనుకబడిన ప్రదేశాలలో పరిశ్రమల విస్తరణ, (ఈ) అంతర్జాతీయ వ్యాపారాలతో కూడిన, వ్యాపారం మరియు మార్కెట్ కార్యాచరణాలను ఉత్తేజపరచు కార్యాలకు చెప్పుకోదగిన సేవలు చేసింది.

iv. **ప్రైవేట్ రంగం :** కేవలం పరిశ్రమలు మాత్రమేగాక, వ్యవసాయం, చిన్నతరహా పరిశ్రమలు, వ్యాపారం, వసతి మరియు భవన నిర్మాణాలలోని పెద్ద మొత్తంలో కార్యాచరణాలను ప్రైవేట్ రంగం నిర్వహిస్తుంది. అది మానవ శక్తిలో ముక్కాలు భాగానికి ఉద్యోగాలు ఒదిగిస్తుంది. ప్రైవేట్ రంగాన్ని నియంత్రించడానికి చాలా పద్ధతులు మరియు నియమాల అమల్లో ఉన్నాయి అయితే, ఆ నిబంధనలు ముందుగా ఉన్నట్లు ప్రస్తుతం కఠిణంగా లేవు.

v. **సర్వజన మరియు ప్రైవేట్ రంగాల సమన్వయం :** ప్రణాళికా సంఘం లక్ష్యాలను సాధించడానికి సార్వజనిక మరియు ప్రైవేట్ రంగాలు రెండూ జతగా పనిచేస్తాయి.

అదేవిధంగా ఇటీవల సార్వజనిక రంగ పాత్ర తగ్గుతూ, ప్రైవేట్ రంగ కార్యాచరణాలు విస్తరిస్తున్నాయి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**భారతదేశంలో సార్వజనిక రంగ సాధన**

భారతదేశంలో ఆర్థిక వ్యవస్థ ప్రముఖ రంగాల మీద ఆధిపత్యం చెందు ఉద్దేశ్యంతో సార్వజనిక రంగానికి అత్యంత మహత్తర పాత్ర ఇవ్వబడింది. తీవ్రగతిలో ఆర్థికాభివృద్ధి, ఆర్థిక శక్తి కేంద్రీకరణ తగ్గించడం, సమతోలన ప్రాంతీయాభివృద్ధి, ఉద్యోగావకాశాల సృష్టి, దిగుమతుల నియంత్రణ మరియు ఎగుమతుల ఉత్తేజనం మరియు వనరుల సదుపయోగ ఉద్దేశ్యాలు సార్వజనిక రంగాన్ని ప్రోత్సాహించడానికి ముఖ్య కారణాలు.

అదేవిధంగా, సార్వజనిక రంగ పారిశ్రామిక రంగంలోని అంతరాలను నింపుతూ ఉద్యోగావకాశాల నిర్మాణం మరియు సమతోలన ప్రాంతీయాభివృద్ధిని ప్రోత్సహించి, దేశ ఆర్థిక వ్యవస్థకు మహత్తర సేవలు చేసింది. ప్రముఖ ఉత్పత్తులైన ఉక్కు, విద్యుచ్ఛక్తి ఉత్పాదన మరియు పెట్రోలియం పరిశ్రమలలో అధికంగా పెట్టుబడులు పెట్టి, ప్రభావిత రంగాల ఉత్తమ నియంత్రణ కల్గియుంది.

అయితే, దోషపూరిత దరల పద్ధతి, అధికంగా రాజకీయ హస్తక్షేపం, నిర్ణయాలు చేపట్టడంలో ఆలస్య పదనీతి, మితిమీరిన సిబ్బంది, జవాబ్దారి కొరత, సామర్థ్యంలో పాక్షిక (సెమి) ఉపయోగాలులాంటి, చాలా గంభీరమైన సమస్యల కారణంగా సార్వజనిక రంగం ఉత్తమ ఆర్థిక సాధన సాధించలేక నష్టాల్లో మునిగినట్లయుంది.

అందువలన, 1980 తరువాత నాటి కార్యాచరణాలను ఆధునీకరించడానికి చాలా ప్రయత్నాలు చేయబడ్డాయి. 1991 నాటి ఆర్థిక సంస్కరణా చర్యలలో ప్రభుత్వ సార్వజనిక రంగ నియమాలలో ప్రైవేటీకరణం ఒక ప్రముఖ అంశం అయింది. ప్రభుత్వం సార్వజనిక పరిశ్రమలలోని తన షేర్లను ప్రైవేట్ వారికి అమ్మేశారు. దానిని పెట్టుబడులు వాపసు పొందడం అంటారు.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైనా పదాలతో పూరించండి.**

1. ఆర్థిక వ్యవస్థ ____________ సంస్థ స్వరూపానికి సంబంధించినది.
2. నీతి ఆయోగ్‌ను ____________ సంవత్సరంలో స్థాపించబడింది.
3. స్వతంత్ర పరిశ్రమలు ____________ ఆర్థిక వ్యవస్థలోని ముఖ్య లక్షణం.
4. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థకు ____________ ఉత్తమ ఉదాహరణ.
5. సార్వజనిక మరియు ప్రైవేట్ రంగాల భాగస్వామ్యాన్ని ____________ లో చూడవచ్చు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**II కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

1. ఆర్థిక వ్యవస్థ అనగానేమి?
2. పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ లక్షణాలు తెల్పండి.
3. పెట్టుబడిదారి వ్యవస్థలోని దోషాలేవి?
4. ప్రణాళిక అనగానేమి?
5. అభివృద్ధి స్థాయి ఆధారంగా ఆర్థిక వ్యవస్థలను ఎలా విభజించబడుతుంది?
6. మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ప్రైవేట్ రంగ కార్యాచరణాలను ప్రభుత్వం ఎలా నియంత్రిస్తుంది?
7. పెట్టుబడులు వాపసు పొందడం అనగానేమి?
8. భారతదేశాన్ని అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని ఎందుకు పరిగణించబడింది?

**III కార్య యోజనం**

1. భారత దేశంలోని ప్రణాళికల ఉద్దేశ్యాలను పట్టీ చేయండి.

**IV కార్యాచరణం**

1. భారత దేశంలోని సార్వజనిక రంగ (ప్రభుత్వ రంగ) పరిశ్రమలను పట్టీచేసి, వాటి సమస్యలను తెలుసుకోండి.

✦✦✦✦✦

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# వాణిజ్య అధ్యయనం

## అధ్యాయం-1

## వాణిజ్య అధ్యయన అంశాలు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు**

- *వ్యాపార అధ్యయనంలోగల ప్రాథమిక అంశాలైన ఆర్థిక కార్యకలాపాలు, వాటిలోగలరకాలు.*
- *కాలానుగుణంగా వ్యాపారంలోని వివిధ దశలలో వచ్చిన మార్పులు*
- *ఆర్థికాభివృద్ధిలో వ్యాపారం, వాణిజ్యము మరియు ప్రాముఖ్యత*
- *21వ శతాబ్దంలో వాణిజ్యంలో సంభవించిన అభివృద్ధి.*

సమాజ విజ్ఞాన శాస్త్రపు ఈ భాగంలో వ్యాపార అధ్యయనానికి సంబంధించిన ప్రాథమిక అంశాల గురించి తెలుసుకుందాం. ఆర్థిక కార్యకలాపాలే వ్యాపార కార్యకలాపాలకు మూలం. వ్యవహారం అను పదం సదా కార్యాచరణంతో కూడిన "BUSY" అను పదంతో వచ్చింది. ప్రతి మానవునికి ఆహారం, దుస్తులు మరియు వసతి అవసరం. మనకు వాటితోపాటు నిత్య గృహోపయోగ వస్తువులు అవసరం. మనం వాటిని వ్యాపారులనుండి పొందుతాం. ఈ వ్యాపారుల నుండి చిల్లర వ్యాపారులు, సగటు వ్యాపారుల నుండి లేదా ఉత్పాదకుల నుండి పొందుతారు. వీరందరి వివిధ కార్యాచరణాలను వ్యవహారం (వాణిజ్యం) అంటారు. వారందరిని వ్యాపారస్తులు అంటారు. వ్యవహారం ఒక ఆర్థిక కార్యాచరణమైయుండి, వస్తువుల ఉత్పాదన మరియు వితరణ నిరంతరం జరుగుతూ, మానవుల కోరికలు తీరుస్తాయి.

**ఆర్థిక కార్య కలాపాలు:** మానవులకు అనేక కోరికలు ఉంటాయి. ఈ కోరికలను సంతృప్తిపరచటానికి మనకు అనేక వస్తువులు, సేవలు అవసరం. వ్యవసాయ రంగం, పరిశ్రమల రంగం, వస్తువులను ఉత్పాదన చేయును. ప్రజలకు అనేక సేవలు కూడా అవసరం. ఈ వస్తువులు, సేవలు ప్రజలకు పంపిణీ చేయబడును. వస్తు సేవల ఉత్పత్తి, వినిమయం, లాభాపేక్షతో చేసే ఏ ఇతర కార్యకలాపమయినా ఆర్థిక కార్యకలాపముగా పేర్కొనవచ్చును.

**ఆర్థిక కార్య కలాపాల రకాలు :** ఆర్థిక కార్యకలాపాలను మూడు రకాలుగా వర్గీకరించవచ్చును.

1. వ్యాపారం 2. వృత్తి 3. ఉద్యోగం.

1. **వ్యాపారం :** లాభాపేక్షతో వస్తువులు సేవలు కొనడాన్ని, అమ్మడాన్ని, పంపిణీ చేయబడటాన్ని వ్యాపారం అంటారు. ఉదా: అంగళ్ళు.
2. **వృత్తి :** ప్రత్యేక నైపుణ్యంతో వ్యక్తిగత సేవలను అందించే వ్యాపకాన్ని వృత్తి అంటారు. **ఉదా :** వకీలు, వైద్యులు, చార్టర్డ్ అకౌంటెంట్, పాలనా సహాయకులు మొదలగువారు.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

3. **ఉద్యోగం** : ఉద్యోగం చేసే వ్యక్తులు తమ సేవలను అందించినందుకు ప్రతిఫలంగా యజమాని నుండి వేతనాలు లేదా జీతాలు తీస్కుంటారు. **ఉదా** : వ్యవసాయ కూలీలు, కర్మాగారాల్లో పనిచేసే కార్మికులు.

> ***మీకిది తెలిసియుండని***
>
> *సేవకులను తన క్రింద పనిచేయటానికి నియమించిన వ్యక్తిని యజమాని అని అందురు. పని చేయటానికి నియమింపబడిన వారిని ఉద్యోగులు అంటారు. యజమానిని ఆశ్రయం కల్పించినవాడు అని, ఉద్యోగిని కార్మికుడు అనికూడా అంటారు.*

**వినిమయం** : వస్తువుల, సేవల పంపిణీని వినిమయం అని అందురు. ఉత్పత్తికి, వినియోగానికి మధ్య వినిమయం ఒక మార్గం లాగా ఉన్నది. వస్తువులు ఉత్పత్తి అయిన స్థలం నుండి వివిధ ప్రాంతాల్లో ఉన్న వినియోగదారులను చేరాలి. ఉత్పాదక దారులు వస్తువులను ఉత్పత్తి చేసే సమయంలో మార్కెట్‌లో జరుగుచున్న మార్పుల గురించి, రవాణా, నిలువ చేసే సంకర్యాలు, ధరల నిర్ధారణ, వ్యాపార ప్రకటనలు మొదలగు వాటి గురించి అవగాహన కలిగి ఉందురు. పైనపేర్కొన్న అన్ని అంశాలు కూడా వినిమయంలో భాగంగా ఉండును. ప్రస్తుత కాలంలో వస్తువుల వినిమయం సులభంగా జరుగుచున్నది. ఏ వస్తువునయినా, సేవను అయినా డబ్బుకు వినిమయం చేస్కుంటున్నాము. ఈ వినిమయ పద్ధతి వ్యాపారానికి పునాది వేస్తున్నది వస్తువులు, సేవలను సక్రమంగా ఉపయోగించుకునే ఒక కళ వినియోగం అని చెప్పవచ్చును.

> ***మీకిది తెలిసియుండనీ***
>
> *వినియోగము అన్నది వస్తువులను, సేవలను ఉపయోగించే ఒకకళ. వినియోగదారుడు వస్తువులను కొనుగోలు చేస్తాడు, లేక సేవలను ఉపయోగించుకొంటాడు.*

**వాణిజ్య వికాసం- పరిణామం :**

వాణిజ్యం అనగా మానవుని ఏదైనా ఆర్థిక కార్యాచరణ అనవచ్చు. వాణిజ్యం ఉత్పాదన, వ్యాపారం, పరిశ్రమలు, బ్యాంకింగ్ భీమా ఏజెన్సి, వ్యాపార ప్రకటనలు, రవాణా మరియు ఇతర అంశాలతో కూడియుండి వస్తువులు లేదా సేవలను వినియోగదారులకు సమకూర్చు కార్యాచరణం

ఒక కార్యాచరణం యొక్క పుట్టుక మరియు అది క్రమేణ అభివృద్ధి చెంది వచ్చిన దారిని వికసనం అంటారు. వాణిజ్య వికసనాన్ని వ్యవహార చరిత్ర అని కూడా అంటారు. వాణిజ్యం వ్యవహారంలోని ఒక భాగం. దాని కార్యాచరణం వస్తువులు లేదా సేవల వితరణ అవుతుంది.

వ్యవహార వికసనం అనేక దశలు దాటి ఇప్పటి స్థితికి వచ్చి నిలిచింది. ఈ దశలలో ముఖ్యమైనవి ఏవనగా,

1. వేటాడటం, చేపలు పట్టే దశ.
2. పశువుల పెంపకం దశ.
3. వ్యవసాయ ప్రాధాన్య దశ.
4. హస్త కౌశల్యపు దశ.
5. వస్తు మార్పిడి దశ.
6. ద్రవ్య ఆర్థిక వ్యవస్థ దశ.
7. పట్టణపు ఆర్థిక వ్యవస్థ దశ.
8. అంతర్జాతీయ వ్యాపార దశ.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పైన పేర్కొన్న దశల సంక్షిప్త వివరణ క్రింది విధంగా ఉంది.

**1. వేట, చేపలను పట్టేదశ :** ఇది మానవ నాగరికతకు ప్రారంభదశ. ఈ దశలో మనిషి సంచార జీవనం చేస్తూ తిరిగేవాడు. ఒక దగ్గర స్థిరంగా ఉండేవాడు కాదు. మనుషులు కొంతమంది చేరి ఒక గుంపుగా బ్రతికేవారు. ఆహార అన్వేషణలో ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వలస పోతూ ఉండేవాడు. ఆహారపు అన్వేషణలో జంతువులను వేటాడటం, చేపలు పట్టటం భాగంగా ఉండేవి. అంతేకాక, పండ్లు, గింజలు, మొక్కల వేర్లు ఏరుకునేవాడు, వీరు గుహలలోను, చెట్ల తొర్రలలోనూ నివసించేవారు. వారు శరీరాలను జంతు చర్మాలతోనూ, ఆకులతోనూ కప్పుకుని, వేడినుండి, చలినుండి, వర్షంనుండి తమ శరీరాన్ని రక్షించుకునేవారు. ఈ దశలో ఎలాంటి ఆర్థిక కార్యకలాపాలు జరుగలేదు.

**2. పశువులను పెంపకం దశ :** ఈ దశలో మానవుడు జంతువులను మచ్చిక చేయటం నేర్చుకున్నాడు. ప్రారంభ దశలో పశువులను, గొర్రెలను, మేకలను మేపుకుని బ్రతికేవాడు. ఈ జంతువులు మనుషులకు ఆహారాన్ని, శరీరాన్ని కప్పుకునేందుకు చర్మాలను అందజేసాయి. ఈ దశలో మనుషులు ఎక్కడ ఎక్కువగా పశువుల మేతకు అవసరమైన గడ్డి భూములు, (పచ్చిక బయళ్లు) ఉండునో అక్కడికి నివాసం మారుస్తూ ఉండేవారు. ఈ దశలో మానవుడి దినచర్యలో అభివృద్ధి ఉన్నా కూడా వాణిజ్యం ఆవిర్భవించలేదు.

**3. వ్యవసాయ ప్రాధాన్య దశ :** మానవులు చాలా సంవత్సరాలు పశువులను మేపుకుని బ్రతికే దశలో ఉన్నారు. తరువాత నిదానంగా పంటలు పండించటం నేర్చుకున్నారు. అప్పటినుండి స్థిరంగా ఒకే ప్రదేశంలో నివశించటం నేర్చుకున్నారు. కొంతమంది కలిసి ఒక గుంపుగా ఏర్పడి బ్రతకటం ప్రారంభించారు. కొద్ది కొద్దిగా శ్రమ విభజన కూడా ప్రారంభించినారు. వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభం అయినాయి. గ్రామాలు, సమాజాలు ఏర్పడ్డాయి.

**4. హస్తకౌశల్యపు దశ:** వ్యవసాయదారులకు కొన్ని పరికరాలు అవసరమయ్యాయి. నివశించుటకు గృహాలు నిర్మించుకోవలసి వచ్చినది. ఈ అవసరాలు తీర్చటానికై కొందరు. వ్యవసాయపు పరికరాలు తయారు చేయుట, మరికొందరు ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు. వారిని నైపుణ్యం కల్గిన కార్మికులు అని అన్నారు. చేనేత కార్మికులు, కమ్మరివారు, వడ్రంగి పని చేయువారు, తాపీ పని చేయువారు, వారి వారి వృత్తుల్లో నిష్ణాతులయి ఉండేవారు. వీరు తయారు చేసిన వ్యవసాయపు పనిముట్లను వ్యవసాయి దారులకు అందజేసి వారి దగ్గర నుండి వీరికి కావలసిన ధాన్యాలను పొందేవారు. వస్తు మార్పిడి పద్ధతి ఈ విధంగా ప్రారంభమయినది.

**5. వస్తు మార్పిడి పద్ధతి :** శ్రమ విభజనవలన వస్తువుల ఉత్పత్తి త్వరగా జరుగుతుంది. ఉత్పత్తి అయిన వస్తువులను ప్రత్యక్షంగా మార్పిడి చేసుకోవచ్చును. వస్తువులకు వస్తువులను నేరుగా మార్పిడి చేసుకోవచ్చును. ఈ పద్ధతిని 'వస్తు మార్పిడి పద్ధతి' అని అందురు. ప్రత్యక్ష మార్పిడి పద్ధతిలో కొన్ని సమస్యలను ఎదుర్కోవలసి వచ్చినది. వస్తు మార్పిడి పద్ధతిలోని ముఖ్యమైన సమస్యలు క్రింది విధంగా ఉన్నాయి.

- **కోరికల పునర్ పొందికల కొరత:** ఉదా:ఒక రైతు దగ్గర వరి ఎక్కువగా ఉండి, అతనికి గోధుమలు కావాలంటే గోధుమలు ఉన్న వ్యక్తి వినిమయం చేసుకొన్నచో, దానిని కోరికల సరైన పొందిక అంటారు. అయితే అటువంటి పరిస్థితులు చాలా తక్కువగా వస్తాయి. ఉదాహరణకు 'A' దగ్గర వడ్లు (బియ్యం) ఉన్నవి. అతడికి గోధుమలు కావాలి. అయితే 'B' దగ్గర గోధుమలు ఉన్నాయి. అయితే అతడికి జొన్నలు కావాలి. అందువలన 'B' వడ్లు తీసుకుని 'A' కు గోధుమలివ్వటానికి ఆసక్తిచూపడు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

● **సరి అయిన కొలత లేక పోవట :** సరి అయిన కొలత లేక పోవుట వలన వస్తువులకు సరి అయిన విలువను నిర్ణయించడ కష్టం. అనగా ఒక ఆవును అమ్మాలంటే దానివిలువ ఎన్ని గొర్రెలకు సమానమో తెలియదు. అలాగే ఒక కొలత గోధుమలు ఎన్ని కొలతల జొన్నలకు సమానమో నిర్ణయించటం కష్టం.

● **విభజన కష్టమైనది :** జంతువుల విభజన చాలా కష్టం. కొన్ని గొర్రెలకు సగం ఆవును విలువకట్టి ఇవ్వటము వీలు కాదు.

● **వస్తువులను నిలువ ఉంచుట, రవాణా చేయుట కష్టం :** సరుకులను చాలాకాలము దాచి ఉంచటం, దూర ప్రాంతాలకు రవాణా చేయటం కూడా కష్టమైన పని.

**6. ద్రవ్య ఆర్థిక వ్యవస్థ దశ :** వస్తు మార్పిడి పద్ధతిలోని సమస్యలను అధిగమించుటకై అనేక వస్తువులను వినిమయ మాధ్యమాలు [Medium of Exchange]గా ఉపయోగించినారు. ఉదా : జంతువుల చర్మాలు, శంకాలు, గవ్వలు, తరువాత లోహములకు ఒకరూపం ఇచ్చి వాటి బరువుల ప్రకారం ఉపయోగించినారు. తరువాత రాగి, వెండి, బంగారు నాణ్యాలను వస్తువుల కొనుగోలుకై ద్రవ్యంగా ఉపయోగించినారు. అయితే దీనివలన కూడా కొన్ని సమయాల్లో. వాటిని ఒక ప్రదేశంనుండి మరొక ప్రదేశానికి రవాణా చేయటంలో సమస్యలను ఎదుర్కొన్నారు. తరువాత కాగితమును ద్రవ్యంగా ఉపయోగించటం ప్రారంభించినారు. ఈ పేపర్ ద్రవ్యానికి కేంద్ర బ్యాంకు జవాబు దారిగా ఉంటుంది. ఇది సంకేత (Tocken) ద్రవ్యంగా ఉంటుంది. చెక్కులు, డ్రాఫ్టులు, బిల్లులు, క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు మొదలగునవి బ్యాంక్ ద్రవ్యంగా చలామణిలో ఉన్నని.

**7. పట్టణ ఆర్థిక వ్యవస్థ దశ :** బ్యాంకు ద్రవ్యము వినిమయ మాధ్యమముగా చలామణిలోకి వచ్చినప్పటినుండి, వాణిజ్యం త్వరిత గతిలో పెరుగుతూ వచ్చింది. ప్రజలు ఎక్కువ వస్తువులను ఉత్పత్తి చేయటం ప్రారంభించినారు. ఉత్పాదక దారులు వస్తువుల వినిమయం కొరకై అప్పుడప్పుడూ ఒక దగ్గర కలిసేవారు. అలాంటి ప్రదేశాలను దేశీయ మార్కెట్లు అని పిలవటం ప్రారంభించారు. ఈ దేశీయ మార్కెట్లు పట్టణం మార్కెట్లుగా, వ్యాపార కేంద్రాలుగా అభివృద్ధి చెంది వస్తువులను రవాణా చేయటం మొదలు పెట్టినాయి.

**8. అంతర్జాతీయ వ్యాపార దశ :** క్రీ.శ. 15వ శతాబ్దము మరియు 16 వ శతాబ్దాలలో నూతన భౌగోళిక అన్వేషణలు జరిగాయి. కొలంబస్ అమెరికా దేశాన్ని కనుగొన్నాడు. వాస్కోడిగామా భారత దేశానికి ఒక క్రొత్త సముద్ర మార్గాన్ని కనుగొన్నాడు. పోర్చుగీస్ దేశ నావికుడయిన 'మెగలాన్' స్పెయిన్ దేశపు రాజు సహాయంతో ప్రపంచ పర్యటనకై స్పెయిన్ నుండి బయలుదేరి ఓడలో దక్షిణ అమెరికాకు చెందిన దక్షిణ భూభాగాన్ని దాటి, పసిఫిక్ మహా సముద్రంలో ప్రయాణించి, అక్కడినుండి ఫిలిప్పైన్ దీవులను చేరి అక్కడ చంపబడ్డాడు. అయితే అతడు బయలుదేరిన ఓడ - 'విక్టోరియా' మాత్రము మూడు సంవత్సరముల తరువాత స్పెయిన్ దేశమును చేరినది. ఇది ప్రపంచ పర్యటన చేసిన మొదటి ఓడగా పేరు తెచ్చుకున్నది.

బ్రిటన్ దేశములో మొదలయిన పారిశ్రామిక విప్లవం, భూగోళ అన్వేషణలు రెండూ కలిసి భారీ పరిశ్రమలకు, దీర్ఘకాల ఉత్పత్తులకు, జాతీయ అంతర్జాతీయ మార్కెట్‌లను సృష్టించినవి. యంత్రముల సహాయముతో నాణ్యత కల్గిన వస్తువులను ఉత్పత్తి చేయగలిగారు. రవాణా ప్రసార మాధ్యమ రంగాలలో పెద్ద ఎత్తున మార్పులు సంభవించి మార్కెట్లు విస్తరించటానికి సహాయ పడినవి. వస్తువుల ఉత్పాదన కేవలం ఒక దేశానికే పరిమితం కాకుండా అంతర్జాతీయ మార్కెట్లకు విస్తరించినది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ఆర్థికాభివృద్ధిలో వాణిజ్య, వ్యాపారాల పాత్ర ప్రాముఖ్యత :**

వ్యాపారమంటే వస్తువుల కొనుగోలు, అమ్మకము లేక వాణిజ్యం అంటే వర్తకము మరియు వర్తక సదుపాయములు వ్యాపారానికి సహాయకారులు ఏవనగా రవాణా, బ్యాంకులు, గిడ్డంగి సౌకర్యాలు, వ్యాపార ప్రకటన సంస్థలు, భీమా సంస్థలు మొదలగునవి. వ్యాపారస్థులు వినియోగదారులకు అవసరమైన సరుకులను సరఫరా చేసెదరు. అంతేకాక వ్యాపారస్థులు కొన్ని సేవలను కూడా కల్పిస్తారు. రవాణావలన సరుకులు ఒక ప్రదేశంనుండి మరొక ప్రదేశానికి పంపబడతాయి. రవాణా సదుపాయములు సక్రమమైన వ్యాపారానికి తోడ్పడును. బ్యాంకులు ఉత్పత్తి దారులకు కావలసిన ద్రవ్యసహాయాన్ని ఏర్పాటు చేయును. రవాణా జరిగే సమయంలో ప్రమాదాలు జరిగితే గోడవున్‌లలో సరుకులు ఏకారణం వల్ల అయినా చెడిపోతే భీమా కంపెనీలు నష్టపరిహారమును చెల్లించును. గిడ్డంగులు సరుకులు చెడిపోకుండా ఉండటానికి సహాయ పడతాయి. అంతేకాక, వస్తువులు ఉత్పత్తి అయిన తరువాత వినిమయం కావటానికి కొంత సమయం పడుతుంది. ఈ మధ్యకాలంలో సరుకులు పాడవకుండా గోడవున్లు సహాయపడతాయి. వ్యాపార ప్రకటన సంస్థలు సరుకుల గురించి సరిఅయిన అవగాహనను ఇవ్వటమే కాకుండా, మార్కెట్‌లో లభించే వివిధ రకములయిన వస్తువుల ఉపయోగాలను, వివిరాలను వాటి ధరలను గురించి వినియోగదారులకు అందించుచున్నవి.

**వ్యాపార ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా చెప్పాలంటే :** వాణిజ్యం వినియోగదారులకు అవసరమైన సరుకులను సరి అయిన సమయానికి అందజేసే బాధ్యతను చేపట్టినది. పరిశ్రమలకు అవసరమైన ఉత్పాదక వస్తువులను అందజేయటానికి వాణిజ్యం సహకరిస్తుంది. వాణిజ్యం ప్రపంచంలోని వివిధ ప్రదేశాల మధ్య దూరాన్ని తగ్గించి ఏకైక మార్కెట్‌ను సృష్టిస్తుంది. మరియు వ్యాపారస్తులకు కావలసిన ఎన్నో సౌకర్యాలను కల్పించును. అంతేకాక, వాణిజ్యం ధరల స్థిరీకరణకు, ప్రపంచ దేశాల ప్రజల మధ్య సాంస్కృతిక సంబందాలు ఏర్పడటానికి, దేశ విదేశాలను ఒకటిగా కలపటానికి సహాయం చేస్తుంది. వాణిజ్యం ప్రభుత్వానికి కూడా ధరల నిర్ణయంలోనూ, పన్నులు, సుంకాలు చెల్లించటములోనూ సహాయ పడుతుంది. దీనివలన ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది.

**21వ శతాబ్దంలో వాణిజ్య అభివృద్ధి :**

21వ శతాబ్దాన్ని సమాచార సాంకేతిక పరిజ్ఞానయుగంగా పిలువబడినది, ఇంటర్నెట్ బ్యాంకింగ్, జీవిత భీమా సంస్థలను ప్రైవేటీకరణ దూరవాణి మూలకంగా మార్కెట్లను విస్తరించటం. ఎలక్ట్రానిక్ వ్యాపార ప్రకటనల వ్యవస్థ వినియోగదారుడు వస్తువులు మరియు సేవలు చాలాత్వరగా పొందడానికి ఉపయోగంగా ఉన్నాయి.

వినియోగదారులు ప్రపంచంలోని ఏ భాగంలోనైనా ఉత్పత్తిచేసిన తనకు కావలసిన వస్తువులను టెలి మార్కెట్ ద్వారా చాలా త్వరగా కొనుక్కోవచ్చు. ఇప్పటి ఉత్పాదకులు ఎలెక్ట్రానిక్ ప్రకటనల ద్వారా ప్రపంచంలోని అన్ని చోట్ల నుండి వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. బహుళ జాతీయ సంస్థలు తమవ్యాపారాన్ని అనేక దేశాలలో విస్తరింప జేసినవి. ఈ కంపెనీలు ఉత్పాదన, సరఫరాలను భారీఎత్తున అభివృద్ధి పరచి, విశ్వ మార్కెట్లకు తమ నాణ్యమైన, ప్రత్యేకమైన సరుకులను రవాణా చేసి, తమ కంపెనీ ధరలు ప్రజలకు అందుబాటులో ఉండేలాగ తగిన చర్యలు తీస్కున్నవి. వాణిజ్యం అతివేగంగా అభివృద్ధి చెందుచున్నది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

**I ఈ క్రింది ఖాళీలను పూరించండి.**

1 వినియోగదారులకు సాంకేతిక లేక ప్రత్యేక వ్యక్తిగత సేవలను అందజేయు ఆర్థిక కార్యకలాపాన్ని ______________ అందురు.

2 పూర్వకాలంలో వస్తువులకు బదులుగా వస్తువుల మార్పిడి జరిగేది. ఈ పద్ధతిని ______________ అని అందురు.

3 కాగితపు ద్రవ్యానికి దేశపు ______________ సంపూర్ణ బాధ్యత వహించును.

4 గ్రామాలు, సమాజాలు ఆవిర్భవించినది ______________ దశలో.

5 అంతర్జాతీయ వ్యాపారానికి ముఖ్య కారణం ______________ .

6 వర్తకం మరియు వాణిజ్యం ______________ చెల్లించుట ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తున్నాయి.

**II క్రింద ఇవ్వబడిన ప్రతి ప్రశ్నకు రెండు లేక మూడు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1 ఆర్థిక కార్యకలాపము అనగా ఏమి ?

2 వ్యాపారము, మరియు వాణిజ్యములకు అర్థమును రాయండి.

3 వస్తు మార్పిడి పద్ధతి అనగా ఏమి ?

4 వృత్తి అనగా నేమి ?

5 వర్తక సహాయకాలు అనగా ఏమి ? అవి ఏవి ?

6 వ్యాపార వర్తక శ్రేణులు అనగా ఏమి ?

**III ఈ క్రింది ప్రశ్నలన్నిటికీ సమాధానాలు వ్రాయండి.**

1 మన నిత్యజీవితంలో ఉత్పత్తి, మార్పిడి అన్నవి ఏ విధంగా ముఖ్యమైన పాత్ర వహించుచున్నవి ?

2 వివిధ రకాలయిన ఆర్థిక కార్యకలాపాలను గురించి వివరించండి.

3 వస్తుమార్పిడి పద్ధతిలో గల సమస్యలు ఏమి ? ద్రవ్యం వాటిని ఎలా పరిష్కరించినది ?

4 ఆర్థిక పరిణామములోని ముఖ్యమైన దశలు ఏవి ? ఏదైన ఒకదశ గురించి వివరించుము.

**IV కార్యాచరణం.**

1 మీ ఊరిలో ఉన్న చేతిపనివారి జాబితాను తయారు చేసి, ఒకరి పని గురించి వ్యాసాన్ని రాయండి.

✦✦✦✦✦

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com